
సత్యమేవ జయతే

సాక్షి



'గ్రామాల్లో సంపద పెరగాలి.
పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

WWW.SAKSHI.COM

పేజీలు: 20+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00

సంపుటి: 15
సంచిక: 288

ఆదివారం 8-1-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

Aanika
HANDCRAFTED DIAMOND JEWELLERY
16th Dec - 16th Jan
Happy Makar Sankranti

MALABAR
GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE



mine
DIAMOND
FESTIVAL
16th Dec - 16th Jan

సుసంపన్న భారతీయ వారసత్వం నుండి ప్రేరణ పొందిన మలబార్ వజ్రాభరణాలు ఎప్పటికీ మీకు సంపదలే. స్ఫూర్తిదాయకమైన వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడింది.

అత్యుత్తమ విలువ హామీతో

పరీక్షించబడి, ధృవీకరించబడిన వజ్రాలు | 28 దశల్లో నాణ్యత తనిఖీలు | కాంప్లిమెంటరీ బీమా | గ్యారెంటీడ్ బైబ్యాక్
వజ్రాభరణాలను 100% విలువతో మార్చుకోవచ్చు | జీవితకాల నిర్వహణ హామీ | బాధ్యతాయుత మూలాల నుండి సేకరించినవి

పారదర్శక & సహేతుక ధరలు, తప్పుదారి పట్టించే ప్రకటనలకు తావులేదు

హైదరాబాద్ : సోమాజిగూడ | కె.పి.హెచ్.బి కాలనీ | దిల్‌సుఖ్‌నగర్ | ఎ.ఎస్.రావు నగర్ | మెహిదిపట్నం | చందానగర్ | హిమాయత్ నగర్ | కొండాపూర్ | హబ్సిగూడ | కొంపల్లి | **ఇప్పుడు శాలిబండలో** **Call: 1800 572 0916, 040 68138916**

BUY ONLINE AT: malabargoldanddiamonds.com | ఇండియా, యుఎస్ఎ, సింగపూర్, మలేషియా, యుఎఇ, ఖతార్, కేఎస్ఏ, ఒమన్, కువైట్, బహ్రెయిన్



ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అల్‌కరాజ్ దూరం

సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌నుంచి వరల్డ్ నంబర్‌వన్, స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్‌కరాజ్ తప్పుకున్నాడు. గత కొంత కాలంగా కుడి కాలి గాయంతో బాధపడుతున్న అతను సరైన సమయంలో కోలుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించాడు. గత ఏడాది సెప్టెంబర్ 12న అల్‌కరాజ్ ఏటీపీ చరిత్రలో అతి పిన్న వయసులో వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. అల్‌కరాజ్ దూరం కావడంతో డిఫెండింగ్ చాంపియన్ రాఫెల్ నాదల్ ఈ టోర్నీలో టాప్ సీడ్‌గా బరిలోకి దిగనున్నాడు.

పంత్ మోకాలికి శస్త్ర చికిత్స



కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న భారత క్రికెటర్ రిషభ్ పంత్‌కు ముంబైలో మోకాలి శస్త్రచికిత్స జరిగింది. డాక్టర్ దిన్షా పర్దీవాలా శుక్రవారం ఈ సర్జరీని నిర్వహించారని... ప్రస్తుతం పంత్ అబ్జర్వేషన్‌లో ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అతని రీహాబిలిటేషన్ పూర్తి అయ్యే వరకు పర్దీవాలా తగిన సూచనలు ఇస్తారని, వాటిని బీసీసీఐ డాక్టర్ల పర్యవేక్షణలో అమలు చేస్తారని బోర్డు అధికారి చెప్పారు.

మండే సూర్యుడు...

సూర్యకుమార్ 51 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 112 నాటౌట్



సూర్యకుమార్

రాజ్‌కోట్: సూర్యకుమార్ యాదవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆఖరి మ్యాచ్‌లో శ్రీలంక కొట్టుకుపోయింది. టీమిండియా 91 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది. టాస్ నెగ్గిన భారత్ మొదట 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీస్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సూర్యకుమార్ (51 బంతుల్లో 112 నాటౌట్; 7 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ సెంచరీ సాధించాడు. రాహుల్ త్రిపాఠి (16 బంతుల్లో 35; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిశాడు. అనంతరం శ్రీలంక 16.4 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. కుశాల్ మెండిస్ (23), షనక (23) టాప్ స్కోరర్లు.

సూర్య ది గ్రేట్ ఇన్నింగ్స్

నాలుగో బంతికి ఇషాన్ కిషన్ (1) వికెట్ తీసిన లంకకు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. కెరీర్‌లో రెండో మ్యాచ్ ఆడుతున్న రాహుల్ త్రిపాఠి మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా, శుబ్‌మన్ గిల్ (36 బంతుల్లో 46; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మొదటి 9 బంతుల్లో సింగిల్ కూడా తీయలేకపోయాడు! తీక్షణ ఐదో ఓవర్లో 3 బౌండరీలు బాదిన త్రిపాఠి... కరుణరత్నే ఆరో ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టాడు. అదే ఊపులో థర్డ్‌మ్యాన్ దిశగా షాట్ ఆడబోయి మదుషంక చేతికి చిక్కాడు. 'పవర్ ప్లే' ఆఖరి బంతికి సూర్య క్రీజులోకి వచ్చాడు. 6 ఓవర్ల పవర్ ప్లేనే అయిపోయింది. మిగతా 14 ఓవర్ల పవర్ స్ట్రోక్స్ ఎలావుం టాయో 'స్కై' చూపెట్టాడు.

కవర్ డ్రైవ్, ర్యాంప్ షాట్లతో టచ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ స్కోరు బోర్డును ఆద్యంతం పరుగు పెట్టించాడు. స్పిన్, పేస్, గూగ్లీ ఇలా ఏ బంతి వేసిన తన శైలి షాట్లతో చెలరేగిపోయాడు. పేస్‌తో ముఖం మీదికి వచ్చే బంతుల్ని విడిచి పెట్టలేదు. అదే పనిగా ర్యాంప్ షాట్లతో సిక్స్‌లు, ఫోర్లుగా దంచేస్తూ 26 బంతుల్లోనే ఫిఫ్టీని అవలీలగా పూర్తి చేసుకున్నాడు. అతని షాట్లకు ఆకాశమే హద్దయ్యింది. ఫుల్ టాస్ బంతుల్ని, యార్కర్ డెలివరీల్ని మంచినీళ్ల ప్రాయంలా బౌండరీలకు తరలించాడు. ఎలా వేసినా దంచేశాడు. అతని ధాటికి మదుషంక 13వ ఓవర్లో 18 పరుగులు రాగా... తీక్షణ మరుసటి ఓవర్లో 2, 4, 6, 6, 1లతో సూర్య వేగం ఇంకాస్త పెంచాడు. ఆఖరి బంతిని ఆడిన గిల్ బౌండరీ కొట్టడంతో ఆ ఓవర్లో 23 పరుగులొచ్చాయి. కేవలం ఈ రెండు ఓవర్లలోనే భారత్ 113/2 నుంచి 154/2కు చేరింది. హసరంగ 15వ ఓవర్లో గిల్ క్లీన్‌బౌల్డయ్యాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (4), దీపక్ హుడా (4) స్వల్ప వ్యవధిలోనే నిష్క్రమించినా... సూర్య బాదుడుకు అదేమంతా ప్రభావమే చూపలేదు. ఆఖర్లో జతయిన అక్షర్ పటేల్ (9 బంతుల్లో 21 నాటౌట్; 4 ఫోర్లు) చకచకా బౌండరీలు బాదాడు.



- చివరి టి20లో 91 పరుగులతో శ్రీలంకపై భారత్ ఘనవిజయం
- 2–1తో సిరీస్ వశం

18వ ఓవర్ చివరి బంతికి భారత్ స్కోరు 200కు చేరగా, 19వ ఓవర్ తొలి బంతికి సూర్యకుమార్ (45 బంతుల్లో; 6 ఫోర్లు, 8 సిక్సర్లు) సెంచరీ పూర్తయ్యింది. పొట్టి ఫార్మాట్‌లో అతనికిది మూడో సెంచరీ కావడం విశేషం.

లంక గిలగిల

భారీ లక్ష్యం చూడగానే శ్రీలంక బ్యాటర్స్ బెదిరినట్లున్నారు. క్రీజులోకి 11 మంది దిగినా... అందులో ఏ ఒక్కరు కనీసం పాతిక పరుగులైనా చేయలేకపోయారు. గత మ్యాచ్‌లో విమర్శలపాలైన భారత బౌలింగ్ ఒక్కసారిగా దెబ్బతిన్న పులిలా పంజా విసిరింది. నిసాంక (15; 3 ఫోర్లు), అవిష్క ఫెర్నాండో (1), ధనంజయ (14 బంతుల్లో 22; 2 ఫోర్లు, 1 సిక్స్), అసలంక (14 బంతుల్లో 19; 2 ఫోర్లు, 1 సిక్స్) కెప్టెన్ షనక, హసరంగ (9) ఎవరు వచ్చినా ఆడింది కాసేపే! భారీ లక్ష్యానికి తగ్గ భాగస్వామ్యం ఒక్కటంటే ఒక్కటైన నిలబడకుండా బౌలర్లు సమష్టిగా దెబ్బ తీశారు. దీంతో కనీసం 17 ఓవర్లయినా పూర్తిగా ఆడలేక ఆలౌటైంది.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ (సి) ధనంజయ (బి) మదుషంక 1; గిల్ (బి) హసరంగ 46; త్రిపాఠి (సి) మదుషంక (బి) కరుణరత్నే 35; సూర్యకుమార్ నాటౌట్ 112; హార్దిక్ (సి) ధనంజయ (బి) రజిత 4; హుడా (సి) హసరంగ (బి) మదుషంక 4; అక్షర్ నాటౌట్ 21; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 228.** వికెట్ల పతనం: 1–3, 2–52, 3–163, 4–174, 5–189. బౌలింగ్: మదుషంక 4–0–55–2, రజిత 4–1–35–1, తీక్షణ 4–0–48–0, కరుణరత్నే 4–0–52–1, హసరంగ 4–0–36–1.

శ్రీలంక ఇన్నింగ్స్: నిసాంక (సి) మావి (బి) అర్ష్‌దీప్ 15; మెండిస్ (సి) ఉమ్రాన్ (బి) అక్షర్ 23; ఫెర్నాండో (సి) అర్ష్‌దీప్ (బి) పాండ్యా 1; ధనంజయ (సి) గిల్ (బి) చహల్ 22; అసలంక (సి) మావి (బి) చహల్ 19; షనక (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 23; హసరంగ (సి) హుడా (బి) ఉమ్రాన్ 9; కరుణరత్నే (ఎల్బీ) (బి) పాండ్యా 0; తీక్షణ (బి) ఉమ్రాన్ 2; రజిత నాటౌట్ 9; మదుషంక (బి) అర్ష్‌దీప్ 1; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (16.4 ఓవర్లలో ఆలౌట్) 137.**
వికెట్ల పతనం: 1–44, 2–44, 3–51, 4–84, 5–96, 6–107, 7–123, 8–127, 9–135, 10–137. బౌలింగ్: పాండ్యా 4–0–30–2, అర్ష్‌దీప్ 2.4–0–20–3, శివమ్ మావి 1–0–6–0, అక్షర్ 3–0–19–1, ఉమ్రాన్ 3–0–31–2, చహల్ 3–0–30–2.

చేతన్ శర్మకే మళ్లీ చైర్మన్ పదవి

భారత క్రికెట్ సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించిన బీసీసీఐ

18 నవంబర్ 2022...పనితీరు బాగా లేదంటూ చేతన్ శర్మ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీని రద్దు చేసి కొత్తగా దరఖాస్తులు కోరిన బీసీసీఐ...

7 జనవరి 2023... సెలక్టర్లలో ఒకడిగా ఎంపిక కావడమే కాదు... కమిటీ చైర్మన్‌గా చేతన్ శర్మ పునర్నియామకం...



ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఐదుగురు సభ్యుల కొత్త సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించింది. చేతన్ శర్మ (నార్త్‌జోన్) చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సలీల్ అంకోలా (వెస్ట్), సుబ్రతో బెనర్జీ (ఈస్ట్), శివ్ సుందర్ దాస్ (సెంట్రల్), ఎస్.శరత్ (సౌత్‌జోన్) సభ్యులుగా ఉంటారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు వైఫల్యం అనంతరం బోర్డు రద్దు చేసిన కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన చేతన్ శర్మనే మరోసారి చైర్మన్ కావడం విశేషం. అయితే పేరుకు కమిటీ రద్దయినా...ఇదే బృందం న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలకు, తాజాగా శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌కు కూడా జట్లను ఎంపిక చేసింది. టీమ్ పేలవ ప్రదర్శనపై జరిగిన సమీక్షా సమావేశంలో కూడా చేతన్ శర్మ పాల్గొన్నాడు.

ఎంపిక జరిగిందిలా...

సెలక్టర్ పదవి కోసం సుమారు 600 దరఖాస్తులు వచ్చినట్లు బీసీసీఐ ప్రకటించింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపే, సులక్షణా నాయక్ సభ్యులుగా ఉన్న బోర్డు క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇందులో అన్ని అర్హతలు ఉన్న 11 మందిని షార్ట్ లిస్ట్ చేసి జనవరి 1 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించింది. చైర్మన్‌గా గరిష్టంగా ఏడాదికి రూ. 1 కోటి వేతనం కావడంతో... ఇంతకంటే ఎక్కువగా ఆర్జిస్తున్న పలువురు మాజీ అగ్రశ్రేణి క్రికెటర్లు సెలక్టర్ కావడానికి ఇష్టపడటం లేదు.

అనుభవమిదీ...

చేతన్ భారత్ తరఫున 23 టెస్టులు, 65 వన్డేలు ఆడి 128 వికెట్లు పడగొట్టగా, సలీల్ అంకోలా 1 టెస్టు, 20 వన్డేలు ఆడి 15 వికెట్లు తీశాడు. 23 టెస్టులు, 4 వన్డేలు ఆడి 1375 పరుగులు చేసిన శివ్ సుందర్ దాస్ నేపథ్యం ఒడిషానే అయినా కెరీర్ చివర్లో విదర్భకు ఆడటంతో సెంట్రల్‌జోన్‌నుంచి అతని పేరును పరిగణలోకి తీసుకున్నారు. సుబ్రతో బెనర్జీ 1 టెస్టు, 6 వన్డేలు ఆడి 8 వికెట్లు పడగొట్టాడు. ఎస్.శరత్ ఒక్కడే అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. అయితే దేశవాళీలో 139 మ్యాచ్‌ల ఘనమైన అనుభవంతో పాటు ఇటీవలి వరకు జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా పని చేయడం కూడా కలిసొచ్చింది.

టాటా ఓపెన్ విజేత గ్రీక్‌స్పూర్



పుణే: భారత్‌లో నిర్వహించే ఏకైక ఏటీపీ టోర్నీ టాటా ఓపెన్ మహారాష్ట్ర (ఏటీపీ 250) శనివారం ముగిసింది. సింగిల్స్‌లో నెదర్లాండ్స్ ఆటగాడు గ్రీక్‌స్పూర్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో గ్రీక్‌స్పూర్ 4–6, 7–5, 6–3 స్కోరుతో బెంజమిన్ బోన్జి (ఫ్రాన్స్)ను ఓడించాడు. 2 గంటల 16 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో తొలి సెట్‌ను కోల్పోయినా...పట్టుదలతో ఆడిన 26 ఏళ్ల గ్రీక్‌స్పూర్ తన కెరీర్‌లో తొలి ఏటీపీ టైటిల్ సొంతం చేసుకోవడం విశేషం. మరో వైపు డబుల్స్‌లో భారత జోడి శ్రీరామ్ బాలాజీ – జీవన్ నెడుంజెళియన్ రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో సాండర్ గిల్ – జొరాన్ వీగన్ (బెల్జియం) ద్వయం 6–4, 6–4తో శ్రీరామ్–జీవన్‌లపై విజయం సాధించింది.

దక్షిణాఫ్రికా 149/6

సిడ్నీ: ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో దక్షిణాఫ్రికా పేలవ బ్యాటింగ్ ప్రదర్శన కొనసాగింది. మూడో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి సఫారీ టీమ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఖాయా జోండో (39), తెంబా బవుమా (35) మాత్రమే ఫర్వాలేదనిపించారు. ఇప్పటికీ దక్షిణాఫ్రికా మరో 326 పరుగులు వెనుకబడి ఉంది. అయితే ఆసీస్ ఆధిపత్యం కనిపిస్తున్నా...టెస్టు 'డ్రా'గానే ముగియవచ్చు! చివరి రోజు ఆదివారం గరిష్టంగా వేయగలిగే 98 ఓవర్లలో మిగిలిన 14 దక్షిణాఫ్రికా వికెట్లను తీయడం ఆసీస్‌కు అంత సులువు కాదు. అంతకు ముందు వాన కారణంగా లంచ్ వరకు కూడా ఒక్క బంతీ పడలేదు. దాంతో ఓవర్‌నైట్ స్కోరు 475/4 వద్దనే తొలి ఇన్నింగ్స్‌ను ఆసీస్ డిక్లేర్ చేసింది. ఫలితంగా 195 పరుగులతో ఉస్మాన్ ఖాజా నాటౌట్‌గా నిలిచాడు. ఫ్రాంక్‌వారెల్ (197 నాటౌట్), సచిన్ (194 నాటౌట్) తర్వాత కెప్టెన్ ఇన్నింగ్స్ డిక్లరేషన్‌తో 190ల్లో ఆగిపోయిన మూడో ఆటగాడిగా ఖాజా నిలిచాడు.

సినిమా



● పొన్నియిన్ సెల్వన్



● ఆర్‌ఆర్‌ఆర్

ఏషియన్ ఫిల్మ్ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు

● పొన్నియిన్ సెల్వన్‌కు ఆరు ● ఆర్‌ఆర్‌ఆర్‌కు రెండు

పదహారవ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌కు సంబంధించిన నామినేషన్స్ శనివారం వెల్లడయ్యాయి. ఈ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు 'పొన్నియిన్ సెల్వన్ 1', 'ఆర్‌ఆర్‌ఆర్'కి నామినేషన్స్ దక్కాయి. మణిరత్నం దర్శకత్వం వహించిన 'పొన్నియిన్ సెల్వన్ 1' ఆరు విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్) నామినేషన్స్ దక్కించుకుంది. విక్రమ్, 'జయం' రవి, కార్తీ, ఐశ్వర్యా రాయ్, త్రిష తదితరులు ముఖ్య తారలుగా ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందింది. తొలి భాగం గత ఏడాది సెప్టెంబరు 30న విడుదలై, దాదాపు 500 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసి బాక్సాఫీస్ రికార్డును సృష్టించింది. కాగా రెండో భాగం 'పొన్నియిన్ సెల్వన్ 2' ఈ ఏడాది ఏప్రిల్ 28న రిలీజ్ కానుంది. ఇక గత ఏడాది సంచలన విజయం సాధించిన 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమా రెండు విభాగాల్లో (బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్, బెస్ట్ సౌండ్) నామినేషన్ దక్కించుకుంది. ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2022 మార్చి 25న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 1300 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిందీ చిత్రం. ఇక ఈ 16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో నామినేషన్ దక్కించుకున్నవారు అవార్డులూ అందుకుంటారా? అనేది మార్చి 12న తెలుస్తుంది. ఎందుకంటే ఆ రోజు హాంకాంగ్‌లో ఈ అవార్డుల వేడుక జరగనుంది.

బాఫ్టా లాంగ్ లిస్ట్‌లో ఆర్‌ఆర్‌ఆర్

95వ ఆస్కార్ అవార్డుల షార్ట్ లిస్ట్ (నాటు నాటు పాట), గోల్డెన్ గ్లోబ్ నామినేషన్స్.. ఇలా ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం మరో ఘనతను సాధించింది. 2023 బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) లాంగ్ లిస్ట్‌లో చోటు దక్కించుకుంది. నాన్ ఇంగ్లిష్ విభాగంలో 'ఆర్‌ఆర్ ఆర్'కు చోటు దక్కింది. ఇదే విభాగంలో సౌత్ కొరియన్ ఫిల్మ్ 'డెషిషన్ టు లీవ్' ఉంది. ఇక ఈ బాఫ్టా లాంగ్ లిస్ట్ డాక్యుమెంటరీ జాబితాలో ఇండియాకు చెందిన 'ఆల్ దట్ బ్రీత్స్' కూడా ఉంది. ఈ ఏడాది జనవరి 19న బాఫ్టా నామినేషన్స్ రానున్నాయి. ఫిబ్రవరి 19న అవార్డుల ప్రదానం జరుగుతుంది. మరి... లాంగ్ లిస్ట్‌లో ఉన్న చిత్రాలు నామినేషన్ దక్కించుకుని, అవార్డూ దక్కించుకుంటాయా అనేది చూడాలి.

సౌత్ కొరియన్ మూవీకి 10 నామినేషన్లు

16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో సౌత్ కొరియన్ థ్రిల్లర్ 'డెషిషన్ టు లీవ్' చిత్రం 10 విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రస్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ సౌండ్) నామినేషన్స్ దక్కించుకుంది. ఇదే సినిమా 95వ ఆస్కార్ అవార్డుల్లో ఇంటర్‌నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో షార్ట్ లిస్ట్ కావడం మరో విశేషం. అంతే కాదు.. ఈ ఏడాది కేన్స్ చిత్రోత్సవాల్లో బెస్ట్ డైరెక్టర్ అవార్డును ఈ చిత్రదర్శకుడు పార్క్ చాన్ వూక్ అందుకున్నారు.

అయ్యో ఏంటో ...

సంతోష్ శోభన్, ప్రియా భవానీ శంకర్ జంటగా అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన చిత్రం 'కళ్యాణం కమనీయం'. యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదలవుతోంది. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'అయ్యో ఏంటో నాకు' అనే లిరికల్ పాటను శనివారం విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, సిద్ శ్రీరామ్ పాడారు. ''పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఈ చిత్రం రూపొందించారు. సంక్రాంతి పండగకి వస్తున్న మా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది.




● సంతోష్

"చిరంజీవిగారి జడ్జిమెంట్ పక్కాగా ఉంటుంది. 153 సినిమాలు చేసిన అనుభవం ఆయనది. అలాంటి చిరంజీవిగారు నేను చేసిన 'వాల్తేరు వీరయ్య' ఫైనల్ కాపీ చూస్తున్నారన్నప్పుడు రెండు రాత్రులు నిద్రపట్టలేదు. సినిమా చూశాక చిరంజీవిగారు నన్ను హత్తుకుని 'బ్లాక్ బస్టర్ కొడుతున్నాం బాబీ' అన్నారు.. ఆ మాటతో గర్వంగా ఫీలయ్యాను" అని డైరెక్టర్ బాబీ కొల్లి (కేఎస్ రవీంద్ర) అన్నారు. చిరంజీవి, శ్రుతీహాసన్ జంటగా రవితేజ కీలక పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ కానున్న సందర్భంగా బాబీ చెప్పిన విశేషాలు.

ఆ ఇద్దరిలా నేనూ సపోర్ట్ లేకుండా వచ్చా!

- దర్శకుడు బాబీ



● చిరంజీవిగారికి ఒక ఫ్యాన్ బాయ్‌గా 2003లో నా ప్రయాణం మొదలైంది. ఆయన సినిమాలో ఏదో ఒక విభాగంలో పని చేయాలనే కల ఉండేది. అలాంటిది మెగాస్టార్‌ని నేను డైరెక్ట్ చేసిన 'వాల్తేరు వీరయ్య' విడుదలవుతుండటం నా జీవితంలో స్పెషల్ మూమెంట్. ప్రెస్‌మీట్‌లో చిరంజీవిగారు నన్ను కౌగలించుకొని ముద్దు పెట్టుకున్న ఫోటోని ఫ్రేమ్ కట్టించుకుని ఇంట్లో, ఆఫీసులో పెట్టుకున్నా. ● 'వాల్తేరు వీరయ్య' కథని లాక్‌డౌన్‌కి ముందు చిరంజీవిగారికి చెప్పాను. అయితే లాక్‌డౌన్‌లో ప్రేక్షకులు ఓటీటీకి, డిఫరెంట్ కంటెంట్‌కి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అందర్నీ అలరించే కథ చెప్పాలని దృష్టి పెట్టాం.. ఆ ఆలోచనల నుంచి రవితేజగారి పాత్ర పుట్టింది. ఇద్దరి పాత్రలని సమానంగా డిజైన్ చేశాను. బీ, సీ సెంటర్ ఆడియన్స్‌తో పాటు మల్టీప్లెక్స్ ప్రేక్షకులని కూడా అలరించే అన్ని వాణిజ్య అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. ● చిరంజీవిగారు హిట్‌కి పొంగిపోరు.. ఫ్లాప్‌కి నిరుత్సాహపడరు. రవితేజగారూ అంతే. ఏ సినిమాకైనా ఇద్దరూ ప్రాణం పెట్టి చేస్తారు. ఎలాంటి నేపథ్యం లేకుండా స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి, రవితేజగార్లలా నేను కూడా ఏ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. వాళ్లిద్దరితో సినిమా చేయడం నా అదృష్టం. ● సంక్రాంతికి పోటీ ఉంటుంది.. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో? అయితే నవీన్, రవిగార్లు కావడంతో ఒత్తిడి లేదు. 'వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి' చిత్రాలకు నిర్మాతలు ఒక్కరే కాబట్టి రెండు సినిమాలూ బాగుండాలని పాజిటివ్‌గా ఎదురు చూస్తున్నాం. గోపీచంద్ డైరెక్టర్‌గా, నేను రచయితగా ఇద్దరం చాలా కాలం ప్రయాణం చేశాం. మేమిద్దరం ఒకే బ్యానర్‌లో రెండు చిత్రాలతో సంక్రాంతికి రావడం హ్యాపీగా ఉంది. ఒకరికొకరం ఆల్ ది బెస్ట్ చెప్పుకున్నాం. ● చిరంజీవిగారిని అభిమానించే ఫ్యాన్స్ రవితేజగారిని కూడా అభిమానిస్తారు. చిరంజీవిగారి స్ఫూర్తితో ఈ స్థాయికి ఎదిగానని రవితేజగారు ఎన్నో సార్లు చెప్పారు. సైడ్ క్యారెక్టర్స్ చేసుకునే రవితేజగారు స్టార్ హీరోగా ఎదగడం చిరంజీవిగారికి కూడా ఆనందమే. ఇద్దరికీ హిందీలో మంచి మార్కెట్ ఉంది కాబట్టే ఈ చిత్రాన్ని బాలీవుడ్‌లోనూ రిలీజ్ చేస్తున్నాం.

త్రిష కాదు.. కాజల్?

అజిత్ అరవైరెండో సినిమాలో కథానాయిక ఎవరు? కొన్ని రోజులుగా చెన్నై కోడంబాక్కమ్‌లో జరుగుతున్న చర్చ ఇది. ముందుగా నయనతార పేరు వినిపించింది. ఆ తర్వాత త్రిష పేరు తెరపైకి వచ్చింది. ఇప్పుడు కాజల్ అగర్వాల్ పేరు ప్రచారంలోకి వచ్చింది. అజిత్ 62వ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించనున్నారు. ఇందులో అజిత్ సరసన హీరోయిన్, విఘ్నేష్ భార్య నయనతార నటిస్తారనే ప్రచారం జరిగింది. కారణాలు బయటకు రాలేదు కానీ నయనతార నటించడంలేదట. ఆ తర్వాత త్రిషను సంప్రదించాలనుకున్నారని సమాచారం. అయితే త్రిష కూడా కాదట. కాజల్ అగర్వాల్‌ని ఫైనలైజ్ చేసే ఆలోచనలో యూనిట్ ఉందని సమాచారం. తల్లయ్యాక కాజల్ కొంత బ్రేక్ తీసుకుని, ఇప్పుడు మళ్లీ షూటింగ్స్ చేయడానికి రెడీ అయ్యారు. ప్రస్తుతం కమల్‌హాసన్‌తో ఆమె 'ఇండియన్ 2' చేస్తున్నారు. ఇక గతంలో అజిత్ సరసన కాజల్ 'వివేకం' (2017)లో నటించారు. సో.. మరోసారి ఈ జోడీ కుదురుతుందా? కొన్ని రోజుల్లో తెలిసిపోతుంది.






కొత్తవారిని ప్రోత్సహించాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

''తెలుగు సినిమా పరిశ్రమకు కొత్త తరం అవసరం చాలా ఉంది. కొత్తవారు చేస్తున్న ఈ 'అష్టదిగ్బంధనం' సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే కొత్తవారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రోత్సహించినప్పుడే మరిన్ని కొత్త సినిమాలు వస్తాయి'' అని తెలంగాణ సినిమాటోగ్రఫీ మినిస్టర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సూర్య భరత్ చంద్ర, ఇషికా ముఖ్య తారలుగా బాబా పీఆర్ దర్శకత్వంలో మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మిస్తున్న చిత్రం 'అష్టదిగ్బంధనం'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విడుదల చేశారు. మనోజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ – ''ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనున్నాం. ఒక వినూత్న కథాంశంతో బాబా పీఆర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తయింది'' అన్నారు. ''హైదరాబాద్ నేపథ్యంలో సాగే హై వోల్టేజ్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ ఇది'' అని బాబా పీఆర్ అన్నారు. ''నటనకు అవకాశం ఉన్న పాత్ర చేస్తున్నాను'' అన్నారు సూర్య భరత్ చంద్ర. ''తెలుగులో నాకు ఇది మూడో సినిమా'' అన్నారు ఇషికా.

సంగీత దర్శకుడు చాంద్ బాషా మృతి



నృత్యదర్శకురాలు సుచిత్ర తండ్రి, గేయ రచయిత చంద్రబోస్ మామ, సంగీత దర్శకుడు చాంద్ బాషా (92) మృతి చెందారు. హైదరాబాద్ మణికొండలోని ఆయన స్వగృహంలో శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. చాంద్ బాషా దక్షిణాదిలో పలు సినిమాలకు సంగీత దర్శకునిగా చేశారు. తెలుగులో 'ఖడ్గ తిక్కన, బంగారు సంకెళ్లు, స్నేహమేరా జీవితం, మానవుడే దేవుడు', కన్నడంలో 'అమర భారతి, చేడిన కిడికి' వంటి పలు చిత్రాలకు స్వరాలందించారాయన. చాంద్ బాషాకి ముగ్గురు అమ్మాయిలు, ఒక కొడుకు ఉన్నారు. వారిలో సుచిత్ర కొరియోగ్రాఫర్‌గా, డైరెక్టర్‌గా (2004లో 'పల్లకిలో పెళ్లికూతురు' సినిమా తెరకెక్కించారు) సుపరిచితమే. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో శనివారం ఉదయం చాంద్ బాషా అంత్యక్రియలు జరిగాయి. కాగా ఆయన మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 20+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 సంచిక: 288

SUNDAY Special | ఆదివారం 8-1-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



శాంతి కోసం స్త్రీ శక్తి

ఎప్పుడు, ఏ అడుగులో మందుపాతర పేలుతుందో తెలియని కల్లోల ప్రాంతం అది. అటువంటి సుడాన్, దక్షిణ సుడాన్ సరిహద్దుల్లోని రణక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నారు మనదేశ మహిళా శాంతిపరిరక్షకులు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ ఉద్యమంలో భాగం అవుతూ, లార్జెస్ట్ సింగిల్ యూనిట్‌గా కొత్త చరిత్ర సృష్టించారు ఇండియన్ ఉమెన్.

- వివరాలు 15లో▶



ఎట్టకేలకు..

అమెరికాలో ప్రతిష్టంభనకు తెరపడింది. నాటకీయ పరిణామాల మధ్య రిపబ్లికన్ నేత కెవిన్ మెక్‌కార్తీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు.

- వివరాలు 6లో▶



ఎయిరిండియా నిందితుని అరెస్ట్

ఎయిరిండియా విమానంలో ప్రయాణికురాలిపై మూత్రం పోసిన శంకర్ మిశ్రాకు ఢిల్లీ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

- వివరాలు 6లో▶



పాక్‌లో నిత్యావసరాలకూ కటకట

పాక్‌లో ఏమీ కొనేటట్టు లేదు.. తినేటట్టు లేదు.. కొందామన్నా ఏం దొరికేటట్టు లేదు. ప్రధాన ఆహారమైన గోధుమ పిండీ దొరకట్లేదు.

- వివరాలు 6లో▶



200 కోట్ల ప్రయాణాలు

'చున్ యున్' వేడుకల 40 రోజుల్లో చైనీయులు దేశ, విదేశాల నుంచి సొంతూళ్లకు 200 కోట్ల ప్రయాణాలు సాగించనున్నట్లు అంచనా..

- వివరాలు 6లో▶

రైతులకు వి'పత్తి'!

దిగుబడి పడిపోయి, ధర తగ్గి అన్నదాతల గగ్గోలు

గతేడాది క్వింటాల్‌కు రూ. 13 వేలపైన ధర..

ఈసారి రూ. 6-8 వేలకే పరిమితం..

అగ్గువకు అమ్మలేక ఇళ్లు, కొట్టాల్లో పత్తి నిల్వ

ఈసారి దిగుబడి అంచనా 26 లక్షల టన్నులు

ఇప్పటివరకు విక్రయించింది 3.17 లక్షల టన్నులే..

అధికారులు పట్టించుకోవడం లేదంటూ రైతుల మండిపాటు

పత్తి ధర, కొనుగోళ్లపై దేశవ్యాప్తంగా అనిశ్చితి ఉందంటున్న మార్కెట్ వర్గాలు

కొద్దిరోజుల్లో ధరలు పెరుగుతాయని అంచనాలు

2లో



ఉమ్మడి నల్లగొండ జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాంలో రైతు బైకని యాదయ్య ఇంటి ముందు నిల్వచేసిన పత్తి ఇది. కష్టపడి, ఖర్చులకోర్చి పత్తి ఏరినా సరైన ధర లేకపోవడంతో యాదయ్య ఇలా ఇంట్లోనే నిల్వచేసి పెట్టుకున్నాడు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకిష్టాపూర్(టీ)లో ఏరకుండా చేనులోనే వదిలేసిన పత్తి ఇది. పత్తికి తగిన ధర రాక, కూలీలకు చెల్లించే డబ్బు కూడా గిట్టుబాటయ్యే పరిస్థితి లేక రైతులు ఇలా చేనులోనే పత్తిని వదిలేశారు.

.. **ఈ రెండు** చోట్ల మాత్రమేకాదు.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఎక్కడ చూసినా ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొన్నేళ్లుగా పరిస్థితి చక్కబడినట్టు కనిపించినా.. పత్తి రైతులకు మళ్లీ గోస మొదలైంది. గత ఏడాది ఇదే సమయంలో క్వింటాల్‌కు రూ.13 వేలకుపైన పలికిన పత్తి ధర.. ఇప్పుడు ఆరు వేల నుంచి ఎనిమిది వేల మధ్యలోనే కొట్టుమిట్టాడుతోంది. అసలే అడ్డగోలు పెట్టుబడులతో సాగుచేసి, దిగుబడి తగ్గి ఆందోళనలో ఉన్న రైతులు.. సరైన ధర రాకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. అగ్గువకు అమ్ముకోలేక ఇళ్లలో నిల్వ చేసుకుంటున్నారు. రానున్న రోజుల్లో కాస్తయినా ధర పెరుగుతుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారు.

- సాక్షి ప్రతినిధి, వరంగల్/ సాక్షి, హైదరాబాద్/సాక్షి నెట్‌వర్క్

అసైన్డ్ భూములకూ సమానంగా పరిహారం

పట్టాభూముల తరహాలోనే ఇవ్వాలని సర్కారుకు స్పష్టం చేసిన హైకోర్టు

- సింగిల్ జడ్జి ఉత్తర్వులకు సమర్థన.. అప్పీలు కొట్టివేత
- ఉదయ సముద్రం ప్రాజెక్టు భూసేకరణ కేసులో ఆదేశాలు
- మేకల పాండు కేసులో హైకోర్టు తీర్పును వర్తింపచేయాలని సూచన

సాక్షి, హైదరాబాద్: భూసేకరణలో పట్టా భూములతోపాటు అసైన్డ్ భూములకూ సమానంగా పరిహారమివ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎస్.తుకారాంజీలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌లో మెరిట్ లేదంటూ కొట్టివేసింది.

ఒకే పరిహారం కోరుతూ..

ఉదయ సముద్రం ప్రాజెక్టు కోసం సేకరిస్తున్న పట్టాభూములకు, అసైన్డ్ భూములకు ఒకే పరిహారం ఇవ్వాలంటూ కిన్నెర శ్యామ్‌తోపాటు మరో 26 మంది 2016లో హైకోర్టులో పిటిషన్ వేశారు. దానిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి ఒకేలా పరిహారం ఇవ్వాలని ఆదేశిస్తూ 2022 మార్చి 10న తీర్పు ఇచ్చారు. ఆ విచారణ సందర్భంగా భూసేకరణ అధికారి వర్సెస్ మేకల పాండు కేసులో గతంలో హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును సింగిల్ జడ్జి పరిగణనలోకి తీసుకున్నారు. అయితే సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాల్ చేస్తూ నల్లగొండ జిల్లా

మిగతా 2వ పేజీలో ▶



ఉదయ సముద్రం ప్రాజెక్టు పరిహారంలో..

ఉమ్మడి నల్లగొండ జిల్లా పానగల్ వద్ద ఉదయ సముద్రం ప్రాజెక్టు నిర్మాణం కోసం 1998 జనవరిలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. భూసేకరణ పరిహారాన్ని నిర్ణయిస్తూ అదే ఏడాది జూలైలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు. పట్టాభూములకు ఎకరానికి రూ.31,500 పరిహారం నిర్ణయించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన రైతులకు ఎకరానికి ఇంత అని కాకుండా, కొంతమొత్తం పరిహారం ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వ పరిహారంపై సంతృప్తి చెందని పట్టాదారులు పలుమార్లు కోర్టును ఆశ్రయించగా పరిహారం ఎకరానికి రూ.1,10,000కు పెరిగింది. ఈ క్రమంలో తమకు కూడా పరిహారాన్ని పెంచాలంటూ 2011 నుంచి 2015 వరకు అసైన్డ్‌దారులు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. స్పందన రాకపోవడంతో కోర్టును ఆశ్రయించారు.

న్యూస్‌రీల్

ఇక్కడ డిపాజిట్ల కంటే రుణాలు ఎక్కువ



తెలంగాణలో బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయని.. డిపాజిట్ల కంటే ఎక్కువగా రుణాలు ఇవ్వడం మంచి పనితీరుకు నిదర్శనమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

- వివరాలు 16లో▶

వడివడిగా మెడికల్ కాలేజీలు



కొత్తగా ఏర్పాటు చేయనున్న 9 వైద్య కళాశాలల పనులను వేగవంతం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు ఉన్నతాధికారులను ఆదేశించారు.

- వివరాలు 16లో▶







కేసీఆర్ రాజీనామా పత్రం తీస్కొని రా..

నిధులపై చర్చిద్దాం..!

మంత్రి కేటీఆర్ ఆరోపణలపై బీజేపీ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్

మేం నేరుగా సీఎంతో మాట్లాడతాం.. అన్ని ఆధారాలతో నిరూపిస్తాం

- ఉపాధి హామీ, గ్రామ పంచాయతీలకు కేంద్రమిచ్చిన నిధులను దారిమళ్లించారు
- 22 నోటిఫికేషన్లు ఇచ్చినా ఒక్క ఉద్యోగమూ భర్తీ చేయలేదని మండిపాటు.. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ సమ్మేళనాలు

8లో



11న రాష్ట్రానికి మాణిక్‌రావ్

- రెండు రోజుల పాటు పర్యటించనున్న రాష్ట్ర కాంగ్రెస్ నూతన ఇన్‌చార్జి
- పీసీసీ చీఫ్, సీఎల్పీ నేతతో విడివిడిగా సమావేశం
- అనుబంధ సంఘాలు, జిల్లా అధ్యక్షులతోనూ చర్చలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులైన మాణిక్‌రావ్ ఠాక్రే తొలి పర్యటన ఖరారైంది. ఈ నెల 11, 12 తేదీల్లో ఆయన హైదరాబాద్‌లో పర్యటించి.. పీసీసీ చీఫ్ నుంచి జిల్లా అధ్యక్షుల దాకా వరుసగా సమావేశం కానున్నారు. ఢిల్లీ నుంచి రానున్న ఆయన.. రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులతో భేటీల తర్వాత నేరుగా మళ్లీ ఢిల్లీకి వెళ్లనున్నారు. అక్కడ హైకమాండ్ పెద్దలకు

మిగతా 8వ పేజీలో ▶



గ్రూప్-1 మెయిన్స్ సన్నద్ధతపై సందిగ్ధం!

మూడు నెలలు కావస్తున్నా వెలువడని ప్రిలిమ్స్ ఫలితాలు



- మెయిన్స్‌కు అర్హత విషయంలో అభ్యర్థుల్లో ఉత్కంఠ
- ఇప్పటికే వివిధ కేటగిరీల్లో ఇతర ఉద్యోగాలకు దరఖాస్తులు షురూ..
- దీంతో ఏ కొలువుకు సిద్ధమవ్వాలో తెలియని పరిస్థితిలో అభ్యర్థులు

సాక్షి, హైదరాబాద్: గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి మూడు నెలలు కావస్తున్నా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఇప్పటికీ ఆ ఫలితాలను ప్రకటించలేదు. దీంతో పరీక్ష రాసిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు సన్నద్ధం కావాలా? వద్దా? అనే అంశాన్ని తేల్చుకోలేక సతమతమవుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ లేదా మే నెలలో మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ఇప్పటికే ప్రాథమికంగా వెల్లడించింది. ఈ క్రమంలో గడువు దగ్గర పడుతుండగా.. ప్రిలిమ్స్ ఫలితాలను ఇంకా ప్రకటించకపోవడంతో అభ్యర్థులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4 కొలువులతో పాటు ఇతర కేటగిరీల్లో పోస్టుల ప్రకటనలు పెద్ద సంఖ్యలో విడుదలయ్యాయి. ప్రస్తుతం

మిగతా 17వ పేజీలో ▶



కుప్పకూలిన బతుకులు

- కూకట్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న భవనం స్లాబ్ కూలి ఇద్దరు దుర్మరణం
- సెంట్రింగ్ పనుల్లో లోపమే కారణం?
- అనుమతులకు మించి అంతస్తుల నిర్మాణం!

7లో



క్లుప్తంగా...

మాస్టర్‌ప్లాన్ వెనక్కు తీసుకోవాలి: తరుణ్‌ఛుగ్



సాక్షి, హైదరాబాద్: రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి రియల్టర్లకు లబ్ధి చేకూర్చే కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌ను వెనక్కు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్ ఛుగ్ డిమాండ్ చేశారు. రైతులు, బీజేపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జీ ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయనడానికి సంకేతమ న్నారు. కామారెడ్డిలో రైతులు, పార్టీ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన బండి సంజయ్‌ను అరెస్టు చేయడాన్ని ఖండించారు.

ప్రజాభిప్రాయం మేరకే మాస్టర్ ప్లాన్ ముసాయిదా

రైతుల పక్షాన నిలబడతాం: కోదండరాం



కామారెడ్డి క్రైం: ప్రజాభిప్రాయం మేరకే కామారెడ్డి మాస్టర్ ప్లాన్ ముసాయిదా సిద్ధం చేయాలని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం డిమాండ్ చేశారు. ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటే కామారెడ్డిలో జరిగిందే ఎక్కడైనా జరుగుతుందన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డికి చెందిన పయ్యావుల రాములు కుటుంబాన్ని శనివారం కోదండరాం పరామర్శించారు. రైతుల పట్ల నాయకులు, అధికారుల తీరు సరిగా లేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. రాములు కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వి.పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు.

హైకోర్టును ఆశ్రయించిన రామేశ్వర్ పల్లి రైతులు

మాస్టర్ ప్లాన్‌ను వ్యతిరేకిస్తూ రిట్ పిటిషన్

కామారెడ్డి టౌన్: కామారెడ్డి పట్టణ మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా తమ గ్రామాన్ని రిక్రియేషనల్ జోన్‌గా గుర్తించడాన్ని సవాల్ చేస్తూ కామారెడ్డి మున్సిపల్‌లో విలీనం అయిన 2వ వార్డుకు చెందిన రామేశ్వరపల్లి గ్రామస్తులు శనివారం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు ఈనెల 9న విచారించనున్నట్లు రైతుల తరఫున న్యాయవాది టి.సృజన్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ కేవలం రైతుల పట్టా భూములను ఇబ్బంది పెట్టే విధంగానే ఉందన్నారు.

11న ఓసీల సమస్యలపై ఢిల్లీలో జాతీయ సదస్సు

ముషీరాబాద్: ఓసీల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 11న ఢిల్లీలోని జాట్ భవన్‌లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదల కోసం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సుప్రీం కోర్టు సమర్థించడం హర్షణీయమని పేర్కొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఓర్వలేనితనంతో రివ్యూ పిటిషన్‌ను వేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. 70 ఏళ్లుగా ఇతర వర్గాలకు అమలవుతున్న రిజర్వేషన్లను తాము ఎన్నడూ వ్యతిరేకించలేదన్నారు.

రైతులకు వి'పత్తి'!

దిగుబడి పడిపోయి, ధర తగ్గి అన్నదాతల గగ్గోలు.. అగ్గువకు అమ్మలేక ఇళ్లు, కొట్టాల్లో పత్తి నిల్వ

సాక్షి ప్రతినిధి, వరంగల్/ సాక్షి, హైదరాబాద్/సాక్షి నెట్‌వర్క్: రాష్ట్రవ్యాప్తంగా చాలామంది రైతుల ఇళ్లు ఇరుగ్గా మారిపోయాయి.. ఇంటి ఆవరణలు, పశువుల కొట్టాల్లో కూడా జాగా లేకుండా పోయింది.. ఉన్నట్టుండి ఇలా అయిపోవడానికి కారణం 'పత్తి' తెచ్చిన తంటాలే. అసలే అడ్డగోలు పెట్టుబడులు, పైగా తగ్గిన దిగుబడితో ఆందోళనలో ఉన్న రైతులకు పత్తి ధరలు తగ్గిపోవడం అశనిపాతంగా మారింది. తక్కువ ధరకు అమ్ముకుని అప్పులు మిగుల్చుకోలేక.. ఎక్కువ ధర ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూ.. పత్తిని ఇళ్ల వద్ద, కొట్టాల్లో నిల్వ చేసుకుంటున్నారు. వాస్తవానికి ఈ సమయానికల్లా వానాకాలం పత్తి అమ్మేసుకుని, యాసంగి పంటపై దృష్టిపెట్టే రైతులు.. ఈసారి ఇంకా పంటను విక్రయించకుండా ఎదురుచూస్తున్నారు. దీనితో కాటన్, జిన్నింగ్ మిల్లులు బోసిపోయి కనిపిస్తున్నాయి.

అమ్మింది 3.17 లక్షల టన్నులే..

మార్కెట్లో గత ఏడాది పత్తికి గరిష్ఠంగా క్వింటాల్‌కు రూ.13 వేలకుపైగా ధర పలికింది. ఈ క్రమంలో వరిసాగు తగ్గించి, పత్తి పెంచాలని ప్రభుత్వం రైతులకు సూచించింది. అయితే సీజన్ ప్రారంభంలో భారీ వర్షాలు పడటంతో పలుచోట్ల మొదట వేసిన పత్తి విత్తనాలు కుళ్లిపోయాయి. దాంతో రైతులు మళ్లీ విత్తనాలు వేశారు. మరోవైపు అధిక వర్షాలు కొనసాగడంతో పత్తి దిగుబడి కూడా తగ్గింది. ఎకరాకు 10 క్వింటాళ్లకుపైగా దిగుబడి రావాల్సి ఉన్నా.. ఐదారు క్వింటాళ్లే వచ్చిందని రైతులు చెప్తున్నారు. మొత్తంగా రాష్ట్రంలో సుమారు 50 లక్షల ఎకరాల్లో పత్తి వేయగా.. 26 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. అందులో జనవరి మూడో తేదీ నాటికి మార్కెట్‌కు కేవలం 3.17 లక్షల టన్నులే వచ్చిందని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు చెప్తున్నారు. మిగతా పత్తినంతా రైతులు నిల్వ చేసుకున్నట్టు వివరిస్తున్నారు.

బోసిపోయిన మిల్లులు

రాష్ట్రవ్యాప్తంగా 350 మిల్లుల్లో రోజూ పత్తిని జిన్నింగ్ చేయాలంటే.. కనీసం 4 లక్షల క్వింటాళ్ల పత్తి మార్కెట్లకు రావాలి. ప్రస్తుతం అందులో సగం కూడా రావడం లేదని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు చెప్తున్నాయి. దీనితో మార్కెట్ యార్డులు, కాటన్, జిన్నింగ్ మిల్లులు వెలవెలబోయి కనిపిస్తున్నాయి.

తగ్గిన ధర.. మళ్లీ పెరుగుతుందనే ఆశలు

గత ఏడాది పత్తి ధర రూ.13 వేలు కూడా దాటింది. 6 నెలల కిందటి వరకు కూడా క్వింటాల్‌కు రూ.10 వేలు పైన పలికినా.. తర్వాత తగ్గిపోయింది. ప్రస్తుతం రకాన్ని బట్టి క్వింటాల్ రూ.6,200 నుంచి రూ.8,300 మధ్య కొనుగోలు చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కొన్నిచోట్ల వ్యాపారులు రూ.6 వేల వరకే చెల్లించారు. దీనితో ఆందోళనలో పడ్డ రైతులు భవిష్యత్తులో మంచి ధర వస్తుందన్న ఆశతో నిల్వ చేసుకున్నారు. ఖమ్మం, నల్లగొండ వంటి జిల్లాల్లో మాత్రం కొంతమేర పత్తి మార్కెట్‌కు వస్తోంది. గత శుక్రవారం వరంగల్ ఎనుమాముల మార్కెట్లో పత్తి ధర గరిష్టంగా క్వింటాల్‌కు రూ.8,170గా నమోదైంది. ఆదిలాబాద్ మార్కెట్‌లో రూ.8,150, ఖమ్మం, జమ్మికుంట మార్కెట్లలో రూ.8,300 పలికింది. ఈ క్రమంలో సంక్రాంతి తర్వాత క్వింటాల్‌కు ధర రూ.10 వేలు దాటుందని రైతులు ఆశిస్తున్నారు. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక క్యాండీ (గింజలు తీసిన 3.56 క్వింటాళ్ల పత్తి) ధర రికవరీ అవుతోంది. గతేడాది జూన్, జూలై వరకు రూ.1,10,000గా ఉన్న క్యాండీ ధర తర్వాత రూ.52 వేలకు పడిపోయింది. ప్రస్తుతం రూ.62 వేలు దాటింది. త్వరలో ఇది రూ.90 వేలకు చేరుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పత్తి గింజల ధర కూడా పెరుగుతోందని.. ఈ లెక్కన పత్తి ధర పెరుగుతుందని అంటున్నాయి.





→ సంగారెడ్డి జిల్లా జరాసంఘం మండలం బొప్పన్‌పల్లికి చెందిన రైతు రాములు ఇంట్లో పరిస్థితి ఇది. దిగుబడి వచ్చిన పత్తిని అమ్ముకుందామంటే సరైన ధర రాక ఇంట్లోనే నిల్వచేసుకున్నాడు. ఉన్న రెండు గదుల్లోనూ పత్తి నిండిపోవడంతో.. దానికి ఓ పక్కన స్టవ్ పెట్టుకుని వంట చేసుకుంటున్నారు. ఆ కొంత స్థలంలోనే కుటుంబమంతా నిద్రపోతున్నారు.



రైతులు పత్తి విక్రయించకుండా నిల్వ చేసుకుంటుండటంతో పెద్దపల్లిలో వెలవెలబోతున్న కాటన్ జిన్నింగ్ మిల్లు

కౌలుకు తీసుకుని సాగు చేసి..

→ జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండికి చెందిన తుమ్మ రాజారెడ్డి తన పదెకరాలతోపాటు మరో పదెకరాలను కౌలు తీసుకొని పత్తిసాగు చేశాడు. రూ.15 లక్షల వరకు పెట్టుబడి అయింది. ఇప్పటికే కూలీలను పెట్టి 120 క్వింటాళ్ల పత్తి ఏరారు. కానీ గిట్టుబాటు ధర రాక విక్రయించకుండా నిల్వ చేశారు. చేనులో ఇంకా పత్తి ఉన్నా, చేతిలో డబ్బుల్లేక అలాగే వదిలేశాడు.



ఇంటి బయట ఎండా వానకు..

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన బీడ చిన్న లచ్చయ్య ఎనిమిది ఎకరాల్లో పత్తి వేశాడు. మార్కెట్లో ధర లేదని పత్తిని ఇలా ఇంటి బయట, వరండాలో ప్లాస్టిక్ కవర్లు కప్పి నిల్వ చేశాడు. ఎప్పుడు ధర పెరుగుతుందో, ఎప్పుడు అమ్ముతానో అని ఆవేదన చెందుతున్నాడు.





దేవుడిపై భారం వేశాం..

దిగుబడి వచ్చిన పత్తిని ఇంట్లో పెట్టుకున్నా. క్వింటాల్‌కు రూ.7,400 ధర ఇస్తామని వ్యాపారులు అంటున్నారు. ఈ ధరకు అమ్మితే సాగు ఖర్చులు కూడా రావు. దేవుడి మీదనే భారం వేసి మంచి ధర కోసం ఎదురుచూస్తున్నాం.

– ఇబ్రహీం బేగ్, కౌలు రైతు, కొప్పర్గ, బోధన్ మండలం, నిజామాబాద్ జిల్లా

ధర పెరిగితేనే అప్పు తీరుతుంది



మొదటి విడతలో తీసిన 8.5 క్వింటాళ్ల పత్తిని క్వింటాల్ రూ.8,500 చొప్పున అమ్మాను. ధర తగ్గడంతో రెండో విడతలో తీసిన 40 క్వింటాళ్ల పత్తిని ఇంట్లోనే నిల్వ చేశా. తక్కువ ధరకు పత్తి అమ్మితే పెట్టుబడి కోసం చేసిన అప్పు తీరే పరిస్థితి లేదు. ధర పెరిగితేనే అప్పు తీరుతుంది.

– బానోత్ బాల్యా, మాచినేనిపేట, జూలూరుపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అంతర్జాతీయ ఆర్థిక మాంద్యం ప్రభావంతోనే..



అంతర్జాతీయంగా ఆర్థికమాంద్యం ప్రభావం పత్తి మార్కెట్‌పై పడింది. చైనా పత్తి, దారం కొనడం నిలిపేయడంతో డిమాండ్, ధర తగ్గిపోయాయి. ధర తక్కువగా ఉండటం వల్ల రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురావడం లేదు.

– చింతలపల్లి వీరారావు, కాటన్ అసోసియేషన్, వరంగల్

త్వరలో ధరలు పెరిగే అవకాశముంది

''కొన్నిరోజుల మార్కెట్ ట్రెండ్ ప్రకారం త్వరలో పత్తి ధరలు పెరిగే అవకాశం ఉంది. వరంగల్, జమ్మికుంట, ఖమ్మం, ఆదిలాబాద్ మార్కెట్లలో శుక్రవారం రూ.8,170 నుంచి రూ.8,300 వరకు ధర వచ్చింది. గతేడాది ఈ సీజన్‌లో రూ.10 వేలకుపైగా రేటు ఉంది. బేల్స్, క్యాండీ, పత్తి గింజల ధరలు మెల్లగా పెరుగుతున్న నేపథ్యంలో సంక్రాంతి వరకు పత్తి ధరలు పెరుగుతాయి.

– మల్లేశం, జాయింట్ డైరెక్టర్ మార్కెటింగ్, వరంగల్


'లిక్కర్' అనుబంధ చార్జిషీట్‌పై 28న నిర్ణయం

- ఈడీ కేసుకు సంబంధించి ప్రత్యేక కోర్టు విచారణ
- దర్యాప్తు అంశాలు మీడియాకు లీకవుతున్నాయంటూ ఆగ్రహం
- నలుగురు నిందితుల జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంపై ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీటుపై అక్కడి రౌజ్ అవెన్యూ ప్రత్యేక కోర్టు శనివారం విచారణ చేపట్టింది. చార్జిషీటును పరిగణనలోకి తీసుకొనే అంశంపై ఈ నెల 28న నిర్ణయం తీసుకుంటామని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంకే నాగ్‌పాల్ తెలిపారు. అంతకుముందు ఈడీ తరపున న్యాయవాది నవీన్‌కుమార్ వాదనలు వినిపించారు. అనుబంధ చార్జిషీటులో 13,567 పేజీలు ఉన్నాయని.. నలుగురు వ్యక్తులు, ఏడు సంస్థలపై అభియోగాలను నమోదు చేశామని కోర్టుకు వివరించారు. తొలి చార్జిషీట్‌లో సమీర్ మహేంద్రుతోపాటు నాలుగు సంస్థలపై అభియోగాలు మోపగా.. అనుబంధ చార్జిషీట్‌లో విజయ్‌నాయర్, బినోయ్‌బాబు, అమిత్‌అరోరా, అభిషేక్ బోయినపల్లితోపాటు ఏడు సంస్థలను చేర్చామని తెలిపారు. అయితే చార్జిషీట్ పరిశీలనకు కనీసం 20 రోజుల సమయం పడుతుందని పేర్కొన్న న్యాయమూర్తి.. దీనిపై ఈ నెల 28న విచారణ చేపట్టి, నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఈడీ దర్యాప్తు అంశాలు ముందుగానే మీడియాకు లీక్ అవుతున్నాయంటూ న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.

జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

ఈ కేసులో అరెస్టయిన బినోయ్‌బాబు, విజయ్‌నాయర్, అభిషేక్ బోయినపల్లి, శరత్ చంద్రారెడ్డిలకు రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించారు. శనివారంతో వీరి కస్టడీ ముగియడంతో ఈడీ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. దీనితో ఈనెల 28 వరకూ వారి రిమాండ్ పొడిగిస్తున్నట్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. ఇక శరత్ చంద్రారెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణను ఈ నెల 20కు వాయిదా వేశారు.



సజ్జనార్ రాజకీయాల్లోకి వస్తున్నారా?
మళ్లీ ఖాకీ యూనిఫాం ఎప్పుడు వేసుకుంటారు?
సీనియర్ ఐపీఎస్ అధికారి ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో స్ట్రెయిట్ టాక్

కార్యదర్శిపై దాడి దారుణం

సాక్షి, హైదరాబాద్: గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీశ్ కుమార్‌పై జరిగిన దాడిని తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.రమేశ్ ఖండించారు. మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం రావల్కోల్ కార్యదర్శి సతీశ్‌పై శనివారం ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారని తెలిపారు.

19 లేదా 20న ప్రధాని మోదీ రాక!



సాక్షి, హైదరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 19న లేదా 20న రాష్ట్రానికి రానున్నట్టు తెలిసింది. పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను మోదీ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభిస్తారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి విజయవాడ మధ్య (కాజీపేట మీదుగా) ఈ ఎక్స్‌ప్రెస్‌ను నడుపుతారు. తర్వాత ఈ రైలును విశాఖపట్నం దాకా విస్తరించనున్నారు. గతంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను మోదీ ప్రారంభించిన నేపథ్యంలో.. తెలుగురాష్ట్రాల మధ్య నడపనున్న ఈ రైలును కూడా ఆయనే ప్రారంభిస్తారని చెబుతున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మోదీ ప్రసంగించే అవకాశాలున్నాయని పార్టీవర్గాల సమాచారం.

రుణ ఎగవేతదారుని ఇంట్లో సీబీఐ సోదాలు

సాక్షి, హైదరాబాద్/చాదర్‌ఘాట్: బ్యాంకు రుణం ఎగవేతకు సంబంధించి శనివారం హైదరాబాద్‌లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు. నగరంలో యమహా షోరూం నిర్వహిస్తున్న ఐజాజ్ ఖాన్ రుణం తీసుకుని చెల్లించకపోవడంతో కాలాడేరాలోని ఆయన నివాసంతోపాటు చంచల్‌గూడలోని బంధువుల ఇళ్లల్లో మొత్తం ఆరుచోట్ల అధికారులు ఏకకాలంలో దాడులు చేపట్టారు. ఓ జాతీయ బ్యాంకు నుంచి రుణాలు తీసుకుని చెల్లించకపోవడంతో సదరు బ్యాంకు అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు ఈ సోదాలు చేపట్టారు. దాదాపు 6 గంటల పాటు కొనసాగిన తనిఖీల్లో బ్యాంకు లావాదేవీలతోపాటు ఇతర కీలక ఆధారాలకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆయనపై గతంలోనూ పలు కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఐజాజ్ భార్య డాక్టర్ అంజూమ్ సుల్తానా ఓవైసీ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తున్నారు.



తనిఖీలు నిర్వహించి వెళ్తున్న అధికారులు

అసైన్డ్ భూములకూ సమానంగా పరిహారం

▶ మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక కలెక్టర్, మరికొందరు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనాన్ని ఆశ్రయించారు. దీనిపై ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున పి.భావనారావు, ప్రతివాదుల తరఫున శ్రీనివాస్‌రావు, కీర్తి వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని, సమానంగా పరిహారం ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం పూర్తిగా పరిహారం చెల్లించకుండానే భూమిని సేకరించడాన్ని తప్పుబట్టింది. ఈ ఆదేశాల మేరకు ప్రభుత్వం పరిహారం చెల్లించకుంటే మళ్లీ కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్లకు సూచించింది.

ఇదండీ సంగతి



పార్టీలో ఏమో గానీ.. యాత్ర బయట సంచలనాలు సృష్టిస్తోంది సార్!

డిజిటల్ అవార్డుల్లో 'బంగారు' తెలంగాణ

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలో పతకం ప్రదానం

సాక్షి, హైదరాబాద్: భూసార పరీక్షలను ఆధునిక సాంకేతిక సాయంతో విశ్లేషించి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించే లక్ష్యంతో స్టార్టప్‌ను ప్రోత్సహించిన తెలంగాణకు బంగారు పతకం లభించింది. 'డిజిటల్ ఇండియా అవార్డు 2022'లో 'డిజిటల్ ఇనిషియేటివ్స్ ఇన్ కొలాబరేషన్ విత్ స్టార్టప్స్'కేటగిరీలో ఆ పతకం వరించింది. డిజిటల్ వర్క్‌ఫోర్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు చొరవ చూపిన కేరళకు ప్లాటినమ్, డిజిటల్ డిపాజిట్ రీఫండ్ సిస్టమ్‌ను రూపొందించిన ఉత్తరాఖండ్‌కు వెండి పతకం లభించాయి. ఢిల్లీలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవి లంకా, ఐటీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ సుధీర్ కుమార్ జిందం, కృషితంత్ర స్టార్టప్ సీఈఓ సందీప్ కొండాజి అవార్డు స్వీకరించారు.

- డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా ప్రజలకు డిజిటల్ సేవలు అందుబాటులో తెచ్చేందుకు స్టార్టప్‌ల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ డిజిటల్ ఇండియా–2022 అవార్డులు అందజేశారు. మొత్తం ఏడు కేటగిరీల్లో ఈ అవార్డులు అందజేయగా, తెలంగాణకు 'స్మార్ట్ న్యూట్రియెంట్ మేనేజ్‌మెంట్ ఆఫ్ సాయిల్'కు అవార్డు దక్కింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఏటా ఈ అవార్డులను అందజేస్తోంది.

శరవేగంగా రైతుల చేతికి భూసార ఫలితాలు

పంట దిగుబడిలో భూసారం 60శాతం పాత్రను పోషిస్తుంది. దేశ వ్యాప్తంగా కేవలం 3887 ప్రభుత్వ భూసార పరీక్ష కేంద్రాలే ఉన్నాయి. దీంతో రైతులకు భూసార పరీక్ష కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, ఒకవేళ వ్యయ ప్రయాసలకోర్చి వెళ్లినా ఫలితాల కోసం వారం నుంచి నెల రోజుల పాటు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఒకవేళ ఫలితాలు చేతికందినా ఎలాంటి ఎరువులు వాడాలనే అంశంపై సలహాలు, సూచనలు అందడం లేదు. ఈ నేపథ్యంలో క్రిషితంత్ర స్టార్టప్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం 'క్రిషి రాస్తా'(రాపిడ్ ఆటోమేటెడ్ సాయిల్ టెస్టింగ్ విత్ ఆగ్రానమీ అడ్వైజరీ)కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఆపరేటర్లు లేదా టెక్నీషియన్లు భూసార నమూనాలను సేకరించి వివిధ రసాయనాల సాయంతో విశ్లేషించి భూసార పరీక్షల ఫలితాలకు ఒక ప్రత్యేక నంబరు ఇచ్చి వాటి వివరాలను రైతులకు ఎస్‌ఎంఎస్‌ల ద్వారా అందజేస్తారు. పరీక్ష ఫలితాలు, సూచనలు తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో అందుబాటులో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో క్రిషితంత్ర స్టార్టప్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం రైతు వేదికలో భూసార పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రంలో వేగంగా ఆటోమేటిక్‌గా భూసార పరీక్షలు చేసే పరికరాలు, రసాయనాలతో పాటు, ఈ పరికరాన్ని ఉపయోగించేందుకు అవసరమైన సిబ్బందిని కూడా ఏర్పాటు చేసింది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐకార్) మార్గదర్శకాలకు అనుగుణంగా భూసార శాంపిళ్లు సేకరించి క్రిషిరాస్తా ద్వారా విశ్లేషించారు. ఫలితాలతో నివేదికలు రూపొందించి, ఎలాంటి ఎరువులు వాడాలనే సలహాల సందేశాలను రైతులకు ఎస్‌ఎంఎస్‌ల రూపంలో పంపించారు. మహేశ్వరం, కడ్తాల్, కందుకూరు, ఆమన్‌గల్ మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో క్రిషి రాస్తాను ప్రయోగాత్మకంగా పరిశీలించి సంతృప్తికర ఫలితాలు సాధించారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు స్వీకరిస్తున్న రమాదేవి లంకా తదితరులు

కార్మిక హక్కులపై మోదీ ఉక్కుపాదం

ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్

హిమాయత్‌నగర్ (హైదరాబాద్): రాజ్యాంగం కల్పించిన కార్మిక హక్కులపై కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కార్ ఉక్కుపాదం మోపుతోందని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను ఒక పథకం ప్రకారం ధ్వంసం చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో 'రాజ్యాంగం, కార్మిక చట్టాల రక్షణకు మిలిటెంట్ పోరాటాల ఆవశ్యకత'అన్న అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌జిత్‌కౌర్ మాట్లాడుతూ రాజ్యాంగం కార్మిక హక్కులకు, చట్టాలకు రక్షణగా ఉండాలని, అటువంటి రాజ్యాంగాన్ని మోదీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులకు ఉరితాడుగా మార్చారన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని, ప్రైవేటులోనూ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సదస్సులో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యం.డి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, జాతీయ నాయకులు వి.యస్.బోస్, పి.జె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టే యత్నం

8న కామారెడ్డిలో టీపీసీసీ కిసాన్‌సెల్ పర్యటన.. కాంగ్రెస్ నేతలు కోదండరెడ్డి, అన్వేశ్‌రెడ్డి వెల్లడి

సాక్షి, హైదరాబాద్: మాస్టర్‌ప్లాన్ పేరుతో కామారెడ్డి పట్టణానికి చుట్టూ ఉన్న 1,200 ఎకరాల భూములను పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని.. ఆ మాస్టర్‌ప్లాన్ చుట్టుపక్కల భూములను బీఆర్‌ఎస్ నేతలు ఇప్పటికే కొనుగోలు చేశారని ఏఐసీసీ కిసాన్ సెల్ వైస్‌చైర్మన్ ఎం.కోదండరెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో శనివారం జరిగిన టీపీసీసీ కిసాన్‌సెల్ సమావేశం అనంతరం సుంకేట అన్వేశ్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి మాస్టర్‌ప్లాన్ బదులు సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రవేశపెడితే అక్కడ వేల ఎకరాల్లో సాగు జరుగుతుందని, వ్యవసాయాన్ని ప్రోత్సహించినట్టు అవుతుందని హితవు పలికారు. మాస్టర్‌ప్లాన్‌కు వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని, మోదీ ప్రవేశపెట్టిన నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు రోడ్లెక్కిన తర్వాత ఈ స్థాయిలో రైతులు బయటకు రావడం ఇదే తొలిసారన్నారు. ముసాయిదాను సవరించడమంటే మాస్టర్‌ప్లాన్‌ను ఫైనల్ చేయడమేనని, వెంటనే మాస్టర్‌ప్లాన్‌ను ఉపసంహరించుకున్నట్టు ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈనెల 8న మాస్టర్‌ప్లాన్ బాధితులకు భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ నేతలు కామారెడ్డిలో పర్యటించనున్నట్లు కోదండరెడ్డి తెలిపారు.


మన సంస్కృతి సాంప్రదాయాల ఉనికిపట్టు,
మన కుటుంబ విలువలకు మరో మెట్టు,
రామ్‌రాజ్ పంచెకట్టు.
ప్రతి తరానికైనా సంస్కారవంతమైన శైలిని అందిస్తుంది రామ్‌రాజ్
మీలో విశ్వాసాన్ని పెంచే రామ్‌రాజ్ పంచెకట్టు తో లోకాన్నే ఏలండి.
RAMRAJ
కాటన్
RAMRAJ
కాటన్ • లినెన్
భారతీయ సంస్కృతి
• పంచలు
• షర్ట్‌లు
• బనియన్లు
SCAN QR CODE FOR STORE LOCATION
HYDERABAD : AMEERPET | LAKDIKAPOOL | BODUPPAL | DILSUKH NAGAR | KOTHAPET | A.S.RAO NAGAR | SECUNDERABAD
TRIMULGHERRY | KUKKATPALLAY | HAYATH NAGAR | RANGA REDDY | CHAMBAPET | KONDAPPUR | MEHDIPATNAM | MADHAPUR
CHICKADPALLY | RANGAREDDY | CHINTAL | SHAD NAGAR | SIDDIPET | SANGAREDDY | ZAHEERABAD | MEDCHAL MALKAJGIRI
Available at Ramraj Cotton Showrooms and All Leading Textile Shops | shop online @ www.ramrajcotton.in



ఒకడి గర్వము వానిని తగ్గించును.
వినయ మనస్కుడు ఘనత నొందును.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం
దక్షిణాయనం, హేమంత ఋతువు
పుష్యమాసం, తిథి: బ.విదియ పూర్తి (24గంటలు)
పుష్యమి తె.4.42 వరకు (తెల్లవారితే సోమవారం),
తదుపరి ఆశ్లేష, నక్షత్రం: పుష్యమి తె.4.42 వరకు
(తెల్లవారితే సోమవారం), తదుపరి భరణి,
వర్జ్యం: ఉ.10.56 నుండి 12.42 వరకు,
దుర్ముహూర్తం: సా.4.07 నుండి 4.51 వరకు,
అమృతఘడియలు: రా.9.46 నుండి 11.22 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం : 5.37
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

అప్పటి కాంగ్రెస్ ఏదీ?

దేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా ఏలిన కాంగ్రెస్ పార్టీ గత దశాబ్ద కాలంగా బాగా బలహీనపడుతున్నట్టు వివిధ ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయి. సామ్యవాద, లౌకిక, విధానాలను అమలు పరిచే కారణంతో పనిచేసిన అలనాటి కాంగ్రెస్ పార్టీకీ, ఇప్పటి పార్టీకీ ఎంత తేడా? అసలప్పటి కాంగ్రెస్ పార్టీ ఇంకా మిగిలి ఉందా? మల్లిఖార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీకి జవసత్త్వాలు తేగలరా? తేనిస్తారా?

అభిప్రాయం



వనం జ్వాలా నరసింహారావు

ప్రస్తుత కాంగ్రెస్ పార్టీని చూస్తుంటే ఒకప్పటి కాంగ్రెస్ పార్టీయేనా ఇది అనిపిస్తుంది. పాత కాంగ్రెస్‌లో నిర్ణయాలు మెజార్టీ సభ్యుల ఆమోదంతో తీసుకున్న వైనప్పటికీ, సంఖ్యా పరంగా మైనార్టీ ఆలోచనలను, సూచనలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో గౌరవించేవారు. వాస్తవానికి భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావం జరిగినప్పటినుంచి కూడా, మోడరేట్లనీ, అతివాదులనీ భిన్నాభిప్రాయాలవారు ఉన్నప్పటికీ, స్వాతంత్ర్య సాధన లక్ష్యంతో కలిసిమెలిసి పనిచేసేవారు. స్వాతంత్ర్యం వచ్చిన పిదప కూడా కాంగ్రెస్ పార్టీలోని అతివాద, మితవాద భిన్నాభిప్రాయాల వారందరు కలివిడిగా జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో పనిచేశారు.

నాటి పరిస్థితుల్లో పార్టీపరంగా ఆయన అవలంబించిన మధ్యేమార్గం చక్కగా పనిచేసింది. ఆయన మరణానంతరం, పార్టీలోని బలీయమైన మైనార్టీ మితవాద, సామ్యవాద వ్యతిరేక, లౌకిక వ్యతిరేక శక్తులు; అభివృద్ధి మార్గాన్ని అనుసరిస్తున్న నాటి ప్రధాన మంత్రికి అడ్డంకులు, అవరోధాలు కలిగించడంతో, భారత జాతీయ కాంగ్రెస్‌లో చీలికొచ్చింది. దరిమిలా కాంగ్రెస్ (ఐ) ఆవిర్భవించి, చాలా కాలందాకా దేశ రాజకీయాల్లో కీలకమయింది. 137 ఏళ్ల తరువాత ఇప్పుడు దాని మనుగడే ప్రశ్నార్థకం అయింది. సామ్యవాద, లౌకికవాద విధానాలను గట్టిగా సమర్థించక పోవడమే దీనికి కారణమా?



భారత జాతీయ కాంగ్రెస్‌లో విభేదాలు స్వాతంత్ర్య పూర్వ కాలం నుంచీ ఉన్నవే. అయినా అందరూ కాంగ్రెస్ గొడుగు కింద పనిచేసి, పార్టీ బలపడేందుకు కృషి చేశారు. ఆ రోజుల్లో 'సిండికేట్'గా సంబోధించబడే కాంగ్రెస్ నాయకులైన మొరార్జీ దేశాయ్, ఎస్‌కే పాటిల్, అతుల్య ఘోష్, నిజలింగప్ప (పార్టీ అధ్యక్షుడు), కామరాజ్ నాడార్, సంజీవరెడ్డి లాంటి వారితో, పార్టీలో అతివాదులుగా ముద్రపడిన వారు బహిరంగంగానే విభేదిస్తుండేవారు. బ్యాంకులను జాతీయం చేయడానికి అతివాదులు మద్దతిస్తే, సిండికేట్ వర్గం వ్యతిరేకించింది. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నాయకత్వాన్ని పూర్తిగా బలపరుస్తున్న వర్గంవారు... 'సామ్యవాద–లౌకికవాద' విధానాలకు సిండికేట్ వర్గం వ్యతిరేకమనే భావనకొచ్చారు.

ఈ నేపథ్యంలో ఇందిరాగాంధీ సూచించిన వీవీ గిరి పేరును గానీ, జగజ్జీవన్ రాం పేరును గానీ పరిగణనలోకి తీసుకోకుండా నీలం సంజీవరెడ్డి పేరును రాష్ట్రపతి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాడు నిజలింగప్ప. తను సూచించిన అభ్యర్థిని కాకుండా వేరే వ్యక్తిని పార్లమెంటరీ బోర్డ్ ఎంపిక చేయడాన్నీ, దాని వెనుక ఉన్న ఉద్దేశాన్నీ తప్పుబట్టారు ఇందిరాగాంధీ. రాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేయాల్సిన విషయంలో ఏకాభిప్రాయం ముఖ్యమని తేల్చిచెప్పారామె. భవిష్యత్‌లో తాను తీసుకోదలచిన ఆర్థికపరమైన విధానాల అమలు బాధ్యతను మొరార్జీ మీద మోపలేనంటూ ఆయన్ను ఆర్థిక శాఖనుంచి తొలగించారు. మొరార్జీ రాజీనామా చేశాడు. 1969 జులై 19న దేశంలోని 14 భారీ వాణిజ్య బాంకులను జాతీయం చేయాలని ఇందిరాగాంధీ తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు దారితీస్తే... వామ పక్షాల సంపూర్ణ మద్దతు లభించిందామెకు.

వీవీ గిరి స్వతంత్ర అభ్యర్థిగా, వామ పక్షాల మద్దతుతో, రాష్ట్రపతి పదవికి పోటీకి దిగారు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న నిజలింగప్ప, తమ పార్టీ ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తున్న స్వతంత్ర, జనసంఘ్ (ఒకప్పటి భారతీయ జనతా పార్టీ) పార్టీల నాయకులకు, సంజీవరెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతు కోరుతూ లేఖ రాయడాన్ని తప్పుపట్టారు ఇందిరాగాంధీ. ఆమె పక్షాన ఫకృద్దీన్ అలీ అహ్మద్, జగ్జీవన్ రాం కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్, శాసనసభ సభ్యుల ఓటర్లకు ఆత్మ ప్రబోధం మేరకు, రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేయమని పిలుపివ్వడం జరిగింది. రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటుహక్కు ఉన్న కాంగ్రెస్ పార్టీ వారందరికీ ఇందిరాగాంధీ 1969 ఆగస్ట్ 18న లేఖ పంపుతూ... 'సరళీకృత, సామ్యవాద, ఆర్థిక సంస్కరణలను తేవాలనీ, అమలుచేయాలనీ అనుకున్నప్పుడల్లా, స్వప్రయోజన పరులు వాటిని వ్యతిరేకిస్తుంటారు' అని పేర్కొని, వారందరి మద్దతు కోరారు. పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా పనిచేశారని జగ్జీవన్ రాం, ఫకృద్దీన్ అలీ అహ్మద్ లకు కాంగ్రెస్ అధ్యక్షుడు నోటీసులు పంపారు. అధ్యక్షుడు ఇచ్చిన నోటీసును వారు సవాలు చేశారు. వీవీ గిరి రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో పార్టీపై ఇందిరాగాంధీకి ఉన్న ఆధిక్యత రుజువైంది.

తమిళనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఇందిరాగాంధీ మద్దతుదారుడైన సి. సుబ్రహ్మణ్యం రాజీనామా చేయడంతో... దాన్ని సాకుగా చూపి, ఆయన్ను వర్కింగ్ కమిటీ సభ్యుడుగా కొనసాగే విషయంలో పేచీ పెట్టారు నిజలింగప్ప. నిజలింగప్ప తీసుకుంటున్న చర్యలు ఐక్యతా ఒప్పందానికి విరుద్ధమైనవని పేర్కొంటూ, ఇందిరాగాంధీ, వై బి చవాన్, జగ్జీవన్ రాం, ఫకృద్దీన్ అలీ అహ్మద్, ఉమాశంకర్ దీక్షిత్, సి. సుబ్రహ్మణ్యంలు సంయుక్తంగా లేఖను అధ్యక్షుడికి పంపారు.

ఆ లేఖలో, సామ్య వాద, లౌకిక, అభివృద్ధికర విధానాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు జరిపేందుకు పార్టీ ప్రజల మద్దతు కూడగట్టుకోవాలనీ, అందుకు పార్టీకి కొత్త అధ్యక్షుడు కావాలనీ, అధ్యక్ష ఎన్నిక జరగాలనీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగడానికి ఒకరోజు ముందర, 1969 నవంబర్ 1న, సి. సుబ్రహ్మణ్యం, ఫకృద్దీన్ అలీ అహ్మద్‌లను సభ్యులుగా తొలగిస్తూ నిజ లింగప్ప ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంతో, ఇందిర మద్దతుదార్లు సమావేశానికి హాజరు కాకుండా, ఆమె ఇంట్లో సమావేశమయ్యారు. నవంబర్ 12న ఇందిరా గాంధీని పార్టీ నుంచి బహిష్కరించే చర్యలు నిజలింగప్ప చేపట్టడంతో, చీలికకు రంగం పూర్తిగా సిద్ధమయింది. ఇందిర మద్దతుదారులు, నిజలింగప్ప ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తప్పుబట్టి, నవంబర్ చివరి వారంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సమావేశాలను నిర్వహించి, సి. సుబ్రహ్మణ్యంను తాత్కాలిక అధ్యక్షుడుగా ఎన్నుకోవడంతో భారత జాతీయ కాంగ్రెస్ చీలిపోయింది.

ఎమర్జెన్సీ అనంతరం 1977 మార్చ్ 16 – 20 మధ్యన జరిగిన ఎన్నికలలో ప్రతి పక్షాలన్నీ ఏకమయ్యాయి. దీంతో ఆమె నియోజక వర్గంలోనూ, దేశవ్యాప్తంగానూ ఓడిపోయారు. ఓటమితో కుంగిపోకుండా... పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన వారిలో సగం మందికి పైగా తన వెంట ఉంచుకుని, మరోమారు కాంగ్రెస్ పార్టీని చీల్చి, కాంగ్రెస్ (ఐ)ని స్థాపించారు ఇందిర. అచిరకాలంలోనే ప్రధాని పదవిని చేపట్టారు మళ్లీ. ఇప్పుడున్నది ఆమె చీల్చి స్థాపించిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ (ఐ) నే కానీ స్వాతంత్ర్య కాలంనాటి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కాదంటే అతిశయోక్తి కాదేమో!

ఆ తరువాత రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, సీతారాం కేసరి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అస్తిత్వాన్ని పూర్తిగా కోల్పోకుండా కొంత మనుగడ సాధించినప్పటికీ పూర్వ వైభవాన్ని సంతరించుకోలేకపోయింది. క్రమేపీ క్షీణించసాగింది. తెలుగు రాష్ట్రాలతో సహా చాలా రాష్ట్రాలలో మొదటినించీ పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవారిని దూరంగా పెట్టడమో, ఇతర పార్టీల వారిని చేర్చుకుని అందలం ఎక్కించడమో చేయడంతో పార్టీ ఉనికి ప్రశ్నార్థకం అయిపోయింది.

ఏదెలా ఉన్నా, సైద్ధాంతిక విభేదాలతో సామ్యవాద, లౌకిక, విధానాలను అమలు పరిచే కారణంతో పనిచేసిన అలనాటి కాంగ్రెస్ పార్టీకీ, ఇప్పటి పార్టీకీ ఎంత తేడా? అసలప్పటి కాంగ్రెస్ పార్టీ ఇంకా మిగిలి ఉందా? ఏదీ అప్పటి సామ్యవాద, లౌకిక కాంగ్రెస్ పార్టీ? హిమాచల్ ప్రదేశ్‌లో ఆ పార్టీ గెలుపుతో ఇంకా కొంత ఆశ! ఎనిమిది పదుల వయసులో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మల్లిఖార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీకి జవసత్త్వాలు తేగలరా? తేనిస్తారా? పార్టీలో నిర్ణయాధికారం ఆయనదవుతుందా? గాంధీ–నెహ్రూ కుటుంబ వారసత్వం చేతిలోని అధిష్ఠానం అలా కానిస్తుందా? కోటి రూకల ప్రశ్న.

వ్యాసకర్త సీఎం చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ । తెలంగాణ

సైన్స్ – విశ్వాసం

ఈ విశ్వం సైన్స్ సూత్రాలపై ఆధారపడి మనుగడ సాగిస్తోంది. వ్యక్తిగతమైన విశ్వాసాలను పక్కన పెట్టి సశాస్త్రీయంగా ఆలోచించిన దేశాలూ, జాతులూ అభివృద్ధిలో ముందున్నాయి. అలా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సంప్రదాయవాదులు అధికారం చేపట్టి శాస్త్రీయంగా ఆలోచించేవారినీ, ప్రశ్నించే వారినీ దైవ దూషకులుగా చిత్రించడం ప్రమాదకరం. భారత్‌లో ఇప్పుడు జరుగుతున్నది ఇదే.

విశ్లేషణ



ప్రొ॥ కంచ ఐలయ్య షెపర్డ్

ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ 2014లో ఢిల్లీలోనూ అనేక రాష్ట్రాల్లోనూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సైన్స్‌కీ, విశ్వాసానికీ మధ్య ఘర్షణ దాదాపుగా జాతీయ రాజకీయాల్లో కేంద్ర స్థానాన్ని ఆక్రమించింది. తమను తాము పూర్తిగా మతపరమైన వారిగా పరిగణించుకుంటూనే ప్రత్యేకించి హిందువు లేదా ముస్లిం విశ్వాసాలను విమర్శించేవారు వెనువెంటనే రాజకీయీకరణకు గురైపోయారు. మనోభావాలను గాయపర్చేవారిపై న్యాయపరమైన వ్యాజ్యాలు దేశంలో ఎన్నో రెట్లు పెరిగిపోయాయి. విశ్వాసం జాతి ముఖ్యమైన విలువగా ముందుకొచ్చింది. మానవ చింతనా ప్రక్రియగా సైన్స్‌ని ఏమాత్రం సీరియస్‌గా తీసుకోవడం లేదు. అలాగే దాన్ని జాతీయాంశంగానూ పరిగణించడంలేదు.

వ్యక్తిగత చింతన అవసరం

దేశంలో సాధారణ వాతావరణం ఇలా ఉండగా, జనవరి 3న సైన్స్ కాంగ్రెస్‌ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తూ... భారత దేశం మరింతగా సృజనాత్మక శాస్త్రాన్ని పెంపొందించాలని చెప్పారు. అయితే సైన్స్ వర్సెస్ విశ్వాసం (మత విశ్వాసం) ప్రాతిపదికన రేగుతున్న ప్రతి ఘర్షణలోకి తన పార్టీ వ్యక్తులు తలదూర్చవద్దని ఆయన హెచ్చరించకపోతే, ఇక సృజనాత్మక సైన్స్ ఎలా అభివృద్ధి చెందుతుంది? తమ సజీవ చరిత్రలో సైన్స్, విశ్వాసం మధ్య ఘర్షణ నెలకొంటున్నప్పుడు ఆరెస్సెస్/బీజేపీ కార్యకర్తలు, నేతలు సైన్స్‌ని బలపర్చడం మనం చూడలేదు. తమ శ్రేణులలో వ్యక్తిగత చింతనను వీరు అనుమతించలేదు. చైనా, రష్యన్ కమ్యూనిస్టు పార్టీలు సరిగ్గా దీనికి వ్యతిరేకంగా వ్యవహరించాయి. వ్యక్తిగత విశ్వాసం ప్రాతిపదికపై చేసే ఎటువంటి ఆలోచననూ అనుమతించలేదు. అధికారంలో ఉండగా ఆ పని చేసినందుకు అది సృష్టించగలిగిన సమస్యలను సృష్టించింది కూడా. అరబ్ పాలకులు లేదా పాకిస్తాన్, లేదా అఫ్గానిస్తాన్ పాలకులు... వ్యక్తులు లేదా బృందాలకు చెందిన సైన్స్ కేంద్రక భావజాల వైఖరిని ఎన్నడూ బలపర్చలేదు. వారు తమదైన స్వయంగా అభివృద్ధి చేసుకున్న సైన్స్‌ను కలిగి ఉన్నారా? లేదు. వారు ఇప్పుడు పూర్తిగా పాశ్చాత్య సైన్స్ లేదా చైనా సైన్స్‌పై ఆధారపడుతున్నారు. ప్రస్తుత ధోరణి ఇలాగే కొనసాగితే, భారత్ కూడా అదే ఉచ్చులో పడి సైన్స్ ఉనికి లేని పూర్తి విశ్వాసంతో నిండిన దేశంగా కొనసాగుతుంది.



విశ్వాసమే జాతీయవాదమని, శాస్త్రీయ చింతన జాతి వ్యతిరేకమనే ధోరణి దేశంలో పెరుగుతోంది. అదే సమయంలో సమీప భవిష్యత్తులో చైనాను, పాశ్చాత్య దేశాలను సవాలు చేయగలిగే స్థాయికి భారత్ అభివృద్ధి చెందుతోందని కూడా వీరు చెబుతున్నారు. శాస్త్రీయ చింతనను చంపేయడం ద్వారా, లేదా పిల్లల్లో, పెద్దల్లో ప్రశ్నించే తత్వాన్ని చంపేయడం ద్వారా ప్రాచీనతే భారత నాగరికత అని అదే జాతి భవిష్యత్ ఎజెండాగా ఉండాలని వారు కృతనిశ్చయంతో ఉంటున్నట్లు కనిపిస్తున్నారు. శాస్త్రీయమైన ప్రతిదాన్నీ దైవదూషణగా భావించే మధ్యప్రాచ్య చింతనతో మానసికంగా వీరు పోటీ పడుతున్నట్లుంది.

ఆలోచించే మనసుపై ఆంక్షలా?

ఈ క్రమంలో వీరు మర్చిపోతున్నది ఏమిటంటే, మానవ జీవితమే శాస్త్ర ప్రక్రియతో ప్రారంభమైందనీ, పిల్లలను శాస్త్రీయ దృక్పథంతో పెంచడంతోనే సైన్సూ వృద్ధి చెందుతుందనీ. ఉదాహరణకు, ఒక శిశువు పుట్టినప్పుడు పాలు ఇవ్వడం లేక ఇతర ఆహార పదార్థాలను అందించడం శాస్త్రీయ ప్రక్రియ. పాలు పట్టే దశ నుంచి ఆహారం తీసుకునే దశ వరకు శిశువు జీవితంలోకి విశ్వాసం ప్రవేశించలేదు. తల్లితండ్రుల విశ్వాసానికి సంబంధించిన పూజ లేదా ప్రార్థన వంటి విశ్వాసాల ద్వారా లేక విద్యాబోధనలో నిర్దిష్ట శిక్షణా ప్రక్రియ ద్వారా పిల్లల మనస్సులో విశ్వాస భావన ప్రారంభమవుతుంది. గురుకులాలు, మదరసాలు చారిత్రకంగా చేసింది ఇదే. సైన్స్‌ను బోధించడం అనే భావనే వీటిలో లేదు. కానీ ఆధునిక పాఠశాల విభిన్నమైనది.

ఆధునిక పాఠశాల వ్యవస్థ ప్రధానంగా సైన్స్ బోధనకు సంబంధించినది. అలాగే కొంతమేరకు విశ్వాసాలకు సంబంధించిన అంశాలు కూడా దీంట్లో భాగమై ఉంటాయి. పాఠశాల బోధనలో విశ్వాసమే ముఖ్యాంశంగా మారిపోతే, మానవ మనస్సు శాస్త్రీయ ప్రయోగశాలల్లో పని చేయలేదు. ఎందుకంటే విశ్వాసం ప్రయోగాన్ని ఆమోదించదు. విశ్వాసం వైపే పూర్తిగా మొగ్గు చూపిన ప్రస్తుత రాజకీయ ధోరణి ప్రయోగాన్ని అంగీకరించదు. విశ్వాసం కలిగిన మనస్సులు భారత్‌ను పాలిస్తే, దీర్ఘకాలంపాటు జాతీయవాదానికి విశ్వాసమే కేంద్ర బిందువుగా ఉంటే, జాతి ప్రస్తుత దిశనుంచి మధ్యయుగాల దిశకు వెనక్కు వెళ్లిపోతుంది. భారతీయ వ్యతిరేకమనీ, జాతి వ్యతిరేకమనీ పేర్కొంటూ శాస్త్రీయంగా ఆలోచించడం నుంచి భారతీయ మనస్సులను అడ్డుకునేలా వీరు చట్టాలను రూపొందించగలరు. ప్రతి దినం ఆలోచించే మనస్సుపై ఆదిమ కాలపు ఆంక్షలను విధించడం పరిపాటిగా మారింది. ఓటరుతో సహా ప్రతి సగటు మనిషీ భారత పౌరుడే అయినందున విశ్వాసం మాత్రమే జీవిత విధానంలా కనిపిస్తోంది.

వెనక్కి నడుస్తాం

పాశ్చాత్య ప్రపంచంలో రష్యా లేదా మధ్యప్రాచ్యం నుంచి ఆయిల్ పైప్ లైన్లు వంటి సప్లై చైన్ వ్యవస్థ ఉన్నంత వరకు, పాశ్చాత్య మానవుల స్థిరమైన శాస్త్రీయ చింతన నుంచి ఆవిర్భవించిన సైన్స్, ఇంజనీరింగ్, మెడిసిన్ లేదా టెక్నాలజీలను మనం ఉపయోగించవచ్చు. శాస్త్రీయ చింతనతో కూడిన ఈ సప్లయ్ చైన్ అందుబాటులో లేకుండా పోయినట్లయితే, మనం కాలి నడకను మొదలెడతాం. మనదైన పాత ఆహారాన్ని ఆరగిస్తాం. మన పాత కాలపు గృహాల వంటి వాటిలోనే జీవితం గడుపుతూ... ఇది మన గొప్ప నాగరిక విలువ అనుకుంటూ మనల్ని మనం సమర్థించుకుంటూ గడిపేస్తాం. ఎందుకంటే మన సొంత పిల్లలు ఇళ్లలో, వీధుల్లో విమర్శనాత్మకంగా ఆలోచించడానికి అనుమతి ఉండదు. ఇతర ఆచరణలను యువ మనస్కులు ప్రశ్నించడానికి అనుమతించనప్పుడు తమ సొంత ఆచరణలను కూడా వారు ప్రశ్నించలేరు. మనం ఎక్కడికి పోతున్నామో కూడా వారికి తెలీదు.

విమర్శనాత్మక చింతనాపరులు రోడ్లమీద, టీవీ చానెల్స్‌లో, వార్తాపత్రికలలో దాడులకు గురవుతుండటం మన పిల్లలు చూసినప్పుడు, దూషణలకు గురవుతున్న తమ తండ్రిలాగా, తృణీకరణ పాలవుతున్న తమ తల్లిలాగా ఆలోచించడాన్ని నేర్చుకోకూడదని వారు తమకుతాముగా భావించడం మొదలెడతారు. తాము కూడా విశ్వాసానికి తలొంచాలని, సైన్స్‌ని ద్వేషించాలని వారు భావిస్తారు. ఇలాంటి ఇళ్లలో ఎవరైనా మూస శిక్షణ ద్వారా ఇంజనీర్ కావచ్చు లేదా డాక్టర్ కావచ్చు లేదా ల్యాబ్‌లో సైంటిస్టు కావచ్చు కూడా. కానీ ఆ ఇంట్లో, ఆ ఫ్యాక్టరీలో, ఆ ఆసుపత్రిలో, లేదా ఆ ల్యాబ్‌లో అసలు సిసలు ఆవిష్కరణలు కానీ, విమర్శతో కూడిన సృజనాత్మక మనస్సు గానీ అభివృద్ధి చెందే అవకాశమే లేదు.

ఎవరు అధర్మం?

నేలను దున్నే రైతుకు కాకుండా, సన్యాసికి మాత్రమే ప్రశంసలు దక్కుతున్నప్పుడు, సైన్స్ లేదా గణిత శాస్త్ర ఉపాధ్యాయుడికి కాకుండా మత ఉపాధ్యాయుడికి మాత్రమే ప్రశంసలు లభిస్తున్నప్పుడు పిల్లలు ఎవరి నుంచి నేర్చుకోవాలని కోరుకుంటారు? ఇప్పుడు భారతీయ పాలక పార్టీ, దాని నాయకులు, కేడర్లు, స్త్రీపురుషులు ప్రపంచానికి విశ్వాస మార్గాన్ని చూపాలనీ, ప్రపంచమంతటా సమృద్ధిగా దాన్ని పంపిణీ చేయాలనీ కోరుకుంటున్నారు. బహుశా అరబ్ ప్రపంచంలో మాత్రమే వీరి విశ్వాస మార్గాన్ని చేపట్టేవారు ఉంటారు తప్ప మరెక్కడా ఉండరు. ఇతర దేశాలు సైన్సులో వారి పునాదిని విస్తరించుకోవడంలో బిజీగా ఉంటుంటాయి మరి.

వ్యాసకర్త ప్రముఖ రచయిత, సామాజిక కార్యకర్త

సుఖ్వందర్ సింగ్ (హిమాచల్ సీఎం)
రాయని డైరీ

మాధవ్ శింగరాజు


"ఎందుకింత టైమ్ పట్టింది సుఖ్వందర్?!".. అని ఆశ్చర్యపోతూ అడిగారు కేసీ వేణుగోపాల్!

ఆయన నన్ను అలా అడగ్గానే ఆయన పక్కనే ఉన్న రాజీవ్ శుక్లా తన చేతివాచీ చూసుకున్నారు. వేణుగోపాల్ కాంగ్రెస్ కోర్ గ్రూప్ సభ్యులు. రాజీవ్ శుక్లా కోర్ గ్రూప్‌లోని సబ్–గ్రూప్‌లో మెంబరు.

"ఉన్నఫళంగా వచ్చేయమని మీరు నాకు ఫోన్ చేయించిన సమయానికి నేను అసెంబ్లీ సెషన్స్‌లో ఉన్నాను గోపాల్‌జీ. అక్కడి నుంచి హుటాహుటిన ధర్మశాల ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లి, ఢిల్లీ ఫ్లయిట్ ఎక్కేటప్పటికి కొంత సమయం గడిచిన మాటైతే వాస్తవం.." అన్నాను.

"నేనంటున్నది ఢిల్లీకి మీరు ఆలస్యంగా రావడం గురించి కాదు సుఖ్వందర్. కొత్త ప్రభుత్వం వచ్చి నెల గడుస్తున్నా, కొత్త ఏడాది వచ్చి పది రోజులు కావస్తున్నా మీరింకా కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయలేకపోవడం గురించి! పట్టుమని పదిమందితో ఒక లిస్టు పంపలేకపోయారు!! ఏంటి మీ ప్రాబ్లం చెప్పండి సుఖ్వందర్.." అని అడిగారు వేణుగోపాల్.

"మూడుసార్లు ప్రయత్నించాను గోపాల్‌జీ. ఒకసారి ప్రతిభాసింగ్ అడ్డుపడ్డారు. ఇంకోసారి రాజేంద్ర అర్లేకర్ అడ్డుపడ్డారు. మధ్యలో ఒకసారి కరోనా వచ్చిపడింది.." అని చెప్పాను.



"ఏమంటున్నారు ప్రతిభాసింగ్?" అన్నారు.

"ఆమె చాలా లాజికల్‌గా మాట్లాడుతున్నారు గోపాల్‌జీ. 'ముప్పై ఏళ్లుగా హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీ ఒకదాని తర్వాత ఒకటిగా మారుతూ వస్తున్నాయి. కాంగ్రెస్ వచ్చిన ప్రతిసారీ నా భర్తే ముఖ్యమంత్రిగా ఉంటూ వచ్చారు. ఈసారి కాంగ్రెస్ వంతు వచ్చినా నా భర్త జీవించి లేరు కనుక ఆయన స్థానంలో నేను కదా ముఖ్యమంత్రిగా ఉండాలి. కానీ మీరు నన్ను ఉండనివ్వలేదు కాబట్టి మంత్రివర్గంలో సగంమందైనా మా ఎమ్మెల్యేలు ఉండాలి..' అని ప్రతిభాసింగ్ పట్టుపడుతున్నారు గోపాల్‌జీ.." అని చెప్పాను.

"మరి రాజేంద్ర అర్లేకర్ ఎందుకు అడ్డుపడుతున్నారు సుఖ్వందర్? గవర్నర్‌కి మనతో వచ్చిన ఇబ్బందేంటి?" అని అడిగారు.

"పనిగట్టుకునేమీ ఆయన అడ్డుపడటం లేదు గోపాల్‌జీ. మంత్రివర్గం అనే మాట వినిపించిన ప్రతిసారీ ఏదో ఒక పని మీద ఆయన తన బర్త్ ప్లేస్ గోవాకు వెళ్లవలసి వస్తున్నట్లుంది .." అని చెప్పాను.

రాజీవ్ శుక్లా మళ్లీ తన చేతివాచీ చూసుకోవడం గమనించాను నేను. ఈ ప్రశ్నలు–సమాధానాల సెషన్ అయిపోతే తను వెళ్లిపోవచ్చన్నట్లుగా ఉన్నారు శుక్లా.

"కరోనా అన్నారు! అదేంటి?" అన్నారు వేణుగోపాల్.

"కరోనాతో నేను రెండు వారాలు ఐసోలేషన్‌లో ఉండవలసి వచ్చింది గోపాల్‌జీ. మంత్రివర్గం ఏర్పాటులో ఆలస్యం జరగడానికి అది కూడా ఒక కారణం" అన్నాను.

"ఈ మూడేనా కారణాలు, ఇంకేమైనా ఉన్నాయా?" అని అడిగారు వేణుగోపాల్.

"ఆ మూడే.. గోపాల్‌జీ" అని చెప్పాను.

పెద్దవాళ్ల తప్పును ఎత్తి చూపవలసి వచ్చినప్పుడు, మనవే మూడు తప్పుల్ని ఎత్తి చూపించుకోవడం వల్ల మన తప్పేమీ లేకుండా పోతుందని అనుభవం మీద నేను తెలుసుకోగలిగాను.

నిజానికి నేను చెప్పిన ఆ మూడూ అసలు కారణాలే కాదు. అసలు కారణం వేరే ఉంది. రెండు వారాల క్రితమే నేను రాజీవ్ శుక్లాకు మంత్రులు కాదగినవారి లిస్ట్ పంపించాను. హిమాచల్ ప్రదేశ్‌కు పార్టీ ఇంచార్జి అయివుండి కూడా శుక్లా ఇప్పటివరకు ఆ లిస్టును ఓకే చేయించనే లేదు!

"సరే సుఖ్వందర్.. ఈ లిస్టును ఫైనల్ చెయ్యండి" అని ఒక లిస్టును నా చేతికిచ్చారు వేణుగోపాల్! అది నేను శుక్లాకు పంపిన లిస్టు కాదు కానీ, ఆ లిస్టులో ఉన్న పేర్లన్నీ నేను శుక్లాకు పంపినవే!!

మళ్లొకసారి తన చేతి వాచీ చూసుకుంటూ నావైపు చూశారు శుక్లా! "న్యూ ఇయర్ గిఫ్టుగా వచ్చింది సుఖ్వందర్. ఎలా ఉంది వాచీ? బాగుంది కదా.." అన్నారు!!

తెలంగాణ రైతాంగ విప్లవ యోధుడు

సందర్భం



వనం సుధాకర్

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం మట్టి మనుషులను పోగు చేసి సాగించిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఆ పోరాట మట్టిలో పరిఢవిల్లిన ఘనుడు కామ్రేడ్ భీమిరెడ్డి నర్సింహా రెడ్డి (బీఎస్). పాత ఫ్యూడల్ వ్యవస్థ అవశేషాలతో కూడి ఉన్న వ్యవస్థలను రూపుమాపేందుకు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యావత్ దేశ రాజకీయ, సామాజిక మార్పుకు దారితీసింది. అందుకే ఈ పోరాటం ప్రపంచం గర్వించదగ్గ కీర్తిని పొందింది. అంతటి మహత్తర పోరాటానికి ప్రాతినిధ్యం వహించిన ఆరుగురు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకుల్లో బీఎస్ ఒకరు. సాయుధ పోరాటంలో, పోరాట విరమణ అనంతరం కూడ ఆయన జీవించి ఉన్నంత కాలం రాజకీయ, సామాజిక మార్పును కాంక్షించి అలుపెరుగక పోరాటాలు చేశారు. అంతటి ఘనుడిని స్మరించుకోవడానికి 2022–2023 లలో ఆయన శత జయంతి వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. 1922 మార్చి 15న ఉమ్మడి నల్గొండ జిల్లా (ప్రస్తుతం సూర్యాపేట జిల్లా) సూర్యాపేట తాలుకా, తుంగతుర్తి మండలం, కర్వీరాల కొత్తగూడెంలో బీఎస్ ఓ భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. చదువుతున్న సమయంలో తండ్రి మరణించడంతో చదువు నిలుపుదల చేసి వ్యవసాయ వృత్తిలో కొనసాగుతూ వచ్చారు.

హైదరాబాద్ సంస్థానంలో 2,600 మంది జాగీర్‌దార్లు, జమీందార్లు, దేశ్‌ముఖ్‌లు ఉండేవారు. వీరి ఆధీనంలోనే భూమి ఉండేది. సూర్యాపేట తాలూకాలో దేశ్‌ముఖ్‌గా పేరు గాంచిన ఎర్రపాడు జంగారెడ్డి దొరకు 30 గ్రామాలలోని భూమిపైనా, జనగామ తాలుకా విసునూరు రామచంద్రారెడ్డికి 40 గ్రామాల భూమి పైనా హక్కు ఉండేది. ఇలా నిజాం సంస్థానంలో మొత్తం గ్రామీణ వ్యవస్థ జమీందారీ మయంగా వుండేది. నిజాం రాజ్యంలో ప్రజలకు స్వేచ్ఛా స్వతంత్ర్యాలు ఉండేవి కావు. భూస్వాముల, దొరల నిరంకుశత్వానికి, దోపిడీ దౌర్జన్యాలకు ప్రజలు గురవుతూ వుండేవారు. దొరల భూస్వాముల వద్ద పేదలు వెట్టి చేయకపోతే బండరాళ్ళు మోపేవారు. చెట్లకు కట్టేసి కొట్టేవారు. మహిళలను మానభంగాలు చేసేవారు. అన్ని రకాల చేతివృత్తుల, కులవృత్తుల వారు దొరలకు ఉచితంగా సేవ చేయాలి. మాట వినని వారిని గడిలలో బంధించి అనేక చిత్రహింసలు పెట్టేవారు. తన ఇంట్లో పని చేసే మూగపాలేరు తిండిలేక పస్తులుండి పడిపోతే పొద్దంతా పని చేసే వారికి తిండిలేక పోవడమా? అనే ప్రశ్న బీఎస్‌ను వెంటాడింది.

తెలుగు భాషకు జరుగుతున్న అవమానాన్ని భరించలేక కొంతమంది ప్రారంభించిన 'ఆంధ్రజన కేంద్ర సంఘం' కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభగా మారింది. రాత్రిబడులు స్థాపించాలి, తెలుగు భాషకు సమున్నత గౌరవం ఇవ్వాలి, వెట్టిచాకిరీ నిర్మూలించాలనే డిమాండ్లతో పాటు భూమి సమస్య కూడ చేర్చబడింది. ఆంధ్ర మహాసభ పిలుపు బీఎస్‌ను పోరాటంలోకి దింపింది.



కామ్రేడ్ భీమిరెడ్డి నర్సింహా రెడ్డి

1942 వరంగల్‌లో జరిగిన 9వ ఆంధ్ర మహాసభకు బీఎస్ వలంటీర్‌గా పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో గ్రామ రక్షణ దళాలు, గుత్పల సంఘాలు ఏర్పడ్డాయి. ఒడిసెల రాళ్ళతో రైతులు పోరాటం ఆరంభించారు. దొడ్డి కొమురయ్య వీర మరణంతో సాయుధ పోరాటానికి అంకురార్పణ అయింది. రజాకారులను, నిజాం పోలీసులను ఎదుర్కొనడానికి రైతులు ఆయుధాలు పట్టవలసి వచ్చింది. శత్రువును ఎదిరించే శిక్షణ బీఎస్‌కు వెన్నతో పెట్టిన విద్యగా ఉండేది. దళాలను ఏర్పరిచి గెరిల్లా శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు, ఎత్తుగడలతో శత్రువును మట్టుపెట్టడంలో ఆయన పాత్ర అమోఘమైనది. పాత సూర్యాపేట, దేవరుప్పుల, ఆలేరు, అలాగే కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో నిజాం రైఫిల్లను ఎదిరించి రైతులను, ప్రజలను పోరాట పథంలో నడిపారు. రావులపెంట, కోటపాడు, బాల్లెంల దాడులలో ఆయుధాలు సేకరించి ప్రజలచే ఆయుధం పట్టించిన సాయుధ సేనాని కామ్రేడ్ బీఎస్. చాకలి ఐలమ్మ పంట పొలంలోని ధాన్యాన్ని... తన దళంతో దొరలను ఎదుర్కొని ఐలమ్మ ఇంటికి చేర్చారు. మొండ్రాయి, దేవరుప్పుల గ్రామాలలో జరిగిన పోరాటాలూ, దొరల గడిలకు పెట్టిన ఊదర బాంబు పోరాటాలూ బీఎస్ నేతృత్వంలో విజయవంతం అయినాయి.

1947 అధికార మార్పిడి తరువాత ఇటు నిజాం సైన్యాలతో పాటు అటు యూనియన్ సైన్యాలతోనూ తలబడ వలసి వచ్చింది. మైదాన ప్రాంతాల నుండి పోరాటాన్ని అడవి ప్రాంతాలకు, గోదావరికి రెండు వైపులా దాదాపు 200 గ్రామాలకు సాయుధ పోరాటాన్ని విస్తరింప చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన ప్రజల విముక్తి కోసం సాగిన పోరాటంలో 4 వేల మంది తమ ప్రాణాలను కోల్పోయారు. అనేకమంది క్షతగాత్రులు అయ్యారు. పోరాట ఫలితంగా లక్షలాది ఎకరాల సాగు భూమి ప్రజలకు పంచబడ్డది. 3 వేల గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా ఏర్పడ్డాయి. ఇంతటి చారిత్రాత్మకంగా సాగిన పోరాటంలో బీఎస్ అగ్రభాగాన ఉండి పోరాటాన్ని నడిపించారు.

పోరాట విరామం అనంతరం భారతదేశ రాజకీయ, సామాజిక వ్యవస్థలో సమూలమైన మార్పు రావడం, ఆ మార్పుకు బీఎస్ కూడా ఒకరు కావడం చారిత్రక వాస్తవం. పార్టీ పోరాట విరమణ ప్రకటించినాక బీఎస్ ఆదివాసి, గ్రామీణ బహుజన ప్రజానీకం చెంత ఉంటూ వచ్చారు. కమ్యూనిస్టు విలువలను కాపాడేందుకు నిరాడంబరమైన జీవితాన్ని గడిపారు. సమాజంలో సాంఘిక దురాచారాలను అంతమొందించి తాను వితంతువును వివాహమాడి ఆదర్శాన్ని చాటారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో, ఆ తరువాత మార్క్సిస్ట్ పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహించారు. 1957, 1967లో రెండుసార్లు శాసనసభ్యునిగా; 1971, 1984, 1991లలో మిర్యాలగూడ పార్లమెంట్ సభ్యునిగా ప్రజలు ఆయన్ని గెలిపించి చట్ట సభలకు పంపారు.

పార్టీలో నాయకత్వ ఎంపికలో, ఎన్నికలలో అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం కొరవడిందనీ, అగ్రవర్ణాల వారమే అన్నింట్లో ఉంటున్నామనీ అనేక కమిటీలలో చర్చ పెట్టి పోరాడారు. ఫలితం లేకపోవడంతో పార్టీ వీడి సీపీఎం (బీఎస్) పార్టీ ఏర్పాటు చేశారు. 1997 డిసెంబర్‌లో అన్ని సామాజిక వర్గాలను, కులాలను సమీకరించి లక్షమందితో సూర్యాపేటలో గొప్ప సభ పెట్టినారు. ఒక కమ్యూనిస్టుగా సామాజిక శక్తులను ఒక తాటిపై తెచ్చిన ఘనత కామ్రేడ్ బీఎస్‌కే దక్కింది. 1999లో ఏర్పడిన మహాజన ఫ్రంట్‌లో తన సామాజిక గొంతును కలిపారు. 2000 ఫిబ్రవరిలో పార్టీని పోరాట సహచరుడు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ స్థాపించిన ఎంసీపీఐ(యు)లో విలీనం చేశారు. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా, రైతు సంఘం జాతీయ నాయకునిగా కొనసాగుతూ 2008 మే 9న తాను అమరుడయ్యే వరకు దేశ ప్రజలకు సేవలందించారు.

కామ్రేడ్ బీఎస్ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఎంసీపీఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2022 మార్చి 15 నుండి 2023 మార్చి 15 వరకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో బీఎస్ శత జయంతి వార్షికోత్సవాలను కొనసాగిస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా 2023 జనవరి 9న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ వామపక్ష సామాజిక పార్టీ నాయకులతో పాటు మేధావులను, రచయితలను, కవులను, కళాకారులను, ప్రజలను ఆహ్వానించి 'వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి – రాజకీయ, సామాజిక అంశాలపై బీఎస్ ప్రభావం' అనే అంశంపై సభ జరుపుతోంది. 2023 మార్చి 15న ఆయన శతజయంతి సభను సూర్యాపేట జిల్లా కేంద్రంలోనూ ఘనంగా జరుపనుంది. కామ్రేడ్ బీఎస్ చూపిన దారి చిరస్మరణీయం.

వ్యాసకర్త ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.
మొబైల్: 99892 20533

(రేపు కామ్రేడ్ బీఎస్‌పై సదస్సు జరుగుతున్న సందర్భంగా)

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899



సంక్రాంతి
షాపింగ్ మొత్తం
ఇప్పుడు బడ్జెట్‌లో
పూర్తవుతుంది
DMart®
Daily Discounts Daily Savings
DMart ready
Google Play
App Store
సంక్రాంతి స్పెషల్
₹ 46 మాత్రమే
లూజు సోనా మసూరి కర్నూల్ రైస్ 1 కిలో**
₹ 33.50 మాత్రమే
లూజు గోధుమ పిండి 1 కిలో**
₹ 112 మాత్రమే
లూజు తాండూర్ తూర్ దాల్ 1 కిలో**
₹ 101 మాత్రమే
లూజు మినపప్పు గుళ్ళు 1 కిలో**
నిత్యావసర వస్తువులు
₹ 37 మాత్రమే
లూజు చిన్న చక్కెర 1 కిలో**
₹ 59 మాత్రమే
బెల్లం పెద్దది 900 గ్రా
₹ 22* మాత్రమే
కొబ్బరికాయ పెద్దది
₹ 109 మాత్రమే
తెల్ల నువ్వులు 500 గ్రా
₹ 389 మాత్రమే
జీడిపప్పు 500 గ్రా
₹ 139 మాత్రమే
దేశవాళీ కిస్మిస్ 500 గ్రా
₹ 309 మాత్రమే
బాదంపప్పు, అమెరికన్ 500 గ్రా
Premia
₹ 460 మాత్రమే
దావత్ దేవాయ బాస్మతి రైస్ 5 కిలోలు
ఎంఆర్‌పి ₹ 620
₹ 765 మాత్రమే
ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ 5 లీ
ఎంఆర్‌పి ₹ 1,000
₹ 489 మాత్రమే
అబాద్ ఆవు నెయ్యి పౌచ్ 1 లీ
ఎంఆర్‌పి ₹ 630
₹ 499 మాత్రమే
బ్రూక్ బాండ్ రెడ్ లేబుల్ నేచురల్ కేర్ టీ 1 కిలో
ఎంఆర్‌పి ₹ 650
₹ 109 మాత్రమే
సన్‌ఫీస్ట్ డార్క్ ఫ్యాంటసీ చాకో ఫిల్స్ 300 గ్రా
ఎంఆర్‌పి ₹ 170
₹ 145 మాత్రమే
ఎంటిఆర్ గులాబ్ జామున్ మిక్స్ 500 గ్రా
ఎంఆర్‌పి ₹ 205
₹ 105 మాత్రమే
బాంబినో వెర్మిసెల్లి 1.4 కిలోలు
ఎంఆర్‌పి ₹ 142
₹ 69 మాత్రమే
థమ్స్ అప్/ స్ప్రైట్ బాటిల్ 1.75 లీ
ఎంఆర్‌పి ₹ 90
₹ 365 మాత్రమే
డాబర్ హనీ 1 కిలో
ఎంఆర్‌పి ₹ 475
₹ 140 మాత్రమే
అనురాగ్ దీపారాధన ఆయిల్ 1 లీ
ఎంఆర్‌పి ₹ 210
₹ 99* మాత్రమే
సైకిల్ ఆల్ ఇన్ 1 అగర్‌బత్తి 191 యు
ఎంఆర్‌పి ₹ 150
₹ 165 మాత్రమే
ఫాగ్ మార్కో 1000 /నెపోలియన్ డియో స్ప్రే 150 మి.లీ
ఎంఆర్‌పి ₹ 275
కొనండి 1 పొందండి 1 ఉచితంగా
మీరా స్ట్రాంగ్ అండ్ హెల్దీ షాంపూ 1 లీ
ఎంఆర్‌పి ₹ 850
₹ 335/395 మాత్రమే
ఏరియల్ మ్యాటిక్ టాప్/ఫ్రంట్ లోడ్ లిక్విడ్ డిటర్జెంట్ రీఫిల్ 2 లీ
ఎంఆర్‌పి ₹ 425/485
₹ 175 మాత్రమే
హార్పిక్ పవర్ ప్లస్ ఒరిజినల్ టాయిలెట్ క్లీనర్ 1 లీ
ఎంఆర్‌పి ₹ 195
₹ 362 మాత్రమే
డవ్ మాయిశ్చరైజింగ్ క్రీమ్ సోప్ 4x100 గ్రా
ఎంఆర్‌పి ₹ 472
₹ 282 మాత్రమే
పియర్స్ ప్యూర్ జెంటిల్ సాఫ్ట్ సోప్ 4x125 గ్రా
ఎంఆర్‌పి ₹ 392
₹ 249 మాత్రమే
ఓడోనిల్ ఎయిర్ ఫ్రెష్ మిక్స్ 4 N x72 గ్రా
ఎంఆర్‌పి ₹ 310
హోమ్ ఎసెన్షియల్స్
₹ 49* నుంచి
మకర సంక్రాంతి స్టీల్ స్పెషల్
₹ 59* నుంచి
ఓపల్‌వేర్ డిన్నర్ ప్లేట్
₹ 39* నుంచి
ప్లాస్టిక్ కంటెయినర్లు
₹ 35* నుంచి
మెలమైన్ ట్రేస్
₹ 699* నుంచి
నాన్‌స్టిక్ 3 పీస్‌ల సెట్
ఎంఆర్‌పి ₹ 945
₹ 349* మాత్రమే
రెక్రాన్ పిల్లో ప్యాక్ 2 16x24
ఎంఆర్‌పి ₹ 500
₹ 1,345* మాత్రమే
గలీచా 5x7 ఫీట్
ఎంఆర్‌పి ₹ 1,595
₹ 99* నుంచి
హెయిర్ బ్రష్‌లు
₹ 1,499* మాత్రమే
కొనండి 1 పొందండి 1 ఉచితంగా
కాప్రెస్ హ్యాండ్ బ్యాగ్
దుస్తులు
₹ 399* నుంచి
గర్ల్స్ ఫ్రాక్
₹ 199* నుంచి
గర్ల్స్ టాప్
₹ 229* నుంచి
గర్ల్స్ జీన్స్
₹ 99* నుంచి
బాయ్స్ మరియు గర్ల్స్ టీ-షర్ట్
₹ 249* నుంచి
బాయ్స్ షర్ట్
₹ 249* నుంచి
బాయ్స్ జీన్స్
₹ 399* నుంచి
బాయ్స్ కార్గో ప్యాంట్లు
₹ 199* నుంచి
లేడీస్ లాంగ్ కుర్తీలు
₹ 99* నుంచి
లేడీస్ దుపట్టా
₹ 199* నుంచి
లేడీస్ యాంకిల్ కాటన్ స్ట్రెచ్ లెగ్గింగ్స్
₹ 499* నుంచి
లేడీస్ డ్రెస్‌లు
₹ 399* నుంచి
మెన్స్, ఉమెన్స్ మరియు కిడ్స్ వింటర్‌వేర్
₹ 99* నుంచి
లేడీస్ టీ-షర్ట్
₹ 149* నుంచి
లేడీస్ ఫ్యాన్సీ టాప్
₹ 349* నుంచి
లేడీస్ జీన్స్
₹ 179* నుంచి
లేడీస్ శాండిల్స్
₹ 99* నుంచి
లేడీస్ స్లిప్పర్
₹ 99* నుంచి
మెన్స్ ఫ్యాన్సీ టీ-షర్ట్
₹ 199* నుంచి
మెన్స్ ఫార్మల్/ క్యాజువల్ షర్ట్
₹ 349* నుంచి
మెన్స్ ఫార్మల్ ట్రౌజర్/జీన్స్
₹ 399* నుంచి
మెన్స్ కాటన్ చినోస్
ఎంఆర్‌పిపై 25% తగ్గింపు
అన్నీ బ్రాండెడ్ మెన్స్ అండర్‌గార్మెంట్స్
కనీసం 6%^ డిస్కౌంట్
రామంతాపూర్ : 040-33457200 • ఉప్పల్ భాగ్ : 9154846426 • మేడిపల్లి : 7337325489 • డియస్ఎల్ మాల్ / ఉప్పల్ : 040-29331007 • బండ్లగూడ : 040-29556703 • సనత్‌నగర్ (మైహోమ్) : 040-33235100 • బాలానగర్ : 040-23075362
• ముషీరాబాద్ (ఐసీఆర్) : 040-23866770 • కొంపల్లి : 0841-8332100 • అంబర్‌పేట : 040-30853500 • హైదర్‌గూడ (హిమాయత్ నగర్) : 040-23298560 • కాటేదాన్ : 040-29550956 • మదీనాగూడ (మియాపూర్) : 040-23047281 • ఆరెపల్లి : 08455-297917
• నల్లగండ్ల : 040-29568265 • హఫీజ్‌పేట్ : 040-48540013 • కూకట్‌పల్లి (ఎస్ఎస్ఎల్) : 040-39911700 / 29568182 • షేక్‌పేట్ (టోలిచౌకి) : 040-30102100/ 7207851378 • కావూరి హిల్స్ : 040-23119921 • ఉప్పరపల్లి (అత్తాపూర్) : 040-29705890 • బోయినపల్లి : 040-46014924
• ఎస్.డి.రోడ్డు (సికింద్రాబాద్) : 040-27718045 • కుషాయిగూడ : 040-29707831 • సఫిల్‌గూడ : 040-27130120 • వనస్థలిపురం : 040-29882486 • చంపాపేట్ : 040-39911800 • మలక్‌పేట్ : 040-33503900 • ఎల్.బి.నగర్ : 040-33203801
• గుల్బర్గా కర్ణాటక : 08472-200016 • సూర్యాపేట : 8684293301 • వరంగల్ : 0870-3025200 • లక్ష్మీపురం వరంగల్-2 : 0870-2959001 • కరీంనగర్ : 0878-2228100 • కర్నూల్ : 08518-256670 • అనంతపురం : 08554-249981 • మంచిర్యాల, ఆదిలాబాద్ : 08736-295800
బొమ్మలు చూపించడానికి మాత్రమే ఇవ్వబడ్డాయి మరియు వాస్తవ ఉత్పాదనల కంటే భిన్నంగా ఉండొచ్చు • ఉత్పాదనల లభ్యతను బట్టి విక్రయ ధరలు మారిపోవచ్చు. స్టాక్స్ ఉన్నంత వరకే ఉత్పాదన ఆఫర్‌లు చెల్లుతాయి • ప్రాంతాలను బట్టి ఆఫర్‌లు మారిపోవచ్చు
• ఈ ప్రకటనలో ప్రదర్శించిన బ్రాండ్‌లు సంబంధిత బ్రాండ్ యజమానులకు చెందినవి. • ^ధరలు, డిస్కౌంట్లు మార్చడానికి మరియు ఉత్పాదనలను తన విచక్షణ మేరకు విక్రయించడానికి యాజమాన్యానికి హక్కు ఉంది • ఎంపికచేసిన ఉత్పాదనల (పన్నులన్నిటితో కలుపుకుని) • నియమ నిబంధనలు వర్తిస్తాయి • విక్రయ ధర *1 యు/ **1 కిలోకు.
Impulsa/01/23

పంజాబ్ మంత్రి ఫౌజా సింగ్ రాజీనామా



చండీగఢ్: పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వానికి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యానశాఖ మంత్రి ఫౌజా సింగ్ సరారి (61) శనివారం రాజీనామా చేశారు. కాంట్రాక్టర్ల నుంచి డబ్బు ఎలా గుంజాలంటూ సన్నిహితులతో ఆయన మాట్లాడిన ఆడియో క్లిప్ వివాదాస్పదమైంది. అధికారులను అడ్డుపెట్టుకుని ధాన్యం రవాణా కాంట్రాక్టర్ల నుంచి డబ్బు ఎలా వసూలు చేయాలనే విషయమై సన్నిహితుడొకరితో ఫౌజా చేసిన సంభాషణ ఆడియో క్లిప్ గత సెప్టెంబర్‌లో బయటకు వచ్చింది. దాంతో ఆయన్ను అరెస్ట్ చేయాలని, పదవి నుంచి తొలగించాలని ప్రతిపక్షాలు అప్పట్నుంచీ డిమాండ్ చేస్తున్నాయి. గత ఏడాది మేలో లంచం ఆరోపణల నేపథ్యంలో భగవంత్ మాన్ కేబినెట్‌లోని ఆరోగ్య మంత్రి విజయ్ సింగ్లా రాజీనామా చేయడం తెలిసిందే. ఫౌజా సింగ్ స్థానంలో పటియాలా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ బల్బీర్ సింగ్‌కు కేబినెట్‌లో చోటు దక్కింది. సీఎం మాన్ ఆయనకు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖను కేటాయించారు.


రోబో లాయర్!



వాషింగ్టన్: న్యాయవాదుల సేవలు నానాటికీ ఖరీదైన వ్యవహారంగా మారుతున్నాయి. ఈ భారీ ఫీజులతో పని లేకుండా ఓ రోబో లాయర్ మన తరఫున ఎంచక్కా కోర్టులో వాదిస్తే? బాగుంటుంది కదా! కృత్రిమ మేధతో పని చేసే అలాంటి రోబో లాయర్ ప్రపంచంలోనే తొలిసారిగా అమెరికాలో అందుబాటులోకి రానుంది. డునాట్‌పే అనే కంపెనీ తయారు చేసిన ఈ రోబో వచ్చే ఫిబ్రవరిలో ఒకే కేసులో తన కక్షిదారుకు సహకరించనుంది. కోర్టులో వాదనలు జరిగినంతసేపూ సలహాలు సూచనలు అందించనుంది. స్మార్ట్ ఫోన్ సాయంతో వాదనలు వింటూ, ఏం చెప్పాలో, ఎలా స్పందించాలో తన కక్షిదారుకు ఎప్పటికప్పుడు ఇయర్ ఫోన్లో చెబుతుందట. అయితే కక్షిదారు పేరు, వాదనలు జరిగే కోర్టు తదితర వివరాలను సదరు కంపెనీ ప్రస్తుతానికి గోప్యంగా ఉంచుతోంది. స్టాన్‌ఫర్డ్ వర్సిటీకి చెందిన కంప్యూటర్ సైంటిస్ట్ జోషువా బ్రౌడర్ దీని వ్యవస్థాపకుడు. తన యాప్ ఆధారిత రోబో లాయర్లు ముందుముందు లాయర్ల వ్యవస్థ మొత్తాన్నీ భర్తీ చేయాలన్నది ఆయన ఆకాంక్ష! అదెంత మేరకు నెరవేరుతుందో చూడాలి.

భూమ్మీద పడనున్న నాసా పాత ఉపగ్రహం

ముప్పు తక్కువేనంటున్న శాస్త్రవేత్తలు



కేప్ కెనావెరల్ : అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన 38 ఏళ్ల నాటి పాత ఉపగ్రహం ఒకటి అంతరిక్షం నుంచి భూమ్మీద పడబోతోంది. అయితే దీనివల్ల వచ్చే ముప్పు అత్యంత తక్కువని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. 2,450 కేజీలున్న ఈ ఉపగ్రహం సేవా కాలం ముగిసిపోయింది. దీనిని అంతరిక్షంలో మండిస్తారు. అయినప్పటికీ ఆ ఉపగ్రహం శిథిలాలు చిన్న చిన్నవి భూమిపై పడే అవకాశాలున్నాయి. 9,400 శిథిలాల ముక్కల్లో ఒక్క దాని ద్వారా మాత్రమే ప్రమాదం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి ది ఎర్త్ రేడియేషన్ బడ్జెట్ శాటిలైట్ (ఈఆర్‌బీఎస్) భూమిపైకి పడిపోనుంది. 1984లో ప్రయోగించిన ఈ ఉపగ్రహం రెండేళ్లు సేవలు అందించింది. సూర్యుడి నుంచి రేడియోధార్మిక శక్తిని భూమి ఎలా గ్రహిస్తుందన్న దానిపై ఈ ఉపగ్రహం సేవలు చేసింది. 2005 నుంచి దీని సేవలు నిలిచిపోయాయి.

క్లుప్తంగా...

ఉక్రెయిన్‌కు అమెరికా 375 కోట్ల డాలర్ల సాయం

వాషింగ్టన్: రష్యా దండయాత్రతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు అమెరికా మరోసారి భారీ సాయం ప్రకటించింది. ఉక్రెయిన్‌కు 375 కోట్ల డాలర్ల మిలటరీ సాయాన్ని అందిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి టోని బ్లింకెన్ శుక్రవారం వెల్లడించారు. అమెరికా రక్షణ శాఖ నుంచి వెనువెంటనే 285 కోట్ల డాలర్ల మిలటరీ సాయం అందుతుందని చెప్పారు. విదేశాంగ శాఖ నుంచి అందే 22.5 కోట్ల డాలర్లు ఉక్రెయిన్ మిలటరీ ఆధునీకరణకు, దీర్ఘకాలంలో ఆ దేశం సాయుధ సంపత్తి పెంచుకోవడానికి కేటాయిస్తున్నామని చెప్పారు. ఈ సారి అందించే సాయంతో ఇప్పటి వరకు అమెరికా ఉక్రెయిన్ చేసిన సాయం 2 వేల కోట్లకు పైగా డాలర్లకు చేరుకుంది. అమెరికా ఈ స్థాయిలో ఏ దేశానికి ఇప్పటివరకు సాయం అందించలేదు. ఉక్రెయిన్‌కు తొలిసారిగా 50 ఎం2–ఏ2 బ్రాడ్లీ సాయుధ వాహనాలను అందిస్తోంది. ఈ సాయుధ వాహనాల్లో పదాతిదళ బెటాలియన్‌కు పూర్తి స్థాయి రక్షణ కవచాలు , యాంటీ ట్యాంకు క్షిపణులు, 2,50,000 రౌండ్ల 25ఎంఎం మారణాయుధాలు ఉంటాయని పెంటగాన్ వెల్లడించింది. అంతేకాకుండా 100ఎం–113 సాయుధ సిబ్బందిని తీసుకువెళ్లే వాహనాలు, 50 మైన్–రెసిస్టెంట్స్, మెరుపుదాడుల్ని ఎదుర్కొనే వాహనాలు కూడా ఉంటాయని వివరించింది.

4 'ఐ'లపైనే దృష్టి: మోదీ

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ శనివారం దేశవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన బ్లాక్‌ల అభివృద్ధి కోసం ఉద్దేశించిన అభిలషణీయ బ్లాక్ పథకం(అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం)ను ప్రారంభించారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధి పథకంలో మాదిరిగానే ఈ కార్యక్రమంలో కూడా భారత్ అభివృద్ధికి నాలుగు స్తంభాలైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(మౌలికరంగం), ఇన్వెస్ట్‌మెంట్(పెట్టుబడి), ఇన్నోవేషన్(ఆవిష్కరణ), ఇంక్లూజన్(సమ్మిళితం)లపైనే దృష్టి సారించాలన్నారు. రాష్ట్రాల చీఫ్ సెక్రటరీల రెండో జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ప్రధాని శనివారం ప్రసంగించారు. ప్రపంచ సప్లై చైన్‌ను స్థిరతను సాధించేందుకు దేశాలన్నీ భారత్ వైపే చూస్తున్నాయన్నారు. ఇందుకోసం చిన్న, మధ్య శ్రేణి పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్రాలే చొరవచూపాలన్నారు. అసంబద్ధ అనుమతులు, కాలం చెల్లిన చట్టాలు, నిబంధనలను పక్కనబెట్టాలని చీఫ్ సెక్రటరీలను కోరారు.

ఇరాన్‌లో మరో ఇద్దరికి ఉరిశిక్ష

దుబాయ్: దేశంలో నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనలను అణచివేసే క్రమంలో ఇరాన్ ప్రభుత్వం శనివారం మరో ఇద్దరికి ఉరిశిక్ష అమలు చేసింది. వీరిద్దరూ నిరసనల సందర్భంగా ఒక జవానును చంపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారి నేరాంగీకార వీడియోను ప్రభుత్వ టీవీ చానల్ ప్రసారం చేసింది.


అమెరికాలో టీచర్‌పై ఆరేళ్ల విద్యార్థి కాల్పులు

నోర్‌ఫోక్: అమెరికాలో చిన్నారుల చేతుల్లో కూడా తుపాకీ పేలుతోంది. వర్జీనియాలో రిచ్‌నెక్ ఎలమెంటరీ స్కూలులో ఆరేళ్ల విద్యార్థి తన క్లాస్‌రూమ్‌లో పాఠం చెబుతున్న టీచర్‌పై హఠాత్తుగా కాల్పులకు దిగాడు. ఈ కాల్పుల్లో టీచర్ తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అదృష్టవశాత్తూ విద్యార్థులెవరికీ గాయాలు కాలేదని పోలీసు చీఫ్ స్టీవ్ డ్రూ చెప్పారు. ఆ విద్యార్థి హ్యాండ్‌గన్‌తో క్లాసుకి హాజరైనా ఎవరూ గుర్తించలేకపోయారు. దీంతో ఈ దారుణం జరిగింది. విద్యార్థి మైనర్ కావడంతో పోలీసులు క్లాసు లోపల జరిగిన విషయాలు వెల్లడించలేదు.

పీఎఫ్‌ఎఫ్‌పై కేంద్రం నిషేధం

న్యూఢిల్లీ: దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్(పీఏఎఫ్ఎఫ్)పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. "జమ్మూకశ్మీర్ తదితర ప్రాంతాల్లో హింసాత్మక చర్యలకు దిగుతున్న జైషే మహ్మద్‌కు ఇది మారుపేరు. ఇతర ఉగ్ర సంస్థలతో కలిసి హింసాత్మక చర్యలకు కుట్ర పన్నుతోంది. యువతను ఉగ్ర భావజాలం వైపు ఆకర్షిస్తోంది" అని కేంద్ర హోం శాఖ పేర్కొంది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ప్రకారం పీఏఎఫ్ఎఫ్‌పై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.

వృద్ధాప్యానికి చెక్!



- వయసు పెరగడాన్ని ఆలస్యం చేయొచ్చు
- వయో సంబంధ రోగాలకూ మెరుగైన చికిత్స
- తాజా పరిశోధన ఫలితాలతో కొత్త ఆశలు

వృద్ధాప్యం. మనిషి పరిణామ క్రమంలో అనివార్యమైన దశ. చాలామందికి నరకప్రాయం, బాధాకరం అయిన దశ కూడా. ఒంట్లో అవయవాలన్నీ ఒక్కొక్కటిగా శిథిలమవుతూ పట్టు తప్పి క్రమంగా పనికి రాకుండా పోతుంటే, అన్నింటికీ ఇతరులపై ఆధారపడాల్సిన నిస్సహాయత కుంగదీస్తుంటే, నీడలా వెంట తిరుగుతూ దోబూచులాడే మృత్యువు ఎప్పటికి కరుణిస్తుందా అని ఎదురుచూస్తూ దుర్భరంగా గడుస్తుంటుంది. అలాంటి వృద్ధాప్యాన్ని వీలైనంత వరకూ వాయిదా వేయగలిగితే? ఆ దిశగా ఇప్పటికే పరిశోధనలు మహా జోరుగా జరుగుతున్నాయి. సౌరశక్తి సాయంతో వయసు పెరుగుదలను బాగా నెమ్మదింపజేయవచ్చని అటువంటి అధ్యయనమొకటి తాజాగా చెబుతుండటం ఆసక్తికరం!

ఎండలో నిలబడితే ఏమొస్తుందంటే విటమిన్ డి అనేస్తాం. కదా! ఇకపై ఎండలో నిలబడటం ద్వారా ముసలితనానికి టాటా చెప్పేయొచ్చని, వయసు పెరుగుదలను బాగా తగ్గించుకోవచ్చని అంటోంది తాజా అధ్యయనమొకటి. "సౌరశక్తిని మానవ కణాలు నేరుగా వాడుకునేందుకు అవసరమైన రసాయన శక్తిగా మార్చడం ద్వారా వాటిని ఎక్కువ కాలం పాటు జీవించేలా చేయొచ్చు. కణాల్లోని కీలకమైన మైటోకాండ్రియాలో నిర్దిష్టమైన జన్యుమార్పులు చేయడం దీన్ని సాధించవచ్చు. ఇప్పటికిప్పుడే కాకపోయినా సమీప భవిష్యత్తులో ఇది సాధ్యమై తీరుతుంది" అంటూ అది కుండబద్దలు కొడుతుండటం ఆసక్తికరం! వృద్ధాప్యానికి దారితీసే అంశాల్లో మనిషి కణజాలంలోని కీలకమైన మైటోకాండ్రియా పనితీరు మందగించడమే ప్రధాన కారణం. కాకపోతే ఎటువంటి జీవక్రియలు ఇందుకు కారణమవుతాయన్నది మనకింకా తెలియదు. ఈ సంక్లిష్ట ప్రక్రియను అర్థం చేసుకోవడానికి ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి. "సౌరశక్తిని రసాయన శక్తిగా మార్చి నిర్దిష్ట పద్ధతితో కణ కేంద్రకంలోని ప్రొటాన్లను శక్తిమంతం చేస్తే మైటోకాండ్రియాలోని జీవన పరిమాణాన్ని పెంచేందుకు తోడ్పడే సమలక్షణాలు సమృద్ధిగా పెరుగుతాయి. యుక్త వయసులో ఇలా కణజాలంలోని మైటోకాండ్రియా సామర్థ్యాన్ని పెంచడం ద్వారా వయసు పెరుగుదలను బాగా నెమ్మదింపజేయొచ్చు. వయో సంబంధిత వ్యాధులకు మరింత మెరుగైన చికిత్స కూడా అందజేయడం వీలు పడుతుంది" అని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లోని రోచెస్టర్ మెడికల్ సెంటర్‌కు చెందిన పరిశోధకులు పేర్కొన్నారు.

ఇలా చేశారు...: మౌలిక జీవపరమైన సూత్రాలను అవగాహన చేసుకోవడానికి చిరకాలంగా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్న ఒకరకం నట్టలనే ఈ అధ్యయనానికి ఎంచుకున్నారు. వాటి కణజాలంలోని మైటోకాండ్రియాలో జన్యుపరంగా మార్పుచేర్పులు చేశారు. అనంతరం సౌరశక్తి సాయంతో దాన్ని పరిపుష్టం చేశారు. సూర్యరశ్మిని గ్రహించడం ద్వారా మైటోకాండ్రియా పైపొరలోని అయాన్లన్నీ మరింత శక్తిమంతంగా మారి దాని సామర్థ్యంతో పాటు తాజాదనం కూడా బాగా పెరిగాయి. మైటోకాండ్రియా–ఓఎన్‌గా పిలుస్తున్న ఈ ప్రక్రియ ద్వారా మెటబాలిజం రేటులో వృద్ధి జరిగి సదరు నట్టలు మరింత ఆరోగ్యకరంగా మారాయి. పైగా వాటి జీవితకాలం కూడా 30 నుంచి 40 శాతం దాకా పెరగడం గమనించారు. "మా పరిశోధనలు విజయవంతమయ్యాయి. వాటిని ఇంకాస్త ముందుకు తీసుకెళ్తే వయో మనుషుల్లోనూ సంబంధమైన వ్యాధులను మరింత మెరుగ్గా నయం చేయడమే గాక ఆరోగ్యకరంగా, నిదానంగా వృద్ధాప్యం వైపు సాగేలా చూసే మార్గం చిక్కుతుంది" అని పరిశోధనలో పాలు పంచుకున్న సీనియర్ ఆథర్ ఆండ్రూ వొజోవిక్ చెప్పుకొచ్చారు. "మనిషి శరీరంలో జీవక్రియలపరంగా మైటోకాండ్రియా పోషించే సంక్లిష్టమైన పాత్రను గురించి ఈ అధ్యయనం ద్వారా మరిన్ని విశేషాలు వెలుగులోకి వచ్చాయి. దీని ఫలితాలు జర్నల్ నేచర్‌లో పబ్లిషయ్యాయి.

– సాక్షి, నేషనల్ డెస్క్

శక్తి కేంద్రం...




మైటోకాండ్రియాను కణం తాలూకు శక్తి కేంద్రంగా చెప్పొచ్చు. కణాల్లో జరిగే జీవ క్రియలకు కావాల్సిన శక్తిని ఇవే తయారు చేస్తాయి. కణంలో రెండు పొరలతో కూడుకుని ఉండే మైటోకాండ్రియాలు స్థూప, గోళాకృతుల్లో ఉంటాయి. జీవ క్రియలు చురుగ్గా సాగే కణాల్లో వీటి సంఖ్య అపారంగా ఉంటుంది. మైటోకాండ్రియా పనితీరు ఎంతగా తగ్గుతుంటే అవయవాలు క్షీణించి శిథిలమయ్యే ప్రక్రియ అంతగా వేగం పుంజుకుంటుంది.

బిహార్‌లో 'కులగణన'

పాట్నా: బిహార్‌లో కులాలవారీగా జనాభా గణన శనివారం ప్రారంభమైంది. ఈ లెక్కింపుని చరిత్రాత్మకమైనదిగా ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అభివర్ణించారు. సమాజంలోని బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఈ ప్రక్రియతో శాస్త్రీయమైన డేటా అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కులాల వారీగా జనగణన ప్రారంభమైన సందర్భంగా తేజస్వి యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ మహాఘటబంధన్‌లో అన్ని పార్టీలు కులజనగణనకు అనుకూలంగా ఉన్నాయని కేవలం బీజేపీ మాత్రమే విమర్శిస్తోందన్నారు. "రాష్ట్రంలో ఒక చరిత్రాత్మక ప్రక్రియ మొదలైంది. మహాఘట్‌బంధన్ ప్రభుత్వం ఈ భారీ కసరత్తుకి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన శాస్త్రీయమైన సమాచారం అందుబాటులోకి వచ్చి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయి" అని చెప్పారు. బీజేపీ నిరుపేదల వ్యతిరేక పార్టీ కాబట్టి ఈ తరహా ప్రక్రియలకు మద్దతుని వ్వదని విమర్శించారు.





ఇది గాజు పలక కాదండోయ్. ఎల్‌జీ సంస్థ తయారుచేసిన పారదర్శక టీవీ! అమెరికాలోని లాస్ వెగాస్ సిటీలో కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ షోలో దీనిని ప్రదర్శించారు.

40 రోజులు.. 200 కోట్ల ప్రయాణాలు

నూతన సంవత్సర వేడుకల కోసం యాత్రలకు సిద్ధమవుతున్న చైనీయులు

షాంఘై: చైనాలో ఒక వైపు భారీగా కరోనా కేసులు నమోదవుతుండగా 'చున్ యున్'లూనార్ కొత్త సంవత్సరం వచ్చిపడింది. శనివారం నుంచి మొదలైన 'చున్ యున్'వేడుకల 40 రోజుల సమయంలో చైనీయులు దేశ, విదేశాల నుంచి సొంతూళ్లకు 200 కోట్ల ప్రయాణాలు సాగించనున్నట్లు అంచనా. గత ఏడాదితో పోలిస్తే ఇది 99.5% ఎక్కువని, 2019 ప్రయాణాల్లో 70.3% అని చైనా రవాణా శాఖ తెలిపింది. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద వలస సందర్భంగా పేర్కొంది. కోవిడ్ మహమ్మారి కారణంగా 2020 నుంచి చైనీయులు కొత్త ఏడాది ఉత్సవాలకు, ప్రయాణాలకు దూరంగా ఉండిపోయారు. ఇటీవల ప్రభుత్వం ఆంక్షలను సడలించడంతో ఈసారి భారీగా ప్రయాణాలకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 21 నుంచి అధికారికంగా మొదలయ్యే లూనార్ కొత్త ఏడాది ఉత్సవాలు 40 రోజులపాటు కొనసాగుతాయి. జనమంతా సొంతూళ్లకు చేరుకుని కుటుంబసభ్యులతో కలిసి పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఇప్పటికే దేశం కోవిడ్‌తో సతమతమవుతుండగా, కోట్లాదిగా జనం రాకపోకలు సాగించడం అగ్నికి ఆజ్యం పోసినట్లవుతుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పట్టణాలు, గ్రామాల్లో కేసులు పెరిగితే, ఆస్పత్రుల్లో సరిపడా ఐసీయూ బెడ్లు, వెంటిలేటర్లు లేవని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం కోవిడ్ పరీక్షలను నిలిపివేసి చికిత్సలు, వ్యాక్సిన్ల పంపిణీపై దృష్టి పెట్టింది. మార్చి 31వ తేదీ వరకు బాధితులకయ్యే చికిత్స ఖర్చులో 60% తగ్గిస్తామని ప్రభుత్వం తెలిపింది. జనరిక్ కరోనా టీకా పాక్స్‌లోవిడ్‌ను చైనాలో తయారు చేసి, పంపిణీ చేసే విషయమై ఫైజర్ కంపెనీతో చర్చలు జరుపుతోంది.

ఎట్టకేలకు...

ప్రతినిధుల సభ స్పీకర్‌గా మెక్‌కార్తీ

- 216 ఓట్లతో అతికష్టమ్మీద విజయం
- సుదీర్ఘంగా 15 రౌండ్లు సాగిన పోటీ
- ఒక దశలో ఉద్రిక్తత, సభ్యుల గొడవ



మెక్‌కార్తీ విజయానందం

వాషింగ్టన్: నాలుగు రోజుల ప్రతిష్టంభనకు తెర పడింది. 15 రౌండ్ల మారథాన్ ప్రక్రియ అనంతరం అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ ఎన్నిక ఓ కొలిక్కి వచ్చింది. సొంత పార్టీ సభ్యుల సహాయ నిరాకరణ నేపథ్యంలో సభలో ఉద్రిక్తత, గొడవల వంటి నాటకీయ పరిణామాల మధ్య రిపబ్లికన్ నేత కెవిన్ మెక్‌కార్తీ (57) ఎట్టకేలకు స్పీకర్‌గా ఎన్నికై ఊపిరి పీల్చుకున్నారు. ఒకటి తర్వాత ఒకటిగా వరుస రౌండ్లలో వెక్కిరించిన అవమానకర పరాజయాల తర్వాత శుక్రవారం అర్ధరాత్రి (భారత కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం) తర్వాత జరిగిన ఓటింగ్‌లో ఆయన అతికష్టమ్మీద నెగ్గారు. 435 మంది సభ్యులున్న ప్రతినిధుల సభలో ఆయనకు 216 ఓట్లు రాగా డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి హకీం సెకూ జెఫ్రీస్‌కు 212 ఓట్లొచ్చాయి. అధికార డెమొక్రటిక్ పార్టీకి చెందిన 82 ఏళ్ల నాన్సీ పెలోసీ స్థానంలో ఆయన స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. గత నవంబర్లో జరిగిన మిడ్‌టర్మ్ ఎన్నికల్లో ప్రతినిధుల సభలో రిపబ్లికన్ పార్టీ 222 స్థానాలు గెలుచుకోగా డెమొక్రటిక్ పార్టీ 212 సీట్లకు పరిమితమై మెజారిటీ కోల్పోవడం తెలిసిందే. తన ఎన్నిక చాలా సులువుగా జరిగిందంటూ స్పీకర్‌గా తొలి ప్రసంగంలో మెక్‌కార్తీ చమత్కరించారు. దేశాన్ని పీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతానన్నారు. ఆయన్ను అధ్యక్షుడు జో బైడెన్ అభినందించారు.

ఐదు రోజులు.. 15 రౌండ్లు...

మెక్‌కార్తీ అభ్యర్థిత్వాన్ని సొంత పార్టీ సభ్యులే తీవ్రంగా వ్యతిరేకించడంతో స్పీకర్ ఎన్నిక ప్రక్రియ ఆద్యంతం రిపబ్లికన్ పార్టీకి ఇబ్బందికరంగానే సాగింది. మెజారిటీకి 218 ఓట్లు అవసరం కాగా తొలి రెండు రౌండ్లలో 203 ఓట్లే వచ్చాయి. మూడో రౌండ్లో 202కు తగ్గాయి. 13వ రౌండ్ దాకా కూడా ఏకంగా 20 మంది రిపబ్లికన్ సభ్యులు మెక్‌కార్తీకి వ్యతిరేకంగానే ఓటేస్తూ వచ్చారు. చివరికి వారిలో పలువురిని తన వైపు తిప్పుకుని శుక్రవారం 14వ రౌండ్‌కల్లా అతికష్టమ్మీద 216 ఓట్లు సాధించగలిగారు. అప్పటికీ ఆరుగురు రిపబ్లికన్ సభ్యులు వ్యతిరేకంగా ఓటేయడంతో మెజారిటీ మాత్రం సాధ్యపడలేదు. దాంతో తొలి రౌండ్ నుంచీ తనకు వ్యతిరేకంగా ఓటేస్తూ వస్తున్న మాట్ గేట్జ్ తదితర సొంత పార్టీ సభ్యులతో సభలోనే మెక్‌కార్తీ సంప్రదింపులకు దిగారు. ఆ క్రమంలో వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. వారితో పాటు ఇరువురి మద్దతుదారుల మధ్య భౌతిక దాడులకూ దారి తీసింది! పలువురు సీనియర్ రిపబ్లికన్ సభ్యులు వారికి నచ్చజెబుతూ కన్పించారు. చివరికి 15వ రౌండ్లో గేట్జ్‌తో పాటు మరో ముగ్గురు రిపబ్లికన్ సభ్యులు తటస్థంగా ఉండటంతో మెజారిటీ మార్కు 215కు తగ్గింది. దాంతో అప్పటికే 216 ఓట్లు సాధించిన మెక్‌కార్తీ గెలిచి ఊపిరి పీల్చుకున్నారు.

ఐదో సుదీర్ఘ పోటీ

తాజా ఎన్నిక అమెరికా చరిత్రలో ప్రతినిధుల సభ స్పీకర్ ఎన్నికకు జరిగిన ఐదో సుదీర్ఘ పోటీగా నిలిచింది. 1855లో జరిగిన ఎన్నిక ఏకంగా రెండు నెలల పాటు ఏకంగా133 రౌండ్లు కొనసాగి చరిత్ర సృష్టించింది!

చరిత్ర సృష్టించిన హకీం

ప్రతినిధుల సభలో అధికార డెమొక్రటిక్ పార్టీ నేతగా హకీం సెకూ జెఫ్రీస్ వ్యవహరించనున్నారు. ప్రతినిధుల సభలో ఒక పార్టీకి సారథ్యం వహిస్తున్న తొలి నల్ల జాతీయునిగా ఆయన చరిత్ర సృష్టించారు. ప్రతినిధుల సభలో డెమొక్రాట్లకు సారథులుగా వహించిన వారిలో రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జన్మించిన తొలి నేత కూడా ఆయనే. మెక్‌కార్తీని స్పీకర్‌గా ఎన్నుకోవడానికి రిపబ్లికన్లు 15 రౌండ్ల పాటు ఆపసోపాలు పడగా హకీంకు మాత్రం ప్రతి రౌండ్‌లోనూ డెమొక్రాట్ల 212 ఓట్లూ గంపగుత్తగా పడ్డాయి. "అన్ని రంగులు, ఖండాలు, మతాల వారికీ.. సామ్యవాదుల నుంచి స్వలింగ సంపర్కులు దాకా అందరికీ అమెరికా నెలవు. మేమంతా ఎప్పటికీ ఒక్కటిగానే ఉంటాం" అంటూ ఈ సందర్భంగా హకీం భావోద్వేగంతో మాట్లాడారు.

నిత్యావసరాలకూ కటకట

పాకిస్తాన్‌లో అల్లాడుతున్న జనం

- గోధుమపిండికి తీవ్ర కొరత
- నూనె, నెయ్యి ధరలు చుక్కల్లో



కరాచీలో గోధుమ పిండి ప్యాకెట్ల కోసం ఎగబడుతున్న జనం

లాహోర్: పాకిస్తాన్‌లో ఆర్థిక సంక్షోభం అంతకంతకూ తీవ్రతరమవుతోంది. ఏమీ కొనేటట్టు లేదు, ఏమి తినేటట్టు లేదు, కొందామన్నా ఏమీ దొరికేటట్టు లేదు అన్నట్టుగా పరిస్థితులు మారిపోతున్నాయి. తినే తిండికి కూడా కొరత ఏర్పడుతోంది. ప్రజలకు ప్రధాన ఆహారమైన గోధుమ పిండి లాహోర్‌లో దొరకడం లేదు. దీంతో ప్రజలు ఎనలేని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విదేశీ నిల్వలు తరిగిపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. పంచదార, నూనె, నెయ్యి వంటి ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు. 15 కేజీల గోధుమ పిండి బ్యాగ్ ఖరీదు రూ.2,050గా ఉంది. దేశవ్యాప్తంగా గోధుమపిండి, పంచదార, నెయ్యి, ధరలు 25 నుంచి 62 శాతం పెరిగాయి. నిత్యావసరాలపై సబ్సిడీలన్నీ ఎత్తేయడంతో ప్రజలపై ధరల పిడుగు పడింది. ద్రవ్యోల్బణం రేటు వారానికి 1.09 % చొప్పున పెరుగుతోంది! పాకిస్తానీలు వినియోగించే వంటనూనెలో 90 శాతం దిగుమతుల ద్వారా లభిస్తోంది. విదేశీ మారక నిల్వలు కేవలం మూడు వారాలకు సరిపడా మాత్రమే ఉండటంతో వంటనూనెను అత్యవసరాల జాబితా నుంచి తొలగించారు. మార్చిలో రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున నెయ్యి, నూనెల సరఫరాను చక్కదిద్దాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

పడిపోతున్న రూపాయి విలువ

అప్పుల కుప్పగా మారిపోయిన పాకిస్తాన్‌లో రూపాయి విలువ క్రమంగా క్షీణిస్తోంది. డాలర్‌తో పోలిస్తే పాక్ రూపాయి 227కు పడిపోయింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు 550 కోట్ల డాలర్లకు పరిమితమై ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయికి చేరాయి. పరిస్థితి ఆందోళనకరమేనని ఆర్థిక మంత్రి ఇషాక్ దార్ అంగీకరించారు. ఒక రియల్ ఎస్టేట్ పెట్టుబడిదారుల సమావేశంలో మాట్లాడిన ఆయన "పాకిస్తాన్ ప్రభుత్వం ఆర్థికంగా చాలా సంక్షోభంలో ఉంది. 2016లో ప్రభుత్వం మాకు అప్పగించినప్పుడు విదేశీ ద్రవ్య నిల్వలు 2,400 బిలియన్ డాలర్లు ఉండేవి. ఇప్పుడు అవి కూడా మా దగ్గర లేవు. కానీ ఈ తప్పు నాది కాదు. వ్యవస్థది" అని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం కంటే తక్కువగా వృద్ధి రేటు ఉంటుందనే అంచనాలున్నాయి.

'ఎయిరిండియా' నిందితుని అరెస్టు

- బెంగళూరులో పట్టుకున్న ఢిల్లీ పోలీసులు
- రెండు వారాల రిమాండ్
- బాధిత మహిళకు ఎయిరిండియా క్షమాపణ



న్యూఢిల్లీ: ఎయిరిండియా విమానంలో తోటి ప్రయాణికురాలిపై మూత్రం పోసిన ఘటనలో నిందితుడు శంకర్ మిశ్రాకు ఢిల్లీ న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిరిండియా విమానంలో నవంబర్ 26వ తేదీన ఈ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. నిందితుడు ఉద్దేశపూర్వకంగానే పోలీసు విచారణకు సహకరించడం లేదని తెలుస్తోందని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అనామిక పేర్కొన్నారు. ఘటన సమయంలో విమాన సిబ్బంది, కొందరు ప్రయాణికులు నిందితుడిని గుర్తించాల్సి ఉన్నందున శంకర్ మిశ్రాను మూడు రోజుల కస్టడీకి అప్పగించాలన్న పోలీసుల వినతిని మేజిస్ట్రేట్ తోసిపుచ్చారు. ప్రజల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయనే కారణంతో కస్టడీకి కోరడం తగదన్నారు. నిందితుడి పరోక్షంలో విమాన ప్రయాణికులు, సిబ్బంది వాంగ్మూలం నమోదు చేస్తే సరిపోతుందన్నారు.

ఢిల్లీ నుంచి బెంగళూరుకు..

అంతకుముందు మిశ్రా కోసం ఢిల్లీ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. మొబైల్ ఫోన్ చివరి లొకేషన్ జనవరి 3న బెంగళూరుగా చూపించింది. స్నేహితులతో సోషల్ మీడియా ద్వారా అతను టచ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. శుక్రవారం రాత్రి బెంగళూరు మహదేవపురలోని చిన్నప్ప లేఔట్‌లో అదుపులోకి తీసుకుని ఢిల్లీకి తరలించారు.

బాధితురాలిని ఇబ్బందులకు గురిచేశారు

ఈ ఘటనలో ఎయిరిండియా సిబ్బంది బాధ్యతారాహిత్యాన్ని బాధితురాలి పక్క సీట్లో ప్రయాణించిన డాక్టర్ సుగతా భట్టాచార్య వెల్లడించారు. "మిశ్రా నిర్వాకానికి బాధితురాలి దుస్తులు, సీటు పూర్తిగా తడిచి దుర్వాసన వెదజల్లుతున్నా మరో సీటు కేటాయించకుండా పైలట్ ఆమెను రెండు గంటలపాటు ఇబ్బందిపెట్టారు. ఫస్ట్‌క్లాస్‌లో నాలుగు సీట్లు ఖాళీగా ఉన్నా వెంటనే సిబ్బంది సీటివ్వలేదు. ఆ ఘటనతో మేమంతా షాకయ్యాం" అంటూ లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలికి ఎయిరిండియా సీఈవో కాంప్‌బెల్ విల్సన్ క్షమాపణలు చెప్పారు. "సిబ్బంది సరిగా వ్యవహరించాల్సింది. పైలట్‌తో పాటు నలుగురికి షోకాజ్ నోటీసులిచ్చాం. విమానంలో ప్రయాణికులకు మందు సరఫరా చేయడాన్ని సమీక్షిస్తాం" అన్నారు.

క్లుప్తంగా...

ముగిసిన అధ్యయనోత్సవాలు



శ్రీలక్ష్మీనరసింహస్వామి అలంకార సేవ ఊరేగింపు

యాదగిరిగుట్ట: యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 2న ప్రారంభమైన అధ్యయనోత్సవాలు శనివారం ముగిశాయి. చివరి రోజు ఉదయం నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారిని శ్రీలక్ష్మీనృసింహస్వామిగా అలంకరించి, ఆళ్వారాధుల ముందు ప్రబంధ పారాయణాలు గావించారు. భక్తుల సందర్శనార్థం తిరు, మాఢవీధుల్లో సేవను ఊరేగించారు. అనంతరం ఆలయంలో ఉత్సవమూర్తులకు తిరుమంజన, నవకలశ స్నపన మహోత్సవం అర్చకులు చేపట్టారు. అధ్యయనోత్సవాల్లో రద్దు చేసిన ఆర్జిత సేవలను ఆదివారం పునఃప్రారంభిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

పురిటిబిడ్డ చనిపోవడంతో తండ్రి కన్నుమూత

- ఆపై చికిత్స పొందుతూ బాలింత కూడా మృతి



మృతి చెందిన కమల

భద్రాచలం అర్బన్: పురిటిబిడ్డ చనిపోయిందనే ఆవేదనలో తండ్రి.. ఆపై చికిత్స పొందుతూ బాలింత.. ఇలా గంటల వ్యవధిలోనే కన్నుమూయడం ఆ కుటుంబంలో పెను విషాదాన్ని నింపింది. భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చింతూరు మండలంలోని ఈరకంపేటకు చెందిన కొవ్వాసి కమల ఐదు నెలల గర్భవతి. ఆమెకు శుక్రవారం రక్తస్రావం కావడంతో చింతూరు మండలం ఏడుగుర్లపల్లి పీహెచ్‌సీ నుంచి భద్రాచలం ఏరియా ఆస్పత్రికి రాత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ వైద్యులు పరీక్షించి కమల గర్భంలోని శిశువు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించి శస్త్ర చికిత్స ద్వారా బయటకు తీశారు. ఈ విషయం తెలియగానే కమల భర్త ఐతయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో వైద్యులు ఆయనను ఐసీయూలో చేర్చి చికిత్స చేస్తుండగానే అర్ధరాత్రి దాటాక కన్నుమూశాడు. ఇక గంటలు గడుస్తున్న కొద్దీ కమల ఆరోగ్యం కూడా క్షీణిస్తూ వచ్చింది. శనివారం ఉదయం 11–46 గంటలకు ఆమె కూడా మృతి చెందింది. అయితే, కమలకు ఇదివరకే ఆరుగురు పిల్లలు ఉండగా, ఇది ఏడో కాన్పు కావడంతో ఆమెకు తెలియకుండానే కొన్ని అనారోగ్య సమస్యలు వచ్చి ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

కుప్పకూలిన బతుకులు

- కూకట్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న భవనం స్లాబ్ కూలి ఇద్దరి దుర్మరణం



ఆనంద్ మృతదేహాన్ని తరలిస్తున్న రెస్క్యూ సిబ్బంది

(ఇన్‌సెట్‌లో) శిథిలాల కింద కనిపిస్తున్న మృతుడి చెయ్యి

భాగ్యనగర్‌కాలనీ (హైదరాబాద్): కూకట్‌పల్లిలో ఓ భవనం నాలుగో అంతస్తు స్లాబ్ నిర్మాణం అలా జరిగిందో లేదో.. ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో మూడో అంతస్తు సైతం కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. భవనం స్లాబ్‌లు పెద్దశబ్దంతో కూలడంతో చుట్టుపక్కలవారు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి గ్రామంలో మూడు అంతస్తుల నిర్మాణం జరిగిన ఓ భవనంపై శనివారం నాలుగో అంతస్తు స్లాబ్ వేశారు. అయితే స్లాబ్ పూర్తి అయిన కొద్ది సేపటికి ఊతంగా కట్టిన కర్రల తాడును కూలీలు తీస్తుండగా ఒక్కసారిగా నాలుగో అంతస్తు శ్లాబ్ కూలిపోయింది. ఆ సమయంలో స్లాబ్‌పై ఉన్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన దయాశంకర్ (25), ఆనంద్ (23) అనే ఇద్దరు కార్మికులు శిథిలాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. స్లాబ్ కూలిన సమయంలో అక్కడే ఉన్న భవన యజమాని లక్ష్మణ్‌రావుకు తలపై గాయం కావటంతో వెంటనే ఆయనను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వాసు అనే మరో వ్యక్తికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. భవనం కూలిన విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. జీహెచ్‌ఎంసీ, ఎన్‌డీఆర్‌ఎఫ్, డీఆర్‌ఎఫ్, ఫైర్ సిబ్బందికి వారు సమాచారం ఇవ్వడంతో ఆయా విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ ఘటన చోటు చేసుకోగా సకాలంలో అధికారులు చేరుకున్నప్పటికీ సహాయక చర్యలు చేపట్టడంలో ఆలస్యం చోటుచేసుకుంది. శిథిలాల కింద సాయంత్రం 5.30 గంటలకు మృతి చెందిన వారిలో ఒకరి చేయి బయటకు కనిపించింది. దీంతో స్లాబ్‌కు వాడిన ఇనుప చువ్వలను కట్ చేసి, సిమెంట్ పెచ్చులను తొలగించి అతికష్టంమీద రాత్రి కల్లా రెండు మృతదేహాలను వెలికి తీశారు. ఈ భవనానికి రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని నాలుగు అంతస్తుల నిర్మాణం చేపట్టినట్లు సమాచారం. మృతులు ఇద్దరికీ వివాహాలు కాగా బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చినట్లు తెలుస్తోంది.



ఆనంద్



దయాశంకర్

'సెంట్రింగ్' లోపమే కారణమా?

భవన స్లాబ్ నిర్మాణ సమయంలో సెంట్రింగ్ పనులు సరిగా చేయక పోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. స్లాబ్ నిర్మాణం జరిపే సమయంలో భారీగా సిమెంట్, కాంక్రీట్ మిశ్రమాన్ని పోస్తుంటారు. అయితే ఆ బరువుకు తగ్గట్లుగా సెంట్రింగ్ పనులు జరగలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. నాలుగో స్లాబ్ పరిస్థితి ఇలా ఉంటే.. మూడో స్లాబ్ కూడా కూలడంతో నాణ్యతలో డొల్లతనం స్పష్టం తెలుస్తోంది. స్లాబ్‌లకు సరిగ్గా క్యూరింగ్ జరపకుండా అంతస్తులపై అంతస్తులు నిర్మించడం వల్ల కూడా ఈ ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు.

అనుమతులకు మించి అంతస్తులు..

వాస్తవానికి జీహెచ్‌ఎంసీ నుంచి భవనం యజమాని జీ ప్లస్ 2 నిర్మాణానికి అనుమతి పొందినట్లు సమాచారం. అయితే అంతకుమించి 3, 4 అంతస్తులను అక్రమంగా నిర్మాణం నిర్మించారు. ముందుగానే అధికారులు అడ్డుకుని ఉంటే ఇద్దరి ప్రాణాలు గాలిలో కలిసేవి కావని స్థానికులు అంటున్నారు.

క్రిమినల్ కేసులు పెడతాం: డీసీ రవీందర్‌కుమార్

ఈ ఘటనపై జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ రవీందర్‌కుమార్ స్పందించారు. ముందుగా తీసుకున్న అనుమతులకు మించి అదనపు అంతస్తులు వేయడంతో.. ప్రమాదానికి కారణమైన భవన యజమాని, ఆర్కిటెక్ట్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా అనుమతికి మించి అంతస్తులు నిర్మించినందుకు భవన యజమానికి జీహెచ్‌ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేశారు.

ఘటనా స్థలానికి ఎమ్మెల్యే మాధవరం..

స్లాబ్‌లు కూలిన భవనాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలు పరిశీలించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

● మతం ముసుగులో నిజామాబాద్ జిల్లా కోటగిరి జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సీఎం కేసీఆర్‌కు యూఎస్‌పీసీ లేఖ రాసింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కూడా చర్యలు తీసుకోవాలని కోరింది.

నూనె తాగి.. మొక్కు తీర్చి



ఖందేవునికి మొక్కుతున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు



నువ్వుల నూనె తాగుతున్న నాగుబాయి

- ఖందేవ్ జాతర ప్రారంభం
- పూజలు చేసి ప్రారంభించిన తొడసం వంశస్తులు
- రెండున్నర కిలోల నువ్వుల నూనె తాగిన నాగుబాయి

నార్నూర్: ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా ఖందేవ్ జాతర శనివారం ప్రారంభమైంది. పక్షం పాటు జరగనున్న జాతరకు ఉమ్మడి జిల్లాలు సహా వివిధ రాష్ట్రాల నుంచి తొడసం వంశస్తులు భారీగా తరలి వచ్చారు. తమ ఆరాధ్య దైవమైన ఖందేవునికి ఏటా పుష్య పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఇందుకోసం తమ ఇళ్లలో తయారుచేసిన నువ్వుల నూనెను తీసుకొచ్చి నైవేద్యంగా సమర్పిస్తుంటారు. ప్రతి ఇంటి నుంచి సేకరించిన నూనెను తొడసం వంశ ఆడపడుచు తాగి మొక్కు తీర్చుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈసారి మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా జివితి తాలుకా కొద్దిగూడ గ్రామానికి చెందిన మెస్రం నాగుబాయి శనివారం ఆలయ సన్నిధిలో రెండున్నర కిలోల నువ్వుల నూనె తాగి మొక్కు తీర్చుకుంది. ఇలాచేస్తే సంతాన యోగం, కుటుంబంలో అందరికీ మంచి జరుగుతుందని వారి నమ్మకం. అనంతరం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ హాజరయ్యారు. కార్యక్రమంలో తొడసం వంశ పెద్దలు బాపూరావ్ కటోడా, ఆనందరావ్ కటోడా, రాజు, యాదవ్‌రావ్, బండు, గోపాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వోద్యోగం రాలేదని..



రాజ్‌కమల్

ఐనవోలు: ప్రభుత్వోద్యోగం రావడం లేదని మనస్తాపానికి గురైన ఒక యువకుడు పురుగు మందు తాగి చనిపోయాడు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం సింగారం గ్రామంలో ఈ ఘటన జరిగింది, ఎస్‌ఐ వెంకన్న కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన జక్కుల రాజ్‌కమల్ (25) డిగ్రీ పూర్తి చేసుకుని ప్రభుత్వో ద్యోగాల కోసం ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల పలు నోటిఫికేషన్లు విడుదల కాగా దరఖాస్తు చేసుకున్నాడు. ప్రభుత్వోద్యోగం రావడం లేదని దిగులుగా ఉండే వాడు. అది గమనించిన రాజ్‌కమల్ తల్లిదండ్రులు ఉద్యోగం రాకున్నా పర్వాలేదని.. ఏదైనా దుకాణం పెట్టుకుని బతకవచ్చని ధైర్యం చెప్పేవారు. దుకాణం నడపడం ఇష్టం లేకపోవడంతోపాటు ఉద్యోగం రాక అందరిలో చులకన అవుతున్నానని మనస్తాపం చెందిన రాజ్‌కమల్ ఈ నెల 4న రాత్రి పురుగు మందుల తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

కేసీఆర్ పాలన అరిష్టం


- కేసీఆర్ మళ్లీ గెలిస్తే చావులు, అణచివేతలే: ఈటల



హుజూరాబాద్: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పాలన రాష్ట్రానికే అరిష్టమని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. హుజూరాబాద్ అన్నింటిలో ఆదర్శంగా నిలుస్తోందని, రేపటి తెలంగాణకు తొలికేక అని, బీజేపీ గెలుపులో ఇక్కడి నాయకులే పునాదిగా నిలిచారని తెలిపారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని మధువని గార్డెన్స్‌లో శనివారం పార్టీ బూత్ సభ్యుల సమ్మేళనంలో మాట్లాడారు. ఉప ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌ను ఓడించారన్న అక్కసుతో సీఎం కేసీఆర్ మానేరు నదిని చెరపట్టి ఇసుక తవ్వి...ఎడారి చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా టెంటు వేసి కొట్లాడుదామన్నారు. ధరణితో నష్టపోయిన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని, వారి తరఫున పోరాడుదామని తెలిపారు.

పీవీ మధ్యే మార్గమే దేశానికి రక్ష!

- వాజ్‌పేయి, పీవీలు ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలు
- 1990లో పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణల ప్రభావం 2000 నుంచి కనిపించింది.
- పీవీ స్మారకోపన్యాస కార్యక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్ సలహాదారు సంజయ్ బారు



'మబ్బుల చాటున సూరీడు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సంజయ్ బారు. చిత్రంలో కె.రామచంద్రమూర్తి, పీవీ ప్రభాకర్‌రావు, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

సాక్షి, హైదరాబాద్: రాజకీయంగా భిన్న పార్టీలకు చెందిన వారైనప్పటికీ.. మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజ్‌పేయిలు ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలని ప్రఖ్యాత జర్నలిస్టు, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సలహాదారు సంజయ్ బారు అభిప్రాయపడ్డారు. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందింది... అన్ని రంగాల్లోనూ ముందంజ వేసింది కూడా పీవీ, వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్‌ల ఏలుబడిలోనే అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. పీవీ గ్లోబల్ ఫౌండేషన్ శనివారం ఏర్పాటు చేసిన పీవీ స్మారకోపన్యాస కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1950ల నుంచి 2015 వరకూ దేశ ఆర్థికాభివృద్ధిని పరిశీలిస్తే.. 2000 – 2015 మధ్యకాలంలోనే సగటు ఆర్థికాభివృద్ధి అత్యధికంగా 7.5 శాతంగా నమోదైందని, ఈ కాలంలోనే దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని తెలిపారు. 2015 తరువాత వృద్ధి తిరోగమనంలో ఉందని, కోవిడ్–19 విజృంభించిన ఏడాది రుణాత్మక వృద్ధిని మినహాయిస్తే 2014– 2023 మధ్యకాలంలో సగటున 6 శాతం మాత్రమే వృద్ధి నమోదైందని చెప్పారు. 1990లో ప్రధానిగా పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణల ప్రభావం 2000 సంవత్సరం నుంచి కనిపించడం మొదలైందని అన్నారు.

మధ్యే మార్గంతో వృద్ధి పథంలోకి...

1990 వరకూ దేశంలో పేరెన్నిక కంపెనీలంటే ఓ వందకు మించి ఉండేవి కాదని, టాటా, బిర్లాలు, మోదీ, గోయాంకా, సింఘానియా, థాపర్లు వంటి పేర్లే ప్రతి రంగంలోనూ వినిపించేవని సంజయ్ బారు గుర్తుచేశారు. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సరళీకరణ విధానాలను అవలంబించడం మొదలుపెట్టి.. పరిశ్రమల శాఖ మంత్రిగా వాటి అమల్లోనూ ముందున్న ఫలితంగా అంబానీలు మొదలుకొని మహీంద్రా, ప్రేమ్‌జీ, ఇన్ఫోసిస్, టీవీఎస్ గ్రూపు వంటి దిగ్గజాలు ఎదిగాయని చెప్పారు. పీవీ ప్రధానిగా రోజుకో సవాలును ఎదుర్కొన్నా మధ్యే మార్గమన్న తారకమంత్రంతో వాటిని అధిగమించారని రాజకీయ, ఆర్థిక విధానాల్లోనూ ఇదే రీతిన పాలన సాగిందని చెప్పారు.

ఆధిపత్య రాజకీయాలతో చేటు...: పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్‌లు భారత జాతీయత పునాదులను పటిష్టం చేయడం ద్వారా ఆర్థికంగాఎదిగేందుకు సాధికారికంగా మెలిగేందుకు కారణమయ్యారని స్పష్టం చేశారు. రాజకీయ, ఆర్థిక ఆధిపత్యభావజాలం ఈ దేశానికి గతంలోనూ నష్టం కలుగజేసిందని, ఇప్పుడు జరిగేది కూడా అదేనని, దేశ కీర్తిని గతంలో తగ్గించినట్టే ఇప్పుడూ తగ్గిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. పీవీ తరహాలోనే అందరినీ కలుపుకుని పోయే రాజకీయాలు, మధ్యేమార్గాలు మాత్రమే మనల్ని రక్షించగలవని సంజయ్‌బారు అభిప్రాయపడ్డారు. భారతరత్నకు అన్ని విధాలుగా అర్హుడు పీవీ అని.. మన్మోహన్ ఏలుబడిలో ఆయనకు ఈ అవార్డు దక్కకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. కార్యక్రమంలో పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్‌రావు, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ, సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి, మా శర్మ తదితరులు పాల్గొన్నారు.

GOVERNMENT OF TELANGANA
INTERMEDIATE EDUCATION DEPARTMENT
MAM GOVT. MODEL JUNIOR COLLEGE FOR GIRLS U/M NAMPALLY, HYDERABAD

Applications are invited from the eligible candidates for the Post of Guest Lecturer in below subjects for the Academic year 2022-23.
1) MPHW(F), English Medium (01 Post) Required Qualification: B.Sc Nursing. Interested Candidates can Apply on or before 12.01.2023 with Pass certificate with 50% above in the concerned subjects.
Sd/- PRINCIPAL
DIPR RO No.3073-DP/CL/Advt/1/2022-23, Dt. 07.01.2023

తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ, ఏటూరునాగారం, ములుగు జిల్లా
ఇ-మెయిల్: dmgccetn@gmail.com/సెల్ నెం.9490796064
Rc.No.78/2021/D ఎలక్ట్రానిక్ టెండర్ ప్రకటన తేది:07-01-2023
గిరిజన సంక్షేమ పాఠశాల/హాస్టల్ విద్యార్థులకు ఫిబ్రవరి 2023 నుండి ఏప్రిల్ 2023 వరకు అవసరమగు పప్పు దినుసులు, నూనె, పిండి, పల్లీలు, జీలకర్ర, బూస్ట్, సుగంధ ద్రవ్యములు మొదలగు ఆహార మరియు టూత్ పేస్ట్, కొబ్బరి నూనె, ఫేస్ పౌడర్, దువ్వెనలు మొదలగు అలంకరణ వస్తువుల కొనుగోలు కొరకు పేరెన్నిక గల వ్యాపారస్తులు, డిస్ట్రిబ్యూటర్ల నుండి ఇ-టెండర్లు కోరబడుచున్నవి. వివరముల కొరకు వెబ్‌సైట్ http://www.msfcecommerce.com/eproc వారిని సంప్రదించగలరు.
సం/-చైర్మన్, పర్చేస్ కమిటీ, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ, ఏటూరునాగారం
DIPR RO.No.11104-PP/CL/Advt/1/2022-23, Dt. 07/01/2023

నేషనల్ హెల్త్ మిషన్ తెలంగాణ, DM & HS క్యాంపస్,
సుల్తాన్ బజార్, హైదరాబాద్-500095, తెలంగాణ
No.884/A4/SPMU-NHM/2020-23 నోటిఫికేషన్ నం.01/2023 తేది:07-01-2023
స్టేట్ ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్ (SPMU), హైదరాబాద్‌లో పని చేయుటకు నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ తెలంగాణ పరిధిలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదిక పైన వాక్-ఇన్-ఇంటర్వ్యూ ద్వారా దిగువ తెలిపిన పోస్టులు భర్తీ చేయుటకు అర్హతగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

క్ర.సం.	పోస్టు పేరు	ఖాళీల సంఖ్య	నియామక విధానం
1	సిటీ ప్రోగ్రామ్ ఆఫీసర్	01	అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదిక పైన
2	సిటీ డేటా మేనేజర్	01	అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదిక పైన
3	ప్రోగ్రామ్ ఆఫీసర్ (ప్లానింగ్, మానిటరింగ్ మరియు ఎవాల్యుయేషన్)	01	అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదిక పైన

మార్గదర్శక సూత్రాలు, దరఖాస్తు ఫారం, ఏదైనా తదుపరి వివరాల కోసం 08-01-2023న ఉ.11.00 గం॥ నుండి దర్శించండి వెబ్‌సైట్: https://www.chfw.telangana.gov.in
సం/-కమిషనర్,H & FW మరియు మిషన్ డైరెక్టర్, NHM
DIPR RO.No.11100-PP/CL/Advt/1/2022-23, Dt. 07/01/2023

hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(4) క్రింద బహిరంగ ప్రకటన
(G.O.Ms.No.231 MA & UD Dept., తేది: 08.12.2022)
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2008 (యాక్ట్ నం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15 యొక్క ఉపసెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, G.O.Ms.No.538 MA తేది: 29.10.2001 ప్రకారం CDA మాస్టర్‌ప్లాన్‌లో ఉద్దేశించిన భూమి ఉపయోగానికి సదరు సెక్షన్‌లోని ఉపసెక్షన్ (1) ద్వారా అవసరమైన విధంగా ప్రభుత్వం ఇందుమూలంగా దిగువ తెలిపిన మార్పు చేస్తోంది. G.O.Ms.No.538 MA శాఖ తేది: 29.10.2001 ప్రకారం ప్రకటిత CDA మాస్టర్‌ప్లాన్‌లో శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి గ్రామం పరిధిలో సర్వే నం.1-59/3/1A, 1-33, 1-25/A, 1-48/B & 1-43/B లోని ప్లాట్ నం.1-59/3/1A, 1-33, 1-25/A, 1-48/B & 1-43/Bలో ప్రస్తుతం రెసిడెన్షియల్ యూజ్ జోన్ కోసం కేటాయించబడిన 1020.44 చ.మీటర్ల విస్తీర్ణం గల సైట్ ఇప్పుడు కమర్షియల్ యూజ్ జోన్‌గా నిర్దేశించడమైనది. పైన తెలిపిన వివరాలు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// వెబ్‌సైట్లలో లభిస్తాయి.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున
DIPR RO No.11075-PP/CL/Advt/1/2022-23, Dt. 07.01.2023

శంకర్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయం,రంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Lr. No.E/300/2022-23 తేది:06-01-2023
శంకర్‌పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు (02) కోసం నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుతున్నవి. పూర్తి మొత్తం: రూ.40.00 లక్షలు. టెండరు కమిషనర్, శంకర్‌పల్లి మున్సిపాలిటీ వారిచే 13-01-2023న మ.3.00 గం. వరకు స్వీకరించబడును మరియు అది అదే తేదీన మ.3.01 గం.లకు కమిషనర్, శంకర్‌పల్లి మున్సిపాలిటీ వారిచే టెండరుదార్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. పిలువబడిన టెండర్ల షెడ్యూల్ దిగువ తెలిపిన విధంగా ఉంది: టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది: 07-01-2023న ఉ.10.30 గం.లు, ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్ల దాఖలు: 13-01-2023న మ.3.00 గం.లు, టెండర్ల తెరుచుట: 13-01-2023న మ.3.01 గం.లు. తదుపరి వివరాల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్లాట్‌ఫారం అనగా https://tender.telangana.gov.in దర్శించండి లేదా శంకర్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సంప్రదించండి. సంప్రదించండి: 8333856780.
సం/- కమిషనర్, శంకర్‌పల్లి మున్సిపాలిటీ
DIPR RO No.11087-PP/CL/Advt/1/2022-23, Dt.07.01.2023

అమ్మకం - నకిలీత-ఇ-వేలం ప్రకటన
భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ
ఆర్థిక సేవల శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2 హైదరాబాద్ వద్ద
1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001. ఫోన్: 040-24756467
RP No.608/2019 తేది: 28.12.2022
రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993తో చదువబడే ఆదాయపన్ను చట్టం 1961కి రెండవ షెడ్యూలులోని రూల్స్ 38, 52(2) క్రింద అమ్మకం ప్రకటన
1) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండస్ట్రియల్ ఫైనాన్స్ బ్రాంచ్, 6-3-865, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016. ప్రాతినిధ్యం వహించువారు దాని అసిస్టెంట్ జనరల్ మేనేజర్
2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఇండస్ట్రియల్ ఫైనాన్స్ బ్రాంచ్, అమృతహిల్స్, పంజాగుట్ట, హైదరాబాద్. ప్రాతినిధ్యం వహించువారు దాని డిప్యూటీ జనరల్ మేనేజర్.
3) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 5వ అంతస్తు, HMWSSB, ఖైరతాబాద్, హైదరాబాద్. ప్రాతినిధ్యం వహించువారు దాని డిప్యూటీ జనరల్ మేనేజర్ ...సర్టిఫికెట్ హోల్డర్స్
1. మెస్సర్స్ అమిత్ కాటన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నం. 745, NH-44, [illegible] గ్రామం, [illegible] మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం ప్రాతినిధ్యం వహించువారు దాని మేనేజింగ్ డైరెక్టర్, [illegible] ప్లాట్ నం. 266/A/B, ఎమ్మెల్యే కాలనీ, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. ...సర్టిఫికెట్ డెటార్ నం. 01
2. వినోద్ కుమార్ అగర్వాల్, తండ్రి భన్వర్‌లాల్ అగర్వాల్, ప్లాట్ నం. 266/A/B, ఎమ్మెల్యే కాలనీ, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. ...సర్టిఫికెట్ డెటార్ నం. 02
3. సుభాష్‌చంద్ర అగర్వాల్, తండ్రి భన్వర్‌లాల్ అగర్వాల్, 1-2-412/12, గగన్‌మహల్ కాలనీ, హైదరాబాద్-500029. ...సర్టిఫికెట్ డెటార్ నం. 03
4. కైలాష్‌చంద్ర అగర్వాల్, @ కైలాష్ అగర్వాల్, తండ్రి భన్వర్‌లాల్ అగర్వాల్, 1-2-412/12, గగన్‌మహల్ కాలనీ, హైదరాబాద్-500029. ...సర్టిఫికెట్ డెటార్ నం. 04
5. భన్వర్‌లాల్ అగర్వాల్, తండ్రి లేట్ రామ్‌కుమార్ అగర్వాల్, 1-2-412/12, గగన్‌మహల్ కాలనీ, హైదరాబాద్-500029. ...సర్టిఫికెట్ డెటార్ నం. 05
6. శ్రీమతి భన్వరీబాయి అగర్వాల్, భర్త భన్వర్‌లాల్ అగర్వాల్, వయస్సు సుమారు 85 సం॥లు,1-2-412/12, గగన్‌మహల్ కాలనీ, హైదరాబాద్-500029. ...సర్టిఫికెట్ డెటార్ నం. 06
7. శ్రీమతి కోమల్ దేవి అగర్వాల్, భర్త కైలాష్‌చంద్ర అగర్వాల్, 1-2-412/12, గగన్‌మహల్ కాలనీ, హైదరాబాద్-500029. ...సర్టిఫికెట్ డెటార్ నం. 07
8. శ్రీమతి కుసుమ్ దేవి అగర్వాల్, భర్త వినోద్ కుమార్ అగర్వాల్, 266, A/B, ఎమ్మెల్యే కాలనీ, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. ...సర్టిఫికెట్ డెటార్ నం. 08
9. శ్రీమతి లతా దేవి అగర్వాల్, భర్త సుభాష్‌చంద్ర అగర్వాల్, 1-2-412/12, గగన్‌మహల్ కాలనీ, హైదరాబాద్-500029. ...సర్టిఫికెట్ డెటార్ నం. 09
10. అమిత్ అగర్వాల్, తండ్రి వినోద్ కుమార్ అగర్వాల్, ప్లాట్ నం. 266/A/B, ఎమ్మెల్యే కాలనీ, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. ...సర్టిఫికెట్ డెటార్ నం. 10
11. సందీప్‌కుమార్ అగర్వాల్, తండ్రి వినోద్ కుమార్ అగర్వాల్, ప్లాట్ నం. 266/A/B, ఎమ్మెల్యే కాలనీ, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. ...సర్టిఫికెట్ డెటార్ నం. 11
రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 19(22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-II, హైదరాబాద్ వారిచే RP No.608/2019 తేది 24.09.2019 గల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడింది.
[illegible] రూ.177,36,16,976.47పైసలు [illegible] RP No.608/2019 [illegible]
మరియు 15.02.2023న (అమ్మకానికి నిర్ణయించిన తేది) మొత్తం రూ.177,36,16,976.47పైసలు [illegible]
[illegible] 15.02.2023న ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుంది మరియు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్. సంప్రదించు వ్యక్తి: శ్రీ [illegible] సంప్రదించు నం. 9700333933 మెయిల్ ఐడి: telangana@c1india.com వెబ్‌సైట్: https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా బిడ్డింగ్ నిర్వహించబడుతుంది.
మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: [illegible], స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ఇం.నం. 3-4-1013/A, కొత్త బస్ స్టేషన్, 1వ అంతస్తు, CAC, TSRTC, కాచిగూడ, హైదరాబాద్ -500027, మొబైల్ నం. 9849105411, మెయిల్ ఐడి : sbi.18359@sbi.co.in. [illegible]
నియమ నిబంధనలు
1) షెడ్యూల్‌లో తెలిపిన విధంగా స్థిరాస్తి అమ్మకం ఉంటుంది.
2) ఆస్తులు రూ.18,00,00,000/- రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడవు.
3) ఆస్తులు 15.02.2023న ఉ.11.00 గం. నుండి ఉ.11.30 గం. మధ్య వేలానికి ఉంచబడుతుంది.
4) [illegible]
5) [illegible] https://www.bankeauctions.com [illegible]
6) [illegible]
7) [illegible]
8) [illegible] RTGS/NEFT/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా Account No.35754767051 మరియు IFSC Code: SBIN0018359 ద్వారా గానీ లేదా "Registrar, DRT-2, Hyderabad" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/పేఆర్డర్ ద్వారా గానీ 10.02.2023లోగా డిపాజిట్ చేయాలి.
9) [illegible]
10) [illegible] "Registrar, DRT-2, Hyderabad" [illegible] "Registrar, DRT-2, Hyderabad" [illegible]
11) [illegible]
12) [illegible]
13) [illegible]
14) [illegible]
అమ్మకానికి ఉంచిన స్థిరాస్తుల వివరం
(సేల్ డీడ్ తేది: 29.04.2003 డాక్యుమెంట్ నం. 1423 ఆఫ్ 2003 నమోదు చేయబడింది)
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నం. 12, ఎంఎల్‌ఏ కాలనీ, [illegible] ప్లాట్ నం. 266/A/B పై MCH No. 8-2-293/82/U266/A/B [illegible] ప్లాట్ నం. 286, 287, [illegible] ప్లాట్ నం. 266/A/A, [illegible]
వేలం వివరాలు

వేలం తేది	బిడ్ దాఖలుకు ఆఖరి తేది	వేలం సమయం	రిజర్వ్ ధర	10% బయానా మొత్తం	బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం
15.02.2023	10.02.2023	ఉ. 11.00 గం. నుండి 11.30 గం. వరకు	18,00,00,000	1,80,00,000	1,00,000

నా చే స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క సీల్‌తో 28 డిసెంబర్ 2022న ఇవ్వబడింది.
(ప్రశాంత్ [illegible])
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్-500001

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
నం. Y/C. e-Auction/HYB/2022. తేది: 06.01.2023
హైదరాబాద్ డివిజన్‌లో కమర్షియల్ కాంట్రాక్టుల కోసం ఇ-వేలం కొరకు ప్రకటన
కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్టులు మరియు NFR కాంట్రాక్టుల కోసం హైదరాబాద్ డివిజన్ ఇ-వేలాన్ని అమలు చేసింది. తదనుగుణంగా, దిగువ తెలిపిన కేటగిరీల కోసం HYB డివిజన్ ఇ-వేలాన్ని ప్రాసెస్ చేసింది.
1. కేటగిరి: పార్కింగ్ కేటలాగ్ నం: HYB-PRKG-018 వివరాలు: 18 స్టేషన్ల వద్ద పార్కింగ్ లాట్స్ ప్రదానం చేయుట అవి: గుండ్ల పోచంపల్లి, శివరాంపల్లి, మేడ్చల్ (ఇతరవైపు), రామకిష్టాపురం, బుద్వేల్, విద్యానగర్, ఆర్ట్స్ కాలేజ్, జభ్నర్ల, మీర్జాపల్లి, ఫలక్‌నుమ (రిజర్వేషన్ ఆఫీస్ వైపు), డబీర్‌పురా, మనోహరాబాద్, నఫీల్‌గూడ, వడియారం, జామై ఉస్మానియా, సీతాఫల్‌మండి, ఉందానగర్, డిచ్‌పల్లి. వేలం తేది: 21-01-2023 వేలం ప్రారంభ సమయం: 11:00 వేలం ముగింపు సమయం: 14:20
2. కేటగిరి: పార్కింగ్ కేటలాగ్ నం: HYB-PRKG-019 వివరాలు: 17 స్టేషన్ల వద్ద పార్కింగ్ లాట్స్ ప్రదానం చేయుట అవి: శివుంగావ్, దేవరకద్ర, కర్నోలి, గొల్లపల్లి, భిక్నూర్, బోధన్, పూదూర్, కౌకుంట్ల, జంకంపేట్, గొడవల్లి, మన్యంకొండ, తాల్మడ్ల, బొల్లారం, ఇందల్వాయి, సిర్నాపల్లి, ఉప్పల్వాయి, సీతాఫల్‌మండి (ఇతరవైపు). వేలం తేది: 20-01-2023 వేలం ప్రారంభ సమయం: 11:00 వేలం ముగింపు సమయం: 14:10
3. కేటగిరి: పార్కింగ్ కేటలాగ్ నం: HYB-PRKG-020 వివరాలు: 02 స్టేషన్ల వద్ద పార్కింగ్ లాట్స్ ప్రదానం చేయుట అవి: మేడ్చల్ మరియు కామారెడ్డి (NGO కాలనీ వైపు). నిజామాబాద్ (బస్టాండ్ ఎదురుగా) వద్ద NFR పార్కింగ్ లాట్. వేలం తేది: 24-01-2023 వేలం ప్రారంభ సమయం: 11:00 వేలం ముగింపు సమయం: 11:50
A0037 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

భారత ప్రభుత్వం
ఆర్థిక మంత్రిత్వ శాఖ, రెవెన్యూ శాఖ
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్
5వ అంతస్తు, MTNL బిల్డింగ్, భికాజీ కామాప్లేస్, న్యూఢిల్లీ-110066
వినియోగదారు సంక్షేమ నిధి-ప్రతిపాదనలకు పిలుపు
CGST రూల్స్, 2017లోని రూల్ 97 (7A) కు అనుగుణంగా వినియోగదారు సంక్షేమ నిధి ఏర్పాటు చేయబడినది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ & కస్టమ్స్ (CBIC) వారు CWF పథకం క్రింద అర్హతగల సంస్థల నుండి ప్రతిపాదనలు కోరుతున్నారు.
ఉద్దేశ్యం: వస్తు, సేవల పన్ను (GST) పైన వినియోగదారుడికి అవగాహన కల్పించడమే ఈనిధి ఉద్దేశ్యం. ఇందులో వినియోగదారుల సంక్షేమానికి ప్రోత్సాహం మరియు పరిరక్షించే నిమిత్తం ఆర్థిక చేయూత అందించడం మరియు అమలుపరిచే చర్యలు చేపట్టడం ఉంటాయి.
అర్హత: వినియోగదారు సంక్షేమ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్న మరియు CBIC వెబ్‌సైట్ https://www.cbic.gov.in/resources//htdocs-cbec/home_links/consumerwelfare-fund/3%20Eligibility.pdf లో అర్హత ప్రమాణాలు నేరవేర్చే సంస్థలు/విభాగాలు/ఏదైనా ప్రభుత్వ శాఖ/మంత్రిత్వ శాఖ/భారత ప్రభుత్వ అథారిటీ/ప్రభుత్వ రంగ సంస్థ/ప్రైవేట్ సంస్థలు/NGOs.
ముఖ్యమైన తేదీలు: దరఖాస్తులు 9 జనవరి, 2023 నుండి 9 ఫిబ్రవరి, 2023న రా.11.59 గంటల వరకు స్వీకరించబడతాయి. దరఖాస్తులను ఇ-మెయిల్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేయవలెను. దరఖాస్తులను dggst-cbic@gov.in కు పంపవలెను.
మార్గదర్శకసూత్రాలు మరియు దరఖాస్తు ఫారాలు:
వినియోగదారు సంక్షేమ నిధిపైన మార్గదర్శకసూత్రాలు CBIC వెబ్‌సైట్: https://www.cbic.gov.in/htdocs-cbec/home_links/Consumer%20Welfare%20Fund%20-%20Calling%20proposals%20under%20the%20scheme లో లభిస్తాయి.
దరఖాస్తు ఫారాలు : https://www.cbic.gov.in/resources//htdocs-cbec/home_links/consumerwelfarefund/7%20A%20application%20form%20-%20English.pdf లో లభిస్తాయి.
- ఏదైనా స్పష్టీకరణ కోసం dggst-cbic@gov.in కు ఇ-మెయిల్ చేయవలెను లేదా 011-6702800 పైన మమ్మల్ని సంప్రదించవలెను.
- డిస్క్లెయిమర్: ప్రతిపాదన కొరకు పిలుపు కేవలం ఆహ్వానం మాత్రమే. ఇది నిధుల స్థిరమైన మంజూరు లేదా గ్రాంట్‌కు ఎటువంటి హక్కు/గ్యారంటీ సంక్రమింపచేయదు.
సం/-
డైరెక్టర్ జనరల్
CBC 15502/11/0019/2223

క్లుప్తంగా...

'కేటీఆర్‌కు ఖజానా పరిస్థితి తెలుసా?'



సాక్షి, హైదరాబాద్: మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్ర ఖజానా వాస్తవ పరిస్థితి గురించి తెలిసే మాట్లాడుతున్నారా? అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డి ప్రశ్నించారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ అసలు మంత్రిగా రాజ్యాంగ పరిధి ఏమిటన్న విషయం తెలిసే కేటీఆర్ వ్యాఖ్యానాలు చేస్తున్నారా? అని నిలదీశారు. రాష్ట్రాల వాటా అనేది ఫైనాన్స్ కమిషన్ నిర్ణయిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం వివిధ పథకాలు, కార్యక్రమాల ద్వారా నేరుగా వివిధ వర్గాల లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోందని పేర్కొన్నారు. వాటిని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిస్తేనే కేంద్ర నిధులు ఇచ్చినట్టా? అని ప్రశ్నించారు. కేంద్రం రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కోసం రూ.6 వేల కోట్లు ఖర్చుచేస్తే.. అవి రాష్ట్రానికి ఇచ్చినట్టు కాదా? అని నిలదీశారు.

ఉద్యోగుల పీఆర్సీ ఎప్పుడిస్తారు?

కాంగ్రెస్ నేత హర్షవర్ధన్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 33 నెలల పీఆర్సీ ఇవ్వాల్సి ఉందని, దాన్ని ఇవ్వకపోవడంతో ప్రతి ఉద్యోగి రూ.8 నుంచి రూ.16 లక్షల వరకు నష్టపోతున్నారని టీపీసీసీ ప్రతినిధి, ఉపాధ్యాయ సంఘం మాజీ నేత గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్‌లతో కలిసి శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జూన్ 30తో ప్రస్తుత పీఆర్సీ కమిటీ ముగుస్తున్న నేపథ్యంలో కమిటీ ఎప్పుడు వేస్తారని, ఎప్పుడు ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తారని ప్రశ్నించారు.

సృష్టిస్తున్న సంపద వడ్డీలకు సరిపోవడం లేదు: షర్మిల



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం సృష్టిస్తున్న సంపద..చేసిన అప్పులు వడ్డీలకు సరిపోవడం లేదని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దుయ్యబట్టారు. ఎనిమిదేళ్లలో రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేసినా.. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు లేవని, అమలు చేస్తున్న ఏ పథకానికి కూడా నిధులు లేవని శనివారం ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. సంపద సృష్టించడమంటే అప్పులకు రూ.లక్ష కోట్ల వడ్డీ కట్టడమా? కాంట్రాక్టుల పేరుతో వేల కోట్ల కమీషన్లు దోచుకోవడమా? అని ప్రశ్నించారు. సొంత నియోజకవర్గంలో విష ఆహారంతో పిల్లలు ప్రాణ సంకటంలో పడితే.. ఈయన మాత్రం పక్క నియోజకవర్గాల్లో సుద్దులు చెప్తున్నారని, మాటలు చెప్పడంలో పెద్దదొర కంటే చిన్నదొర మించిపోయిందని విమర్శించారు.

సమస్యలు పరిష్కరించకపోతే మత్స్యభవన్ ముట్టడి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను మూడు నెలల్లో పరిష్కరించాలని టీపీసీసీ ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ డిమాండ్ చేశారు. లేదంటే హైదరాబాద్‌లోని మత్స్య భవన్‌ను ముట్టడిస్తామని, మత్స్యశాఖ మంత్రిని అడ్డుకుంటామని, జిల్లాల్లో తిరగనీయబోమని ఆయన హెచ్చరించారు. గాంధీభవన్‌లో శనివారం జరిగిన టీపీసీసీ ఫిషర్‌మెన్ సెల్ రాష్ట్రస్థాయి సమావేశంలో మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి మత్స్యకారుడికి మత్స్య సొసైటీల్లో సభ్యత్వం ఇవ్వాలన్నారు.

ఈ నెలాఖరున నిజామాబాద్‌లో టీటీడీపీ సభ: కాసాని



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ తెలుగుదేశం పార్టీని పార్లమెంటు నియోజకవర్గాల వారీగా బలోపేతం చేసే ప్రక్రియను వేగవంతం చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో ఒకప్పటి టీడీపీ కంచుకోటలుగా ఉన్న ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించినట్లు చెప్పారు. శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల అధ్యక్షులు, కార్యవర్గసభ్యులతో పార్టీ రాష్ట్ర నాయకులు సమావేశమయ్యారు. ఈ నెలాఖరులోగా నిజామాబాద్ కేంద్రంగా టీటీడీపీ భారీ బహిరంగసభను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

కర్ణాటక ఎన్నికల పరిశీలకులుగా పొన్నం, హర్కర

సాక్షి, హైదరాబాద్: త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణకు చెందిన ఇద్దరు నేతలను కాంగ్రెస్ పార్టీ నియమించింది. రాష్ట్రానికి చెందిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు హర్కర వేణుగోపాల్‌ను కర్ణాటకలోని రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిశీలకులుగా నియమిస్తూ ఏఐసీసీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. పొన్నం ప్రభాకర్‌ను హావేరికి, వేణుగోపాల్‌ను కోలార్ (ఎస్సీ) పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకునిగా నియమిస్తున్నట్టు ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది.

కేసీఆర్ రాజీనామా పత్రం తీస్కొని రా.. నిధులపై చర్చిద్దాం!

మంత్రి కేటీఆర్ ఆరోపణలపై బీజేపీ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్

- మేం నేరుగా సీఎంతో మాట్లాడుతాం .. అన్ని ఆధారాలతో నిరూపిస్తాం
- ఉపాధి హామీ, గ్రామ పంచాయతీలకు కేంద్రమిచ్చిన నిధులను దారి మళ్లించారు
- ఆరు నెలల్లో ఎన్నికలు.. సిద్ధంగా ఉండాలని శ్రేణులకు పిలుపు
- సాంకేతిక ఇబ్బందులతో సాధ్యం కాని నడ్డా వర్చువల్ ప్రసంగం



బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ప్రారంభమైన పోలింగ్ బూత్ కమిటీ సమ్మేళనంలో "సరళ్" యాప్‌ను ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్

సాక్షి, హైదరాబాద్: కేంద్రం తెలంగాణకు ఎన్ని నిధులిచ్చిందనే అంశంపై చర్చకు తాము సిద్ధమని, సీఎం కేసీఆర్ రాజీనామా పత్రం తీసుకొని వస్తే ఆధారాలతో సహా నిరూపిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ చేశారు. కేంద్ర నిధుల విషయంలో మంత్రి కేటీఆర్ చేసిన సవాల్‌కు తాము సిద్ధమని.. అయితే కేటీఆర్‌తో కాకుండా నేరుగా సీఎంతో చర్చిస్తామని, రాష్ట్రానికి కేంద్రం ఏయే రూపాల్లో ఎన్ని నిధులిచ్చిందో చూపుతామని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు అభివృద్ధి గురించి మాట్లాడాలని, ప్రతి దానిని రాజకీయం చేయడంపై సరికాదని పేర్కొన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి బీజేపీ పోలింగ్ బూత్ కమిటీల సమ్మేళనం జరిగింది. సంజయ్ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి వర్చువల్‌గా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 'సరళ్ (సంఘటన్ రిపోర్టింగ్ అండ్ అనాలిసిస్)' యాప్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు.

బీఆర్ఎస్‌వి కొత్త డ్రామాలు

రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ నేతలు కేంద్ర నిధులపై డ్రామా చేస్తున్నారని సంజయ్ మండిపడ్డారు. ఉపాధి హామీ, కంపా, గ్రామపంచాయతీలకు ఇచ్చిన కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 22 నోటిఫికేషన్లు ఇచ్చిందే తప్ప ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో లక్షా 91 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన చేస్తోందన్నారు. కొందరితో కోర్టుల్లో పిటిషన్లు వేయించి ఉద్యోగాలు భర్తీ కాకుండా బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు నోరు మెదపని కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు ఫిర్యాదు చేయడం హాస్యాస్పదమని సంజయ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతల వ్యవహారం దొంగలు పడ్డ 6 నెలలకు కుక్కలు మొరిగినట్లు ఉందని.. ఇది చూసి జనం నవ్వుకుంటున్నారని పేర్కొన్నారు.

ఓటర్ల జాబితాపై దృష్టిపెట్టాలి

సరళ్ యాప్ ద్వారా కేంద్ర నిధులు, పథకాల గురించి ప్రజలకు వివరించవచ్చని పార్టీ శ్రేణులకు సూచించారు. ఓటర్ల జాబితా నుంచి బీజేపీ కార్యకర్తలు, సానుభూతి పరుల ఓట్లను తొలగించేందుకు అధికార బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. వెంటనే బీజేపీ కార్యకర్తలంతా పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను పరిశీలించాలని.. బోగస్ ఓట్లను తొలగించేలా చూడటంతోపాటు బీజేపీ కార్యకర్తలు, సానుభూతి పరుల ఓట్లను చేర్పించాలని సూచించారు. వచ్చే ఆరు నెలల్లో ఎప్పుడైనా అసెంబ్లీ ఎన్నికలు రావొచ్చని, అందుకు సిద్ధంగా ఉండాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ నేతల జీతగాళ్లలా పోలీసులు: డీకే అరుణ

ఇటీవల కామారెడ్డి, గద్వాలలో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ పోలీసుల తీరుపై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ విమర్శలు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ.. ''పోలీసులను ముందుపెట్టి బీఆర్ఎస్ నేతలు డ్రామాలు ఆడుతున్నారు. బీఆర్ఎస్ నేతలు చేతకాని దద్దమ్మలు. పోలీసులు బీఆర్ఎస్ నేతల జీతగాళ్లలా వ్యవహరిస్తున్నారు. జీతాలిచ్చేది కేసీఆర్ కాదు. ప్రజల సొమ్ము అది. యూనిఫాం వేసుకుని బెదిరిస్తే భయపడేది లేదు. యూనిఫాం తీసేస్తే మీరు మామూలు మనుషులేనని గుర్తుపెట్టుకోండి'' అని అరుణ వ్యాఖ్యానించారు.

నడ్డా ప్రసంగం వీలవకపోవడంతో..

పార్టీ సమ్మేళనంలో బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్‌గా ప్రసంగించాల్సి ఉంది. కానీ ఆయన పశ్చిమబెంగాల్ పర్యటనలో ఉండటంతో ఇందుకు వీలుకాలేదు. దీనితో గతంలో రాష్ట్రంలో బూత్ కమిటీలను ఉద్దేశించి నడ్డా చేసిన ప్రసంగం వీడియోను ప్రదర్శించారు. తర్వాత సంజయ్ వర్చువల్‌గా అన్ని నియోజకవర్గాల్లోని బూత్ కమిటీలను ఉద్దేశించి ప్రసంగించారు. అయితే ఆన్‌లైన్‌లో కార్యక్రమం నిర్వహణలో సమన్వయలోపం ఏర్పడింది. సంజయ్ మాట్లాడుతున్నప్పుడే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, ఇతర ముఖ్య నేతలు తమకు కేటాయించిన అసెంబ్లీ కేంద్రాల్లో ప్రసంగించారు. వర్చువల్ సమ్మేళనం కావడంతో ఆ ప్రసంగాలు ఇతర నియోజకవర్గాల్లోనూ వినిపించి.. అందరి గొంతులు కలిసిపోయి కాస్త గందరగోళానికి దారితీసింది.

ఉత్సాహంగా బూత్ కమిటీ సమ్మేళనాలు

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 119 అసెంబ్లీ స్థానాల్లో ఒకేరోజు ఒకే సమయంలో బూత్ కమిటీ సమావేశాలు, సమ్మేళనాన్ని నిర్వహించడంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా బీజేపీ సంస్థాగతంగా ఎన్నికల సంసిద్ధతను చాటిందని, పోలింగ్ బూత్ కమిటీలను పూర్తిస్థాయిలో క్రియాశీలం చేసే ప్రక్రియకు శ్రీకారం పడిందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. సగానికిపైగా నియోజకవర్గాల్లో వెయ్యి నుంచి 2 వేల మందికిపైగా పాల్గొన్నారని.. హైదరాబాద్ ఓల్డ్‌సిటీతోపాటు ఏజెన్సీ, మారుమూల ప్రాంతాల్లోని కొన్నిచోట్ల మాత్రం ఐదు వందల లోపు కార్యకర్తలు హాజరయ్యారని చెప్తున్నాయి. పార్టీ సంస్థాగత బలోపేతం కోసం ఏర్పాటు చేసిన విస్తారక్, ప్రభారీ, కన్వీనర్, పాలక్‌ల వ్యవస్థ బాగా పనిచేస్తున్నట్టు వెల్లడైందని పేర్కొంటున్నాయి. స్థానికేతరులకు అసెంబ్లీ ప్రభారీలుగా (ఇన్‌చార్జులుగా) పంపగా.. దాదాపు 80 శాతానికి పైగా ప్రభారీలు వారికి కేటాయించిన నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమానికి హాజరైనట్టు రాష్ట్ర పార్టీ కార్యాలయానికి నివేదిక అందింది. శాసన సభ ఎన్నికల సన్నద్ధత కోసం ప్రారంభించిన 'సరళ్' యాప్‌కు బూత్ కమిటీల నుంచి మంచి స్పందన కనిపించింది. పార్టీ సమ్మేళనంలో బూత్ కమిటీల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఈ కార్యక్రమ సమన్వయకర్త, జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లు ఇంద్రసేనారెడ్డి చెప్పారు. మెజారిటీ నియోజకవర్గాల్లో ఒక్కో పోలింగ్ బూత్ నుంచి సగటున 20 మంది వరకు హాజరయ్యారని వివరించారు.

బీజేపీతో తస్మాత్ జాగ్రత్త

- బంజారా ఉద్యోగుల సంఘం సమావేశంలో మంత్రి హరీశ్‌రావు
- నెల రోజుల్లో పోడు భూముల సమస్యకు పరిష్కారం



పటాన్‌చెరు: మతతత్వ బీజేపీతో బంజారాలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో జరిగిన రాష్ట్ర బంజారా ఎంప్లాయీస్ సేవాసంఘ్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లంబాడాలకు రిజర్వేషన్లు తొలగించాలని ఓ తెలంగాణ ఎంపీ డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన ఉద్యోగులపై బీజేపీ వాదులు దాడులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నెల రోజుల్లో పోడు భూముల సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. తమ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా బంజారా భవన్‌ను నిర్మిస్తున్నామని, సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని హరీశ్‌రావు వివరించారు. ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచామని, ఎస్టీ బాలికల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలను తెరిచామని గుర్తు చేశారు. కాగా, గిరిజన యూనివర్సిటీ మంజూరు విషయంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్నారు. ఏడేళ్ల క్రితం 317 ఎకరాల భూమిని ఈ యూనివర్సిటీ కోసం కేటాయించినప్పటికీ నేటికీ అక్కడ యూనివర్సిటీ రాలేదన్నారు. ట్రైబల్ యూనివర్సిటీ ఎందుకు రాలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నిలదీయాలని ఆయన కోరారు. కాంగ్రెస్, టీడీపీలు బంజారాలను ఓట్ల కోసం వాడుకున్నాయే తప్ప వారి అభ్యున్నతికి చేసిందేమీ లేదన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో బంజారాలు బీఆర్ఎస్‌ను బలపరుస్తున్నారని తెలిపారు. త్వరలో భర్తీ చేయనున్న 81 వేల ఉద్యోగాల్లో బంజారాలకు పది శాతం రిజర్వేషన్లు ఉంటాయన్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అవగాహనతోనే బీఆర్ఎస్, ఎంఐఎం అలజడి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



సికింద్రాబాద్: బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు సయోధ్య కుదుర్చుకుని.. తెలంగాణ రాష్ట్రంలో అలజడి సృష్టిస్తున్నాయని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జీ.కిషన్‌రెడ్డి ఆరోపించారు. సీతాఫల్‌మండిలో శనివారం సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దామని సీఎంతోపాటు బీఆర్ఎస్ నాయకులు చెప్పుకుంటున్న గొప్పల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. కేవలం ఐటీ సంస్థలున్న ప్రాంతాలు మాత్రమే భాగ్యనగరం కాదని, సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాల్లోని సమస్యలు ఆయా ప్రాంతాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ పరిధిలోని కంటోన్మెంట్ సివిల్ ఏరియాలను రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని మున్సిపాలిటీల్లో విలీనం చేసే ప్రక్రియ ప్రారంభమైందని కిషన్‌రెడ్డి చెప్పారు. ఇందుకోసం ఆయా రాష్ట్రాల అభిప్రాయం సేకరించేందుకు కమిటీలు వేశామన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉన్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారని చెప్పారు. దేశవ్యాప్తంగా కంటోన్మెంట్ బోర్డులున్న అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు సేకరించాక.. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ పరిధిలో కొనసాగుతున్న సివిల్ ఏరియాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసే బిల్లును రూపొందించి పార్లమెంట్‌లో ఆమోదిస్తామన్నారు. అప్పటి వరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలకమండలికి ఎన్నికలు జరిగే అవకాశం లేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ బీజేపీకి బీ టీమ్‌లా తయారైందని, ఇప్పటికే కోర్టులో నడుస్తున్న కేసు వివరాలతోనే మరోమారు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తమపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగంలోని షెడ్యూలు 10 నిబంధనలకు లోబడే తాము గతంలో టీఆర్ఎస్ శాసనసభాపక్షంలో కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో సుధీర్‌రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడారు. బీజేపీ డైరెక్షన్‌లోనే రేవంత్‌రెడ్డి తమపై ఫిర్యాదు చేశారని, గోవాలో కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షం బీజేపీలో విలీనం కావడం ఆయనకు తప్పుగా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాజస్తాన్‌లో బీఎస్పీ ఎమ్మెల్యేలు సోనియాగాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అంశంపై రేవంత్‌రెడ్డి మాట్లాడాలని డిమాండ్ చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన లేఖను స్పీకర్‌కు ఇవ్వకుండా చంద్రబాబుకు ఎందుకు ఇచ్చారో సమాధానం చెప్పాలని నిలదీశారు. గతంలో ఎన్నడూ లేనంతరీతిలో రాష్ట్రంలో కాంగ్రెస్ బలహీనపడగా, బీజేపీని బలోపేతం చేసేందుకు రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. గతంలో చిరంజీవి ఏర్పాటు చేసిన ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకుని, ఆయనకు కేంద్రమంత్రి పదవి ఇచ్చిందెవరని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టే కాంగ్రెస్ ఆనవాయితీని బీజేపీ కూడా కొనసాగిస్తోందన్నారు. తమ నియోజకవర్గ అభివృద్ధి కోసమే బీఆర్ఎస్‌లో చేరినట్లు సుధీర్‌రెడ్డి వెల్లడించారు.

11న రాష్ట్రానికి మాణిక్‌రావ్

▶ మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర పార్టీ పరిస్థితిని వివరించనున్నారు. అయితే తొలి పర్యటనలోనే పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత ఇద్దరితో ఠాక్రే విడివిడిగా సమావేశం కానుండటం గమనార్హం.

రెండు రోజులు.. వరుసగా భేటీలు

మాణిక్‌రావ్ ఠాక్రే రెండు రోజుల పర్యటనకు సంబంధించి గాంధీభవన్ వర్గాలు వివరాలను వెల్లడించాయి. ఈ నెల 11న ఉదయం ఢిల్లీలో బయలుదేరనున్న ఆయన 9:25 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 10:30 గంటలకు గాంధీభవన్‌కు వస్తారు. తొలుత ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులు బోసురాజు, నదీమ్ జావెద్, రోహిత్ చౌదరిలతో గంట పాటు సమావేశమవుతారు. తర్వాత పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కలతో విడివిడిగా చెరో అరగంట పాటు భేటీ అవుతారు. అనంతరం పార్టీ సీనియర్ నేతలు, వర్కింగ్ ప్రెసిడెంట్లతో గంటన్నర పాటు సమావేశం కానున్నారు. లంచ్ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం రాష్ట్ర కార్యవర్గం, పీసీసీ ఆఫీస్ బేరర్లతో భేటీ ఉంటుంది. ఇక 12వ తేదీ ఉదయం 10:30 గంటలకు గాంధీభవన్‌లోనే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో.. తర్వాత పార్టీ అనుబంధ సంఘాలు, వివిధ విభాగాల అధ్యక్షులతో మాణిక్‌రావ్ సమావేశం అవుతారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఢిల్లీకి తిరిగి వెళతారు.

రెండు నెలలు పాదయాత్రలు చేయాలి

- హాథ్ సే హాథ్ జోడో జూమ్ సమీక్షలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్
- ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ అండ



గాంధీభవన్‌లో ఎస్టీ సెల్ సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్‌కుమార్ గౌడ్

సాక్షి, హైదరాబాద్: ఈనెల 26 నుంచి జరగనున్న హాథ్ సే హాథ్ జోడో అభియాన్‌లో భాగంగా రెండు నెలల పాటు పార్టీ శ్రేణులు రాష్ట్రమంతటా పాదయాత్రలు నిర్వహించాలని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బి. మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. హాథ్ సే హాథ్ జోడోతోపాటు ఈనెల 9న ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న సర్పంచ్‌ల ధర్నాపై శనివారం గాంధీభవన్ నుంచి డీసీసీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల చైర్మన్‌లతో ఆయన జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను తెలంగాణలోని పల్లె పల్లెకు తీసుకెళ్లాలని కోరారు. ఈనెల 9న ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాకు సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని కోరారు. రాష్ట్రంలోని దళితులు, గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని బి.మహేశ్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. జగన్‌లాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన టీపీసీసీ ఎస్టీ సెల్ సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ..బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఆయా వర్గాలకు జరిగిన లబ్ధిని వివరించడం ద్వారా రాష్ట్రంలోని దళిత, గిరిజన వర్గాల మద్దతును కాంగ్రెస్ పార్టీకి కూడగట్టాలని ఆయన కోరారు. సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు రాములు నాయక్, మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

9న సీఎస్‌తో కాంగ్రెస్ బృందం భేటీ

12 మంది పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఫిర్యాదు కోసమే

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై ఫిర్యాదు చేసేందుకు ఈనెల 9న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో కాంగ్రెస్ ప్రతినిధి బృందం భేటీ కానుంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కతో సహా 10 మంది కాంగ్రెస్ నేతలు కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ గాంధీభవన్ నుంచి సీఎస్ కార్యాలయానికి శనివారం సమాచారం పంపినట్లు గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. ఇదే అంశంపై ఇప్పటికే మొయినాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ త్వరలోనే గవర్నర్, డీజీపీలను కూడా కలవాలని యోచిస్తోంది. కాగా, అదేరోజున ఇందిరాపార్కు వద్ద రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సర్పంచ్‌లకు మద్దతుగా ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ తదితరులు హాజరుకానున్నారు.

52 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటాం

2023–24లో నాటేందుకు కోటి మొక్కలు అందుబాటులోకి: మంత్రి నిరంజన్‌రెడ్డి



సమీక్ష సందర్భంగా కేకును కట్ చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి తదితరులు

సాక్షి, హైదరాబాద్: కేవలం ఒక్క ఏడాదిలోనే 52 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటి రికార్డు సృష్టించామని, మొక్కలు నాటేందుకు తగిన నిధులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు దృష్టిపెట్టాలని ఆయన సూచించారు. అదే విధంగా కంపెనీలు గ్రామాల వారీగా అవగాహన సమావేశాలు నిర్వహించాలని, రైతు వేదికలలో శిక్షణ ఇప్పించాలని, ఆయిల్ పామ్ మీద ఆదాయం వచ్చే వరకు రైతులు అంతర పంటలు వేసుకునేందుకు వారికి అవగాహన, ఇతర సహకారం కల్పించాలని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుపై శనివారం రెడ్‌హిల్స్ ఉద్యాన శిక్షణ కేంద్రంలో మంత్రి నిరంజన్‌రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 ఆయిల్ పామ్ కంపెనీల ద్వారా 1,502 ఎకరాల్లో 38 ఆయిల్ పామ్ మొక్కల నర్సరీలు ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే మూడు నెలల్లో మరో 70 వేల ఎకరాల్లో మొక్కలు నాటడం పూర్తి కావాలని ఆదేశించారు. 2023– 24 లో నాటేందుకు అందుబాటులో కోటి ఆయిల్ పామ్ మొక్కలు ఉన్నాయని, ఇవి మరో 1.50 లక్షల ఎకరాలకు సరిపోతాయని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుకు ఆయిల్ ఫెడ్ ద్వారా 458 ఎకరాల భూమి సేకరణ జరిగిందని, నిర్మల్, వనపర్తి, మంచిర్యాలలలో ఈ మిల్లుల ఏర్పాటుకు ప్రీయూనిక్, మ్యాట్రిక్స్ కంపెనీలకు టీఎస్ఐఐసీ ద్వారా భూమి కేటాయింపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. కామారెడ్డి జిల్లా బొప్పాస్‌పల్లి విత్తన క్షేత్రంలో ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. నల్లగొండ జిల్లా డిండి వ్యవసాయ క్షేత్రం, కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం మాల్‌తుమ్మెద విత్తన క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కల కేంద్రాల ఏర్పాటుపై పరిశీలనకు అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఉద్యాన శాఖ డైరెక్టర్ హనుమంతరావు, ఆయిల్ ఫెడ్ ఎండీ సురేందర్, జేడీ సరోజిని, ఉద్యాన శాఖ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఆందోళనలు

సీఎస్, గవర్నర్, డీజీపీలకు ఫిర్యాదు చేస్తాం: మాజీ ఎంపీలు పొన్నం, మల్లురవి



సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లిన 12 మంది ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా వారి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆందోళన చేస్తామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వచ్చే వారంలో రాష్ట్ర గవర్నర్, సీఎస్, డీజీపీలను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. గాంధీభవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీలు బలరాంనాయక్, సురేశ్ షెట్కార్, మల్లురవి, అంజన్‌కుమార్‌యాదవ్, సిరిసిల్ల రాజయ్యలతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను కూల్చుతున్న మోదీ సర్కార్ తరహాలోనే తెలంగాణలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రాజకీయాలు చేస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్న తరుణంలోనే ఎమ్మెల్యేల కొనుగోలు అంశాన్ని ఆయన తెరపైకి తెచ్చారని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే బీజేపీ కొనుగోలు చేసేందుకు యత్నించిన ఎమ్మెల్యేలను బహిష్కరించి అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 2014 నుంచి జరిగిన పార్టీ ఫిరాయింపులపై సీబీఐ విచారణ కోరాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల ఘర్షణ

- మార్కండేయ లిఫ్టు పనుల పరిశీలనకు వెళ్లిన మాజీ మంత్రి నాగం
- అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన 26 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు



దాడులు చేసుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు

సాక్షి, నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని మార్కండేయ లిఫ్టు పనులను కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి పరిశీలించడానికి వెళ్లడం ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం లిఫ్టు స్థలం వద్దకు వెళ్లిన నాగం జనార్దన్‌రెడ్డిని బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. అంతటితో ఆగక ఒకరిపై ఒకరు పిడిగుద్దులు గుద్దుకున్నారు. దీంతో పలువురికి స్వల్పగాయాలయ్యాయి.

దాడులకు భయపడం..

కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ నేతలు దాడికి దిగడంపై నాగం జనార్దన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు దౌర్జన్య రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని చెప్పారు. దాడి ఘటన తర్వాత ఆయన బిజినేపల్లి మండలం మమ్మాయిపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2018 ఎన్నికల సందర్భంగా మార్కండేయ లిఫ్టు పనులను త్వరగా పూర్తిచేస్తామని సీఎం కేసీఆర్ చెప్పారని, కానీ నాలుగేళ్లు గడిచినప్పటికీ పురోగతి లేదని విమర్శించారు. పనుల పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్తే దౌర్జన్యానికి దిగుతున్నారని మండిపడ్డారు.

పరస్పరం కేసులు

దాడి ఘటనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేశారు. కులం పేరుతో దూషిస్తూ తమపై దాడులకు దిగారని ఇరువర్గాల కార్యకర్తలు ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై ఇరుపక్షాలకు చెందిన 26 మందిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్త దేన్యానాయక్ ఫిర్యాదు మేరకు నాగం జనార్దన్‌రెడ్డితోపాటు హన్మంత్‌రెడ్డి, సుహాసన్‌రెడ్డి.. మరో పదిమందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని ఎస్ఐ కృష్ణ తెలిపారు. అలాగే కాంగ్రెస్ కార్యకర్త వాల్యానాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఆర్ఎస్ నేతలు చిన్నారెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డితోపాటు మరో పదిమందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశామన్నారు.

ప్రైవేట్ బస్సులో మంటలు

- కూకట్‌పల్లిలో ఘటన
- తప్పిన ప్రాణాపాయం



దగ్ధం అవుతున్న ట్రావెల్స్ బస్సు

- వివరాలు 10లో

సంస్కరణలతో సత్ఫలితాలు



జువైనల్ శాఖ సంస్కరణల ఫలితంగా సత్ఫలితాలు వస్తున్నాయి. తెలిసీ తెలియక నేరాలకు పాల్పడి ఇక్కడికి వస్తున్న వారికి ఉత్తమ శిక్షణ ఇచ్చి వారిలో మార్పు కలిగేలా ప్రోత్సహిస్తున్నారు. -12లో

న్యూస్‌రీల్

విదేశీయులకు మన వైద్యం భేష్

- మంత్రి హరీశ్‌రావు



బంజారాహిల్స్: దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా హైదరాబాద్ నగరానికి వైద్య అవసరాల కోసం వస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఇక్కడ విదేశీయులకు వైద్యసేవలందించడం గర్వకారణంగా ఉందని ఆరోగ్య శాఖామంత్రి హరీశ్‌రావు అన్నారు. అలాంటి వారి కోసం ఇక్కడి ఆస్పత్రులు అత్యాధునిక టెక్నాలజీని వినియోగించి వైద్య సౌకర్యాలు అందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. శనివారం ఆయన జూబ్లీహిల్స్‌లోఓ ప్రైవేట్ డయాగ్నస్టిక్ లేబోరేటరీని ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెరుగైన సేవలు అందిస్తే ఎంత దూరం నుంచైనా రోగులు వస్తారనడానికి హైదరాబాద్ నగరం ఓ మంచి ఉదాహరణ అని అన్నారు. కేన్సర్‌కు ఇతర దేశాల నుంచి పెద్ద ఎత్తున రోగులు నగరానికి వస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ సునీతా లింగారెడ్డి మాట్లాడుతూ సౌత్ ఇండియాలోనే తొలిసారిగా జూబ్లీహిల్స్ లేబోరేటరీలో ఓపెన్ ఎంఆర్‌ఐ మెషీన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీతో అతి తక్కువ సమయంలో ఎక్కువ పరీక్షలు నిర్వహించే యంత్ర సామాగ్రి ఇక్కడ కలిగి ఉన్నట్లు ఆమె తెలిపారు.

ఓయూ పీజీ తప్పిన విద్యార్థులకు వన్‌టైం చాన్స్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో వివిధ కోర్సులు చదివి తప్పిన విద్యార్థులు పరీక్ష రాసుకునేందుకు వన్‌టైం చాన్స్ ఇచ్చారు. ఓయూలో 2000–01 నుంచి 2016–17 విద్యా సంవత్సరంలో వివిధ పీజీ కోర్సులు చదివి ఫెయిలైన విద్యార్థులు ఈ నెల 27వ తేదీలోగా, రూ.300 అపరాధ రుసుముతో ఫిబ్రవరి 4 వరకు ఆయా కాలేజీల్లో పరీక్ష ఫీజు చెల్లించవచ్చు.

రమణీయం.. భామా కలాపం




సౌజన్య

గన్‌ఫౌండ్రీ: ప్రముఖ నృత్యగురువు పసుమర్తి రామలింగ శాస్త్రి నిర్వహణలో శనివారం రవీంద్రభారతిలో నిర్వహించిన 'భామా కలాపం' నృత్యరూపకం ఆహూతులను అలరించింది. ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సతీమణి సౌజన్య చేసిన నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. హరిహర ఫైనార్ట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ వి.అనిల్‌కుమార్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. నేటి యువతరానికి శాస్త్రీయ సంగీత కళలపై మక్కువ కలిగించాలన్నారు. అనంతరం కళాకారులను అభినందించారు.

ట్వీట్ కలకలం

నగరంలో ఓపక్క వరుస స్నాచింగ్స్ ఉదంతాలు చోటు చేసుకోగా..శనివారం సాయంత్రం ఓ నెటిజన్ చేసిన ట్వీట్ కలకలం సృష్టించింది. సమాచార హక్కు చట్టం కింద గతేడాది ఆగస్టు 2న ఆయన తీసుకున్న సీసీ కెమెరాల డేటాను ట్వీట్ చేశారు. అప్పటికి సిటీ వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు 10,597 ఉండగా.. వాటిలో 4402 (41.54 శాతం) పని చేయట్లేదని పోలీసు విభాగమే సమాధానం ఇచ్చింది. పోలీసుస్టేషన్ల వారిగా ఉన్న కెమెరాలు, పని చేయని వాటి జాబితాను ఆయన జత చేశారు.



బాప్‌రే బవారియా గ్యాంగ్

ఎక్కడ.. ఎలా..?

- వివరాలు 11లో

- హైదరాబాద్, రాచకొండ పరిధుల్లో స్నాచింగ్ పంజా
- బవారియా గ్యాంగ్ పనే అని గుర్తింపు
- నేతృత్వం వహించింది షామ్లీకి చెందిన పింకు
- ఇతడికి సహకరించిన మరో ముగ్గురు అనుచరులు
- నాంపల్లి పోలీసుస్టేషన్ పరిధి నుంచి బైక్ తస్కరణ

ఐదు పోలీసుస్టేషన్ల పరిధిలో ఏడు చైన్ స్నాచింగ్స్

రెండు గంటల్లో సుమారు 20తులాల గొలుసులు చోరీ

శుక్రవారం బెంగళూరులో విరుచుకుపడిన ఇదే ముఠా

అక్కడ నాలుగు ఠాణాల పరిధిలో ఐదు నేరాలు



నగరంలో మరోసారి చైన్‌స్నాచర్లు రెచ్చిపోయారు. శనివారం ఉదయం రెండు గంటల వ్యవధిలో హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిల్లోని ఏడు ప్రాంతాల్లో పంజా విసిరారు. ఉప్పల్, నాచారం, ఉస్మానియా యూనివర్సిటీ, చిలకలగూడ, రామ్‌గోపాల్‌పేట్ పోలీసుస్టేషన్ల కిందికి వచ్చే ఏడు ప్రాంతాల్లో వరుస నేరాలకు పాల్పడ్డారు. ఉదయం 6.20 గంటల నుంచి 8.15 గంటల మధ్య ఈ చైన్ స్నాచింగ్స్ చోటు చేసుకున్నాయి. సీసీ కెమెరాల్లో చిక్కిన నిందితుల కదలికల ఆధారంగా పోలీసులు ఇది ఉత్తరప్రదేశ్‌కు చెందిన బవారియా గ్యాంగ్ పనిగా తేల్చారు. అక్కడి షామ్లీ ప్రాంతానికి చెందిన పింకు సూత్రధారిగా ఉన్నట్లు గుర్తించారు. - సాక్షి, సిటీబ్యూరో

అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్‌గా పేరున్న పింకుపై ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటకలతో పాటు హైదరాబాద్‌లోనూ కలిపి వందల సంఖ్యలో కేసులు ఉన్నాయి. చైన్ స్నాచింగ్, దోపిడీ, హత్యాయత్నం, చోరీ తదితర ఆరోపణలపై ఇవి నమోదయ్యాయి. ఇతడి ముఠాలో బవారియా ప్రాంతానికే చెందిన మనోజ్, జగదీష్, అశోక్, వివేక్‌లు కీలకంగా వ్యవహరిస్తుంటారు. ఏదైనా ప్రాంతాన్ని టార్గెట్ చేసుకుంటే వరుసపెట్టి నేరాలు చేస్తుందీ ముఠా. చివరిసారిగా 2018 డిసెంబర్ ఆఖరి వారంలో నగరంలో పంజా విసిరింది. అప్పట్లో రెండు రోజుల వ్యవధిలో మొత్తం తొమ్మిది స్నాచింగ్స్ చేసింది. సూఫియాన్ అనే వ్యక్తి వద్ద వాహనం అద్దెకు తీసుకున్న పింకు గ్యాంగ్ రెండు రోజుల వ్యవధిలో మీర్‌పేట, వనస్థలిపురం, హయత్‌నగర్, ఎల్బీనగర్, నాగోల్, చైతన్యపురిల్లో తొమ్మిది నేరాలు చేసింది. అప్పట్లో వీరిని పట్టుకోవడానికి హైదరాబాద్, రాచకొండ పోలీసులు పోటీ పడి పట్టుకున్నారు.

ఆటోలో కాచిగూడ రైల్వేస్టేషన్‌కు...

ఉప్పల్‌లో మొదలు పెట్టిన ఈ గ్యాంగ్ రామ్‌గోపాల్‌పేట వరకు మొత్తం ఏడు నేరాలు చేసింది. చోరీ వాహనాన్ని రామ్‌గోపాల్‌పేట ప్రాంతంలో వదిలేసింది. అక్కడి వరకు అన్ని సీసీ కెమెరాల్లో ఇద్దరు స్నాచర్లే కనిపించారు. అక్కడ ఆటో ఎక్కిన ఇద్దరు స్నాచర్లు కాచిగూడ రైల్వేస్టేషన్ చేరుకున్నారు. రైల్వే స్టేషన్‌లో మరో ఇద్దరు వీరికి తోడయ్యారు. దీన్ని బట్టి మొత్తం నలుగురు సభ్యుల ముఠా సిటీకి వచ్చిందని పోలీసులు అనుమానిస్తున్నారు. రైల్వేస్టేషన్ లోపలకు వెళ్లిన ఈ నలుగురూ కొద్దిసేపటికి మళ్లీ తిరిగి బయటకు వచ్చేశారు. కొద్దిదూరం వచ్చిన తర్వాత సందుల్లోకి మాయమయ్యారు. దీన్ని బట్టి వీళ్లు నగరం దాటడానికి అవసరమైన రైలు అందుబాటులో లేకపోవడంతోనే ఇలా చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. వివిధ మార్గాల్లో శివార్లకు చేరుకుని అక్కడ నుంచి ఉడాయించి ఉంటారని అనుమానిస్తున్నారు. పింకు గ్యాంగ్ కోసం హైదరాబాద్, రాచకొండ పోలీసులు గాలిస్తున్నారు. నేరాలు చేయడానికి వాడిన చోరీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ నేరగాళ్ల కోసం మొత్తం 9 బృందాలు వేటాడుతున్నాయి. ఈ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు స్నాచర్లు రైలులో పారిపోతూ కాజీపేటలో వరంగల్ పోలీసులకు చిక్కినట్లు వార్తలు వచ్చాయి. ఇవి కేవలం పుకార్లేనని అధికారులు చెబుతున్నారు.



సీసీ కెమెరాలో చిక్కిన నిందితులు

శుక్రవారం బెంగళూరులో పంజా...

పింకు గ్యాంగ్ 2021లో ఢిల్లీ, గుర్గావ్ ప్రాంతాల్లో నేరాలు చేసింది. మొత్తం 30 స్నాచింగ్ కేసుల్లో ఢిల్లీ పోలీసులకు ఆ ఏడాది ఆగస్టులో పట్టుబడి జైలుకు వెళ్లింది. బయటకు వచ్చిన తర్వాత తన పంథా మార్చుకోని పింకు మరోసారి వివేక్, అశోక్ తదితరులతో కలిసి ముఠా కట్టాడు. గురువారం విమానంలో బెంగళూరు చేరుకున్నారు. అక్కడే ఓ ద్విచక్ర వాహనాన్ని తస్కరించి శుక్రవారం ఉదయం 6.30 నుంచి 8.30 గంటల మధ్య ఐదు స్నాచింగ్స్ చేశారు. బాగల్‌గుంటే, పిన్య, జలహల్లి, యశ్వంత్‌పుర పోలీసుస్టేషన్ల పరిధిలో ఈ నేరాలు జరిగాయి. అక్కడ నుంచి రైలులో నగరానికి వచ్చిన పింకు గ్యాంగ్ నకిలీ గుర్తింపుకార్డుల ఆధారంగా టూరిస్టుల పేరుతో ఓ లాడ్జిలో బస చేసింది. నాంపల్లి పోలీసుస్టేషన్ పరిధి నుంచి చోరీ చేసిన పల్సర్ బైక్‌పై శనివారం ఉదయం బయటకు వచ్చారు. ఆ సమయంలో రోడ్లు నిర్మానుష్యంగా ఉండటంతో పాటు ఇంటి పని చేయడానికి, పాల కోసం, వాకింగ్ చేస్తూ, దేవాలయాలకు వెళ్తూ మహిళలు రోడ్లపైకి వస్తారని ఈ సమయాల్లో ఎంచుకున్నారు.

కాజీపేటలో చిక్కిన అనుమానితులు.?

కాజీపేట రూరల్: యశ్వంత్‌పూర్ నుంచి హజ్రత్ నిజాముద్దీన్ వెళ్లే సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లో చైన్ స్నాచర్స్ ఉన్నారని శనివారం రైల్వే పోలీసులు రైలును తమ అధీనంలోకి తీసుకొని గాలించారు. మహారాష్ట్రకు చెందిన ఆరుగురు కరుడు కట్టిన చైన్ స్నాచర్స్ గంట వ్యవధిలో హైదరాబాద్‌లో ఆరు చోట్ల చోరీలకు పాల్పడి రైల్లో ప్రయాణికులను దోచుకోవడానికి చొరబడ్డారనే సమాచారంతో పోలీస్ బృందాలు రంగంలోకి దిగాయి. కాజీపేటలో రైలును ఆపి ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న ప్రయాణికులు కొంత భయాందోళనకు గురయ్యారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కాచిగూడలో ప్రయాణికుల గొలుసులను దొంగిలించిన ఆరుగురు దుండగులు సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లో పారిపోతున్నారని సికింద్రాబాద్ రైల్వే పోలీసులనుంచి కంట్రోల్ మెస్సేజ్ రావడంతో రైల్వే యంత్రాంగం అప్రమత్తమైంది. ఉన్నతాధికారులు కాజీపేట రైల్వే పోలీసులను అలర్ట్ చేశారు. సంపర్క్ ఎక్స్‌ప్రెస్ రైలు కాజీపేటకు చేరుకోవడంతో రైలును సుమారు అరగంట పాటు నిలిపివేసి సోదాలు చేపట్టారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని స్థానిక జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారిని తనిఖీ చేయగా రూ.2 లక్షలు లభించినట్టు సమాచారం. పోలీసుల విచారణలో అనుమానితులు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, జీఆర్పీ, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు సుమారు 50 మంది బృందంగా ఏర్పడి రైలులో పెద్దపల్లి వరకు వెళ్లారు.



కాజీపేట జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌కు ఇద్దరి నిందితులను తరలిస్తున్న పోలీసులు

నిబంధనలకు నీళ్లు...

గాల్లోకి ప్రాణాలు!

- అధికారుల నిర్లక్ష్యం వల్లే కూకట్‌పల్లి ప్రమాదం
- తనిఖీలు లేవు...చర్యలు ఉండవ్
- ఇష్టారాజ్యంగా అంతస్తుల నిర్మాణాలతో ప్రమాదాలు



కూకట్‌పల్లిలో కుప్పకూలిన స్లాబ్

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో మరో అక్రమ నిర్మాణం కుప్పకూలింది. రెండు నిండు ప్రాణాలు గాల్లో కలిశాయి. కూకట్‌పల్లిలో శనివారం నిర్మాణంలో ఉన్న భవనం స్లాబ్ కూలిన ఘటన ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యం వల్లే అని చెప్పొచ్చు. ఇక్కడ అనుమతి తీసుకున్న దానికంటే అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా పట్టించుకున్న నాథుడే లేకపోవడమే ఇందుకు నిదర్శనం. జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్మాణాల్లో నిబంధనలు పాటిస్తున్నదీ లేనిదీ పట్టించుకోకపోవడం, ఉల్లంఘనలు గుర్తించినప్పటికీ ఆమ్యామ్యాలతో చర్యలు తీసుకోకపోవడం వల్లే నగరంలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజాగా కూకట్‌పల్లిలో భవనం కూలిన ఘటనలో నిర్మాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వెల్లడైంది. స్టిల్ట్ ప్లస్ 2 అంతస్తులకు మాత్రం అనుమతి తీసుకొని నాలుగంతస్తుల నిర్మాణం చేపట్టారు. నాలుగో అంతస్తు శ్లాబ్ వేస్తుండగానే కుప్పకూలింది. దాంతో మూడో అంతస్తు సైతం కుప్పకూలి కూలీల మరణానికి కారణమైంది. అక్రమ కట్టడాన్ని గుర్తించి ఈ నెల మూడోతేదీనే షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు జీహెచ్ఎంసీ పేర్కొంది. అయితే, ఉల్లంఘనలకు నోటీసులు ఇస్తున్న అధికారులు నిర్మాణాల్లో నిబంధనలు పాటిస్తున్నదీ లేనిదీ పట్టించుకోవడం లేదు. అక్రమంగా సెల్లార్లు తవ్వుతున్నా పట్టించుకోవడం లేదు. అక్రమ నిర్మాణాలు, అదనపుఅంతస్తుల గురించి ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నా లంచాలకు మరిగి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ముఖ్యంగా కూకట్‌పల్లి, ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి వంటి ప్రాంతాల్లో నిర్మాణాలతో పాటు అక్రమ నిర్మాణాలూ ఎక్కువే ఉంటున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఐదేళ్లక్రితం నానక్‌రామ్ గూడలో భవనం కూలి 11 మంది మృతిచెందారు. అప్పట్లోనే కూకట్‌పల్లిలోనే వసంతనగర్‌లో ఇలాంటి ఘటనలోనే ముగ్గురు మృతిచెందారు. ఫిల్మ్‌నగర్‌లో నిర్మాణంలోని పోర్టికో కూలి ఇద్దరు మృతి చెందారు. అంతకుముందు మాదాపూర్, షేక్‌పేట, పాతబస్తీ ప్రాంతాల్లోనూ నిర్మాణంలోని భవనాలు కుప్పకూలాయి. ఆయా ఘటనల్లో తీవ్ర గాయాలతోపాటు మరణాలు చోటు చేసుకున్నాయి.

జీహెచ్‌ఎంసీ నిర్వాకం బట్టబయలు..

ఏ ప్రమాదం జరిగినా జీహెచ్‌ఎంసీ నుంచి తగిన అనుమతులు లేకపోవడం, ఉల్లంఘనలు దృష్టికి రావడం జీహెచ్‌ఎంసీ పనితీరుకు నిదర్శనం. అగ్నిప్రమాదాలు జరిగినా, భవనాలు కూలినా, ఆస్పత్రుల్లో ప్రమాదాలు జరిగినా ఉండాల్సిన అనుమతులు కానీ, ట్రేడ్‌లైసెన్సులు కానీ లేకపోవడం ఈ సందర్భంగా గమనార్హం.

తనిఖీలేవీ..

భవనాల నిర్మాణాలు జరుగుతున్నప్పుడే సక్రమంగా, నిబంధనల మేరకు జరుగుతున్నదీ లేనిదీ నిర్ణీత వ్యవధుల్లో తనిఖీలు చేస్తామని సంవత్సరాల క్రితం ప్రకటించిన టౌన్‌ప్లానింగ్ విభాగం దాన్ని అమలు చేయడం లేదు. చాలా సందర్భాల్లో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సహకారంతోనే అదనపు అంతస్తులు, ఇతరత్రా డీవియేషన్లు జరుగుతున్నాయనేది రహస్యమేమీ కాదని ప్రజలు చెబుతున్నారు.

కేసులు.. సస్పెన్షన్లు.. షరామామూలు

ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు కారకులపై క్రిమినల్ కేసులు పెట్టడం, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడం షరా మామూలు చర్యలుగా చూస్తున్నారే తప్ప సీరియస్‌గా తీసుకోవడం లేదు. తగిన శిక్షలు పడకపోవడం కూడా ఇందుకు కారణమేనని రిటైర్డు టౌన్‌ప్లానింగ్ అధికారి ఒకరు పేర్కొన్నారు.

ఫెవీగమ్+వ్యాక్స్= ఫింగర్ ప్రింట్

- పారిశుద్ధ్య కార్మికుల కృత్రిమ వేలిముద్రలు సృష్టి
- జీహెచ్‌ఎంసీ శానిటరీ సూపర్ వైజర్ వ్యవహారం
- విధులకు హాజరుకాకున్నా అయినట్లు నమోదు



సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీ శానిటేషన్ విభాగంలో కృత్రిమ వేలిముద్రల వ్యవహారం మరోసారి వెలుగులోకి వచ్చింది. గతేడాది నకిలీ వ్యక్తులను శానిటేషన్ ఉద్యోగులుగా ఎన్‌రోల్ చేసి ఇలాంటి స్కామ్‌కు పాల్పడ్డారు. ఈసారి కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కృత్రిమ వేలుముద్రలు తయారు చేసి తెగబడ్డారు. ఈ వ్యవహారానికి సంబంధించి సూపర్‌వైజర్‌తో పాటు ఓ కాంట్రాక్టు ఉద్యోగిని పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీరి నుంచి 24 మంది కార్మికులకు చెందిన కృత్రిమ వేలిముద్రలు స్వాధీనం చేసుకున్నట్లు ఓఎస్డీ పి.రాధాకిషన్‌రావు శనివారం వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ శానిటరీ విభాగం ఉద్యోగులు క్షేత్రస్థాయిలో ఉండే పారిశుద్ధ్య కార్మికుల వద్దకు ప్రతి రోజూ వెళ్లి బయోమెట్రిక్ మిషన్ల ద్వారా వారి హాజరును తీసుకుంటారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే ఒక్కో కార్మికుడికీ నిర్దేశిత పనివేళలు ఉంటాయి. పని ప్రారంభించే ముందు బయోమెట్రిక్ మిషన్‌లో లాగ్ ఇన్, పూర్తయ్యాక లాగ్ ఔట్ నిర్దేశిస్తూ వీళ్ల వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. అత్తాపూర్‌కు చెందిన ఆర్.ప్రభాకర్ జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. ఇదే సర్కిల్‌లో కాంట్రాక్టు పద్ధతిలో శానిటేషన్ వర్కర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హైదర్‌గూడ వాసి ఎం.రాజేష్ ఇతడితో జట్టుకట్టాడు. వీరిద్దరూ కలిసి శానిటేషన్ విధులకు హాజరుకాని కార్మికుల హాజరు కూడా తీసుకోవాలని, అలా వచ్చే మొత్తం తామే కాజేయాలని పథకం వేశారు. దీన్ని అమలులో పెట్టడానికి అవసరమైన కృత్రిమ వేలిముద్రల తయారీ కోసం యూ ట్యూబ్‌లో సెర్చ్ చేశారు. అందులో చూపించినట్లే ఫెవీగమ్, వ్యాక్స్ (మైనం) కలపడం ద్వారా ఓ రకమైన సింథటిక్ పదార్థం తయారు చేశారు. దీనిపై కాంట్రాక్టు కార్మికులతో వేలిముద్రల్ని సేకరించారు. ఆ సింథటిక్ పదార్థాన్ని వేలిముద్రల ఆకారంలో కట్ చేశారు. వీటిని తమ జేబులో వేసుకుని ఫీల్డ్‌కు వెళ్తున్న ప్రభాకర్, రాజేష్‌లు విధులకు హాజరుకాని కార్మికులూ వచ్చినట్లు చూపించడానికి లాగ్ ఇన్, లాగ్ ఔట్ కోసం వీటితో వేలిముద్రలు వేసేస్తున్నారు. కొన్నాళ్లగా గుట్టుగా సాగుతున్న ఈ వ్యవహారంపై పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్‌కు సమాచారం అందింది. దీంతో ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఖలీల్ పాషా నేతృత్వంలో ఎస్సై ఎన్.రంజిత్‌కుమార్ తన బృందంతో వలపన్ని శనివారం ఇద్దరినీ పట్టుకున్నాడు. వీరి నుంచి 24 కృత్రిమ వేలిముద్రలు, బయోమెట్రిక్ మిషన్ తదితరాలు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఆసిఫ్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

హెల్ప్‌లెస్ లైన్!

- ప్రచారంపై యావ..పరిష్కారం మాయ
- జీహెచ్‌ఎంసీ హెల్ప్‌లైన్ తీరే వేరు
- ఫిర్యాదులపై 75 శాతం సంతృప్తి చెందారని సొంత నివేదికలు
- ఏ అంశాల్లో ఎన్ని ఫిర్యాదులో వివరాల్లేవు

సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీలో కొన్ని విభాగాలు కొందరికి ఉద్యోగాలు, హోదాలు ఉండేందుకే పనిచేస్తుంటాయి. అలాంటి వాటిల్లో హెల్ప్‌లైన్ సెంటర్ ఒకటి. జీహెచ్‌ఎంసీలో ఎంతో కాలంగా కాల్‌సెంటర్ పనిచేస్తోంది. దానికంటూ ప్రత్యేకంగా అడిషనల్ కమిషనర్ స్థాయి ఆఫీసర్లు లేకుండానే సంబంధిత ఇఇ పర్యవేక్షణలో పనిచేసేది. ఫిర్యాదుల పరిష్కారమూ జరిగేది. కోవిడ్ తరుణంలో 2020లో ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ సెంటర్ అని ఏర్పాటు చేశారు. దానికో సమని రిటైరైన అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారిని ప్రత్యేకంగా తెచ్చిపెట్టారు. 24 గంటల పాటు సేవలంటూ భారీసంఖ్యలో సిబ్బందిని నియమించారు. కోవిడ్ ముగిశాక సైతం కొనసాగిస్తున్నారు. జీహెచ్‌ఎంసీలో ఇతర విభాగాల సిబ్బందికి లేని సదుపాయాలు సైతం కల్పిస్తున్నారు. అందిన ఫిర్యాదుల్ని సంబంధిత విభాగాల అధికారులకు తెలియజేసి, సత్వరం పరిష్కారమయ్యేలా హెల్ప్‌లైన్ విశేషకృషి చేస్తోందని చెప్పుకుంటున్నారు. కానీ.. ఫిర్యాదుల పరిష్కారం పైనే ప్రజల నుంచి ఫిర్యాదులుంటున్నాయి. పరిష్కారం కాకున్నా పరిష్కారమైనట్లు మూసేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

ఫీడ్‌బ్యాక్ సైతం..

సదరు హెల్ప్‌లైన్ సెంటర్ మాత్రం ఫిర్యాదులు పరిష్కారమయ్యాక ప్రజలనుంచి మూడు పర్యాయాలు ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నామని చెప్పుకుంటోంది. పరిష్కారమయ్యాక ఫిర్యాదు చేసినవారే క్లోజ్ చేసే సదుపాయం కల్పించామంటోంది. కానీ, క్లోజ్ చేయమని చెప్పేందుకే ఫోన్లు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఏ సమాచారం కావాలన్నా ఇవ్వని జీహెచ్‌ఎంసీ.. హెల్ప్‌లైన్ సెంటర్‌కు సంబంధించి ప్రచార యావతో ప్రకటన విడుదల చేసింది.

లెక్కల్లో తగ్గేదేలే ..

గత సంవత్సరం ప్రజల నుంచి, వివిధ మాధ్యమాల ద్వారా లక్షల సంఖ్యలో అందిన ఫిర్యాదుల్ని పరిష్కరించినట్లు పేర్కొంది. మైజీహెచ్‌ఎంసీ యాప్ ద్వారా 2,79,518 ఫిర్యాదులందగా, 2,66,867 పరిష్కరించినట్లు, ట్విట్టర్‌ద్వారా 15,715 ఫిర్యాదులందగా, 15,402 పరిష్కరించినట్లు ప్రకటన జారీ చేసింది. అంతేకాదు..మొత్తం 2,41,752 మందికి హెల్ప్‌లైన్ సేవలపై ఫీడ్‌బ్యాక్ కోసం మూడుసార్లు ఫోన్ చేసినప్పటికీ 86,493 మంది స్పందించలేదని సెలవిచ్చింది. 1,18,667 మంది సేవలపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు పేర్కొంది. 36,597 మంది అసంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొంది. కానీ మూడుసార్లు ఫోన్లు చేసినా ఎందుకు స్పందించడం లేదో మాత్రం కనుక్కోలేకపోయింది. 36 వేల మందికి పైగా అసంతృప్తికి కారణాన్నీ విశ్లేషించుకోలేదు. ఇంతకీ ఏయే సమస్యలపై ఎన్ని ఫిర్యాదులందాయో తెలిపే సమాచారం మాత్రం వెల్లడించలేదు. దీంతో దీనిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



నుమాయిష్ కిటకిట

ఎగ్జిబిషన్‌లో సందర్శకుల సందడి

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న 82వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) సందర్శకులతో కిటకిటలాడుతోంది. కుటుంబం సభ్యులతో కలిసి తరలివస్తున్న నగరవాసులు ఆయా స్టాళ్లను సందర్శిస్తూ సందడిగా గడుపుతున్నారు. జాయింట్‌వీల్, టాయ్‌ట్రైన్ వద్ద పిల్లలు కేరింతలు కొడుతున్నారు. శనివారం 40 వేల మందికి పైగా సందర్శకులు ఎగ్జిబిషన్‌కు వచ్చినట్లు ఎగ్జిబిషన్ సొసైటీ బుకింగ్ కమిటీ చైర్మన్ హన్మంతు తెలిపారు. - గన్‌ఫౌండ్రీ

Automobiles

AUTOMOTIVE

■ కార్ అమ్మాలనుకుంటున్నారా? మేము అన్ని రకముల కార్లు కొంటాము, మీ ఇంటికి వచ్చి మీ కారుని సరైన ధరకు, కొని స్పాట్ క్యాష్ ఇస్తాము, ఫోన్: 9908000076. [HA-10022]

Education

■ 10th, Inter, Degree, PG, B.Tech, M.Tech, Diploma, LLB, MBA, Agriculture, G.Hort, Fishers, P.hd., One Sitting, all Govt. Jobs. Contact: 93914 63736. [M-1203176]

Real Estate

■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6046]

■ We are Providing HMDA Approved Open Plots & Flats & Villas in Bowrampet Village, Near Oakridge International School. Ph: 9703333367, 9949979584. [H-776740]

BUILDING & CONSTRUCTION

■ ABR/ కన్‌స్ట్రక్షన్స్: మీ స్థలంలో మెటీరియల్ కాంట్రాక్టు పద్ధతిలో గ్రౌండ్ & 1st ఫ్లోర్ S.Ft 1,400/- కే ఇల్లు కట్టి ఇవ్వబడును. A1 స్పెసిఫికేషన్‌తో వివరాలకు. Ph: 9989826916 [H-776745]

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. 100% వాస్తు క్వాలిటీ మెటీరియల్‌తో 20 సం॥ అనుభవం గల ఇంజనీర్లు, మేస్త్రీలు మీ బడ్జెట్‌లో కట్టి ఇవ్వబడును. Ph: 7386082969 [H-792628]

■ SVS Building & Construction 1500 for Sft. కస్టమర్ చాయిస్‌తో 100% వాస్తుతో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్ర 8142364118, 7032495920. [H-792804]

FOR SALE

■ ECIL-Jawahar nagar 3 Floors New Building East Facing Huda 5000 Sft 213 Sqyds Close to Dammaiguda main Road Price 2Cr Cell: 9704511481 [H-786770]

FLAT FOR SALE

■ Nagole Bandlaguda AP Housing Board Colony Opp: Bus Depo 1BHK, W/F, 4th Floor, Block A2, 14 Lakhs. Ph: 9502997237, 8978141868. [H-787355]

■ Sainathpuram, Opp: Dmart, Deendayal Nagar Colony, 2 BHK flat, 1100 Sft, 2nd floor, 100% Vastu, 26 lakh Genuine Buyers Only. Ph: 9989133427 [H-787361]

■ 3BHK 1610 sft, Wood Works Falseceiling, Manasa BHEL Exicutive Towers, B/S Bajaj elec. Visweswaraiah Colony. Madeenaguda. Ph: 9849959373 [H-787362]

■ Alwal Rukmini Enclave Gated Community 5 Independent Floors Each Floor 1 Flat 2705 Sft. @ 5500 Per Sft. Near by Kompally. Ph: 9949077488. [H-786779]

■ BJ's Nirvana, 2BHK & 3BHK Deluxe Flats for Sale, Panchsheel Road No. 9, Suchitra. Ph: 9502986982, 9959564064. [HA-2656]

■ 3 BHK New Flat 1627 sft Red Brick Construction 3 side Road and 3 side ventilation 100% Vasthu Ready to occupy with all Amenities like intercom Security, GYM, KIDS Play area, Car Parking Etc. Opp: Ratnadeep super Market, Ner ShivaLayam Temple, Puppalguda, Hyd. T.S.89 PH: 6301361026/ 8008348325 [HA-1483]

■ Genome Valley Near Shamirpet Own 2BHK Flats Invest Just Rs.32 Lakhs (T&C Apply) 20K Work Force Needs Housing Call: 8247528242 [H-776647]

■ New 3BHK, 2140 Sft Maharah Magnus Apt 4th Floor(E/F) Beside HDFC Bank, Nanal Nagar, Main Road, Mehdipatnam, Hyd. 6303733064, 7895093270 [G-5915]

■ Cherlapally Ready to Occupy 3BHK 1620 SFT Flats Gated Community Club houses, Swimmingpool No GST Must See Call: 9502300311 [H-776646]

■ Sale- Premium Stand Alone Apartments 2.5 BHK (1450 Sft.), 3BHK (1575 Sft.) Srinivas Colony, Kukatpally, Possession by February - 2023. Ph: 8247714102. [H-093]

■ ECIL Cherlapally Premium Apartment Flats For Sale 2 BHK-890 Sft. 3 BHK-1225 Sft. Cont. 9676078882, 9966900850 [HA-818]

■ Nagaram, Rampalli Main Road, 2BHK new Flat, North Facing, Semi Furnished 1250 Sft Beside Maruthi Gardens. Ph: 7207272806 [HA-28494]

■ Commercial Flat for Sale, 1040 Sft. 4th Floor E/F in City centre, adj Astalaxmi arch Kothapet, Suitable for Office's Coaching Centre, Hostels. Ph: 9133111128 [H-792952]

■ 2BHK Flat, 1130sft. East Facing. 4th Floor Lift & Carparking. Ravindranagar Colony, at Habsiguda St. No. 8. Ph: 9291800481. [HA-10032]

HOUSE FOR SALE

■ వనస్థలిపురం FCI కాలనీలో 40" Rd. S/F 267 గజాలు Single Shop, Lift + G+3, Scm: Commercial 9000 Sft. కొత్త ఇల్లు అమ్మకం. ఫోన్: 9849688626. [HA-1482]

■ యూసుఫ్‌గూడ జవహర్ నగర్ లో 65గజాల G+1 ఇల్లు అమ్మకమునకు కలదు. 24hrs Water, ఫోన్: 9493015412 [H-779922]

■ Munaganoor Hayathnagar, 404 Sq. Yds. Indp. House for Sale 2.10Cr. With Car parking, 100% Vastu, P.No. 63 &64, Ph: 9059071317/ 9010219658 [H-787477]

■ ALWAL-Independent house for Sale 138.8sq.yds(G+1), West Face, 30-Feet Road, 3-Years Old, Road No-6, Near hitention Road. 1.35 Cr. 9492059710 [G-5942]

■ G+1, N/W, 150 Sqyds/2250 Sft, 5 YRS, Dr's Luxury 4 Bhk., Near Gachibowli/Narsingi Metro-1.59cr @ 9849271323(w), 9441340044(P). [H-779934]

■ 2 BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy Ph: 8885060741, 9700974808 [HA-10026]

■ Nagole Bandlaguda Shivani Nagar Rd-2, 214 Sq. Yds., G+2 Indp. House E/F 24 Hrs. Water 100% Vastu, Car Parking, Ph: 9502997237, 8978141868. [H-787356]

■ Independent House for Sale @ Sangareddy Old Busstand 2 Bedroom Hall Kitchen 120/Sq.Yards Immediate Registration. Contact Number: 7780207003 [HA-1222056]

■ Pragathi Nagar 213 Sq.Y, E/F G+2, Kukatpally, DSNR, Bharatnagar 297 Sq.Y., Mohan Nagar, Kothapet. Ph: 9849240270. [H-787358]

LAND FOR SALE

■ మహేశ్వరం-మన్‌సాన్‌పల్లి-నాగారం-అమీర్‌పేట్-దుబ్బచర్ల-శ్రీశైలం హైవే లోని భూములు మరియు రీ-సేల్ ప్లాట్లు కొనబడును. Ph: 9966521191 [H-792807]

■ 40 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్, నీళ్లు కలిగి క్లియర్ టైటిల్ తో అమ్మకానికి కలదు. నాగార్జునసాగర్ దగ్గర, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8499870866, 9115842234. [H-776444]

■ గజాల్లో కాదు ఎకరాల్లో భూమిలో పెట్టుబడి పెట్టండి. హైదరాబాద్ చేవెళ్ల దగ్గర, అర ఎకరం 70లక్షలు/1 ఎకరం 1.40 కోట్లు, క్లబ్ హౌస్ కూడకలదు. ఫోన్: 9951297569. [HA-868]

■ Land for Sale @ Shadnagar, Ramchandrapur, 2 Acre 11 Guntas, Land Clear Title Shadnagar-Pargi Road, 200 mtrs. from N/Highway Call: 9704997786. [H-786778]

■ 3 Acres of Land for Sale, Facing 33' Road at Jainapally, Near AIMS, Bibinagar. 4 km from Highway. 1.2 Cr Per Acre. Ph: 8790845534 [HA-10027]

LEASE/RENT

■ కమర్షియల్ స్పేస్ లీజ్/రెంట్‌కు కలదు 1st & 3rd Floor 2524 sft B.N. రెడ్డి ENCLAVE లింగోజిగూడలో బ్యాంక్స్, సూపర్ మార్కెట్స్, ల్యాబ్స్, ఆఫీస్‌లకు అనుకూలం.సంప్ర॥ 6304967519 [H-776500]

■ Lease/Rent Industrial Shed / Godown 6000 SFT 150 KVA Power 1 DA Phase-IV, Palanche- ruvu Near. ORR. 9908018536. [H-787359]

■ 3600 Sq. Feets Commercial For Rent 100 Feet Main Road Near Gandi Maisamma for Mini Function Hall, Dhaba, Shops, Godown. Ph: 8885129129 [HA-786780]

■ Sagar Road Ragannaguda, Opp: Deccon Bawarchi Hotel, Commercial Ground & 1st Floor, Each 1650 Sft. Offices, Banks & 2nd Floor for Family. Ph: 9246193810. [H-792951]

PLOT FOR SALE

■ రాజాపూర్ @NH-44 దగ్గర 0% ఇంట్రెస్ట్ తో 30 నెలల EMIతో అన్ని డెవలప్‌మెంట్‌తో 147 గజల 'MUDA' లేఅవుట్ ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్ కు సంప్ర.: 9849695027. [HA-876]

■ "Iconic Infra Group" HMDA 100ft. రోడ్ ఫేసింగ్ VJA హైవే @ చౌటుప్పల్ & 200 ఫీట్ రోడ్ సాగర్ హైవే ఫేసింగ్ DTCP @ యాచారం (బ్యాంక్ లోన్ కలదు). ఫోన్: 9700021777. [H-792693]

■ హైదరాబాద్‌కి దగ్గరలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నార్కెట్‌పల్లి వద్ద అతిపెద్ద DTCP టౌన్షిప్‌లో ప్లాట్లు చ॥గ॥ 9 వేలకు, 2 BHK హౌసెస్/గెస్ట్ హౌసెస్ 45 లక్షలకే. 9248123419 [M-1203200]

■ గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు గోరంట్ల & లాం గ్రామాల పరిధిలోని మీ పాత ప్లాట్స్‌ను అమ్మదలచిన వారు అర్జంటుగా సంప్ర. ✆ 81849 55577 [B-249]

■ వట్టి నాగుల పల్లి "శంకర్ హిల్స్" ఈదుల నాగులపల్లి "గౌతమి నగర్" ఐలాపురం "రాజగోపాల్ నగర్" ప్లాట్లు అమ్మదలచినవారు. సం.ప్ర॥ రమేష్ రియల్ ఎస్టేట్ ఫోన్: 9866928587. [H-776699]

■ కోహెడ ORR అతి దగ్గరలో ఇళ్ళ మధ్యలో Survey No. 24, 75'ft Rd. E/F 200 Sq.yds. Full LRS Paid Loan Facility. ఫోన్: 9849688626. [HA-1446]

■ మల్కాజిగిరిలో 150 గజాలలో ప్లాటు, 267 గజాలలో G+1 ఇల్లు ECIL లో 1700 Sft. 3BHK & బీబీనగర్ 300 గజాలలో (24 టేకు చెట్లు) ప్లాట్ అమ్ముటకు, కొనుటకు సం॥ ఫోన్: 8074755943 [H-792562]

■ నారాయణఖేడ్ లో 369 ఎకరాల మెగా వెంచర్లో ఎర్ర చందనం మొక్కలతో & Free Resort తో కలిగిన 605 SQD కేవలం 5 లక్షలు, మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 9000838648. [H-792718]

■ VJA కంచికచర్ల, గన్నవరం, బందరు రోడ్డు, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 11,000/- సంప్ర: 95051 83218 [B-218]

■ 25 సెంట్ల భూమి కేవలం 5 లక్షలు మాత్రమే. ఎర్రచందనం ఫామ్ ల్యాండ్స్ చరిత్రలోనే అతి తక్కువ ధరకు భూమి + మొక్కలతో ఇస్తున్న ఏకైక సంస్థ. 90144 01479, 99598 36098 [B-773]

■ కాకినాడ భానుగుడి 80 అ॥లు మిలటరీ రోడ్‌లో దక్షిణం, స్మార్ట్‌సిటీ 80 అ॥లు E/F కమర్షియల్ స్థలములు డవలప్‌మెంట్‌కు/ అమ్మకము. ఉప్పాడ బీచ్‌రోడ్‌లో DTCP స్థలములు కలవు. PA స్వామి. ✆ : 98481 07949 [B-370]

■ Near ORR గౌరెల్లి to భద్రాచలం NH.930 ఆనుకొని New HMDA వెంచర్ తారామతిపేట్‌లో అతి తక్కువ ధరలో ప్లాట్లు అమ్మబడును. 9703220333 [HA-10814]

■ అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, కొత్తగూడెం, మల్కాపూర్, తూప్రాన్ పేట్, పిగ్లిపురం, తారామతిపేట్, చౌటుప్పల్ లో ఓపెన్ ప్లాట్లు కొనబడును. ఫోన్: 9959619679. [HA-787469]

■ సంక్రాంతి ఆఫర్ బెంగుళూరు హైవే @ షాద్‌నగర్ DTCP అప్రూవ్డ్ (LP No. 0003/2022) హౌసింగ్ & ఓపెన్ ప్లాట్స్, 100 Ft. రోడ్ ఫేసింగ్, స్పా.రి. Ready to Occupy. ఫోన్: 9966752929. [HA-786817]

■ మహేశ్వరం E-City, Wipro కి 100 MTS దగ్గరలో HMDA ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీమ్ కావలెను. Sankranthi లోపు ప్లాట్స్ కొన్న వారికి 10 గ్రాం గోల్డ్ ఉచితం. ఫోన్: 9100048061. [H-792715]

■ విశాఖ కొత్తవలస రైల్వేస్టేషన్‌కు అతి చేరువలో 100 గజాలు మామిడి, జామ, రోజ్‌వుడ్ మొక్కలతో 5 సంవత్సరాలు మెయింటెన్ చేసి ఇవ్వబడును. గజం రూ.3,900/- మాత్రమే. ఫోన్: 93473 75773 [V-1691]

■ వరంగల్ హైవే ఆలేరు - యాదగిరి గుట్ట DTCP ఫైనల్ అప్రూవ్డ్ లేఔట్‌లో గ॥ 7000/- రూ॥ 160, 200, 400 గ॥ ప్లాట్లు అన్నిడెవలప్ మెంట్స్‌తో స్పా॥రి॥ హర్ష: Ph: 9441286029, 9618411387 [H-787472]

■ We Buy Old DTCP and HMDA RESALE Plot in Maheshwaram, Peddago-Iconda, Nagaram, Tukkuguda, Kandukur, Shamshabad Areas Cell: 9908224832 [H-1624]

■ Saraswathi Nagar Colony Saidabad 267 Sq.Yds. E/Facing (40x60 Size) Open Plot for sale Contact: 9989999753 [H-787363]

■ 200 Sqyd Plot for Sale. Near ICCOM Backside Ramakrishna Nagar, Nagaram (ECIL). South Face. Ph: 7702466630, 8125184401 [H-787364]

■ Residential Ready to Built Plots for Sale in Hyd 1.E/F 1000Sq.Yards Pragathi Nagar ALeap x rd 2) W/F 420sq.yards Shankar green homes, Ameenpur. 7382808724, 9999596079 [G-5938]

■ Chandanagar North East Facing Plot, 113 Sq. Yds. Behind Chandanagar Railway Station, Clear Title. Ph: 9398399446. [HA-89901]

■ MANIKONDA PANCHAVATI COLONY, 400 Sq.Yds, West Facing, Plot for Sale, LRS fully paid. Contact no. 9246546336. [H-4206]

■ Attapur - Rajendra Nagar (Buduel) 705Sq.yds West 40ft Road Contact: 8125615976 [H-776744]

■ Malkajgiri Deendayal nagar South 300Sq.yds, East Anandbagh South 346Sq.yds Contact: 8008596333 [H-776743]

■ Thumkunta 3 Side Road.688 Sqyds, @sqyd Rs.28,000/- Neg. Clear titles, Direct Reg. Only interested Call: 9391371548, 8019698838 [H-776741]

■ Plot For Sale only 4 Lakhas For 605Sq.yds (5 Guntas) Farm @ Narayankhed with Sandalwood Plants. 9963180878@ 9182703926 [H-748346]

■ 800 Sq.Yds Plot for sale Facing Hyderabad - Vijayawada Highway, Near Nakrekal Toll Gate at Korlapahad. Ph: 8790845534 [HA-10028]

■ HMDA Villa Plots Rs.14000/- yd, 25min to Kokapet Gachibowli IT Hub. Comm Land 100ft Rd Rs. 8500/- yd 20min Appa junc. Upto 20% off. Ph: 9121909174, 9121909941 [HA-28466]

■ ZAMINDAR TOWNSHIP Rs.6000/- per Sq.yards Plots for sale Ready to Construction Drainage, water, Electricity Available 7km before Sangareddy. Call: 6304084230. [H-865]

■ LAUNCHING OFFER 23Acres Mega Gated Community DTCP/RERA Approved Plot LP-0003/2022, Shad Nagar Municipality, Ph: 7306267567. [HA-036]

■ North East Corner Plot No-30, Survey No.263/A, 224 Sqyds at Turkayamjal, Hayathnagar Hyderabad. Ph: 9390387338 [H-786774]

PROPERTY FOR SALE

■ Commercial building in New Bowenpally for Sale, G+2, 300Sqyds on Main Road, Junction connects Secunderabad-Kompally - Kukatpally. Mob: 9848047147 [HA-07976]

■ Industrial Shed for Sale at IDA Jeedimetla, 2300sq. yds. 4500sft. building, 12000sft shed, 12 Labour Rooms, 400 HP Power, Cont: 9030222221. 9440047578 [HA-7986]

■ Farmhouse 267 Sq. Yds @ 150acre Gated. Zaheerabad. Cell: 9538090865. [HA-08000]

Services

ASTROLOGY

■ శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం పండిత్ మార్తాండరావు శాస్త్రి. జన్మపత్రిక మీ రెండు హస్తరేకలు ఫోటో చూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తు శాస్త్రోముగా తెలుపగలరు. విద్య, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, సంతానం, ప్రేమ వివాహం, కుటుంబ కలహాలు, వాస్తు/గ్రహదోషం, ఆరోగ్యం, విదేశీయానం, కోర్టు, మీకు ఎటువంటి సమస్యలకైనా 21 రోజుల్లో శ్రీ దుర్గాదేవి పూజ ద్వారా పరిష్కారం తెలుపగలరు. మలక్ పేట్, హైదరాబాద్. ఫోన్: 8977279272. [HA-13157]

BABY CARE CENTER

■ రూపా డే కేర్ సెంటర్ వివేకానంద కాలనీ, మెహిదిపట్నం Timings: 9:00am to 6:30pm ఫోన్: 9849372759 (రూప). [HA-779933]

BEAUTY CARE

WANTED

■ Wanted Experience Ladies Beautician with Hair Dresser Suncity Langer House Ph: 9399984800 / 9346836962 [H-787420]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-776588]

BUSINESS OFFER

■ ట్రాక్ ఆన్ కొరియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణ & ఆంధ్ర ఏరియాల్లో ఫ్రాంచైజీలు ఇవ్వబడును. Ph: 8977627877 / 8801459149/ 8448185066, ravi.kg@trackon.in [H-786775]

■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

■ అర్జెంటుగా మంచి 100% ప్రాఫిట్ గల బిజినెస్ కొనం Investment Partner కావలెను Food (ministores) Genuine Person Call me 7674990470 [H-792642]

■ Business Tycoon Hub Shadow of Enterpner Enroll New Year Super offer 50% off. Please cont ✆ 81435 14395 [B-1376]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10016]

HOME NEEDS

PEST CONTROL

■ చెదలు, బొద్దింకలు నివారణ, న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282 / 8333030227. [HA-10024]

■ Biochem (Since 2006) పెస్ట్ కంట్రోల్: చెదలు, బొద్దింకల నివారణకు వాసనరాని కెమికల్ గ్యారంటీతో, ఫ్రీ ఇన్స్ పెక్షన్. ✆ 97056 57924 / 98667 73345 [B-215]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Afija Begum R/o. H.No. 29-946, Vinayak Nagar, Neredmet, Medchal Malkajgiri District - 500056, Telangana have changed my name as Hafeeza Begum W/o. Mohammed Shabuddin Qureshi for all records purposes. [HA-90495]

■ I, Ramanatha Muthu Kumar Gurukkal, H.No.6-1-132/24 Skandagiri Padmarao Nagar, have Changed my New Name as R.Muthu Kumar [H-792691]

■ I, Dasari Rajender Reddy S/o. Dasari Mallareddy, R/o.H.No. 1-5-1003/190, Sakthi Ganesh Nagar, Old Alwal, Medchal Dist, TS my Father Name Changed from Dasari Mallaiah to Dasari Malla Reddy [H-792903]

■ I, Polisetti Sarala W/o. Avvaru Venkata Subba Rao R/o. 9-96/3, Jyothi Colony, Jawaharnagar - 500087, have Changed my Name to Avvaru Sarala for all future purposes. [HA-792640]

OLD AGE HOME

■ అరుణోదయ ఓల్డేజ్‌హోమ్ తార్నాక నందు వృద్ధులకు & Paying Guest కు అతి తక్కువ ధరలో Singles Sharing Rooms తో ఇంటి భోజనం కలదు. Ph: 7794030847/ 9703893158 [H-776386]

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036 / 9346129997. [H-792643]

MARRIAGE BUREAU

■ 2nd మ్యారేజ్, క్రిస్టియన్ సంబంధాలు చూడబడును. ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, ప్రైవేట్ ఎంప్లాయిస్ వధూ,వరులకు సంబంధాలు చూడబడును. ✆ : 77949 11019 [R-376]

TOURS & TRAVELS

■ శ్రీ విఘ్నేశ్వరటూర్స్ ఒరిస్సా 7మార్చి, నేపాల్ ఏప్రిల్ 27, చార్‌ధాం మే 15, తమిళనాడు, కర్నాటక, శ్రీలంక, సింగపూర్, మలేషియా గుజరాత్ కలవు. Ph: 9908116171 [H-786761]

■ సాయి టూర్స్: రామేశ్వరం, కన్యాకుమారి Jan-21, గుజరాత్: సోమనాథ్, ఉజ్జయిని Feb-6, Mar-6, కర్ణాటక, ఉడిపి, గోకర్ణం, శృంగేరి Feb-19, మహారాష్ట్ర అష్టగణపతులు, శిరిడి Mar-16, ఫోన్: 9848664831. [H-793253]

■ మహర్షి యాత్రలు॥ 24/1 శృంగేరి, కర్ణాటక 7రో.18 వే., 3/4 గుజరాత్ మ.ప్ర. జ్యో.13రో. 18వే., 18/4 నేపాల్-ముక్తినాథ్, కాశి 14రో.18వే., 11/5 & 25/5 & 10/6 చార్‌ధామ్ యాత్రలు 16రో.18వే., శర్మ. ఫోన్: 8019821107 [G-5936]

Wanted

■ బంజారాహిల్స్, మణికొండ టిఫిన్ సెంటర్ లో (Exp.) ప్యాకింగ్ బాయ్స్, (Exp.) కిచెన్ సూ॥ వైజర్స్, క్యాషియర్, దోశ, పూరి & టీ మాస్టర్ కావలెను. వసతి+భో. కలదు ఫోన్:9666934949, 9573446770 [H-779931]

■ రావుస్ సెక్యూరిటీ & హౌసింగ్ నందు కో॥, హైదరాబాద్ లో పని॥ హౌస్‌కీపింగ్ లేడీస్, జీ. 14K మేడ్చల్‌లో సె॥గార్డ్స్ జీ. 15K & హెల్పర్స్ జీ. 14K, 8Hrs. ఫోన్: 8686512852, 9666249852. [H-792641]

■ అర్జెంటుగా సెక్యూరిటి గార్డ్స్, డ్రైవర్స్, వాచ్‌మెన్ వికారాబాద్ మరియు సికింద్రాబాద్ ఏరియాలలో పనిచేయుటకు కావలెను, జీతం : 15000/-, Age: 25-40 సం॥ Qly: 10th పాస్, Email: mktg.sec2011@gmail.com సంప్రదించండి. ఫోన్: 6305202885, 7569783139, 9440050036. [HA-792689]

■ శారీ సెంటర్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. దిల్‌సుఖ్‌నగర్ శివ గంగ థియేటర్ దగ్గర Contact: 040-35618480/ 8985697109 [H-787468]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకోవడానికి వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ. 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888, 7569955551. [HA-786818]

■ Tourism పై ఆసక్తి కల్గిన MBA/ Degree యువతీ యువకులకు ఉచిత ట్రైనింగ్ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించబడును. SLV Tour's & Travels (OPC) Pvt Ltd.Tirupali, ✆ 9381575349. [T-8928]

■ తేజ మీడియా నందు పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి మండలాల వారిగా విలేకర్లు (రిపోర్టర్స్) కావలెను. 7382472349 email: tejamedia.hr@gmail.com [G-776112]

■ RTC-X-Road శ్రీ దత్తసాయి అపార్ట్‌మెంట్ నందుపనిచేయుటకు ఇద్దరు లేడీ స్వీపర్స్ కావలెను డ్యూటీ 5గం, జీతం.7500/-, 7.30-12.30. ఫోన్: 9391094450. [HA-90484]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792806]

■ 20 సం॥లోపు, యువకులు హెల్పర్లు, (హౌస్ కీపింగ్, ఎలక్ట్రికల్, కార్పెంటరీ) గా కావలెను (SSC: 9000/-PM) దిల్‌సుఖ్ నగర్, Hyd. ఫోన్: 9000779933 [HA-2656K]

■ హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను జీ: 10వేలు+భోజనం ఉచిత వసతి. వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్, CM క్యాంప్ ఆఫీసు ప్రక్కన, సోమాజిగూడ. Ph: 9247192984 [H-786816]

■ అర్జెంటుగా టెలి కాలర్స్ HR Recruiter, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం, కమీషన్, ఇన్సెంటివ్స్. Walk-in-Interview. ఫోన్: 7032484666. [HA-792688]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10017]

■ మల్లాపూర్ తార్నాకలో Hyd ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు ఆడ పనిమనిషి కావలెను జీ. 8,000/-, భోజనం+వసతి కొంచం శారీరక వైకల్యం ఉన్న పర్వాలేదు. ఫోన్: 9849837483 [HA-776388]

■ హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డులు, సూపర్‌వైజర్లు & భార్య భర్త జంటగా ఉండేవారు కావలెను. రూం + భోజనం + ESI+PF. ఫోన్: 8639110999, 9398915299. [HA-10031]

■ మహిళలకు గొప్ప సువర్ణ అవకాశం మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంటివద్ద నుండే స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై షీరో: Ph: 6309527444 [H-787423]

■ డైరెక్ట్‌జాబ్ పేషెంట్ కేర్, బేబీకేర్, కుక్స్(స్త్రీలు), నర్సింగ్, కేర్ కొరకు వెంటనే కావలెను. ఫ్రీరూం+ భోజనం+ జీతం: 16000 నుండి 30000వేల వరకు. Ph: 9703122497, 9346605007. [H-776697]

■ మహిళలకు గొప్ప సువర్ణ అవకాశం. మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంటివద్ద నుండే స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై 6309527444 షీరో హోమ్ ఫుడ్‌కి ఫోన్ చేయ్యండి. [HA-28481]

■ జలవిహార్ వాటర్ పార్క్ నెక్లెస్ రోడ్‌లో పనిచేయుటకు M/F (10th/ ఇంటర్ పాస్) కావలెను. డైరెక్ట్ కం.జాబ్. జీతం: 8500+బెనిఫిట్స్ సంప్ర: 9908822588 [H-792767]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు లేడీ టెలి కాలర్స్) అర్జెంట్‌గా కావలెను. Ql: 10th- డిగ్రీ, Sal + incentives ఇవ్వబడును. ఆఫీస్ అడ్రస్: వనస్థలిపురం 9989215157/ 8181998899 [H-776698]

■ ప్రముఖ ఆఫీస్ లో సెక్యూరిటీ గార్డ్స్, ASO, ఫీల్డ్ ఆఫీసర్స్, హౌ॥కీ. బాయ్స్. (M/F) కావలెను, 8-12 గం.లు. Age:18-40y. Qly:0-డిగ్రీ, జీ.12-20 వేలు, జూబ్లీహిల్స్. ఫోన్: 9063239926, 9154219926. [H-779924]

■ చింతల్ కుంట ఏరియాలో భార్యాభర్తలకు వంట చేయుటకు వంట మనిషి అర్జెంటుగా కావలెను మంచి జీతం ఇవ్వబడును. ఫోన్: 8121413440 [H-792904]

■ బేబీకేర్, పేషెంట్ కేర్, ఇంటి పని, వంట పని చేయుటకు అర్జెంటుగా కావలెను. జీతం. 15-22 వేలు, రూం, మీల్స్ ఫ్రీ. 24/7, 12, 8, 4 Hrs. ఫోన్: 7995239246, 8978503905, 7702362998, 7075052291. [HA-28516]

■ అక్షయ్ రెస్టారెంట్ @ సికింద్రాబాద్ నందు పనిచేయుటకు క్లీనింగ్ & ఫుడ్ సప్లై బాయ్స్, డెలివరీ బాయ్స్ P/F టైం. సెక్యూరిటీ గార్డ్ కావలెను. సంప్ర: 9000877008, 9000611009. [H-792902]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776003]

■ డైరెక్ట్ జాబ్ ఫీజులేదు, షాబాద్, షాద్‌నగర్ బాలానగర్, హబ్సిగూడలో సెక్యూరిటీగార్డ్స్, హౌజ్‌కీపింగ్, సూపర్‌వైజర్స్, కం॥లలో హెల్పర్స్, బాయ్స్ & లేడీస్, రూం. ఫ్రీ. Ph: 7207205071, 9959239357 [HA-864]

■ తాపి పనివారు కావలెను. శంషాబాద్ Rampalli దగ్గరలో తాపి పని చేయుటకు తాపి పని వచ్చిన వారు వెంటనే Whatsup సంప్రదించండి. Whatsup Call or Whatsup Text Ph: 9866063372 [H-776450]

■ డ్రైవర్ కావలెను ప్రతి నెల రూ. 40,000-50,000 సంపాదించండి కాల్: 08069451001, అవసరాలు: LMV డ్రైవింగ్ లైసెన్స్ (3 వీలర్, 4 వీలర్) [HA-45105]

■ మార్కెటింగ్ చేయుటకు Male / Female కావలెను. Two Wheelar కంపల్‌సరి కూకట్‌పల్లి, పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత. ఫోన్: 9502268754. 9949987561. [H-792724]

■ Wanted Tailor who can Stitch Western Garments for a Boutique in Banjara Hills with Excellent Finishing Ph: 9701601362. [HA-10035]

■ Wanted Graphic Designer (Coraldraw & Photoshop) for Parimalla Global Printing Vanastalipuram Ph: 9348788886 [H-787476]

■ Wanted Helpers and Sales Boys for Retail Tea Store @ RTC X Roads should be fluent in Telugu and Hindi, Contact A-One Tea Company. Ph: 9701584786. [H-792571]

■ Part/Full time Online Marketing Using Smart Phone, Work 2/3 hrs day, 20k to 30k income, With Training, (M/F) Freshers/Exp. Any quly. Hindi Language Must. Call: 77806 86847. [HA-10034]

■ Wanted Doctor's: Female / Male MBBS Doctors Gynocologist, Diabetologist, Chaitanyapuri, Saroornagar, Hyd. Call: 9381364943, 9963934801 [HA-1222064]

■ Urgently Required Assistant Accountant 2 To 3 Years Exp. in Tally, ESI, PF And GST, Good Salary, @Banjara Hills, Ph: 9885124514 [HA-640]

■ Reg. Female Receptionist Cum Front Office Executive, English Speaking & Computer Knowledge Must. Q: Degree + Attractive Salary @Ameerpet. Ph: 9030086069. [H-792769]

■ WANTED PIZZA Maker, at Jeedimella.Should be well known of all varieties of Pizzas. Salary: 15000/- to 20000/- Ph:9949968391 [HA-28499]

■ Wanted Graduate M/F Agency Managers for Reputed Health Insurance Company Salary: 10K to 30K. Based on Experience. Ph: 8885045450. [H-786777]

■ Wanted staff for sales & billing for Jewellery store at Kondapur. Contact : 9347050061. vmjjewels@gmail.com [HA-89902]

■ A Reputed Gated Residential Community in manikonda Requires graduate/ Diploma Civil Engineer having 2/3 yrs Experience in Civil Repairs & Quantity Surveying for Painting Project Call: 9059602505 Email: westernplaza.mc@gmail.com. [H-786773]

FACULTY TEACHERS

■ Wanted Teachers for Eng. Hindi and evs for 1st to V, Telugu, Hindi and Phy. for VI to X Classes E/M and PET at nearby hayathnagar. Ph: 9100921491, 8125533227, 8688894468 [H-776644]

■ A Reputed School in L.B. Nagar, Primary/Upper Primary/ High School, Requires all Subject Teachers & Non-Teaching Staff. Contact : 7569610434. [HA-678]

■ SAGE SCHOOL (CBSE) Medipally Required Exp. Passionate Teachers for all classes & Subjects including Preprimary Art, Computer, PET, Admin. Attractive Salary. Walk-in-interview on 08-01-23 & 09-01-23 from 9am to 3pm. Ph: 9010802229/ 9908783168 hr@sageschool.edu.in [HA-5722]

■ A Reputed School in Nagole Requires Preprimary, Primary & High School Teachers. for Details Ph: 910a0022231/30. [H-787473]

■ Wanted Urgently Social and Hindi Lady Teachers. I to X. Geeta High School, Temple Alwal. Cont. 9948873748, 9397085958. [H-792570]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : ఆఫర్లు మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

ఆపద్బాంధవులు.. ఆర్పీఎఫ్ దళాలు

- దక్షిణ మధ్య రైల్వేలో 'మిషన్ జీవన్ రక్షక్' పథకం
- గతేడాది 52 మంది ప్రాణాలను కాపాడిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్

సాక్షి, సిటీబ్యూరో: ఆపదలో ఉన్నవారికి 'మేమున్నామంటూ' భరోసానిస్తున్నాయి దక్షిణ మధ్య రైల్వే రక్షకదళాలు. రైలెక్కబోయి ప్రమాదానికి గురైనప్పుడు, పట్టాలపైకి జారి పడినప్పుడు క్షణాల్లో ఈ దళాల అక్కడకు చేరుకొంటున్నాయి. కేవలం రైల్వే ఆస్తుల పరిరక్షణే కాకుండా ప్రయాణికుల రక్షణకు సైతం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. దక్షిణ మధ్య రైల్వే ప్రవేశపెట్టిన 'మిషన్ జీవన్ రక్షక్'లో భాగంగా గతేడాది సుమారు 52 మందికి పైగా ప్రాణాలను కాపాడారు. ప్రయాణికుల భద్రత, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఆర్పీఎఫ్ ప్రత్యేక బృందాలు అన్ని ప్రధాన రైల్వేస్టేషన్లలో 24 గంటల పాటు విధులు నిర్వహిస్తున్నాయి. వివిధ కారణాల వల్ల గతేడాది వివిధ ప్రమాదానికి గురైన వారిలో 29 మంది పురుషులు, 23 మంది మహిళలు ఉన్నారు. ఈ క్రమంలో మా జవాన్లు ప్రయాణీకులను రక్షించడానికి తమ ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి కాపాడుతున్నారని ఆర్పీఎఫ్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. చాలా సందర్భాల్లో నడుస్తున్న రైళ్లను ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రమాదాలకు గురవుతారని, ఆ సమయంలో తమ సిబ్బంది వెంటనే అప్రమత్తమై అలాంటి ప్రయాణికుల ప్రాణాలను కాపాడారని చెప్పారు. రైలు పట్టాల పైన ఆత్మహత్యాయత్నానికి పాల్పడే వారిని సైతం కాపాడినట్లు తెలిపారు.

అక్రమ రవాణాపై ఉక్కుపాదం...

మరోవైపు 'ఆపరేషన్ ఏఏహెచ్‌టీ'లో భాగంగా బాలల అక్రమ రవాణాపై ఆర్పీఎఫ్ ఉక్కుపాదం మోపింది. గతేడాది అక్రమ రవాణాకు గురైన 46 మంది పిల్లలను కాపాడగా వారిలో 34 మంది అబ్బాయిలు, 12 మంది బాలికలు ఉన్నారు. అక్రమ రవాణాకు పాల్పడిన 8 మందిని అరెస్టు చేశారు. మొత్తం 14 ఘటనల్లో ఈ పిల్లలను కాపాడారు. అలాగే ఇంటి నుంచి తప్పిపోయి రైల్వేస్టేషన్లలో చిక్కుకున్న చిన్నారులను కూడా కాపాడేందుకు ఆర్పీఎఫ్ బృందాలు అనేక చర్యలు చేపట్టాయి. ఇలాంటి పిల్లలను చేరదీసి తిరిగి తల్లిదండ్రులకు అప్పగించేందుకు సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ తదితర ప్రధాన స్టేషన్లలో చైల్డ్ హెల్ప్‌లైన్ కేంద్రాలు పని చేస్తున్నాయి.

ఆపరేషన్ నార్కోస్...

- ఆపరేషన్ నార్కోస్ కింద 78 మందిని అరెస్టు చేశారు. రూ.8.26 కోట్లకు పైగా విలువైన మాదకద్రవ్య ఉత్పత్తులను, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
- ఆపరేషన్ యాత్రి సురక్షలో భాగంగా చోరీకి పాల్పడ్డ 448 మంది నుంచి చోరీ జరిగిన సొత్తు రూ.4.43 కోట్లను రాబట్టగలిగారు.
- ప్రయాణికులు మర్చిపోయిన వస్తువులను భద్రపరిచి తిరిగి వారికి అందజేశారు. ఇందులో భాగంగా రూ.4.99 కోట్లకు పైగా విలువైన వస్తువులను మరిచిపోయిన 2060 మంది ప్రయాణికులకు తిరిగి అందజేశారు.
- 'ఆపరేషన్ అమానత్'లో భాగంగా రూ.4.99 కోట్ల విలువైన ప్రయాణీకుల లగేజీని తిరిగి గుర్తించి అందజేశారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి : మంత్రి సబిత


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సబిత

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శనివారం రవీంద్రభారతిలో విసువల్లి చాలెంజ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని అభినందించడంతో పాటు నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి, సంఘం అధ్యక్షుడు శ్రీపాద గంగాధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక


మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు

చిక్కడపల్లి: మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కోర్టులో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్.రామకృష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గ సభ్యులను శనివారం సాయంత్రం ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కొమ్ము ప్రవీణ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా చందులాపురం భూపతి, ఉపాధ్యక్షులుగా జి.ప్రేమలత, పోతరపల్లి సంజీవ, డాక్టర్ రవిబాబు, ఎం.సురేందర్ పోలే, విష్ణు, గౌరవ సలహాదారులుగా ఎస్.రామకృష్ణ, ఇనుగాల భీమారావ్, వయ్యాలా చంద్రశేఖర్, కొమరయ్య, పూర్ణచందర్‌రావు, దర్శనం నరిసింహ, సంయుక్త కార్యదర్శులుగా జై.రవీందర్, బోయిని శ్రీనివాస్, చిప్పలపల్లి సురేష్, కె.గిరిబాబు, బి.బుజ్జిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వలిగొండ విజయరాజు, సరిత, బోయిని ఆనంద్, పి.అర్జున్, ఎం.సురేష్, కె.సైదులు, మాతంగి సురేష్, ఎర్రకృష్ణ, కార్యవర్గ సభ్యులు ఎస్.ప్రదీప్, గోవింద్, సురేష్, విజయ్, వికాస్, ఎం.రామ్, సుమిత్ర దేవి, శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొమ్ము ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. మాదిగ న్యాయవాదుల సంక్షేమానికి మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ పాటుపడుతోందని అన్నారు.

ప్రేమ పేరుతో మైనర్ బాలికకు గర్భం

- జువైనల్ హోమ్‌కు కారకుడైన మైనర్ బాలుడు

నాంపల్లి: మైనర్ బాలికను ప్రేమ పేరుతో గర్భవతిని చేసిన ఓ మైనర్ బాలుడిని నాంపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఓ బాలుడు(17), బాలిక (16) మే నెలలో తమ తమ ఇళ్లల్లో నుంచి పారిపోయారు. కూతురు కనిపించకుండా పోవడంతో బాలిక తల్లిదండ్రులు నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు కర్ణాటకలో వారు ఉన్నట్లు గుర్తించారు. కాగా బాలిక అప్పటికే నాలుగు మాసాల గర్భవతి. బాధ్యుడైన మైనర్ బాలుడిపై పోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి జువైనల్ హోమ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రైవేటు బస్సు దగ్ధం

- తప్పిన ప్రాణాపాయం

కేపీహెచ్‌బీ కాలనీ: నగరంలోని కూకట్‌పల్లి జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద శనివారం రాత్రి బస్సు దగ్ధమైంది. హైదరాబాద్ నుంచి గోవా వెళ్తున్న కావేరి ట్రావెల్స్‌కు చెందిన బస్సులో అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపి అందులో ఉన్న ప్రయాణికులను కిందకు దింపడంతో ప్రాణాపాయం తప్పింది. వివరాల్లోకి వెళితే.. కావేరీ ట్రావెల్స్‌కు చెందిన పీవై04ఏ2470 నంబర్ గల ఏసీ బస్సు కూకట్‌పల్లి ఐడీఎల్ ప్రాంతం నుంచి గోవాకు శనివారం రాత్రి 8.30 గంటలకు బయల్దేరింది. కూకట్‌పల్లిలో ఐదుగురు ప్రయాణికులు ఎక్కారు. అక్కడి నుంచి కేపీహెచ్‌బీ మీదుగా సుమారు 9.15 గంటల సమయంలో సర్దార్ పటేల్ నగర్ వద్ద గల జేఎన్‌టీయూహెచ్ మెట్రో స్టేషన్ వద్దకు రాగానే డ్రైవర్ సీట్ పక్కనే ఉన్న ఏసీ ఛాంబర్‌లో నుంచి మంటలు రావడంతో డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును మెట్రో స్టేషన్ కింద నిలిపివేసి అందులోని ప్రయాణీకులను కిందకు దింపాడు. దీంతో ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ స్టేషన్ సిబ్బంది తరలి వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే బస్సు సుమారు 70 శాతం దగ్ధమైంది. అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడటంతో తీవ్ర ఆందోళనకు గురైన డ్రైవర్‌ను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. అసలే రద్దీగా ఉండే రహదారిపై బస్సులో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడగా ట్రాఫిక్ కూడా కిలోమీటర్ల మేర నిలిచి పోయింది. సీఐ కిషన్ కుమార్, ఫైర్ ఆఫీసర్ సైదులు, ట్రాఫిక్ పోలీసులు పరిస్థితిని చక్కదిద్ది ట్రాఫిక్ సాఫీగా వెళ్లిపోయేలా చర్యలు తీసుకున్నారు. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్‌యే కారణంగా తెలుస్తోందని సీఐ కిషన్ కుమార్ తెలిపారు.

క్లుప్తంగా

బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రోహిత్‌శెట్టికి ప్రమాదం

కామినేనిలో చికిత్స అనంతరం డిశ్చార్జి



మన్సూరాబాద్: బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రోహిత్‌శెట్టి ప్రమాదానికి గురయ్యారు. ఇండియన్ పోలీస్ ఫోర్స్ ఆధారంగా నగర శివారులోని రామోజీ ఫిలింసిటీలో వెబ్ సిరీస్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా కారు ఛేజింగ్ సీన్‌ను చిత్రీకరిస్తుండగా కారు టైర్ పేలి రోహిత్‌శెట్టి వైపు దూసుకువచ్చింది. ఈ ఘటనలో రోహిత్‌శెట్టి చేతి వేళ్లకు గాయమైంది. వెంటనే చిత్రయూనిట్ ఆయనను ఎల్‌బీనగర్‌లోని కామినేని హాస్పిటల్స్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు రోహిత్‌శెట్టి చేతి వేలి నరం తెగిపోయిందని నిర్ధారించి చిన్న సర్జరీ చేశారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో డిశ్చార్జ్ చేశారు.

బైక్‌తో ఢీకొట్టి రూ. 25 లక్షలు దోపిడీ

హస్తినాపురం: వైన్ షాప్ నుంచి డబ్బులు తీసుకుని బైకుపై వెళుతున్న వ్యక్తిని వెనుక ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైకును ఢీకొట్టి అతడి నుంచి రూ. 25 లక్షల నగదును దోచుకెళ్లిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ సత్యనారాయణ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆటోనగర్ ప్రాంతంలోని ఎంఆర్ఆర్ వైన్స్ యజమాని వెంకట్‌రెడ్డి శుక్రవారం రాత్రి షాపు నుంచి రూ. 50 లక్షల నగదు తీసుకుని రూ.25 లక్షలు బైక్ డిక్కీలో , మరో రూ.25 లక్షలు బ్యాగులో పెట్టుకుని వైన్‌షాపులో పనిచేసే వ్యక్తిని బైకు వెనకాల కూర్చోబెట్టుకుని ఇంటికి బయలుదేరాడు. వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వెంకట్ రెడ్డి వెళుతున్న బైకును ఢీకొట్టారు. అతను కిందపడిపోవడంతో అతడి వద్ద ఉన్న రూ.25 లక్షల బ్యాగును లాక్కెళ్లారు. బైక్ డిక్కీలో ఉన్న మరో రూ. 25 లక్షలు తీసుకుని ఇంటికి వెళ్లిన వెంకట్‌రెడ్డి వనస్థలిపురం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని సీసీ ఫుటేజీలను పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సంఘటనా స్థలానికన శనివారం రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, డీసీపీ సన్‌ప్రీత్‌సింగ్, క్రైం డీసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీ పరిశీలించారు.

18 మంది బాధితులు.. రూ.12 లక్షలు మోసం

హిమాయత్‌నగర్: అధిక లాభాల కోసం ఆశపడ్డ ఓ వ్యక్తి మరో 17 మందిని సైతం ఆ దారిలో నడిపించాడు. ఇదే అదునుగా భావించిన సైబర్ నేరగాళ్లు ఈ 18మంది పెట్టిన లక్షల రూపాయలను ఫ్రీజ్ చేసి మోసానికి పాల్పడ్డారు. తాము పెట్టిన పెట్టుబడికి లాభాలు ఇవ్వకుండా కొందరు వ్యక్తులు మోసం చేస్తున్నారంటూ జూబ్లీహిల్స్‌కు చెందిన విజయ్ మండల్ మరికొందరితో కలిసి శనివారం సిటీ సైబర్ క్రైం ఏసీపీ కేవీఎం ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే..కొన్ని నెలల క్రితం విజయ్‌మండల్ ఫోన్ నంబర్‌ను టెలిగ్రామ్ గ్రూపులో ఓ వ్యక్తి యాడ్ చేశాడు. తక్కువ డబ్బు ఇన్వెస్ట్ చేస్తే పదింతలు లాభాలు వస్తాయంటూ నమ్మించాడు. అతడు చెప్పినట్లుగా తొలుత రూ.5వేలు, 10వేలు పెట్టాడు. దీనికి లాభాలు ఇచ్చి నమ్మించారు. ఆ తర్వాత రూ.2 లక్షలు పెట్టుబడి పెట్టగా వచ్చిన లాభాలు మీ చేతికి రావాలంటే మరో పదిమందితో ఇన్వెస్ట్ చేయించాలని షరతు పెట్టారు. దీంతో విజయ్ మండల్ 17మందితో రూ.10 లక్షలు పలు దఫాలుగా ఇన్వెస్ట్ చేపించాడు. విజయ్ మండల్‌తో కలిపి మొత్తం 18మంది రూ.12.48 లక్షలు పెట్టుబడి పెట్టగా ఒక్క రూపాయి ఇవ్వకపోగా మరిన్ని డబ్బులు ఇవ్వాలంటూ వేధిస్తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ కేవీఎం ప్రసాద్ తెలిపారు.

2 గంటలు.. 7 నేరాలు

నగరంలో చైన్‌స్నాచర్ల స్వైర విహారం
- పలు ప్రాంతాల్లో వరుస స్నాచింగ్‌లు
- వృద్ధులే టార్గెట్

నగరంలో గొలుసు దొంగలు బరితెగించారు. శనివారం రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్ల పరిధిలో గొలుసు చోరీలకు తెగబడ్డారు. కేవలం రెండు గంటల్లోనే ఏడు ప్రాంతాల్లో పంజా విసిరిన వారు పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నారు. వివరాల్లోకి వెళితే..

20 తులాల బంగారం అపహరణ



మంగను అడ్రస్ అడుగుతున్న స్నాచర్



జానకమ్మ బాధితురాలు



ఇంటి బయట బైక్‌పై సిద్ధంగా ఉన్న మరో స్నాచర్

ఉప్పల్: రాచకొండ కమిషనరేట్‌లోని ఉప్పల్, నాచారం పోలీస్‌స్టేషన్ల పరిధిలో చైన్ స్నాచర్లు ఆరగంట వ్యవధిలోనే మూడు ప్రాంతాల్లో వృద్ధులను టార్గెట్ చేసుకుని స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. బైక్‌పై ఉదయం 6 గంటల ప్రాంతంలో ఉప్పల్‌కు వచ్చిన ఇద్దరు వ్యక్తులు 06:20 ప్రాంతంలో రాజ్యలక్ష్మి థియేటర్ సమీపంలోని రాజ్‌నగర్ కాలనీలోకి ప్రవేశించారు. అక్కడ ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్న దుబ్బాక పూలమ్మ (73)ను కందకు తోసి ఆమె మెడలో ఉన్న 2.5 తులాల పుస్తెలు తాడును లాక్కెళ్లారు. అక్కడి నుండి ఉప్పల్ రింగురోడ్డు మీదుగా 06:40 కల్యాణ్‌పురి కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్నారు. అక్కడ పనిమనిషికి దారి చూపుతున్న ఉప్పులూరి రాజేశ్వరి (73) మెడలో ఉన్న మూడు తులాల పుస్తెల తాడు లాక్కెళ్లారు. ఇక్కడి నుంచి నేరుగా నాచారం నాగేంద్రనగర్‌కు చేరుకున్న వారు 07:10 కు ఇంటి ముందు ముగ్గు వేస్తున్న జంగిటి విమల (70)మెడలో ఉన్న 5 తులాల పుస్తెల తాడును లాక్కెళ్లారు. అయితే కల్యాణ్‌పురి, రాజ్‌నగర్ కాలనీ బాధితుల పుస్తెలు మాత్రం దొరికాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

రాచకొండ సీపీ పరామర్శ

చైన్‌స్నాచింగ్‌పై సమాచారం అందడంతో రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్‌సింగ్ చౌహాన్, మల్కాజిగిరి డీసీపీ రక్షితా కె మూర్తి, ఏసీపీ నరేష్ రెడ్డి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డి, క్రైమ్ టీమ్‌లు ఉప్పల్ రాజ్‌నగర్ కాలనీలోని బాధితురాలు పూలమ్మ ఇంటికి వెళ్లి పరామర్శించారు. స్నాచింగ్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

లాలాపేటలో..

ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సిగూడ రవీంద్రనగర్‌లో ఉదయం 7 గంటల సమయంలో జానకమ్మ(62) అనే వృద్ధురాలు ఇంటి ముందు పూలు కోస్తుండగా అక్కడికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు అడ్రస్ అడుగుతూ ఆమె దృష్టి మరల్చి మెడలో ఉన్న 2.5 తులాల బంగారు గొలుసు లాక్కెళ్లారు.

చిలకలగూడ ఠాణా పరిధిలో...

సీతాఫల్‌మండి మేడిబావి రామాలయం వీధికి చెందిన సుధగాని మంగ (51) శనివారం ఉదయం 7.32 గంటలకు వాకిలి ఊడ్చి ఇంటి లోపలకు వెళుతుండగా అదే సమయంలో అక్కడికి వచ్చిన ఓ అగంతకుడు హిందీలో ఆమెను అడ్రస్ అడిగాడు. ఆమెకు హిందీ రాకపోవడంతో గోడ వైపు చూపించాడు. ఆమె అటు వైపు తిరగ్గానే ఆమె మెడలోని మూడు తులాల మంగళ సూత్రం లాక్కుని బైక్‌పై సిద్ధంగా ఉన్న మరో వ్యక్తితో కలిసి పరారయ్యాడు. మైలార్‌గడ్డకు చెందిన విజయలక్ష్మి(72) ఉదయం 7.45 గంటలకు ఇంటి సమీపంలోని ఆలయానికి బయలుదేరింది. మధ్యలో ఆగి చెట్టు నుంచి పూలు కోస్తుండగా బైక్‌పై వెనుక నుంచి వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని ఏడు తులాల బంగారు గొలుసు, లాకెట్ లాక్కెళ్లారు.

స్నాచర్ల రూట్... సపరేట్...

ఉప్పల్, ఓయు సీటీ ఠాణాల పరిధుల్లో స్నాచింగ్‌లకు పాల్పడిన దుండగులు సీతాఫల్‌మండి ఫ్లైఓవర్ మీదుగా టీఆర్‌టీ క్వార్టర్స్ నుంచి మేడిబావికి చేరుకున్నారు. అక్కడ స్నాచింగ్‌కు పాల్పడి సీతాఫల్‌మండి చౌరస్తా మీదుగా మైలార్‌గడ్డకు చేరుకున్నారు. అక్కడ విజయలక్ష్మి మెడలోని గొలుసు తెంపుకుని చిలకలగూడ చౌరస్తా మీదుగా రామ్‌గోపాలపేట ఠాణా పరిధిలోకి వెళ్లినట్లు సీసీ ఫుటేజీలో రికార్డయ్యింది.

రాంగోపాల్‌పేట్ పరిధిలో..

పీజీరోడ్‌లోని కృష్ణానగర్‌కు చెందిన జేతిబెన్ (63) శనివారం ఉదయం 8.00 గంటలకు ఇంటి నుంచి పాల ప్యాకెట్ కోసం రోడ్డుపైకి వచ్చింది. అదే సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు బండి దిగి వచ్చి ఆమె మెడలోని 25 గ్రాముల బంగారు గొలుసును లాక్కుని పరారయ్యారు. నిందితులు స్నాచింగ్ అనంతరం నాంపల్లిలో చోరీ చేసిన బైక్‌ను ప్యారడైజ్ ప్రాంతంలోని జంజం బేకరి వద్ద వదిలి పెట్టి అక్కడి నుంచి ఆటోలో కాచిగూడ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.

రూ. 17.8 లక్షల విలువైన కొకైన్ పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

నైజీరియన్ అరెస్టు



నిందితుడు గాడ్విన్

హయత్‌నగర్: బెంగుళూరు నుంచి గుట్టుగా మాదక ద్రవ్యాలను అక్రమ రవాణా చేస్తూ విక్రయిస్తున్న నైజీరియన్ దేశస్తుడిని హయత్‌నగర్ ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకుని అతడి నుంచి రూ: 17.80 లక్షల విలువైన 180 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. శనివారం హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. నైజీరియాకు చెందిన గ్యూచుకవ్యూ గాడ్విన్ ఇఫేనియా కాకినాడ సమీపంలోని సూరంపల్లిలో ఆదిత్య కళాశాలలో బీ ఫార్మసీ చదువేందుకు 2015లో ఆంధ్రాకు వచ్చాడు. అనంతరం తన పేరు మోరీస్ బసాగ్నియా ఉమర్‌గా మార్చుకుని ఆ పేరుతో ఘనా దేశస్తుడిగా నకిలీ పాస్‌పోర్టు, వీసా తీసుకున్నాడు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చాడు. బెంగుళూరులో అస్లాం అనే వ్యక్తి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసి బోర్నవిటా డబ్బాలో పెట్టుకుని ట్రావెల్స్ బస్సులో నగరానికి వచ్చి ఇక్కడ విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో 2022 మేలో 48 గ్రాముల కొకైన్‌తో దూల్‌పేట్‌లో అతడిని అరెస్టు చేశారు..

పట్టుబడింది ఇలా...

వనస్థలిపురంలోని హుడా పార్కు వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు సమాచారం అందడంతో అక్కడికి చేరుకున్న ఎక్సైజ్ పోలీసులు గాడ్విన్ పట్టుకునేందుకు ప్రయత్నించగా తప్పించుకుని గోడ దూకి పారిపోబోయాడు. పోలీసులు అతడిని సోదా చేయగా 20 గ్రాముల కొకైన్‌ను గుర్తించారు. అతడి నివాసంలో తనిఖీ చేయగా అక్కడ నిల్వ ఉంచిన 158 గ్రామల కొకైన్‌ను గుర్తించారు. మొత్తం 178 గ్రాముల కొకైన్ రూ: 35 వేల నగదు, సెల్‌ఫోన్, నకిలీ పత్రాలను స్వాధీనం చేసకున్నారు.

గడువు ముగిసినా ఇక్కడే...

తన పాస్‌పోర్టు గడువు ముగిసినా గాడ్విన్ నకిలీ పత్రాలతో చెలామణీ అవుతూ ఇక్కడే ఉంటున్నట్లు గుర్తించారు. గత మూడు నెలల్లోనే 400 సిమ్ కార్డులను మార్చాడు. అతను డ్రగ్స్ ఎవరెవరికి విక్రయించాడు, అతనికి సహకరించిన వారు ఎవరు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హయత్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో ప్రతీప్‌రావు, శివజ్యోతి, సంధ్య, ఆనంద్‌రావు, విజయ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

మేడ్చల్ రూరల్: మండలంలోని రావల్‌కోల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్‌పై శనివారం గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. విధి నిర్వహణలో భాగంగా శనివారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చిన కార్యదర్శి సతీష్‌కుమార్ మధ్యాహ్నం స్థానిక డంపింగ్ యార్డు సందర్శనకు వెళ్లారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు సతీష్‌కుమార్‌పై వెనుక నుంచి దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన సతీష్‌కుమార్ స్పృహ కోల్పోయాడు. దీనిని గమనించిన స్థానికులు అతడిని మేడ్చల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దాడిపై నిరసన..

విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ అధికారిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడాన్ని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఖండించారు. మేడ్చల్ ఎంపీడీఓ పద్మావతి, ఎంపీఓ వినూత్న, జెడ్పీటీసీ శైలజ, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు విజయానంద్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు, మండలంలోని గ్రామ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది మేడ్చల్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు భాస్కర్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు రవిప్రకాశ్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

గ్రామ కార్యదర్శి సతీష్‌పై దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరీష్‌ను వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో ఆయనకు వినతి పత్రం అందజేశారు. అదనపు కలెక్టర్ నరసింహారెడ్డిని కలిసి దాడి విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్ ,పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్రముల భాస్కర్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం, నాల్గో తరగతి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

స్కూటర్‌పై తిరుగుతూ గంజాయి విక్రయిస్తూ!

- వేర్వేరు కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్టు
- పహాడీషరీఫ్ పీఎస్‌లో కేసు నమోదు



సాక్షి, సిటీబ్యూరో: స్కూటర్‌పై గల్లీ గల్లీ తిరుగుతూ గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తలను ఎల్బీనగర్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్‌ఓటీ), పహాడీషరీఫ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. బాలాపూర్‌లోని జల్‌పల్లి గేట్‌కు చెందిన మహ్మద్ రషీద్ ఖాన్ ఆటో డ్రైవర్. ఆశించినంత సంపాదన లేకపోవటంతో గంజాయి వ్యాపారాన్ని ఎంచుకున్నాడు. ఇప్పటివరకు ఇతనిపై హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 30 క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2016 నుంచి పహాడీషరీఫ్ పరిధిలో గంజాయి విక్రయిస్తూ పోలీసులకు చిక్కాడు. ధూల్‌పేటకు చెందిన సంజయ్ సింగ్ నుంచి రషీద్ గంజాయి కొనుగోలు చేసి..వాటిని 10 గ్రాముల చొప్పున చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చుతాడు.

◆ స్కూటర్ మీద తిరుగుతూ రూ.300, రూ.500లకు గంజాయి పొట్లాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు రషీద్‌ను అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.1,870 నగదు, సెల్‌ఫోన్, 50 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. సంజయ్ సింగ్ పరారీలో ఉన్నాడు.

మరో కేసులో..

బాలాపూర్‌కు చెందిన షేక్ జాఫర్, పహాడీషరీఫ్‌కు చెందిన అడ్డు భాయ్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి.. చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తుంటాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు పహాడీషరీఫ్ క్రాస్ రోడ్‌లో జాఫర్‌ను అరెస్టు చేశారు. అతడి నుంచి 100 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్, రూ.1,120 నగదు స్వాధీనం చేసుకున్నారు. అడ్డు భాయ్ పరారీలో ఉన్నాడు.

పలువురిపై షీటీం కేసుల నమోదు

గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్న షీటీం
- పెళ్లిపేరుతో మోసం చేసి తప్పించుకున్న వ్యక్తిపై చర్యలు
- నిందితుల్లో ఒకరు ఏఆర్ కానిస్టేబుల్
- జిరాక్స్ కోసం వెళ్లిన బాలికపై యజమాని అసభ్యకర ప్రవర్తన

హిమాయత్‌నగర్: వివిధ మార్గాల ద్వారా మహిళలను వేధిస్తున్న వారిపై షీటీం పోలీసులు కేసులు నమోదు చేశారు. శనివారం ఓ ప్రకటన ద్వారా సిట్ అడిషినల్ కమిషనర్ ఏ.ఆర్.శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. కాచిగూడ ప్రాంతానికి చెందిన డి.చంద్రశేఖర్ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. అతను గత కొన్నాళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్నాడు. దీనిపై ఓ స్కూల్ విద్యార్థిని షీటీంకు ఫిర్యాదు చేయడంతో వారు రెడ్‌హ్యాండెడ్‌గా అతడిని పట్టుకుని కాచిగూడ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంజగుట్టకు చెందిన నిఖిల్ ప్రేమ పేరుతో ఓ యువతిని నమ్మించి మోసం చేయడమేగాక మరో అమ్మాయిని వివాహం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించిన షీటీం పోలీసులు నిఖిల్‌ను అదుపులోకి తీసుకుని పంజగుట్ట పోలీసులకు అప్పగించారు. ఈస్ట్‌మారేడ్‌పల్లికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ పి.రామకృష్ణ పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ స్టాఫ్ నర్సును మోసం చేశాడు. పెళ్లి ఊసెత్తేసరికి సమాధానాన్ని దాటవేస్తున్నాడు. పోలీసునంటూ బెదిరింపులకు దిగడడంతో బాధితురాలు షీటీంకు ఫిర్యాదు చేసింది.

బాధితురాలి ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించి పోలీసులు రామకృష్ణను అదుపులోకి తీసుకుని తుకారంగేట్ పోలీసులకు అప్పగించారు. జిరాక్స్ తీసుకునేందుకు షాప్‌కు వెళ్లిన బాలికపై జిరాక్స్ సెంటర్ యాజమాని అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని బాధితురాలు షీటీం దృష్టికి తీసుకెళ్లడంతో వారు సీసీ ఫుటేజీల ఆధారంగా యజమాని సయ్యద్ తాజ్‌ముల హుస్సేన్‌ను అదుపులోకి తీసుకుని ఫలక్‌నుమా పోలీసులకు అప్పగించారు. షీటీం ఇచ్చిన వివరాల ఆధారంగా వీరిపై ఆయా పోలీస్ స్టేషన్‌లలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సుశీలకు భారత రత్న ఇవ్వాలి

- జస్టిస్ రామలింగేశ్వర్‌రావు

చిక్కడపల్లి: తరాలు మారినా సుశీల, ఘంటసాల పాటలు శాశ్వతంగా నిలిచి ఉంటాయని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర్‌రావు అన్నారు. సుశీలకు కేంద్రం భారత రత్న ఇవ్వాలన్నారు. శనివారం రాత్రి శ్రీ త్యాగరాయగానసభ ప్రధాన వేదికపై కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ నాదవినోద సంగీత అకాడమి ఆధ్వర్యంలో సుశీల గాయనిగా 70 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సత్కార సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ రామలింగేశ్వర్‌రావు మాట్లాడుతూ కళాకారులకు బిరుదులు అవసరం లేదని వృద్ధాప్యంలో ఆర్థికంగా ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. జనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ వేణుగోపాలచారి మాట్లాడుతూ సుశీల తెలుగు భాషను స్పష్టంగా పలుకుతూ పాడే వారని నేడు తెలుగు భాషను ఎంత అపసవ్యంగా మాట్లాడితే వారే గొప్ప గాయకులుగా గుర్తింపు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఓలేటి పార్వతీశం, కిన్నెర రఘురాం, బోగరాజుమూర్తి పాల్గొన్నారు.

ఇంటర్ ఫెయిల్ 'హ్యాకర్'

సరదా కోసం అమ్మాయిలకు వేధింపులు
- క్షణాల్లో ఫోన్లను హ్యాక్ చేయటంలో దిట్ట
- వాట్సాప్ గ్రూప్‌లలో అసభ్యకర ఫొటోలు
- వీబీఐటీ కాలేజీ ఘటనలో నలుగురి అరెస్టు
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వెల్లడి



సాక్షి, సిటీబ్యూరో: ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ కానీ హ్యాకింగ్ దిట్ట. క్షణాల్లో ఫోన్లను వశం చేసుకోవటంలో నేర్పరి. కానీ సరదా కోసం ఆన్‌లైన్‌లో అమ్మాయిలను వేధించి కటకటాల పాలయ్యాడు. తనతో పాటు మరో ముగ్గుర్ని కేసులోకి లాగేశాడు. ఘట్‌కేసర్‌లోని వీబీఐటీ కాలేజీలోని పదుల సంఖ్యలో అమ్మాయిలను ఆన్‌లైన్‌లో వేధించిన నలుగురు నిందితులను ఘట్‌కేసర్ పోలీసులు పట్టుకున్నారు. రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ శనివారం వివరాలు వెల్లడించారు.

◆ గుంటూరు జిల్లా, కొర్రపాడు గ్రామానికి చెందిన చొప్పార లక్ష్మీ గణేష్, మేడ ప్రదీప్ ఇద్దరూ క్లాస్‌మేట్స్. తరుచు ఫోన్లలో మాట్లాడుకుంటారు. ప్రస్తుతం గణేష్ విజయవాడలోని కృష్ణలంకలో ఉంటూ వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. తాడేపల్లిలోని అంజిరెడ్డి కాలనీకి చెందిన బాలం సతీష్ విజయవాడలోని ఈ3 ఫుడ్ కోర్ట్‌లో చెఫ్‌గా పనిచేస్తున్నాడు. విజయవాడకు చెందిన చావాల దుర్గా ప్రసాద్ సోదరుడు కూడా ఈ 3 ఫుడ్‌కోర్ట్‌లో పనిచేశాడు. దీంతో దుర్గా ప్రసాద్‌కు సతీష్‌తో పరిచయం ఏర్పడింది.

◆ హ్యాకింగ్‌పై పరిజ్ఞానం ఉన్న గణేష్ గతేడాది నవంబర్ 9న యాదృచ్ఛికంగా వాట్సాప్, ఇన్‌స్టాగామ్‌లను బ్రౌజింగ్ చేస్తుండగా.. ఓ అమ్మాయి ప్రొఫైల్ కనిపించింది. వెంటనే ఆమె ఫోన్‌ను హ్యాక్ చేసి అందులోని కాంటాక్ట్ లిస్ట్‌లోని ఫోన్ నంబర్లను సంగ్రహించాడు. ఆయా ఫోన్ నంబర్లను ప్రదీప్, సతీష్, దుర్గా ప్రసాద్‌లకు పంపించాడు. వీరంతా అమ్మాయి ఫోన్ నంబర్లతో హ్యాకింగ్ స్కామ్, ఎంటర్ ది డ్రాగన్, ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ తేజా రౌడీ, కింగ్ ఈజ్ బ్యాక్... పేర్లతో నాలుగు వాట్సాప్ గ్రూప్‌లను సృష్టించారు.

◆ ఆయా గ్రూప్‌లలో అసభ్యకర చిత్రాలు, సందేశాలను పోస్ట్ చేస్తూ వేధించేవారు. వారు తెలిపిన ప్రాంతానికి రావాలని లేకపోతే అసభ్యకర ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామని బెదిరించారు. దీంతో భయపడిన బాధితులు నిందితుల ఫోన్ నంబర్లను బ్లాక్ చేశారు. దీంతో నిందితులు ఇతర ఫోన్ నంబర్ల నుంచి కాల్స్ చేసి మళ్లీ బెదిరించడం మొదలుపెట్టారు. దీంతో కాలేజీ వార్డెన్ దండ హేమంత్ రెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన ఈనెల 4న ఘట్‌కేసర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. సాంకేతిక ఆధారాలను సేకరించిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

అంకిత భావంతో పని చేస్తే ఏదైనా సాధించవచ్చు

బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

ఉస్మానియా యూనివర్సిటీ: ప్రస్తుతం జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు త్యాగాలు చేయాల్సిన అవసరం లేదని చదువు పట్ల శ్రద్ధ, ఎంచుకున్న పనిని అంకిత భావంతో చేస్తే ఏదైనా సాధించవచ్చని బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ హార్వర్డ్, ఓయూలతో కలిసి విద్యార్థుల కోసం శాస్త్రీయ ప్రేరణ–నాయకత్వ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో రాణించటం ద్వారా వారి కుటుంబాలే కాకుండా ఆ ప్రాంతం, దేశం, ప్రపంచం ఎదుగుతుందని గుర్తు చేశారు. విద్యార్థులంతా ఆర్థికంగా వెనబడిన వారే కావచ్చు కానీ అత్యుత్తమ ప్రతిభావంతులని ఆయన కితాబిచ్చారు. కొత్త ఆలోచనలు, ఉరకలెత్తుతున్న ఉత్సాహంతో నవతరం మేధస్సులు ఒక్కచోటకు చేరాయని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ దండెబోయిన రవిందర్ యాదవ్ అన్నారు. అత్యంత వెనకబాటు నుంచి ఆయా విభాగాల్లో ప్రపంచ స్థాయి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఉస్మానియా గాలి, వాతావరణం విద్యార్థులకు సరికొత్త ఆలోచనలకు ప్రేరణనిస్తాయని శిక్షణ ద్వారా నేర్చుకునే ప్రతి అంశాన్ని డైరీలో రాసుకుని తనతో పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, ఉస్మానియా యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం, మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ ఆశ్రమ విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ సైదా అజీమున్నీసా, డాక్టర్ మంగు, డాక్టర్ కొండా నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank
ఎటి అగ్రహారం బ్రాంచ్ (1569), గుంటూరు
ఫోన్ నెం.0863-2320519, ఇ-మెయిల్ ఐడి: ubin0815691@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

[illegible] "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఎక్కడ ఏది ఉన్నా అలాగే" ప్రాతిపదికన తేది. 25.01.2023 న ముందటి ఆంధ్రాబ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎటి అగ్రహారం బ్రాంచ్‌కు ... తేది.30.10.2022 నాటికి రూ. 27,11,95,318.60 పై ... [illegible]

[illegible]

స్థిరాస్తుల వివరములు:

1. [illegible] ... 3594 చ.గ. ... "ఆదిత్య సెరినేడ్" ... 2765 చ.అ. ... ఫ్లాట్ నెం.201 ... [illegible]

రిజర్వు ధర: రూ. 1,90,50,000/-	ధరావత్తు: రూ. 19,05,000/-	బిడ్ పెంపుదల రూ. 1,90,000/-

2. హైదరాబాద్ ... 8-3-979/1, 8-3-979/2, 8-3-979/4, 8-3-979/5, 8-3-979/6 ... సర్వే నెం.41 మరియు 42 ... 7589.00 చ.గ. ... 100.00 చ.గ. ... "విష్ణు ప్లైండర్" ... 503, ... 2130.00 ... [illegible]

రిజర్వు ధర: రూ.1,80,50,000/-	ధరావత్తు: రూ.18,05,000/-	బిడ్ పెంపుదల రూ. 1,80,000/-

3. హైదరాబాద్ ... సర్వే నెం. 119, 120, 121,122, 123, 124, 125, 130, 131, 133, 134, 135, 136, 137, 138/1,138/2, 139 మరియు 140 ... ప్లాటు నెం.48/1 (పాత నెం.5), ప్లాట్ నెం.48/2 (పాత నెం.4), ప్లాట్ నెం.48/9 (పాత నెం.7), ప్లాట్ నెం.48/10 (పాత నెం.6) ... 1000.00 చ.గ. ... 51.00 ... ఫ్లాట్ నెం.301, ... 1830.00 ... [illegible]

రిజర్వు ధర: రూ.59,21,000/-	ధరావత్తు: రూ.5,92,100/-	బిడ్ పెంపుదల రూ.59,000/-

... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా www.unionbankofindia.com ...
సర్ఫేసి చట్టం 2002 యొక్క రూల్ 8(6) & 9(1) క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకం ప్రకటన
[illegible]

ప్రదేశం : గుంటూరు
తేది : 07.01.2023
సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎటి అగ్రహారం బ్రాంచ్

న్యూస్‌రీల్‌

కరెంటోళ్ల చోద్యం చూడ తరమా!

- గృహ విద్యుత్‌ బిల్లు రూ.3.9 లక్షలట!!
- గత డిసెంబర్‌ నెలకు వచ్చిన మొత్తమిది


విద్యుత్‌ బిల్లును చూపిస్తున్న అమృత

మేడ్చల్‌: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని ఓ ఇంటికి గత డిసెంబర్‌ నెలకు రూ.3,09,675 విద్యుత్‌ బిల్లు వచ్చింది. లక్ష్మీనగర్‌లో అమృత అనే మహిళకు చెందిన రెండంతస్తుల భవనానికి నాలుగు మీటర్లు ఉన్నాయి. ఇందులో ఒక మీటర్‌కు ఏకంగా రూ.3లక్షలకు పైగా బిల్లు రావడంతో ఆమె లబోదిబోమంటోంది. ఆమె ఇంటిలోని 00704736 సర్వీస్‌ నంబరున్న మీటర్‌కు సంబంధించి డిసెంబర్‌ మాసంలో 180 యూనిట్ల విద్యుత్‌ను వినియోగించారు. కానీ.. విద్యుత్‌ సిబ్బంది రూ.3 లక్షలకు పైగా బిల్లు వేసి ఆమె చేతిలో పెట్టి వెళ్లిపోయారు. తనకు నెలకు రూ.2వేలకు మించి ఏనాడూ విద్యుత్‌ బిల్లు రాలేదని, గతేడాది డిసెంబర్‌ మాసంలో ఏకంగా రూ.3,09,675 లక్షల బిల్లు ఇచ్చారో అర్థం కావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధిక బిల్లుపై అధికారులకు ఫిర్యాదు చేస్తానని అమృత తెలిపారు.

నిరంతర సాధనతో ఏదైనా సాధ్యమే


కరాటే పోటీలను ప్రారంభిస్తున్న వేణుగోపాలాచారి

వెంగళరావునగర్‌: నిరంతరం సాధన చేయడం ద్వారా కరాటే లాంటి కష్టతరమైన ఆత్మరక్షణ విద్యలను సైతం అవలీలగా నేర్చుకుని అందులో ప్రావీణ్యం సాధించవచ్చని రాష్ట్ర ఇరిగేషన్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ సముద్రాల వేణుగోపాలాచారి పేర్కొన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్‌ స్టేడియంలో శనివారం తైక్వాండో అసోసియేషన్‌ ఆఫ్‌ తెలంగాణ ఆధ్వర్యంలో సౌత్‌ ఇండియా తైక్వాండో చాంపియన్‌షిప్‌ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేవలం చదువుతోనే తమ పిల్లలు ఉన్నతస్థితికి ఎదుగుతారని తల్లిదండ్రులు భావించవద్దని, కరాటే లాంటి వాటిపై దృష్టి పెట్టడం లేదన్నారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలకు, మహిళలకు ఆత్మరక్షణ విద్యలు ఎంతో అవసరమని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్‌ హైదరాబాద్‌ జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి మీర్‌ వాజ్‌ అలీఖాన్‌, కోశాధికారి మహేశ్వర్‌, స్టేడియం అడ్మినిస్ట్రేటర్‌ రవీందర్‌, ఆర్గనైజింగ్‌ కార్యదర్శి దండు సురేష్‌, ఇండియా తైక్వాండో టెక్నికల్‌ చైర్మన్‌ దినేష్‌కుమార్‌, సీనియర్‌ ప్లేయర్‌ రాజేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

వయో పరిమితి పెంచాలి

సాక్షి, సిటీబ్యూరో: జూనియర్‌ లెక్చరర్ల నియామకపు నోటిఫికేషన్‌లో ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల కేటగిరీలలో అభ్యర్థుల వయోపరిమితిని 52 ఏళ్లకు పెంచాలని తెలంగాణ (కాకతీయ) ప్రైవేట్‌ కాలేజ్‌ లెక్చరర్స్‌ అసోసియేషన్‌ రాష్ట్ర అధ్యక్షుడు సంకేపల్లి శ్రీనివాస రెడ్డి డిమాండ్‌ చేశారు. శనివారం నగరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాతికేళ్ల నుంచి మెగా నోటిఫికేషన్‌ విడుదల కాకపోవడంతో అధిక శాతం అభ్యర్థుల వయోపరిమితి 50 సంవత్సరాలు దాటిందన్నారు. వాస్తవానికి వారు గత 25 సంవత్సరాలుగా బోధనలో అనుభవాన్ని కలిగి ఉన్నారని గుర్తు చేశారు. 52 ఏళ్లకు వయోపరిమితి పెంచితే ఎందరికో న్యాయం జరుగుతుందన్నారు.

తిరోగమనంలో విద్యా వ్యవస్థ


ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ

సాక్షి, సిటీబ్యూరో: విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ ఆరోపించారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఝాన్సీ మాట్లాడుతూ.. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యావ్యవస్థ తిరోగమంలో ఉందన్నారు. బడులు ప్రారంభమై 6 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ పాఠ్య పుస్తకాలను అందించలేదన్నారు. కేజీ టు పీజీ పేరుతో ఆశలు పెంచి అందులోనూ ఉన్నతి సాధించలేదన్నారు. ఇంటర్‌ కళాశాల వ్యవస్థ వ్యాపారంలా మారిందని పేర్కొన్నారు. ఈ విషయంలో సీఎం కళాశాలల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఫీజ్‌ రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో లక్ష మందితో ఉద్యమాన్ని చేపడతామన్నారు. దీనికి సంబంధించిన సభను త్వరలో నిర్వహించనున్నామన్నారు. సమావేశంలో ఏబీవీపీ నగర శాఖ కార్యదర్శి శ్రీకాంత్‌, సంయుక్త కార్యదర్శులు కమల్‌ సురేష్‌, పృథ్వీ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు

దోమకాటు.. ఎలర్జీకి రూటు



నగరంలో పెరుగుతున్న స్కీటర్‌ సిండ్రోమ్‌ బాధితులు

- నేషనల్‌ ఎలర్జీ హెల్ప్‌లైన్‌ అధ్యయనంలో వెల్లడి

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో దోమ కాటు ఎలర్జీ లేదా స్కీటర్‌ సిండ్రోమ్‌ బాధితుల సంఖ్య కనీసం 30 నుంచి 40 శాతం వరకు పెరిగిందని, ఇందులో అన్ని వయసుల వారూ ఉన్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. చిన్నారులు మరింత ఎక్కువగా దీనికి గురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఏమిటీ స్కీటర్‌ సిండ్రోమ్‌?

దోమల లాలాజలంలో ఉండే పాలీపెప్టైడ్‌ లేదా ప్రొటీన్‌కు వ్యక్తులు ప్రభావితమైతే వచ్చే ఎలర్జీనే స్కీటర్‌ సిండ్రోమ్‌ అని వ్యవహరిస్తున్నారు. దోమ కాటుకు గురైనప్పుడు కొందరు స్వాభావిక ఎలర్జీ కారణంగా స్కీటర్‌ సిండ్రోమ్‌ బారినపడతారు. దీర్ఘ కాలం పాటు ఎక్కువ సంఖ్యలో దోమ కాటుకు గురి కావడం వల్ల స్కీటర్‌ సిండ్రోమ్‌ కేసుల పెరుగుదల కనిపిస్తోందని వైద్యులు అంటున్నారు. డెంగీ, మలేరియా వలే, పార్కులు నీటి నిల్వకు అవకాశాలున్న కాలనీలు, నివాస ప్రాంతాలలో ఎక్కువగా ఈ అలర్జీలు కూడా పెరుగుతున్నాయి. పసిపిల్లలు, చిన్నారులు, ఇంకా పూర్తిగా వ్యాధి నిరోధకత సంతరించుకోని వారు ఈ ఎలర్జీలకు ఎక్కువగా గురవుతున్నారు. అదే విధంగా ఏ మాత్రం అలవాటు లేని ప్రాంతానికి వచ్చి దోమలబారిన పడే వారు కూడా బాధితులుగా మారుతున్నారు.

కాటు..చేటు..

ఈ ఎలర్జీల గురించి వైద్యులు చెబుతున్న ప్రకారం.. దోమ కాటు తర్వాత వెంటనే మంటగా అనిపించి, ప్రారంభంలో చిన్న దద్దుర్లుతో దురద వస్తాయి, అలా 3 నుంచి 4 గంటల తర్వాత వాపు, పుండ్లు పడడం, కాటుకు గురైన ప్రదేశంలో దద్దుర్లు అంతకంతకూ పెరుగుతాయి. దోమలు కుట్టిన 6 -7 గంటల తర్వాత ఆ ప్రాంతం నుంచి శరీరంలోని ఇతర ప్రాంతాలకు దద్దుర్లు వ్యాపిస్తాయి కొంతమంది పిల్లలలో వాపు, బొబ్బలు కూడా కనిపిస్తాయి. పిల్లలు దద్దుర్లున్న చోట చర్మాన్ని గోకడం వల్ల, అది పొక్కుగా.. చీలికకు దారితీస్తుంది తర్వాత చర్మంపై ముదురు వర్ణద్రవ్యం ఏర్పడుతుంది. ఇవి సాధారణంగా మోకాలు, మోచేతుల కింద తరచుగా మెడ లేదా ముఖం చుట్టూ బహిర్గతమయ్యే ప్రదేశాలలో ఎక్కువగా కనిపిస్తాయి అని ఇటీవల తమ హెల్ప్‌లైన్‌కు ఈ ఎలర్జీలకు సంబంధించిన ఫిర్యాదులు బాగా పెరిగాయని డాక్టర్‌ వ్యాకర్ణం చెప్పారు. నేషనల్‌ అలర్జీ హెల్ప్‌లైన్‌ నిర్వాహకులు అలర్జీ స్పెషలిస్ట్‌ డాక్టర్‌ వ్యాకర్ణం నాగేశ్వర్‌ చెప్పారు.

ఇవీ సూచనలు



- సాయంత్రం 5 నుంచి 7గంటల మధ్య దోమల విజృంభణ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ సమయంలో పార్కులకు వెళ్లడం మానాలి. వెళ్లినా తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- నీరు నిల్వ ఉండే, తరచుగా పొంగి ప్రవహించే నాలాల పక్కన నివసించే వారు మరింత జాగ్రత్తగా ఉండాలి.
- పసిపిల్లలకు ఇళ్లలో తప్పనిసరిగా దోమతెరలు/రక్షణ కల్పించే దుస్తులు వాడాలి. ఎలర్జీలకు పిల్లలు గురైనట్లయితే చర్మానికి హాని కలిగించేవి కాకుండా హెర్బల్‌ క్రీమ్స్‌ వంటివి వినియోగించాలి.

-దోమల ఎలర్జీ నిర్ధారించడానికి మాడిఫైడ్‌ ఎలర్జన్‌ స్కిన్‌ ప్రిక్‌ టెస్ట్‌... చేస్తాం. దీని ద్వారా నిర్ధారించిన అనంతరం ఇమ్యునో థెరపీ ఇస్తాం. ఆ వ్యాక్సిన్‌ 6 నెలల నుంచి ఏడాది దాకా వాడితే 4 నుంచి ఐదేళ్ల దాకా ఎలర్జీల నుంచి రక్షణ లభిస్తుంది.

-డా.వ్యాకర్ణం నాగేశ్వర్‌, ఎలర్జీల నిపుణులు

నిర్ధారించడం ఎలా?

దోమల అలర్జీని నిర్ధారించడానికి ప్రస్తుతం గ్లోబల్‌ గోల్డ్‌ స్టాండర్డ్‌ టెస్ట్‌ పెయిన్‌లెస్‌ అలర్జీ స్కిన్‌ టెస్ట్‌ అందుబాటులో ఉంది. దీని పరీక్ష ఫలితాలు 20 నిమిషాల్లో లభిస్తాయి. అలర్జీల గురించిన సమాచారం కోసం జాతీయ టోల్‌-ఫ్రీ నంబర్‌ (1800-425-0095) సంప్రదించవచ్చు.

ఎలర్జీలున్నాయి...పిల్లలు జాగ్రత్త...

దోమకాటుతో శరీరంలో కలిగే రియాక్షన్‌తో హిస్టమైన్‌ అనే కీలక రసాయనం పెరుగుతుంది. అదే ఎలర్జీలకు కారణమవుతుంది. గత సీజన్‌లో వానలు తీవ్రంగా పడడం వల్ల సిటీలో ఎక్కడ పడితే అక్కడ నీళ్లు నిల్వ ఉన్నాయి. దాంతో విపరీతమైన ఎలర్జీలు పెరుగుతున్నాయి . మురికికాలువలు, పారిశుధ్య లోపం, ఇళ్లల్లో గేటెడ్‌ కమ్యూనిటీల్లో పార్కులు పెరగడం...ఇవన్నీ దోమల వృద్ధికి దారి తీస్తున్నాయి.

జీఓ 317ను వ్యతిరేకిస్తూ ధర్నా


పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ఖైరతాబాద్‌: జీఓ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ జీఓ కారణంగా స్థానికతను కోల్పోయి నష్టపోయిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు.

పాఠశాల విద్యాశాఖ కార్యాలయం వద్దకు వచ్చిన ఉపాధ్యాయులను పోలీసులు లోపలికి అనుమతించకపోవడంతో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. 317 జీఓను వ్యతిరేకిస్తూ గత ఏడాదిగా ఉద్యమాలు చేస్తున్నామని వారు తెలిపారు. ఉద్యమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దూర ప్రాంతాల్లో విధులు నిర్వహించడం వల్ల తమ పిల్లల్ని చూసుకోవడం కూడా కష్టంగా మారిందన్నారు. ఈ జీఓ కారణంగా ఇప్పటివరకు 30 మంది ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం సంఘం అధ్యక్షుడు టి.విజయ్‌కుమార్‌, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ, ఉపాధ్యక్షుడు కె.శ్రీశైలం వినతిపత్రం అందజేశారు.

సాటి మనిషిని ఆదుకోవడమే దైవసేవ

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ భీమపాక నగేష్‌
- రాష్ట్రస్థాయి నాలుగో భక్త సమ్మేళనం

మైలార్‌దేవ్‌పల్లి: కష్టంలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవడమే నిజమైన దైవ సేవ అని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ భీమపాక నగేష్‌ అన్నారు. రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో రామకృష్ణ, వివేకానంద భావ ప్రచార పరిషత్‌ రాష్ట్రస్థాయి నాలుగో భక్త సమ్మేళనం శనివారం రాజేంద్రనగర్‌ సర్కిల్‌లోని కాటేదాన్‌లో ప్రారంభమైంది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భీమపాక నగేష్‌ మాట్లాడుతూ.. అన్ని మతాలు అంగీకరించే ఏకైన ఉదాత్తమైన సమాజాన్ని నిర్మించడానికి రామకృష్ణ పరమహంస ప్రయత్నించినట్లు చెప్పారు. శ్రీకృష్ణుడు, జీసస్‌, మహమ్మద్‌ ప్రవక్త, గౌతమ బుద్ధుడు వీరంతా సాటి మనుషులను ప్రేమించాలని బోధించిన వారేనన్నారు. మిమ్మల్ని మీరు శక్తిమంతులుగా, బలవంతులుగా తయారు చేసుకోవడానికి రామకృష్ణ మఠం అవకాశం కల్పిస్తోందని విద్యార్థులకు ఉద్బోధించారు. కార్యక్రమంలో రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద మహరాజ్‌, రాజేంద్రనగర్‌ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌, రామకృష్ణ మిషన్‌ విజయవాడ కార్యదర్శి స్వామి హృదానందాజీ మహారాజ్‌, చెన్నై రామకృష్ణ మఠం స్వామీజీ , రఘునాయకానందాజీ, శితికంఠానందాజీ, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు బొల్ల శ్రీనివాస్‌ పాల్గొన్నారు.


కార్యక్రమంలో భీమపాక నగేష్‌, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ స్వామీజీలు

పౌరహక్కులకు పీయూసీఎల్‌ అండగా ఉండాలి

కవాడిగూడ: పౌరహక్కుల ఉల్లంఘన జరగకుండా పీయూసీఎల్‌ అండగా నిలవాలని విశ్రాంత న్యాయమూర్తి ఎ. నవమోహన్‌ రావు అన్నారు. శనివారం కవాడిగూడ డివిజన్‌ దోమలగూడ ఏవీ కళాశాలలో పౌరహక్కుల ప్రజా సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పౌరహక్కుల మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పేరుతో మానవ హక్కుల ఉల్లంఘనలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం మార్గాలను నిరంతరం పీయూసీఎల్‌ వెతుకుతూనే ఉండాలని ఆయన సూచించారు. మానవ హక్కులను పరిరక్షించాల్సిన అవసరం పీయూసీఎల్‌కు ఎంతైనా ఉందన్నారు. కబ్జాకు గురవుతున్న భూదాన స్థలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. సమావేశానికి పీయూసీఎల్‌ ప్రధాన కార్యదర్శి జయ వింధ్యాల అధ్యక్షత వహించగా ఆ సంస్థ ప్రతినిధులు బాలకిషన్‌ రావు, ప్రతాప్‌ రెడ్డి, రియాజుద్దీన్‌, దామోదర్‌ రెడ్డి, విశ్రాంత న్యాయమూర్తి గోపాల్‌ సింగ్‌, సూరి, ఐజేయూ అధ్యక్షుడు కె. శ్రీనివాస్‌ రెడ్డి, ప్రజా సంఘం నాయకులు గొల్లపల్లి దయానందరావు, సనావుల్లాఖాన్‌, చంద్రశేఖర్‌ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విశ్రాంత న్యాయమూర్తి నవమోహన్‌రావు

23 నుంచి ఉచిత ప్లాస్టిక్‌ సర్జరీ శిబిరం

సాక్షి, సిటీబ్యూరో: చర్మం కాలిన బాధితులు, పెదవి చీలిక (మొర్రి), అంగిలి చీలిక చిన్నారులు, చేతులు-పాదాల శస్త్రచికిత్స అవసరమున్న వారికి సేవా భారతి, లయన్స్‌ క్లబ్‌ గ్రీన్‌ ల్యాండ్స్‌ ట్రస్ట్‌, ఈశ్వర్‌ చందర్‌ చారిటబుల్‌ హాస్పిటల్‌, మెర్సీ మిషన్‌, బీఎస్‌ఎంఎస్‌ ట్రస్ట్‌ సంయుక్తాధ్వర్యంలో ఉచిత శస్త్రచికిత్సలను అందించనున్నామని నిర్వాహకులు తెలిపారు. శనివారం అమీర్‌పేటలో వివరాలను వెల్లడించారు. సేవా భారతి తెలంగాణ ప్రెసిడెంట్‌ దుర్గారెడ్డి మాట్లాడుతూ.. ఉచిత ప్లాస్టిక్‌ సర్జరీలు నిర్వహించడానికి ఓల్డ్‌ మల్లేపల్లి సీతారాం బాగ్‌లోని డాక్టర్‌ ఈశ్వర్‌ చందర్‌ హాస్పిటల్‌ ఆధ్వర్యంలో అమెరికా నుంచి ఈ నెల 22న భారత్‌ రానున్నారని తెలిపారు. అక్కడే 23న ఈ శిబిరానికి సంబంధించిన స్క్రీనింగ్‌ నిర్వహిస్తారని చెప్పారు. సర్జరీలను డాక్టర్లు సుదర్శన్‌ రెడ్డి, భవానీ ప్రసాద్‌లతో పాటు అమెరికాకు చెందిన వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 98482 41640, 76809 74918లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. తెల్ల రేషన్‌ కార్డు ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్‌ ప్రవీణ్‌, ప్లాస్టిక్‌ సర్జన్‌ డాక్టర్‌ సుదర్శన్‌ రెడ్డి, లయన్‌ క్లబ్‌ ట్రస్ట్‌ సభ్యులు విద్యాభూషణ్‌, కమల్‌ కుమార్‌, డాక్టర్‌ గులాబ్‌ రాణి, సేవా భారతి సభ్యులు సుబ్రమణ్యం చివుకుల పాల్గొన్నారు.


శిబిరం పోస్టర్‌ను విడుదల చేస్తున్న నిర్వాహకులు

సోచ్‌ రెడ్‌ డాట్‌ సేల్‌లో నయా కలెక్షన్లు

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ మహిళల దుస్తుల బ్రాండ్‌.. సోచ్‌ రెడ్‌ డాట్‌ సేల్‌లో భాగంగా కొత్త కలెక్షన్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ విషయాన్ని సంస్థ ప్రతినిధులు తెలిపారు నగరంలోని అన్ని సోచ్‌ స్టోర్లతో పాటు ఆన్‌లైన్‌లో ఇవి అందుబాటులో ఉన్నాయని, 50% వరకు రాయితీతో చీరలు, సల్వార్‌ సూట్లు, కుర్తాలు, టునిక్స్‌, డ్రెస్‌ మెటీరియల్స్‌, ఎథ్నిక్‌ వేర్‌ను అందిస్తున్నామన్నారు.

క్షేత్రస్థాయి అనుభవంతోనే ఉత్తమ దర్శకులు: కృష్ణవంశీ

నాంపల్లి: క్షేత్రస్థాయిలో అనుభవం లేకుండా ఉత్తమ దర్శకులు కాలేరని, చిత్రసీమలోని 24 క్రాఫ్ట్‌లపై సాధికారత ఉన్నప్పుడే ఉత్తమ దర్శకులుగా రూపొందుతారని ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖ ఏర్పాటు చేసిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. సినిమాకు మూలం నాటకమని, నాటకం రంగస్థలం మీద డైలాగులతో రక్తి కట్టిస్తుందని, సినిమా దృశ్యాలతో ఆకట్టుకుంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సరదాగా సమాధానాలిచ్చి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌ రావు మాట్లాడుతూ... నాటకం ప్రజలను ఆలోచింపజేస్తుందన్నారు. వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌ ఆచార్య మురళీకృష్ణ, నాటక సినీ రచయిత ఆకెళ్ల శివప్రసాద్‌, రంగస్థల కళల శాఖ ఆచార్యుడు డాక్టర్‌ కోట్ల హనుమంతరావు, పద్మప్రియ, గోపాలకృష్ణ, ఆంథోనిరాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

మహతి.. సేవకు ఆకృతి



ప్లాస్టిక్‌ వ్యర్థాల రీసైక్లింగ్‌

- దుప్పట్లు, మ్యాట్‌ల తయారీ
- నిరాశ్రయులకు వితరణ

సాక్షి, సిటీబ్యూరో: విద్యార్థి దశలోనే రీసైక్లింగ్‌ అనే వినూత్నమైన ఆలోచనా విధానంతో పర్యావరణానికి మేలు చేస్తూనే మరో వైపు నిరాశ్రయులకు చేయూతనందిస్తోంది నగరానికి చెందిన అలటి మహతీ రెడ్డి. గచ్చిబౌలిలోని ఓక్రిడ్జ్‌ ఇంటర్నేషనల్‌ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న మహతి నగరంలోని గేటెడ్‌ కమ్యూనిటీ, మార్కెట్‌లు ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన ప్లాస్టిక్‌ వ్యర్థాలను రీసైక్లింగ్‌ చేయాలనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇష్టారీతిన వినియోగించిన ప్లాస్టిక్‌ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయడంతో పర్యావరణానికి జరుగుతున్న హానిపై మహతి పరిశోధనాత్మక ప్రాజెక్ట్‌ నిర్వహించింది. పర్యావరణ వ్యవస్థ పైన దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తుందని తెలుసుకుంది. ఈ విధానంలో మార్పు తీసుకురావడం కోసం రీసైక్లింగ్‌ చేపట్టింది. ప్లాస్టిక్‌ వ్యర్థాలను సేకరించడానికి ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించింది. శ్రీచక్ర పాలీప్లాస్ట్‌ సంస్థ అందించిన సహకారంతో ప్లాస్టిక్‌ వ్యర్థాలను సేకరిస్తూ రీసైక్లింగ్‌ చేయిస్తోంది. దీని ద్వారా లభ్యమైన ముడిసరుకుతో ఏవీఏ ఇంటర్నేషనల్‌ సంస్థ సహకారంతో పర్యావరణహిత ఎకో మ్యాట్లు, దుప్పట్లను తయారు చేసి వీధుల్లో, ఫుట్‌పాత్‌లపై ఉండే నిరాశ్రయులకు అందిస్తోంది.

పరిష్కారం కనుగొన్నా..

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి జరిగే నష్టాన్ని తెలుసుకున్నా. దీనికి పరిష్కారంగా ఏదైనా చేయాలనుకున్నాను. మా ఇంటి చుట్టుపక్కల ఉన్న గేటెడ్‌ కమ్యూనిటీలు, మార్కెట్లు, ప్రభుత్వ పాఠశాలలు తదితర ప్రదేశాల నుంచి ప్లాస్టిక్‌ వ్యర్థాలను సేకరించాను. వీటితో తయారైన ఉత్పత్తులను బసవతారకం క్యాన్సర్‌ హాస్పిటల్‌, కేబీఆర్‌ పార్క్‌, నగర వీధులు తదితర ప్రాంతాల్లోని నిరాశ్రయులకు పంపిణీ చేశా.

– అలటి మహతీ రెడ్డి

సంస్కరణలతో సత్ఫలితాలు

వివిధ అంశాల్లో జువైనల్‌ శాఖ శిక్షణ

- బాలలకు విద్య, క్రీడల్లో తర్ఫీదు
- ఉపాధి కల్పనకు చక్కటి మార్గాలు


హ్యాండ్లూమ్‌ తయారీలో తర్ఫీదు

సైదాబాద్‌: నేరారోపణలు ఎదుర్కొంటున్న బాలలు కొందరు, తెలిసీ తెలియక చేసిన తప్పులను సరిదిద్దుకునే వారు మరి కొందరు, నిరాదరణతో గమ్యం తెలియక తిరుగుతూ వచ్చిన వారు ఇంకొందరు.. వీరందరూ తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకునేలా శిక్షణ అందిస్తున్నారు జువైనల్‌ సంక్షేమ శాఖ అధికారులు. సరికొత్త సంస్కరణలతో సత్ఫలితాలు పొందుతున్నారు. నింబోలి అడ్డలోని బాలికల గృహంతో కలిపి తెలంగాణలో మొత్తం తొమ్మిది ప్రభుత్వ వసతి గృహాల్లో సుమారు నాలుగు వందల మంది ఉంటున్నారు. బాల, బాలికలకు విద్య, క్రీడల్లో చక్కని తర్ఫీదు ఇవ్వటంతో పాటు, వసతి గృహం నుంచి బయటకు వెళ్లిన అనంతరం ఉపాధి లభించేలా తీర్చిదిద్దుతున్నారు.

విద్యాభ్యాసం చక్కగా సాగేలా..

గృహాల్లోని బాలలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చదువుకునేందుకు అధికారులు అన్నిరకాల ఏర్పాట్లు చేశారు. వీరిలో ఓపెన్‌ విభాగంలో టెన్త్‌, ఇంటర్‌, ఉన్నత విద్య చదువుతున్న వారు కూడా ఉన్నారు. గతంలో పలువురు ఇంజినీరింగ్‌ విద్యార్థులకు ప్రత్యేక అనుమతితో పరీక్షలకు హాజరయ్యేలా సైతం చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ గృహాలకు చెందిన 20 మంది బాల, బాలికల గ్రూప్‌ ప్రైవేట్‌ సంస్థలో హోటల్‌ మేనేజ్‌మెంట్‌ కోర్సు చదువుతుండటం బాలల చదువు పట్ల జువైనల్‌శాఖ ఎలాంటి శ్రద్ధ తీసుకుంటుందో అవగతమవుతోంది.

ఆర్చరీలో ప్రత్యే శిక్షణ..

జువైనల్‌ బాలల గృహంలోని బాలలకు ఆర్చరీలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం దేశంలోనే మొట్టమొదటిది. ఆర్చరీలో యూత్‌ ఒలింపిక్‌లో ప్రాతినిధ్యం వహించిన, వరల్డ్‌ సెవంత్‌ ర్యాంకర్‌ క్రీడాకారిణి హేమంత్‌ యాదవ్‌ కోచ్‌గా బాల, బాలికలకు సుమారు నెల రోజుల క్రితం ఆర్చరీ శిక్షణ ప్రారంభించారు. 15 రోజుల ట్రెనింగ్‌తోనే ఇక్కడి 15 ఏళ్ల బాలుడు జిల్లాస్థాయిలో రాణించి ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొన్నాడు. రాష్ట్రంలోని వివిధ ఆర్చరీ శిక్షణా కేంద్రాల నుంచి వచ్చిన 150 మందిలో ఇతను టాప్‌టెన్‌లో 7వ స్థానం సాధించి తన ప్రతిభ చాటడం విశేషం.


ఆర్చరీలో శిక్షణ పొందుతున్న బాలలు

ఉపాధి అవకాశాల దిశగా..

ప్రభుత్వ గృహాల్లో ఉంటున్న బాలలు 18 ఏళ్లు నిండిన తర్వాత బయటకు వెళ్లిన తర్వాత.. వారు ఉపాధి పొందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హ్యాండ్లూమ్‌, కార్పెట్‌ల తయారీ, కార్పెంటరీ, డ్రైవింగ్‌, లూమింగ్‌లో శిక్షణ ఇప్పిస్తున్నారు. బాలికలకు ప్రత్యేకంగా బ్యూటీషియన్‌ కోర్సు, హ్యాండ్‌ కర్చీఫ్‌ తయారీ వంటివి అదనంగా నేర్పిస్తున్నారు. జువైనల్‌ శాఖ ఆధ్వర్యంలో మొదటిసారిగా గాజుల రామారంలో పెట్రోల్‌బంక్‌ నిర్మిస్తున్నారు. మార్చి తరువాత ప్రారంభించే ఈ బంక్‌లో గృహం నుంచి బయటకు వచ్చే 14 మందికి ఒకేసారి ఉపాధి కల్పిస్తామని అధికారులు తెలిపారు. డ్రైవింగ్‌ శిక్షణతో లైసెన్స్‌ పొందిన వారికి హి క్యాబ్‌ స్కీం కింద బాలరక్షక్‌ వాహనాలు అందిస్తామన్నారు.

చక్కటి భవిష్యత్‌కు దిశా నిర్దేశం



ప్రభుత్వ గృహాలలోని బాలలు బయటకు వెళ్లగానే ఉపాధి పొందేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. బాలురకు విద్య, క్రీడల్లో శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవకాశాలు పెరుగుతాయి. బాల, బాలికలు వారి భవిష్యత్‌లో సాధించాలనుకునే లక్ష్యాలకు దిశా నిర్దేశం చేయటానికి కృషి చేస్తున్నాం.

– మీర్జా రజా అలీ బేగ్‌, డిప్యూటీ డైరెక్టర్‌, జువైనల్‌ వెల్ఫేర్‌ డిపార్ట్‌మెంట్‌

క్లుప్తంగా

ఇందిరానగర్‌లో ఘనంగా గ్యార్వీ



అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్‌: డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో శనివారం గ్యార్వీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. షకీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కమ్మరి వినయ్, మహేష్‌యాదవ్, ప్రవీణ్, మహేందర్‌బాబు పాల్గొన్నారు.

17 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు



సమావేశంలో పాల్గొన్న టీటీడీ ఎల్‌ఏసీ పాలక మండలి సభ్యులు

ఫిలింనగర్‌: జూబ్లీహిల్స్‌లోని టీటీడీ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల 17 నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తామని టీటీడీ ఎల్‌ఏసీ చైర్మన్ భాస్కర్‌రావు తెలిపారు. శనివారం ఆయన ఎల్‌ఏసీ కమిటీ ఉపాధ్యక్షుడు కోమటిరెడ్డి లక్ష్మి, వెంకట్‌రెడ్డి, రవి ప్రసాద్, అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. బ్రహ్మోత్సవాల్లో నగర వ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం ఉండటంతో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకోసం డెకరేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, ప్రొటోకాల్ కమిటీ, కల్చరల్ కమిటీ, రిసెప్షన్ కమిటీతో పాటు మరికొన్ని కమిటీలను వేస్తున్నామన్నారు. అదే విధంగా ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఆండాళ్ అమ్మవారు, లక్ష్మీ దేవి ఆలయాల నిర్మాణంపై కూడా చర్చించారు. సమావేశంలో ఎల్‌ఏసీ కమిటీ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, బోజిరెడ్డి, ప్రతిమ, రమణారెడ్డి, శివగణేష్, ఉమ పాల్గొన్నారు.

నేడు ఇండోర్ స్టేడియం ప్రారంభం

వెంగళరావునగర్‌: డివిజన్ పరిధిలోని మధురానగర్‌కాలనీలో ఆధునిక వసతులతో పునర్నిర్మించిన డీసీహెచ్‌ఎస్‌ఎన్ రాజు ఇండోర్ స్టేడియంను ఆదివారం హైకోర్టు జడ్జి కె.శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభిస్తారని మధురానగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడె సాంబశివరావు, మన్నె కల్యాణ చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, ఇతర నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.


తొలగించిన నల్లా కనెక్షన్లను పునరుద్ధరించండి



జలమండలి తట్టికాన సెక్షన్ మేనేజర్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ కవితారెడ్డి

వెంకటేశ్వరకాలనీ: లోప్రెషర్ కారణంగా నందినగర్‌లోని చిల్లా గల్లీలో తొలగించిన కొంత మంది నల్లా కనెక్షన్లను పునరుద్ధరించాలని వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తట్టికాన సెక్షన్ మేనేజర్ రాంబాబును కోరారు. శనివారం బస్తీవాసులు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో ఆమె మేనేజర్‌ను కలిసి మాట్లాడారు. బస్తీలో లోప్రెషర్ కారణంగా కొన్ని కనెక్షన్లను తొలగించినట్లు త్వరలోనే ఇక్కడ మరో లైన్ నుంచి వారికి తిరిగి కనెక్షన్లు ఇస్తామని ఈ సందర్భంగా మేనేజర్ తెలిపారు.

ఆల్ ధార్మిక ప్రాజెక్టుల ఏఈఓగా చతుర్వేదుల



బాధ్యతలు స్వీకరించిన చతుర్వేదుల సత్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం

బంజారాహిల్స్‌: తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ఆల్ ధార్మిక ప్రాజెక్టుల ఏఈఓగా చతుర్వేదుల సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యక్రమ నిర్వాహకులు రామాచారి, కృష్ణమూర్తి, వేదాంతం సీతారామచంద్రమూర్తి, రామకృష్ణారెడ్డి, సేవ్లా నాయక్, స్వామినాయక్, హరినాథ్, వేదాంత వర్ధిని, సంస్కృతి కళాశాల లెక్చరర్ రామనాథం, చంద్రమౌళీశ్వర శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొని టీటీడీ ప్రణాళిక కోసం చర్చించారు.

బీజేపీని మరింత పటిష్టం చేద్దాం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సందేశాన్ని వింటున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, చింతల

బంజారాహిల్స్‌: భారతీయ జనతా పార్టీ ఖైరతాబాద్ నియోజక వర్గం పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం శనివారం ఆనంద్‌నగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ సమ్మేళనాన్ని ఉద్దేశించి వీడియో ద్వారా సందేశాన్నిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఈ సమ్మేళనాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో పాటు నియోజక వర్గ బూత్ కమిటీ సభ్యులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నాయకులతో...

వెంగళరావునగర్‌: బీజేపీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ బూత్‌స్థాయి అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తల సమావేశం యూసుఫ్‌గూడలోని సవేరా ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌లు వర్చువల్‌గా సమావేశంలో మాట్లాడారు. అనంతరం రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బూత్‌స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు లంకెల దీపక్‌రెడ్డి, కిలారి మనోహర్, కుంభాల గంగరాజు, డాక్టర్ పద్మ, ప్రేమ్ కుమార్, అట్లూరి రామకృష్ణ, బాలప్రకాశ్, బంగారు ప్రశాంత్, మోహన్, లక్ష్మణ్‌రెడ్డి, పులిరామ్, సతీష్, సుప్రియాగౌడ్, స్వప్న, షర్మిల పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాల్లో ఓ దృశ్యం

ఫిలింనగర్‌: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో ఎల్‌కేజీ విద్యార్థులు ఫాంటసీ వరల్డ్ అన్న థీమ్‌తో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ప్రదర్శించారు. విద్యార్థుల్లో ఉన్న కళా నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికితీయడం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎ. మురళీ ముకుంద్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే ఎల్‌కేజీ విద్యార్థులు కనబరిచిన ప్రదర్శన అద్భుతంగా ఉందని, ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.వరలక్ష్మి మాట్లాడుతూ, పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్లుగా చిన్నారుల ప్రతిభా పాటవాలు కనువిందు చేశాయని ప్రశంసించారు. కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కాంచనవల్లి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీ మహిళలకు చోటేది?

బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగ పరిమళ

పంజగుట్ట: దేశ స్వాతంత్ర్యం అనంతరం అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో మహిళలను సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తీరని వివక్షకు గురిచేస్తున్నారని బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగపరిమళ అన్నారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ పదవుల్లో బీసీ మహిళలు ఒక్కరూ లేకపోవడం బాధాకరమన్నారు. శనివారం రాష్ట్ర కార్యాలయంలో ఆమె సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, ప్రధాన కార్యదర్శి చొప్పరి శంకర్ ముదిరాజ్ తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా నాగపరిమళ మాట్లాడుతూ, అన్ని రంగాల్లో వివక్షకు గురవుతున్న బీసీ మహిళలను రాజకీయంయంగా సామాజికంగా జాగృతపరిచేందుకు బీసీ సమాజ్ ఏర్పడిందన్నారు. బీసీ మహిళల ఐక్యతతో పాటు అన్ని రంగాల్లో చైతన్యవంతులను చేసేందుకు ఈనెల 10న బేగంపేటలోని గ్రీన్ పార్క్ హోటల్‌లో బీసీ మహిళల సదస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి ముఖ్యఅతిథులుగా హైకోర్టు జడ్జి నూరపల్లి నంద, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, పలువురు బీసీ మహిళా మేధావులు పాల్గొంటారన్నారు. బీసీ మహిళలు అధిక సంఖ్యలో హాజరైన సదస్సును విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సంయుక్త కార్యదర్శి సి. కిరణ్ కుమార్, కోశాధికారి పి. సతీష్ సాగర్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఓర్స్ కృష్ణయ్య, నల్లతీగల రాజు తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగండి

రౌడీషీటర్లకు జూబ్లీహిల్స్ సీఐ హితవు



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ రాజశేఖర్‌రెడ్డి

బంజారాహిల్స్‌: రౌడీషీటర్లు వివాదాల జోలికి వెళ్లకుండా తమ పని తాము చేసుకుంటూ సత్ప్రవర్తనతో మెలగాలని జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి సూచించారు. శనివారం జూబ్లీహిల్స్‌పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తాము నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణానికి భగ్నం కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సివిల్ వివాదాల్లో తలదూర్చవద్దని హితవు పలికారు.

సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

హిమాయత్‌నగర్‌: నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థి దశ నుంచే పిల్లలు చాకచక్యంగా ఉండాలని, వారిని సమాజానికి ఉపయోగపడేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్న తీరు అభినందనీయమని జర్మనీ కల్చరల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత దేశాయ్ అన్నారు. శనివారం స్కూల్లోని ప్రీప్రైమరీ విద్యార్థుల వార్షిక కచేరీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు, డ్యాన్సులు తల్లిదండ్రులను, ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం అనిత దేశాయ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నేర్చుకునే స్థలం ఒకటి ఇల్లు అయితే, మరొకటి పాఠశాల అన్నారు. ఇంటిలో కంటే కూడా పాఠశాలలోనే ఎక్కువ సమయాన్ని పిల్లలు గడుపుతారని గుర్తు చేశారు. పిల్లలను దేశాభివృద్ధిలో భాగస్వాముల్ని చేసే విషయంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు సైతం పిల్లల్ని ప్రోత్సహించాలన్నారు. స్కూల్ వైస్ చైర్మన్ ఎం.ప్రార్థన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో-2023



వస్త్రాలను తిలకిస్తున్న మహిళలు

శ్రీనగర్‌కాలనీ: శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో గ్రామీణ హస్తకళావికాస్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో-2023 మగువల మనసును దోచుకుంటోంది. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారుల ఉత్పత్తులైన సిల్క్, కాటన్ చీరలు, డిజైనరీ ఆభరణాలను సుమారు 70 స్టాళ్లలో అందుబాటులో ఉంచామని, ఈ ప్రదర్శన మహిళలను బాగా ఆకట్టుకుంటోందని నిర్వాహకుడు జయేష్‌గుప్తా తెలిపారు. చేనేత కళాకారుల ఉత్పత్తులు నేరుగా వినియోగదారులకు చేరాలనే సదుద్దేశంతో ఈ చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటుచేశామన్నారు. ఈనెల 10 వరకూ ఉదయం 10 నుంచి రాత్రి 9 వరకూ ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

రెండో రోజూ కొనసాగిన అర్చక పరీక్షలు



మౌఖిక పరీక్షకు హాజరైన అర్చకులు

వెంకటేశ్వరకాలనీ: రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనగర్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం కల్యాణ మండపంలో అర్చక ఆగమ పరీక్షలు రెండో రోజైన శనివారం కూడా జరిగాయి. పటిష్టమైన భద్రత మధ్య నిర్వహించిన ఈ పరీక్షలకు మొత్తం 128 మంది అర్చకులకు గాను 128 మందీ హాజరయ్యారు. మౌఖిక పరీక్షలకు 60 మంది హాజరయ్యారు. అర్చక పరీక్షలకు హాజరైన అభ్యర్థులంతా సంప్రదాయ దుస్తుల్లో హాజరు కావడంతో పరీక్షా కేంద్రం కొత్తదనాన్ని సంతరించుకుంది. సికింద్రాబాద్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ బొల్లంపల్లి కష్ణ, శ్రీనగర్ కాలనీ ఆలయ ఈఓ ఎస్. లావణ్య పర్యవేక్షించారు. శనివారం 188 మంది అర్చకులు పరీక్షకు హాజరయ్యారు. ఇందులో పేపర్-3తో పాటు మౌఖిక పరీక్ష నిర్వహించారు. అయితే, 40 ఏళ్లు పైబడ్డ అర్చకులకు కేవలం మౌఖిక పరీక్ష నిర్వహించారు. తెలుగు, సంస్కృతం, హిందీ భాషల్లో పరీక్షలు నిర్వహించారు.

ప్రవాసి దివస్‌ను సంపన్న ఎన్‌ఆర్‌ఐల జాతరగా మార్చారు

సీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నమనేని శ్రీనివాసరావు

పంజగుట్ట: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న 17వ ప్రవాసి భారతీయ దివస్ వేడుకల ఎజెండాలో గల్ఫ్ కార్మికుల సమస్యలకు చోటు దక్కలేదని సీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గల్ఫ్ జేఏసీ శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మజ్దూర్ ప్రవాసి దివస్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రవాసి దివస్‌ను సంపన్న ఎన్‌ఆర్‌ఐల జాతరగా మార్చేస్తున్నారని, గరీబ్ గల్ఫ్ కార్మికులను విస్మరించడం సరి కాదన్నారు. ప్రవాసి భారతీయ బీమా యోజన ప్రమాద బీమా పాలసీలో సహజ మరణం కూడా కవర్ అయ్యేలా ఇన్సూరెన్స్‌లోని నిబంధనలు సవరించాలన్నారు. హైదరాబాద్‌లో గల్ఫ్ దేశాల కాన్సులేట్లు ఏర్పాటు చేయాలని ఎన్ఆర్ఐలకు ఆన్‌లైన్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని ప్రవాసి దివస్‌లో గల్ఫ్ సమస్యలు చర్చించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, తెలంగాణ గల్ఫ్ కార్మికుల జేఏసీ చైర్మన్ గుగ్గిళ్ల రవిగౌడ్ పాల్గొన్నారు.

'బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి'

లిబర్టీ: కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు డి.కుమారస్వామి ఆరోపించారు. నరేంద్రమోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీల ఆర్థికాభివృద్ధి కోసం ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదన్నారు. బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దళ్ కార్యాలయంలో శనివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీసీ అయి ఉండి కూడా బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తే ఎలా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ వైఖరిని ఏమిటో బీసీల పట్ల స్పష్టం చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేకుంటే ఢిల్లీ స్థాయిలో బీసీల జాతీయ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర వారిని బీఆర్‌ఎస్‌లోకి ఎలా చేర్చుకుంటున్నారు?

దళిత బహుజన పార్టీ అధ్యక్షుడు వడ్లమూరి

లిబర్టీ: ఆంధ్ర వారిని అనరాని మాటలని అవమానించి, ఇప్పుడు ఆ ప్రాంతానికి చెందిన నాయకులను బీఆర్‌ఎస్ పార్టీలో ఎలా చేర్చుకుంటారని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిలదీశారు. ఆంధ్ర ప్రాంతం వారు దోపిడీ దొంగలు, దగాకోరులు అని ఒకప్పుడు దుర్భాషలాడిన మీరు ఇప్పుడు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన ఆంధ్ర నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకోవడం సిగ్గుచేటని అభివర్ణించారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన తోట చంద్రశేఖర్ రావుల కిషోర్, పార్థసారథి వంటి వారు చెల్లని రూపాయి నోటు లాంటివారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు, ప్రత్యక్షంగా పరోక్షంగా బీజేపీకి లాభం చేకూర్చేందుకే కేసీఆర్ పార్టీ పెట్టారని కృష్ణస్వరూప్ ధ్వజమెత్తారు.

రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్య మనుగడ



మాట్లాడుతున్న నర్రా శ్రావణ్

హిమాయత్‌నగర్‌: రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రావణ్ అన్నారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్ర శ్రావణ్ మాట్లాడుతూ...డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలోని విలువలను తుంగలో తొక్కుతూ దేశాన్ని కాషాయీకరణ వైపు తిప్పుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ చర్యలను తిప్పి కొట్టి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జేరుపోతుల కుమార్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి సహదేవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూడీ మార్టిన్, సబ్ కమిటీ సభ్యులు మారపాక అనిల్, యాతల రఘు, కాంపల్లి శ్రీనివాస్,టి. కొమురెల్లి బాబు, రాములు, రమేష్, ఉమర్ ఖాన్,దుర్గయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి కృషి



స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్‌: ఫిలింనగర్‌లోని వినాయకనగర్ బస్తీలో శనివారం జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజలో ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధితో పాటు ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో సర్కిల్ -18 ఈఈ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



పెరిక నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

పంజగుట్ట: ఖైరతాబాద్‌లోని పెరిక విద్యార్థి వసతి గృహం ఆధ్వర్యంలో పెరిక కుల నిరుద్యోగులకు ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్-4 ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తామని పెరిక విద్యార్థి వసతి గృహం ఉచిత కోచింగ్ ప్రోగ్రామ్ విభాగం కన్వీనర్ ఎద్మ నర్సింగరావు తెలిపారు. శనివారం సోమాజిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, దిల్‌సుఖ్‌నగర్, అశోక్ నగర్‌ల్లోని శ్రీరామానుజన్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ సహకారంతో ప్రముఖ విద్యావేత్త, వీరయ్య వర్మ నేతృత్వంలో ఈ నెల 9 నుంచి కోచింగ్ ప్రారంభమవుతుందన్నారు.ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్-4 ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే పెరిక కుల నిరుద్యోగ యువతకు రెండు నెలల పాటు ఉచిత ఇంటెన్సివ్ కోచింగ్ , నెలకు వెయ్యి రూపాయల ఉపకార వేతనం, ఉచిత మెటీరియల్ అందజేస్తామన్నారు. ఈ అవకాశం కేవలం పెరిక కుల నిరుద్యోగులు, విద్యార్థులకు మాత్రమేనని, పూర్తి వివరాలకు ఫోన్ నం. 9848581806లో సంప్రదించాలన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వినతి



జడ్‌సీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్

వెంగళరావునగర్‌: డివిజన్‌లో కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై దృష్టి సారించాలని స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్ జీహెచ్‌ఎంసీ సెంట్రల్ జోనల్ కమిషనర్ శంకరయ్యను కోరారు. ఈ మేరకు శనివారం ఆయన కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు, యాదగిరి నగర్ నుంచి నిమ్స్‌మే వరకు రోడ్డును వెడల్పు చేయాలని కోరారు.అదే విధంగా మోడ్రన్ శ్మశానవాటిక, సీసీ రోడ్ల నిర్మాణం, జీటీఎస్ వద్ద మోడ్రన్ మార్కెట్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సాధ్యమైనంత త్వరగా ఈ పనుల చేపట్టాలని అన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని జెడ్‌సీ శంకరయ్య హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు. జడ్‌సీకి వినతిపత్రం అందించిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు విజయ్‌కుమార్, వేణు, సత్యనారాయణ, కృష్ణ, శ్రీకాంత్ ఉన్నారు.

'విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ఉద్యమానికి సిద్ధం'



విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్-82 కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

ఖైరతాబాద్‌: విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ఉద్యమానికి సిద్ధమవుతామని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 నాయకులు తెలిపారు. శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో యూనియన్ కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు షౌకత్ పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ, విద్యుత్ శాఖ విద్యుత్ ఉద్యోగులకు కార్మికులకు ఆర్టిజన్లకు 2022 ఏప్రిల్ నుంచి రావాల్సిన పే రివిజన్ ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ఆర్టిజన్ కార్మికుల దీర్ఘ కాలిక సమస్యలపై ఉద్యోగుల సమస్యలపై హెచ్ 82 యూనియన్ ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతోందన్నారు. ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర నాయకుడు, వివిధ నాలుగు కంపెనీల అధ్యక్ష, కార్యదర్శులు బాల్‌రెడ్డి, వెంకటేష్, సంతోష్, జాషువా, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట న్యాయవ్యవస్థతో ప్రజాస్వామ్య పరిరక్షణ

హిమాయత్‌నగర్‌: పటిష్టవంతమైన న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తుందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. హిమాయత్‌నగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఐఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంకే రత్నం అధ్యక్షతన శనివారం రాష్ట్ర సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో న్యాయవ్యవస్థ అత్యంత బాధ్యతాయుతమైన స్థానంలో ఉందన్నారు. న్యాయవ్యవస్థ పటిష్టత దెబ్బతినకూడదని, అలాంటి చర్యలు ఎవరు చేసినా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. న్యాయవాదుల సంక్షేమం, హక్కులు, భవిష్యత్ గురించి, జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టైయిఫండ్, లైబ్రరీ ఫండ్ పెంపు, న్యాయవాదులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, సంక్షేమ నిధి పెంపు, పెన్షన్ పథకాలు తదితర అంశాలపై ఐఏఎల్ సమావేశాలు, సెమినార్ ద్వారా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు, ఐఏఎల్ రాష్ట్ర నాయకుడు దుస్సా జనార్దన్, ఉదయ్ భాస్కర్, కేవీఎల్ భీమ శ్రీనివాస్, కె.రాజిరెడ్డి, గుర్రం రాజశేఖర్ రెడ్డి, బొమ్మగాని శ్రీనివాస్, కోటంరాజు, భాగం మాధవరావు, ఉదయ్ శంకర్, బత్తిని రాము, తొగరి మురళి, భీమార్జున్ రెడ్డి, కె.రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న బొమ్మగాని ప్రభాకర్

అన్ని బస్తీల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



ఓంనగర్‌లో సీవరేజ పనులను పరిశీలిస్తున్న సీఎన్ రెడ్డి

రహమత్‌నగర్‌: బస్తీల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పని చేస్తున్నారని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అన్నారు. ఎస్పీఆర్ హిల్స్ ఓంనగర్ బస్తీలో రూ.7 లక్షలతో చేపడుతున్న సీవరేజి పైప్‌లైన్ పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అన్ని బస్తీలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, మూర్తి, విజయ్‌కిరణ్, లింగమూర్తి, గౌరి శంకర్, ఆర్కే, రఘు పాల్గొన్నారు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203

క్లుప్తంగా...

అర్చకులకు పూర్తి వైద్య ఖర్చుల చెల్లింపు

అర్చక సంక్షేమ నిధి నుంచి చెల్లించేందుకు సర్కారు నిర్ణయం

సాక్షి, అమరావతి: దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో పనిచేసే అర్చకులు, వారి కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అనారోగ్యం బారిన పడితే నూరు శాతం వైద్య ఖర్చులను అర్చక సంక్షేమ నిధి నుంచి తిరిగి చెల్లించేందుకు (రీయింబర్స్‌మెంట్) ప్రభుత్వం నిర్ణయించింది. కొన్నేళ్లుగా వైద్యం కోసం చేసే ఖర్చులో అర్చక సంక్షేమ నిధి నుంచి 50 శాతం వరకు మాత్రమే చెల్లింపులు జరుగుతున్నాయి. దానిని వంద శాతం పెంచుతూ.. తక్షణమే అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి (దేవదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఉప ముఖ్యమంత్రి కార్యాలయం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. అర్చకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని అందులో తెలిపారు. ఈనాం భూములపై వంతుల వారీగా, ధూపదీప నైవేద్యం పథకం కింద, నెలసరి వేతనంపై పనిచేస్తున్న అర్చకులందరికీ ఇకపై నూరు శాతం వైద్య ఖర్చులను తిరిగి చెల్లిస్తామని పేర్కొన్నారు. ప్యానల్ డాక్టర్ నిబంధనల మేరకు సూచించిన మొత్తం ఖర్చును చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. ఇటీవల ప్రారంభించిన అర్చక సంక్షేమ నిధి ఆన్‌లైన్ వెబ్‌సైట్ www.aparchakawelfare.org ద్వారా అర్జీలు నమోదు చేసుకోవాలని మంత్రి సూచించారు.

'తెలుగు జాతి రత్నం మాధవపెద్ది'



మాధవపెద్ది సురేష్‌కు అవార్డు బహూకరణ

తెనాలి: తెలుగు పద్యాన్ని హృద్యంగా ఆలపించి, తెలుగుతనాన్ని జీవితకాలం ఆచరించిన నేపథ్య గాయకుడు మాధవపెద్ది సత్యం తెలుగు జాతి రత్నమని శాసనసభ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ శ్లాఘించారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు మాధవపెద్ది సత్యం శతజయంతి వేడుకను శివ ఫౌండేషన్ (చెన్నై) ఆధ్వర్యంలో శనివారం రాత్రి గుంటూరు జిల్లా తెనాలిలో ఘనంగా నిర్వహించారు. మాధవపెద్ది సత్యం–ప్రభావతి దంపతుల అవార్డులను ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్, నేపథ్య గాయని ఎస్పీ శైలజకు ప్రదానం చేశారు.

● మేడిన్ ఆంధ్రా బ్రాండింగ్

ఎగుమతుల్లో జోష్

- ఏపీ ప్రభుత్వ చర్యలతో మూడేళ్లలో 50 శాతం పెరుగుదల
- 2019–20లో రాష్ట్రం నుంచి రూ.1,04,829 కోట్ల వాణిజ్య ఎగుమతులు
- ఈ ఏడాది రూ.1.50 లక్షల కోట్లు దాటుతుందని అంచనా

ఎగుమతుల పెరుగుదల ఇలా..

ఆర్థిక సంవత్సరం	ఎగుమతులు (రూ. కోట్లలో)
2019-20	1,04,829
2020-21	1,24,744
2021-22	1,43,843
2022-23(అక్టోబర్ వరకు)	93,938

ఏపీలో ఒక్కో జిల్లా ఒక్కో వస్తువుకు పేరుగాంచింది.. ఈ వస్తువులను గుర్తించి దిగుమతి చేసుకుంటున్న దేశాలు.. ఇతర దేశాల్లోనూ ఈ తరహా వస్తువులకు ఉన్న మార్కెటింగ్ అవకాశాలు.. విదేశీయులు నచ్చేలా, మెచ్చేలా ఈ వస్తువుల నాణ్యతను మరింత మెరుగు పరచడంతో పాటు ధ్రువీకరించడం.. నిర్ణీత వ్యవధిలోగా ఆయా దేశాలకు ఎగుమతి చేసేలా మౌలిక సదుపాయాలు విస్తృతం చేయడం.. తదితర విషయాల్లో మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ అద్భుత ఫలితాలిస్తోంది. మన ఉత్పత్తులన్నింటికీ 'మేడిన్ ఆంధ్రా' బ్రాండింగ్ ద్వారా ఎగుమతులు రయ్.. మంటూ దూసుకెళ్తున్నాయి. పోర్టులు, హార్బర్ల నిర్మాణంతో భవిష్యత్తులో మరెన్నో దేశాల్లో ఏపీ బ్రాండ్లు హల్‌చల్ చేయనున్నాయి.



సాక్షి, అమరావతి: అంతర్జాతీయంగా పలు దేశాల్లో ఉన్న మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఏపీ ఎగుమతులను పెంచే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో మేడిన్ ఆంధ్రా బ్రాండ్‌కు ప్రచారం కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ముఖ్యంగా మన దేశం నుంచి ఎగుమతి అవుతున్న ఉత్పత్తులను గుర్తించి, ఆ దేశాల్లో మరింతగా విస్తరించడానికి కావాల్సిన నాణ్యతా ప్రమాణాలను ఏ విధంగా పాటించాలన్నదానిపై ఎగుమతిదారులకు అవగాహన కల్పిస్తుండటంతో గత మూడేళ్లలో రాష్ట్ర ఎగుమతులు 50 శాతం మేర వృద్ధి చెందాయి. తొలిసారి 2019–20లో రూ.లక్ష కోట్లు దాటిన రాష్ట్ర ఎగుమతులు.. మూడేళ్లు గడిచేసరికి రూ.లక్షన్నర కోట్ల మార్కును అందుకుంటున్నాయి. 2019–20లో రూ.1,04,829 కోట్లుగా ఉన్న రాష్ట్ర ఎగుమతులు 2020–21లో రూ.1,24,744, 2021–22లో రూ.1,43,843 కోట్లుగా నమోదయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నాటికి రాష్ట్రం నుంచి రూ.93,938 కోట్ల విలువైన ఎగుమతులు జరగ్గా, మార్చి నాటికి ఈ విలువ లక్షన్నర కోట్లకు అధిగమిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగుమతుల్లో కీలకమైన క్వాలిటీ సర్టిఫికెట్‌పై అవగాహన కల్పిస్తుండటంతో ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో భారీ వృద్ధి నమోదవుతోంది. 2020–21లో కూరగాయలు, పండ్లు ఎగుమతుల విలువ రూ.12,160.24 కోట్లుగా ఉంటే.. ప్రభుత్వ చర్యలతో ఆ తర్వాత రూ.14,060.14 కోట్లకు చేరింది. అలాగే ఆహార ఉత్పత్తుల ఎగుమతుల విలువ రూ.8,286.21 కోట్ల నుంచి రూ.12,777.56 కోట్లకు పెరిగింది.

మరిన్ని వార్తలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

రూ.30,000 కోట్లతో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం

ప్రస్తుతం రాష్ట్రంలో విశాఖలో మేజర్ పోర్టుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో 5 మైనర్ పోర్టులు.. గంగవరం, కాకినాడ యాంకర్ పోర్టు, కాకినాడ డీప్ వాటర్ పోర్టు, రవ్వ క్యాపిటివ్ పోర్టు, కృష్ణపట్నం పోర్టులున్నాయి. వీటికి అదనంగా మరో నాలుగు గ్రీన్ ఫీల్డ్ పోర్టులు, తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. ఇప్పటికే ప్రైవేట్ రంగంలో కాకినాడ గేట్‌వే పోర్టు, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ద్వారా రామాయపట్నం పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో మచిలీపట్నం, భావనపాడు పోర్టు పనులు ప్రారంభించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. కాగా, ప్రస్తుతం ఉన్న 5 మైనర్ పోర్టుల ద్వారా సగటున 100 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేస్తుండగా, కొత్తగా నాలుగు పోర్టులు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పోర్టుల నిర్వహణ సామర్థ్యాన్ని 2030 నాటికి 300 మిలియన్ టన్నులకు చేర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తీర ప్రాంత అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.30,000 కోట్లకు పైగా వ్యయం చేస్తోంది.

12 నుంచి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

సాక్షి, అమరావతి: ఏపీలోని పాఠశాలలకు ఈనెల 12వ తేదీ నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈనెల 18వ తేదీ వరకు మొత్తం 7 రోజుల పాటు సెలవులుంటాయి. ముందు సంక్రాంతి సెలవులను 11 వ తేదీ నుంచి 16వ తేదీవరకు ఇచ్చేలా అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించారు. 17వ తేదీన స్కూళ్లు తిరిగి తెరుచుకునేలా సెలవులు నిర్ణయించారు. అయితే 16వ తేదీ కనుమ పండగ ఉండడం, అదే రోజు ఊర్ల నుంచి బయలుదేరి మరునాడే స్కూళ్లకు రావడం అంటే ఇబ్బంది అవుతుందని పలు సంఘాలు, ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. సెలవులను 18వ తేదీవరకు పొడిగించాలని కోరారు. ఆ మేరకు పాఠశాలల మొత్తం పనిదినాలకు ఇబ్బంది కలుగకుండా కొత్తగా సెలవుల షెడ్యూల్‌ను విద్యా శాఖ ప్రకటించింది. మొత్తం ఈ 7 రోజుల సెలవు దినాల్లో ఒక రోజు కాంపన్సేటరీ సెలవు అని విద్యాశాఖ పేర్కొంది.



నేడు ఏపీలో గ్రూప్–1 ప్రిలిమ్స్

సాక్షి, అమరావతి: ఏపీలో గ్రూప్–1 పోస్టుల భర్తీకి నేడు (ఆదివారం) ప్రిలిమినరీ పరీక్ష (స్క్రీనింగ్ టెస్ట్) జరగనుంది. పరీక్ష కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 18 జిల్లాల్లోని 297 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 1,26,449 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 వరకు పేపర్–1, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పేపర్–2 నిర్వహిస్తారు. ఒక్కో పేపర్‌లో 120 చొప్పున ప్రశ్నలుంటాయి. ప్రాథమిక 'కీ'ఆదివారం రాత్రి లేదా సోమవారం విడుదల చేస్తారు.

వైభవంగా శ్రీవారి ప్రణయ కలహోత్సవం



ప్రణయ కలహోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



జస్టిస్ ఎన్వీ రమణ దంపతులకు శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో ధర్మారెడ్డి

తిరుమల: తిరుమలలో శ్రీవారి ప్రణయ కలహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. శ్రీమలయప్ప స్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామి వారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లతో స్వామివారిని మూడు సార్లు తాడించారు. స్వామి వారు బెదిరినట్లుగా నటించి తానేమీ తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తర్వాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీనమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నింధాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత.

నిర్ణీత సమయంలో శ్రీవారి దర్శనం

తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. నిర్ణీత సమయంలో కేటాయించిన టైమ్స్ స్లాట్ టికెట్లకు త్వరితగతిన దర్శనమవుతోంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 44,887 మంది స్వామి వారిని దర్శించుకోగా, 17,702 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామి వారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.53 కోట్లు సమర్పించారు. కాగా, వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీవారిని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు వైకుంఠ ద్వారంలో శనివారం దర్శించుకున్నారు.

ఇక ఆన్‌లైన్‌లోనే వివాహ రిజిస్ట్రేషన్లు

- రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా రెండు ఆప్షన్లు
- ఈ విధానానికి మరింత మెరుగులు దిద్దుతున్న రిజిస్ట్రేషన్ల శాఖ



సాక్షి, అమరావతి: ఇక వివాహ రిజిస్ట్రేషన్లు మరింత సులభతరం కానున్నాయి. ఆన్‌లైన్‌లోనే నమోదు చేసుకునే విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా ఆన్‌లైన్‌లో వివాహ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. త్వరలో పూర్తి స్థాయిలో ఈ విధానం అందుబాటులోకి రానుంది. ఇప్పటివరకు హిందూ వివాహాలు, ప్రత్యేక వివాహాలను సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మ్యాన్యువల్‌గా రిజిస్టర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు అవసరమైన ఫొటోలు, ఆధార్ కార్డులు, ముగ్గురు సాక్షులతో రిజిస్ట్రేషన్ చేసుకునేవాళ్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి సంబంధిత ఫామ్ పూర్తి చేసి సబ్ రిజిస్ట్రార్‌కి ఇచ్చేవారు. ఆయన దాన్ని సరిచూసి పుస్తకంలో నమోదు చేసుకునేవారు. ఆ తర్వాత సర్టిఫికెట్‌పై సంతకం పెట్టి దాన్ని ఇచ్చేవాళ్లు. ఇకపై ఈ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే జరగనుంది.

ఇక నుంచి ఆన్‌లైన్‌లోనే..

www.registrations.ap.gov.inలో హిందూ వివాహాలు, ప్రత్యేక వివాహాలు అనే రెండు ఆప్షన్లు ఉన్నాయి. హిందూ వివాహమైతే దానిపై క్లిక్ చేసి మొబైల్ ఫోన్ లేదా ఇ–మెయిల్ ద్వారా ఓటీపీతో లాగిన్ అయ్యే అవకాశం ఉంటుంది. అనంతరం ఆన్‌లైన్‌లోనే ఫామ్‌ని పూర్తి చేసి, ఆధార్ కార్డులు, పెళ్లి ఫొటోలు, పదో తరగతి సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లేందుకు స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ల చట్టం ప్రకారం.. కచ్చితంగా రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని ఉండడంతో స్లాట్ బుక్ చేసుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాలి. సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సీఎఫ్ఎంఎస్) ద్వారా రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చలానా ద్వారా కట్టే అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు చేసిన దరఖాస్తును సబ్ రిజిస్ట్రార్‌కి ఇస్తే ఆయన దాన్ని పరిశీలించి.. సాక్షులతో సంతకాలు పెట్టించుకుని వెంటనే సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు. రిజిస్ట్రేషన్ అయ్యాక సర్టిఫికెట్‌లో వాళ్ల ఫొటోలు కూడా జత చేస్తున్నారు. ఆ తర్వాత అదే ఆన్‌లైన్‌లోనూ వస్తుంది. మొన్నటివరకు ఒకరోజు తర్వాత సర్టిఫికెట్ ఇస్తుండగా.. ఆన్‌లైన్‌లో వెంటనే సర్టిఫికెట్ జారీ కానుంది.

నగర వార్తలు

'అన్ డిస్కవర్డ్' పుస్తకం ఆవిష్కరణ



బంజారాహిల్స్: నగరంలోని అగాఖాన్స్ అకాడమీలో ఆరో తరగతి చదువుతున్న తమార నంబియార్ రచించిన 'అన్ డిస్కవర్డ్' పుస్తకాన్ని శనివారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని సృష్టి ఆర్ట్ గ్యాలరీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. చదువుకునే తమార తన ఆలోచనలతో ఇలా కవితలు రాసి పుస్తకాన్ని రూపొందించడం అద్భుతమన్నారు. తమార మాట్లాడుతూ.. తన మనసులోని ఆలోచనలతోపాటు తన చుట్టూ కలిసే వ్యక్తుల భావోద్వేగాలను, ప్రకృతి అందాలను, తన చుట్టూ జరిగే అంశాలను కవితలుగా మలిచానని తెలిపారు. అయిదేళ్ల వయసు నుంచి తాను కవితలు రాస్తున్నట్లు తెలిపారు. ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, సినీనటి మంచు లక్ష్మి, అగాఖాన్స్ అకాడమీ అధినేత జోనాథన్ లాంగ్, అలోక, లక్ష్మీ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

సౌందర్య చికిత్సల్లో క్లినికల్ క్వాలిటీ కీలకం



కార్యక్రమంలో మాట్లాడుతున్న అమల

సాక్షి,సిటీబ్యూరో: సౌందర్య చికిత్స కోసం నిర్వహించే సర్జరీల్లో ప్రత్యేక శిక్షణ, క్లినికల్ క్వాలిటీ ప్రాధాన పాత్ర పోషిస్తుందని ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ప్రీతి శుక్లా తెలిపారు. గచ్చిబౌలిలోని లే మెరిడియన్ హోటల్ వేదికగా ఏర్పాటు చేసిన ఆంబ్రోసియా క్లినిక్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ నటి, జంతు సంక్షేమ కార్యకర్త అక్కినేని అమల, ఐఏఎస్ అధికారి రజత్ కుమార్ కుమార్ పాల్గొని సంస్థ లోగోను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ప్రీతి శుక్లా మాట్లాడుతూ.. నగరంలో రెండు దశాబ్దాలకు పైగా సౌందర్య చికిత్సల స్థాపనలో వినూత్న మార్పులను తీసుకువచ్చామని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అభిమన్యు ఆచార్య, పద్మజ, మంత బాల, డాక్టర్ హర్షా రెడ్డి, డాక్టర్ సోనియా, డాక్టర్ ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

ఈఎన్‌టీ ఆస్పత్రికి పెరిగిన తాకిడి

- వేలల్లో వస్తున్న రోగులు
- పెరిగిన జలుబు, సైనసిస్, గొంతు ఇన్ఫెక్షన్స్, చెవినొప్పి వ్యాధులు
- వాతావరణ మార్పుల వల్ల పెరుగుతున్న ఈఎన్‌టీ రోగులు



కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రి వద్ద వైద్యం కోసం క్యూలో నిలబడ్డ రోగులు

సుల్తాన్‌బజార్: రాష్ట్రంలోనే పేరొందిన కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రికి చలికాలంలో రోగుల తాకిడి పెరిగింది.చలికాలంలో వాతావరణంలో మార్పులు రావడంతో ప్రజల్లో జలుబు, జ్వరం, గొంతు ఇన్ఫెక్షన్లు, చెవినొప్పి లాంటి వ్యాధులు పెరుగుతున్నాయి. దీంతో కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రికి రోగుల తాకిడి డిసెంబర్ నెలాఖరి నుంచి రోగుల పెరిగింది. సాధారణంగా కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రిలో 600 నుంచి 900 వరకు ఉంటుంది. అయితే జనవరి నెలలో 1800 వరకు పెరగడం విశేషం. ఇందులో సైనసస్, గొంతు ఇన్ఫెక్షన్, చెవినొప్పి లాంటి రోగులు 90 శాతం వరకు ఉన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 10 గంటల ఓపీ వేళల్లో రోగులకు ముక్కు, గొంతు, చెవి వ్యాధుల చికిత్సలను ఇక్కడి వైద్యులు నిర్వహిస్తూ వారికి తగిన మందులు అందిస్తున్నారు. ముఖ్యంగా సోమ, మంగళ, బుధ వారాలలో ఓపీ రోగుల సంఖ్య 2 వేల వరకు వస్తుండడం పట్ల ఈఎన్‌టీ వైద్యులు అప్రమత్తమయ్యారు. ఓ ప్రణాళిక ప్రకారంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన డయాగ్నోస్టిక్, మందులను సూచిస్తున్నారు. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈఎన్‌టీ వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. కొందరికి అవసరమైతే శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నారు.

ఇంకా ప్రారంభంకాని ఆసుపత్రి టవర్స్

కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రికి రోజు రోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్యతో తెలంగాణ ప్రభుత్వం కోఠి ఈఎన్‌టీ టవర్స్ నిర్మించేందుకు మే 6వ తేదీ 2022లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా శిలాఫలకం వేసింది. ఈ భవనంలో డయగ్నోస్టిక్ సెంటర్‌తో పాటు 5ఆపరేషన్ థియేటర్లు లాంటివి నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నేటికి 8 నెలలు కావస్తున్నా పనులు ప్రారభం కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆసుపత్రి వైద్యులు కూడా ఈ టవర్స్ వస్తే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ఈఎన్‌టీ టవర్స్ పనులను త్వరిత గతిన ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రి

పాలకుల కారణంగానే ప్రజలకు ఇబ్బందులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ప్రభుత్వాలు, రాజ్యాంగ సంస్థలు నన్ను చంపినా సుప్రీంకోర్టు విధించిన 5 లక్షల రూపాయల జరిమానా చెల్లించనని, ఒక వేళ జరిమానా చెల్లించినట్లయితే నేను తప్పు ఒప్పుకున్నట్లే అవుతుందని వనవాసి చేతన ఆశ్రమం వ్యవస్థాపకులు, ప్రముఖ సామాజిక కార్యకర్త హిమాంశు కుమార్ స్పష్టం చేశారు. శనివారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో విరసం ఆధ్వర్యంలో ఫాసిజం – సాంస్కృతిక ప్రతివ్యూహం అనే అంశంపై 23వ సాహిత్య పాఠశాలను నిర్వహించారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ సాహిత్య పాఠశాలను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన హిమాంశు కుమార్ మాట్లాడుతూ...పాలకుల కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కానీ ప్రజల వల్ల పాలకులు ఇబ్బందులు పడడం లేదన్నారు. అటవీ ప్రాంతంలోని ఖనిజ సంపదను సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు కట్టబెట్టేందుకు పాలకులు కుట్రపన్నుతున్నారని ధ్వజమెత్తారు. విరసం అధ్యక్షులు అరసవెల్లి కృష్ణ మాట్లాడుతూ.... ఫాసిజానికి మరో రూపమే మనుధర్మమని విమర్శించారు. ప్రముఖ రచయిత పాణి , ప్రముఖ రచయిత ఆకార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వనవాసి చేతన వ్యవస్థాపకులు హిమాంశుకుమార్

బాలుడు అదృశ్యం

ఉప్పల్: మైనర్ బాలుడు అదృశ్యమైన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. రామంతాపూర్ వెంకటరెడ్డినగర్ ప్రాంతానికి చెందిన ఎల్లాచారి కుమారుడు అభినవ చారి(11) స్థానికంగా ఉండే ప్రైవేట్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్నాడు. శనివారం పేరెంట్స్ టీచర్ మీట్ ఉండటంతో మధ్యాహ్నం వరకు స్కూల్‌లోనే ఉన్న అభినవ్ టాయిలెట్స్‌కు వెళుతున్నాని చెప్పితిరిగి రాలేదు. ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో ఉన్న రూ.లక్షన్నర నగదు కూడా కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్: నేషనల్ ఓపెన్ లగేజ్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2023 పోటీలను శనివారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రారంభించారు. ఖైరతాబాద్ వాసవి సేవాకేంద్రంలో శని, ఆదివారం రెండు రోజుల పాటు కరాటే, కిక్ బాక్సింగ్‌లపై జరిగే చాంపియన్‌షిప్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కర్నాటక, ఏపీ, బాంబే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి యువతీ, యువకులు పోటీల్లో పాల్గొంటున్నట్లు మార్షల్ ఆర్ట్స్ కిక్ బాక్సింగ్ అకాడమి డైరెక్టర్ మహ్మద్ ఫరీదుద్దీన్ తెలిపారు. ఆదివారం జరిగే పోటీల అనంతరం విజేతలకు మెడల్స్ అందజేయనున్నట్లు తెలిపారు.

సమాజానికి ఉపయోగపడే విద్యను నేర్చుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న హెచ్‌సీయూ వీసీ ప్రొఫెసర్ బీజేరావు, నవీన్‌మిట్టల్ తదితరులు

రాయదుర్గం: విద్య మనకు మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజేరావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో ×ఎడ్యుకేటర్స్ యాన్వల్ సింపోజియం÷ పేరిట శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్‌మిట్టల్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జ్ఞానాన్ని పొందాలంటే నిత్య విద్యార్థులుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన అంశాలను నేర్చుకోవడానికి ఆసక్తిని కనబరిస్తేనే ఈ పోటీ ప్రపంచంలో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. శాంతిసరోవర్ డైరెక్టర్ బి.కె. కుల్‌దీప్‌దీదీ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను నేర్చుకుంటేనే సమాజంలో మార్పు రావడానికి ఆస్కారం ఉంటుందన్నారు. నల్సార్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ కృష్ణదేవరావు, విద్యావేత్త శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు, మంత్రులను అడ్డుకోండి



ఓయూలో నిరసన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

ఉస్మానియా యూనివర్సిటీ: నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న పారదర్శకత లేని నోటిఫికేషన్లను నిరసిస్తూ రాష్ట్ర మంత్రులు, అధికార ఎమ్మెల్యేలను అడుగడుగునా అడ్డుకోవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం నిరుద్యోగ విద్యార్థి ఫ్రంట్ చైర్మన్ చనగాని దయాకర్ నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. శనివారం ఓయూలో ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు జారీచేసిన నోటిఫికేషన్లలో పారదర్శకత లేదని ఆరోపించారు. కనీస అవగాహన లేని అధికారులతో రూపొందించిన నోటిఫికేషన్లలో కఠిన నిబంధనలున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా పోలీసులు చిన్నగాని దయాకర్‌తో పాటు మేడా శ్రీనివాస్,నాయక్ ,భీంరావు నాయక్, కొర్ర ఈశ్వర్ లాల్ నాయక్ తదితరులను అరెస్ట్ చేసి ఓయూ పీఎస్ కు తరలించారు.

న్యాక్ గుర్తింపు కోసం ఓపెన్ యూనివర్సిటీ దరఖాస్తు



సమావేశంలో పాల్గొన్న అంబేడ్కర్ వర్సిటీ ఉపకులపతి

బంజారాహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం న్యాక్ గుర్తింపు కోసం స్వీయ అధ్యయన నివేదిక (ఎస్ఎస్ఆర్) ను శనివారం న్యాక్ వెబ్‌సైట్‌లో యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.సీతారామారావు అప్‌లోడ్ చేశారు. వర్సిటీలో న్యాక్ పీర్ టీమ్ మార్చి, ఏప్రిల్ నెలల్లో పర్యటించే అవకాశం ఉందని ఆలోపు మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించనున్నట్లు ఆయన వెల్లడించారు. జూమ్ ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న రెండు తెలుగు రాష్ట్రాల్లోని అధ్యయన కేంద్రాల కో–ఆర్డినేటర్లను ఉద్దేశించి వీసీ మాట్లాడుతూ, విద్యార్థులు ఫీడ్‌బ్యాక్‌పై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డాక్టర్ ఏవీఎన్ రెడ్డి, అన్ని విభాగాల డైరెక్టర్లు, అధిపతులు, డీన్స్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
ఆదివారం ॥ 8-1-2023

రేపు ప్రవాసీ భారతీయ దివస్

జీవితంలో అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో విదేశాలకు వెళ్లినవారు తమను తాము నిరూపించుకునే దిశగా సాగుతారు. కలల లక్ష్యాలను చేరుకోవడానికి శ్రమించడంతో పాటు తమ చుట్టూ ఉన్నవారికి చేయూతనివ్వాలనుకుంటారు. తమ మూలాలను గుర్తుపెట్టుకొని సొంత గడ్డ అభ్యున్నతికి పాటుపడాలని తపిస్తుంటారు. వారి ఆలోచనలతో మరికొందరి అడుగులకు స్ఫూర్తిగా నిలుస్తారు. విదేశాల్లో తాము ఎంచుకున్న రంగాల్లో కృషి చేస్తూనే సేవా కార్యక్రమాల ద్వారా స్వదేశంలో ఉన్నవారికి చేయూతనందిస్తున్నారు విజయవాడ వాసి అయేషా, ఖమ్మం జిల్లా వాసి ఝాన్సీ.


అయేషా


ఝాన్సీరెడ్డి

విదేశాల్లో ఉన్నా స్వదేశంలో సేవ

పిల్లలకు కష్టం విలువ తెలియాలని..

విజయవాడ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు ఆయేషా. ఉద్యోగం, కుటుంబం బాధ్యతలతో బిజీగా ఉన్న ఆమె సేవాకార్యక్రమాలవైపు మళ్లిన ఆలోచనావిధానం గురించి తెలిపారు.

'మా కుటుంబంతో కాలిఫోర్నియాలో స్థిరపడ్డాను. నేను చేస్తున్న సేవాకార్యక్రమాలకు ఇటీవల నాన్‌ప్రాఫిట్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ కూడా అందుకున్నాను. ఉద్యోగినిగా ఉన్న నేను మొదట ఒక తల్లిగా మా పిల్లలకు సేవా ప్రపంచాన్ని పరిచయం చేయాలనుకున్నాను. అదే సమయంలో మా చుట్టుప్రక్కల ఉండే పిల్లల పరిస్థితి గమనించాను. పిల్లల్లో మానవతా విలువలు పెంచాలని కమ్యూనిటీ సర్వీస్ చేయాలనే సదుద్దేశంతో ఏడేళ్ల క్రితం ఎంపవర్ అండ్ ఎక్సెల్ సంస్థని ప్రారంభించాను. ఇప్పుడు వందలాది మందికి పైగా వలెంటీర్లు మా ఆర్గనైజేషన్‌లో సేవలందిస్తున్నారు. మా అమ్మనాన్నలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారు. వారిని చూడటం కోసం మొదట మా పిల్లలను తీసుకొని ఇండియాకు వచ్చేదాన్ని. మారుమూల గ్రామాల్లోని పాఠశాల పరిస్థితులు ఎలా ఉంటాయో తెలుసు కాబట్టి, ఆ స్కూళ్లలో లైబ్రరీలను ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చింది. స్వచ్ఛందంగా పనిచేసే మిత్రులు కొందరు పరిచయమయ్యారు. వారితో నిరంతరం కాంటాక్ట్‌లో ఉంటూ అమెరికాలో మేమున్న ప్రాంతంలో సేకరించిన పుస్తకాలను ఆంధ్రాలోని గ్రామాల స్కూళ్లకు అందజేసేవాళ్లం. ఈ కార్యక్రమం ప్రతియేటా నిర్వహించేవాళ్లం. నాతోపాటు ప్రతి యేటా వలెంటీర్లుగా వర్క్ చేసే పిల్లలు కనీసం పది మందినైనా ఇండియాకు తీసుకువచ్చేదాన్ని. వారితో ఇక్కడి స్కూల్ పిల్లలకు వర్క్‌షాప్స్ కండక్ట్ చేసేదాన్ని. ఆ తర్వాత సమస్యలు తెలుస్తున్న కొద్దీ వాటి మీద దృష్టి పెడుతూ వచ్చాను. అందరం ఉపాధి కోసం విదేశాలకు వచ్చినవాళ్లమే. కాని మా మూలాలను ఎప్పటికీ మర్చిపోలేం. ఈ పరిస్థితులలోనే స్వదేశంలోని పిల్లలకు సర్వీస్ చేయాలనుకున్నాను. ట్రిబల్ ఏరియాలోని పిల్లలకు మా సేవలు అందేలా కృషి చేస్తుంటాను. స్వచ్ఛంద సంస్థల ద్వారా మా సేవకార్యక్రమాలను నిర్వహిస్తుంటాం. నిరుపేదలకు ఏదైనా సాయం కావాలని మా దృష్టికి వస్తే ఇక్కడ ఫండ్ రైజింగ్ కి వెబ్‌సైట్ లో ప్రకటిస్తాం. ఇప్పటి వరకు మన వాళ్లు ఎవరో ఒకరు స్పందిస్తూనే ఉన్నారు'' అని తెలిపారు ఆయేషా.

మహిళల శ్రేయస్సు కోసం..

ఖమ్మం జిల్లా వాసి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి. అమెరికాలో రియల్ ఎస్టేట్ రంగంలో తనదైన ముద్ర వేశారు. మహిళలు, బాలికల సంక్షేమం కోసం అక్కడే 'వెటా' పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించి, వివిధ కార్యక్రమాల ద్వారా సేవలందిస్తున్నారు. అలాగే, పుట్టి పెరిగిన గడ్డకు మేలు చేయాలనే ఆలోచనతో స్వదేశంలోనూ సేవాకార్యక్రమాలు చేస్తున్నారు.

''లక్ష్యం పెద్దదిగా ఉండాలి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా దానిని సాధించే దిశగానే మన అడుగులు ఉండాలి. ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ అమెరికా వెళ్లి, అక్కడ చిన్న చిన్న ఉద్యోగాలు చేశాను. పిల్లలు పుట్టాక వారిని చూసుకునే క్రమంలో ఉద్యోగాన్ని మానేసి, రియల్ ఎస్టేట్ రంగంలోకి వచ్చాను. ఒక మహిళ ఏం చేస్తుంది ఈ రంగంలో అనుకునేవారికి నా విజయం ద్వారానే సమాధానం చెప్పాను. అమెరికాలోని మన భారతీయ మహిళల సమస్యల గురించి అర్థం చేసుకున్నాను. సొంతంగా ఎదగాలనుకునేవారు, ఉద్యోగాలు చేయాలనుకునేవారు, గృహహింస వంటి బాధలు పడేవారు .. అన్ని రకాలుగా జీవితంతో పోరాటం చేసేవారున్నారు. అలాంటివారి శ్రేయస్సు కోసం పనిచేయాలని 'వెటా'ను స్థాపించాను. మన విజయాలను మన అనుకున్న నలుగురికి కూడా పంచాలి. మా సొంత ఊళ్లకు వచ్చినప్పుడు అక్కడి పరిస్థితులను గమనించి అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వచ్చాం. మా ఊరు బనిగండ్లపాడు గ్రామంలోనే కాదు, మా వారు పుట్టి పెరిగిన వరంగల్ జిల్లా తొర్రూరులోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. గ్రంథాలయాలను ఏర్పాటు చేశాం. స్కూల్ భవనాలను కట్టించి, ప్రభుత్వానికి అప్పజెప్పాం. తొర్రూరులో హాస్పిటల్ కట్టించాం. గ్రామపంచాయితీ ఆఫీసు వంటివి ఏర్పాటు చేశాం. మా చుట్టుపక్కల మరో ఆరు గ్రామాల వరకు మా సేవలు అందిస్తుంటాం. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నది మా ఆలోచన. అందుకే, పేద విద్యార్థులకు ప్రతి యేటా ఆర్థిక సాయం చేస్తుంటాం. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మాకు చేతనైంత సాయం అందించాలన్నదే మా సిద్ధాంతం. ముందుగా మనకు మనంగా ఎదగాలి. అందుకోసం ఎంతటి కష్టమైనా పడాలి. అలాగే, నలుగురి మేలు కోసం పాటుపడినప్పుడే మన జీవితానికి సంతృప్తి లభిస్తుంది'' అని వివరించారు ఝాన్సీరెడ్డి.

ముగ్గు - ముచ్చట

15 చుక్కలు 7 వరకు నిలువు చుక్క




మంగిపూడి శకుంతల
సికింద్రాబాద్

21 చుక్కలు 11 వచ్చేవరకు నందు చుక్కలు




యం. మౌనిక
అనంతపురం

ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ,
సాక్షి టవర్స్, రోడ్ నెం.1,
బంజారాహిల్స్, హైదరాబాద్-34.
ఈ మెయిల్:
muggulu.sakshi@gmail.com
(మీ ఊరుతోపాటు కాలనీ - వీధి పేరు కూడా రాయండి)

శాంతి కోసం స్త్రీ శక్తి

ఎప్పుడు, ఏ అడుగులో మందుపాతర పేలుతుందో తెలియని కల్లోల ప్రాంతం అది. అక్కడ శాంతిపరిరక్షణ కార్యక్రమాలలో పాలుపంచుకోవడం అనేది కత్తి మీద సాముకు మించిన కఠినవ్యవహారం. సుడాన్, దక్షిణ సుడాన్ సరిహద్దులలోని రణక్షేత్రంలో అడుగుపెట్టబోతున్నారు మనదేశ మహిళా శాంతి పరిరక్షకులు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ ఉద్యమంలో భాగం అవుతూ, లార్జెస్ట్ సింగిల్ యూనిట్‌గా కొత్త చరిత్ర సృష్టించారు ఇండియన్ ఉమెన్ పీస్‌కీపర్స్...

సుడాన్, దక్షిణ సుడాన్‌ల సరిహద్దు నగరం అబేయ్. చక్కని వ్యవసాయానికి, సంపన్న చమురు క్షేత్రాలకు ప్రసిద్ధిగాంచిన 'అబేయ్'పై ఆధిపత్యం కోసం, స్వాధీనం చేసుకోవడం కోసం సుడాన్, దక్షిణ సుడాన్‌లు పోటీ పడుతుంటాయి. ఇరుదేశాల మధ్య సాయుధ ఘర్షణల వల్ల ఈ ప్రాంతానికి శాంతి కరువైంది. రక్తపాతమే మిగిలింది. సరిహద్దు ప్రాంతాలలో జాతి, సాంస్కృతిక, భాష వివాదాలు కూడా హింసకు ఆజ్యం పోస్తున్నాయి.

సుడాన్, దక్షిణ సుడాన్‌ల సాయుధ ఘర్షణలలో అబి నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. వందలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. అక్కడ భవిష్యత్ అనేది ప్రశ్నార్థకంగా మారింది.



ఇలాంటి పరిస్థితులలో అబిలో ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. యూఎన్ చేపడుతున్న పీస్‌కీపింగ్ మిషన్‌లలో మన దేశం ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తోంది. వాటిలో మహిళల ప్రాతినిధ్యానికి మొదటి నుంచి తగిన ప్రాధాన్యత ఇస్తోంది.

పశ్చిమ ఆఫ్రికా దేశమైన లైబీరియాలో యూఎన్ పీస్‌కీపింగ్ మిషన్ కోసం మన దేశం 2007లో 'ఆల్-ఉమెన్ టీమ్'ను ఏర్పాటు చేసి, అలా ఏర్పాటు చేసిన తొలి దేశంగా గుర్తింపు పొందింది భారత్.

మన మహిళా బృందాలు లైబీరియాలో శాంతిపరిరక్షణ కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాలేదు. వివిధ విషయాలలో స్థానికులను చైతన్యం చేశారు. ప్రజలకు రోల్‌మోడల్‌గా నిలిచారు. అక్షరాస్యతకు ప్రాధాన్యత పెరిగేలా చేశారు.

గత కొంత కాలంగా ఐక్యరాజ్య సమితి శాంతిపరిరక్షణ ఉద్యమాలలో మహిళల ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రచారం చేస్తోంది. 2007లోనే 'ఆల్ ఉమెన్' టీమ్ ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచింది భారత్. 'ఛాంపియన్ ఆఫ్ జెండర్ మెయిన్‌స్ట్రీమింగ్'గా గుర్తింపు పొందింది.

ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి చేపడుతున్న శాంతిపరిరక్షణ ఉద్యమాలలో మన దేశ మహిళలకు మంచి పేరు ఉంది. ధైర్యంగా విధులు నిర్వహించడమే కాదు, స్థానికులతో కలిసిపోతున్నారు. వారి కుటుంబాల్లో ఒకరిగా మారుతున్నారు. మహిళల సమస్యలను అర్థం చేసుకొని వారిని చైతన్యం వైపు నడిపిస్తున్నారు.

తాజాగా 'అబేయ్' ప్రాంతంలో విధులు నిర్వహించే 'లార్జెస్ట్ సింగిల్ యూనిట్'గా ఇండియన్ ఉమెన్ పీస్‌కీపర్స్ చరిత్ర సృష్టించారు. ఈ యూనిట్‌లో వివిధ హోదాలలో ఉన్న 27 మంది మహిళలు పనిచేస్తున్నారు.

కాస్త వెనక్కి వెళితే... కిరణ్ బేడీ, మేజర్ సుమన్ గవాని, శక్తిదేవి... మొదలైన అధికారులు ఐక్యరాజ్య సమితి శాంతిపరిరక్షణ ఉద్యమాలలో తమదైన ముద్ర వేసి ఎంతోమందికి స్ఫూర్తి ఇచ్చారు.

హెల్త్

చలికాలం

కొన్ని ఆరోగ్య సమస్యలు... సూచనలు!

చలికాలం కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. కండరాల నొప్పులూ, కీళ్లనొప్పులూ, కొన్నిరకాల చర్మ సమస్యలు వచ్చే ఆస్కారం ఉంటుంది. అంతేకాదు... ఈ సమయంలోనే కొన్ని వైరస్‌లు మరింతగా విజృంభిస్తాయి. దాంతో ముక్కు, ఊపిరి తిత్తులకు సంబంధించిన సమస్యలూ సాధారణంగా కనిపిస్తాయి. ఈ సీజన్‌లోని వాతావరణమే ఈ సమస్యలను తెచ్చిపెడుతుంది. ఈ సీజన్‌లో సాధారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు, వాటికి పరిష్కారాలేమిటో తెలుసుకునేందుకు ఉపయోగపడే కథనం.



కండరాలూ... కీళ్లనొప్పులు

చలికాలంలో కండరాల నొప్పులు, కీళ్లనొప్పులు తీవ్రమై, మరింతగా పెరిగినట్లుగా అనిపించడం బాధితులకు అనుభవంలోకి వచ్చే విషయమే. ఇందుకు కొన్ని అంశాలు కారణమవుతాయి.

- చలి కారణంగా దేహం పైభాగం వేడిని కోల్పోతుంది. దాంతో మన చర్మం పైభాగంలోని రక్తనాళాలు కుచించుకుపోతాయి. ఇలా కుచించుకుపోవడాన్ని వాసో కన్‌స్ట్రిక్షన్ అంటారు. ఫలితంగా ఆ ప్రాంతాలకు రక్తప్రసరణ కూడా ఒకింత తగ్గుతుంది. దాంతో చర్మంలోని నొప్పిని గ్రహించే భాగాలైన పెయిన్ సెన్సర్స్ మరింత ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. దీనివల్ల చిన్న దెబ్బకే ఎక్కువ నొప్పి అనిపిస్తుంది. అందుకే చలికాలంలో ఒంటికి గాయాలైతే... నొప్పి తీవ్రత ఎక్కువగా అనిపిస్తుంటుంది. కండరాల నొప్పులు పెరగడానికి ఇది ఓ కారణం.
- ఈ సీజన్‌లో చలికి కీళ్లు బిగుసుకుపోతుంటాయి. ఫలితంగా వాటిలోని సాధారణ కదలికలు తగ్గుతాయి. ఈ తగ్గుదల కారణంగా మనం చేసే కొద్దిపాటి వ్యాయామమూ తగ్గుతుంది. ఫలితంగా పోషకాలూ సరిగా అందవు. ఈ కారణం చేత కూడా కీళ్ల నొప్పులు బాగా పెరిగిపోతాయి.
- చాలామందిలో చలికాలంలో నొప్పిని భరించే శక్తి తగ్గుతుంది. అందుకే బాధితులు మామూలు రోజుల్లో అనుభవించే నొప్పులు కూడా ఈ కాలంలో పెరిగినట్లుగా అనిపిస్తాయి.
- మామూలుగా ఇతర కాలాలతో పోలిస్తే... ఈ సీజన్‌లో సూర్యుడు చాలా తక్కువ సేపు ఉంటాడు. ఫలితంగా చలికాలంలో పగటి నిడివి తగ్గుతుంది. దాంతో మనం సూర్యరశ్మికి ఎక్స్‌పోజ్ అయ్యే కాలమూ తగ్గుతుంది. ఈ కారణం చేత మన ఎముకలకు అవసరమైన విటమిన్-డి మోతాదూ తగ్గుతుంది.

ఒళ్లునొప్పులు, కండరాల నొప్పులూ... పరిష్కారాలు

- బయట చలిగా ఉన్నప్పుడు దేహానికి తగినంత వేడినిచ్చే దుస్తుల్ని ధరించాలి. చేతులకు గ్లోవ్స్, కాళ్లకు సాక్స్ వేసుకోవడం మంచిది. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి మోకాళ్లు, మోచేతుల వద్ద మందంగా ఉండే దుస్తులు వాడాలి.
- ఈ సీజన్‌లో వ్యాయామాలు చేయాలి. ఫలితంగా రక్తసరఫరా ఉత్తేజితమై మామూలు స్థాయికి రావడంతో నొప్పిని తెలిపే సెన్సర్స్ కూడా పనిచేస్తాయి. దాంతో చాలావరకు నొప్పి తగ్గుతుంది.
- చాలామంది చలి కారణంగా నీళ్లు తక్కువగా, కాఫీ, టీ వంటివి ఎక్కువగా తాగేస్తారు. దళసరిగా ఉండే మందపాటి దుస్తులు, స్వెటర్లు ధరిస్తారు. దాంతో మనకు తెలియకుండానే మనం చెమట రూపంలో నీటిని కోల్పోవడం వల్ల మనకు తెలియకుండానే దేహం డీహైడ్రేషన్‌కు లోనవుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో నీళ్లు, లవణాల మోతాదులు గణనీయంగా తగ్గిపోతాయి. అందుకే ఈ సీజన్‌లో వీలైనంత ఎక్కువగా నీళ్లు తాగుతూ ఉండాలి.
- అవసరమైనవారు డాక్టర్ సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్స్ వాడాలి. ఒకవేళ ఆస్టియో ఆర్థరైటిస్ బాధితులైతే ఈ సీజన్ వారిని మరిన్ని బాధలకు గురిచేస్తుంది. ఇలాంటివారు తమ డాక్టర్ సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్లు తప్పక వాడాల్సిందే. మాంసాహారులైతే కొవ్వు తక్కువ ఉండే మాంసాహారాలనూ, అలాగే డి-విటమిన్ ఉండే వెన్న, పాలు వంటి పదార్థాలు ఈ సీజన్‌లో ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి.
- ఈ సీజన్‌లో వీలైనంత మేరకు దెబ్బలు తగలకుండా జాగ్రత్త పడాలి. బయటకు వెళ్తున్నప్పుడు ఎదురాళ్లు తగలకుండా మంచి షూస్ ధరించాలి. వేళ్లు బయటకు కనపడే చెప్పులు, స్లిప్పర్స్ వేసుకున్నప్పుడు వేళ్లకు ఎదురాయి తగిలి, చిన్నదెబ్బ తగిలినా, జివ్వుమనడం, బాధ ఎక్కువగా ఉండటం తెలుస్తుంది. షూస్ వల్ల కాళ్లకూ, కాలివేళ్లకు పూర్తి రక్షణ కలుగుతుంది. వ్యాయామం చేస్తున్నప్పుడు మోకాళ్లకు ధరించే నీ-ప్యాడ్స్, నీ క్యాప్స్ వంటి ఉపకరణాలు ధరించడం వల్ల దెబ్బలను వీలైనంతగా నివారించుకోవచ్చు.

చలికాలంలో ఈ సూచనలూ, జాగ్రత్తలతో కీళ్ల, కండరాల నొప్పులను చాలావరకు నివారించుకోవచ్చు. బాధల నుంచి చాలావరకు రక్షణ పొందవచ్చు. ఈ సూచనలు పాటించాక కూడా కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు తగ్గకపోతే ఒకసారి డాక్టర్‌ను కలిసి తగిన పరీక్షలు, ఆ మేరకు చికిత్స తీసుకోవడం చాలా అవసరం.

జలుబు... ఇతర వైరల్ జ్వరాలు

మనలో జలుబు రావడానికి తాజాగా దాదాపుగా సమాజంలో అందరినీ బాధపెట్టిన కరోనాతోపాటు మరో రెడువందల రకాల వైరస్‌లు కారణం. ఈ వైరస్‌లను, వాటిలో కనిపించే కొన్ని సమాన లక్షణాలను బట్టి గ్రూపులు చేస్తే అందులో ఆరు రకాల గ్రూపులతో జలుబులు వస్తుంటాయని తేలింది. అవే... 1) ఇన్‌ఫ్లుయెంజా, 2) పారా ఇన్‌ఫ్లుయెంజా, 3) రైనోవైరస్, 4) ఎడినో వైరస్, 5) హ్యూమన్ రెస్పిరేటరీ సిన్సీషియల్ వైరస్ 6) ప్రస్తుతం మళ్లీ మరోసారి బీఎఫ్-7 వేరియెంట్ అంటూ ఆందోళన పరుస్తున్న కరోనా వైరస్... ఇవన్నీ జలుబులో కనిపించే లక్షణాలను వ్యక్తపరిచే వైరస్‌లే.

లక్షణాలు...

జలుబులో కొద్దిగా జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి, గొంతులో గరగర, ముక్కు నుంచి కళ్ల నుంచి నీరు కారడం, ఒళ్లునొప్పుల వంటి లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా వైరస్ సోకాక 5-7 రోజుల్లో ఈ లక్షణాలన్నీ తగ్గిపోతాయి. అయితే అరుదుగా కొన్నిసార్లు మాత్రం ఈ వైరస్‌లు ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి నిమోనియా అనే ప్రమాదకరమైన పరిస్థితికి కారణమవుతాయి.

శ్వాసవ్యవస్థలోని పైభాగంలో అంటే అప్పర్ రెస్పిరేటరీ ట్రాక్ట్‌లో ఉంటే సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. కానీ వైరస్ మరికాస్త లోతుకు వెళ్లి లోయర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ వరకు వ్యాపిస్తే అది నిమోనియాకు దారితీస్తుంది. అప్పుడు సమస్య తీవ్రమవుతుంది. కొన్నిసార్లు ముక్కు, శ్వాసకోశ వ్యవస్థల్లోని సన్నని ఎపిథీలియల్ పొర దెబ్బతినడం వల్ల అక్కడికి బ్యాక్టీరియా చేరి సైనసైటిస్, ఫ్యారింజైటిస్ వంటి కొన్ని ఇతర సమస్యలూ వచ్చే అవకాశమూ ఉంది.

ఇక ఇప్పుడు మరోసారి చైనా వంటి ప్రాంతాల్లో సమస్య వస్తుండటంతో, మన దగ్గర కూడా బీఎఫ్-7 కేసులు కొన్ని కనిపిస్తుండటంతో మునుపటిలాగే మాస్క్‌లు ధరించడం, తరచూ సబ్బుతో, శానిటైజర్‌తో చేతులు కడుక్కోవడం, భౌతిక దూరాలను పాటించడం, గుంపులకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఇవన్నీ మనకు మునుపు కూడా తెలిసిన విషయాలే.

నివారణ... * సమతుల ఆహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దాంతో రోగనిరోధక శక్తి పెంపొందుతుంది. దీనివల్ల జలుబే గాక మరెన్నో రుగ్మతలనుంచి రక్షణ లభిస్తుంది. * జలుబు వచ్చినవారు చేతిరుమాళ్లు, టిష్యూపేపర్లు వంటివాటిని అడ్డు పెట్టుకోవడం అవసరం. ఇదే జాగ్రత్త కరోనా వ్యాప్తినీ అరికడుతుందని గుర్తుపెట్టుకోవాలి. దీనికితోడు చేతుల శానిటైజేషన్, భౌతిక దూరం జాగ్రత్తలూ ఇటు జలుబునూ, అటు కరోనానూ నివారిస్తాయి.

చికిత్స: సాధారణంగా దీనికి చికిత్స లేదు...లక్షణాలను బట్టి జ్వరానికి పారాసిటమాల్, ముక్కులు పట్టేసినప్పుడు నాసల్ డీ-కంజెస్టెంట్స్‌తో ఉపశమనం కలగవచ్చు. గొంతునొప్పి, గొంతులో గరగర ఉన్నవారు లోజెంజెర్స్ వాడవచ్చు. అలాగే ఉప్పునీళ్లతో పుక్కిలించవచ్చు.



డాక్టర్ కె. శివరాజు
సీనియర్ ఫిజీషియన్

థైరాయిడ్ క్యాన్సర్

మెడ కింది భాగంలో ఉండే థైరాయిడ్ గ్రంథి థైరాక్సిన్ అనే హార్మోన్ విడుదల చేస్తుంది. హార్మోన్లు విడుదల చేసే గ్రంథుల్లో ఒక పెద్ద గ్రంథి అయిన థైరాయిడ్ మన జీవ ప్రక్రియలన్నింటినీ నియంత్రిస్తుంది. అందుకే బాగా బరువు పెరిగినా, తగ్గినా, జుట్టు ఎక్కువగా రాలినా, అవాంఛిత రోమాలు వచ్చినా, గుండె దడ, నెలసరి సరిగ్గా రాకపోవడం, కళ్లు బయటకు వచ్చినట్టు ఉండటం, మానసిక స్థితిలో అనేక మార్పులు (మూడ్ డిజార్డర్స్) ఇలాంటి లక్షణాలు కనిపిస్తే థైరాయిడ్ హార్మోన్‌లో హెచ్చు తగ్గులను తెలిపే టీ3, టీ4, టీఎస్‌హెచ్ పరీక్షలను చేయించుకోవడం తప్పనిసరి. అంతేకాదు... ఈ గ్రంథి క్యాల్షియమ్‌ను నియంత్రించే కాల్సిటోసిన్ అనే హార్మోన్‌ను కూడా విడుదల చేస్తుంది.

అయితే పై సమస్యలన్నీ థైరాయిడ్ గ్రంథి పనితీరుకు సంబంధించినవి. థైరాయిడ్ గ్రంథి మీద ఒక గడ్డ ఏర్పడి, అది అపరిమితంగా పెరిగిపోవడమే థైరాయిడ్ క్యాన్సర్. చాలామందిలో వయసు పెరిగేకొద్దీ కనిపించే ఈ నాడ్యూల్స్ (కణుతులు) 95 శాతం వరకు క్యాన్సర్‌కు సంబంధించినవి కావు.



జెనెటిక్ మ్యూటేషన్, ఏవైనా కారణాల వల్ల ఎక్కువగా రేడియేషన్‌కు గురవడం, న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్‌కు బాగా దగ్గరలో ఉండటం, ఫ్యామిలీ హిస్టరీలో గాయిటర్ (థైరాయిడ్ గ్రంథి వాపు) సమస్య వంటి సమస్యలు థైరాయిడ్ క్యాన్సర్‌కు కొంతవరకు కారణం కావచ్చు. పురుషులలో కంటే మూడు రెట్లు ఎక్కువగా స్త్రీలలో కనిపించే ఈ క్యాన్సర్‌ను ముందుగా తెలుసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చు.

ఆసియా దేశాలలో స్త్రీలలో ఎక్కువగా కనిపించే ఈ క్యాన్సర్‌లో... పాపిలరీ థైరాయిడ్ క్యాన్సర్ అనేది ఒక రకం. ఈ తరహా క్యాన్సర్‌లో 80% వరకు ఇదే ఉంటుంది. ఫాలిక్యులార్ థైరాయిడ్ క్యాన్సర్, మెద్యులరీ థైరాయిడ్ క్యాన్సర్, ఎనాప్లాస్టిక్ థైరాయిడ్ క్యాన్సర్, థైరాయిడ్ లింఫోమా అనే ఐదు రకాలుగా వ్యక్తమవుతుంది.

మన దేశంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ తీరప్రాంతాల్లో నివసించేవారిలో పాపిలరీ క్యాన్సర్ ఎక్కువ. పిల్లలు రేడియేషన్‌కు ఎక్కువగా గురయితే ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువ.

మెడ భాగంలో గడ్డ కనిపించినా, గొంతులో మార్పు, బొంగురుపోయినట్లు ఉండటం, మింగడం కష్టంగా ఉండటం, మెడలోనూ, గొంతులో నొప్పి, శ్వాస కష్టంగా ఉండటం, లింఫ్ నాళాల్లో నొప్పి, వాపు లాంటి లక్షణాల్లో ఏదైనా కనిపించినప్పుడు అల్ట్రాసౌండ్ సహాయంతో చేసే నీడిల్ బయాప్సీ వంటి పరీక్షలు చేసి క్యాన్సర్ ఉన్నదా లేదా అని నిర్ధారణ చేస్తారు. ఇంకా అవసరాన్ని బట్టి న్యూక్లియర్ స్కాన్, సీటీ స్కాన్, ఎమ్మార్ఐ, థైరాయిడ్ ఇమేజింగ్ వంటి పరీక్షలు కూడా చేసి క్యాన్సర్ ఏ దశలో ఉంది, ఎంతవరకు వ్యాప్తి చెందింది అనే అంశాలు నిర్ధారణ చేసుకుని, చికిత్స మొదలుపెడతారు.

థైరాయిడ్ క్యాన్సర్ టైపు, స్టేజీలను బట్టి చికిత్స చేసే పద్ధతులు ఉంటాయి. అవసరాన్ని బట్టి గడ్డవరకే తీసివేయడం లేక మొత్తం థైరాయిడ్ గ్రంథిని తీసేయడం, రేడియో యాక్టివ్ అయోడిన్, హార్మోన్ ట్రీట్‌మెంట్ బయటి నుంచి రేడియేషన్ ఇవ్వడం వంటివి చేస్తారు. మెడ ముందు చిన్నవిగా ఉన్న థైరాయిడ్ గడ్డలను ఇప్పుడు కీహోల్ సర్జరీ ద్వారా కూడా తీసేయడం జరుగుతోంది. ఈ సర్జరీకి అనుభవజ్ఞులైన సర్జన్స్ చాల ముఖ్యం. లేదంటే మాట పడిపోవడం, గాలిపీల్చడం కష్టంగా ఉండటం, చుట్టూ ఉన్న నరాలు దెబ్బతినడం, పారాథైరాయిడ్ గ్రంథి దెబ్బతిని క్యాల్షియమ్ లెవల్స్ పడిపోవడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. బయటి నుంచి ఇచ్చే రేడియేషన్ థెరపీతోపాటు, రేడియో యాక్టివ్ అయోడిన్‌ను క్యాప్సూల్ రూపంలో లేదా లిక్విడ్ రూపంలో ఇస్తారు. సాధారణంగా ఈ క్యాన్సర్‌కు కీమోథెరపీని... ఇంకే చికిత్సలూ పనిచేయనప్పుడు ఇస్తారు.

శస్త్రచికిత్స తర్వాత థైరాయిడ్ హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీని జీవితాంతం వాడాలి.

సర్జరీ చేసి,చికిత్స ఇచ్చిన తర్వాత కూడా క్యాన్సర్ కణాలు ఎక్కడైనా మిగిలి ఉంటే తిరిగి శరీరంలో ఎక్కడైనా క్యాన్సర్ రావచ్చు. కాబట్టి ఎప్పటికప్పుడు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలి. చాలావరకు థైరాయిడ్ క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స చేస్తున్నప్పటికీ, చికిత్స ఎంతవరకు విజయవంతం అవుతుంది, తర్వాత వారి జీవితకాలం ఎంతవరకు ఉంటుంది అన్న విషయాలు ఈ కాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తించారు, ఏ రకమైన క్యాన్సర్, ఆ క్యాన్సర్ ప్రవర్తన తీరు వంటి అంశాల మీద ఆధారపడి ఉంటుంది. అయితే ఈ క్యాన్సర్ సర్జరీ సున్నితమైనది కాబట్టి అనుభవం ఉన్న సర్జన్, మంచి సదుపాయాలు ఉన్న హాస్పిటల్‌కు వెళ్తే, సర్జరీ తర్వాతి ఇబ్బందులు చాలావరకు తగ్గుతాయి.

రేడియేషన్‌కు, న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్‌కు దూరంగా ఉండటం ద్వారా కొంతవరకు ఈ క్యాన్సర్‌ను నివారించవచ్చు. కానీ ఇది ఎందుకు వస్తుందో ఖచ్చితమైన కారణాలు తెలియవు. కాబట్టి లక్షణాలు కనిపించగానే స్పందించడం ముఖ్యం.



డా. సీహెచ్. మోహన వంశీ
చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్,
ఒమెగా హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్ నంబరు 9849022121

క్లుప్తంగా...

మార్చి 5న ఏఈ అర్హత పరీక్ష

సాక్షి, హైదరాబాద్: వివిధ ప్రభుత్వ శాఖల్లో అసిస్టెంట్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఫిబ్రవరి 12వ తేదీన జరగాల్సిన అర్హత పరీక్షను వాయిదా వేస్తున్నట్లు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఆ రోజు గేట్ పరీక్షలు జరగనున్నట్లు అభ్యర్థులు విన్నవించడంతో పరీక్ష తేదీని వాయిదా వేయాలని కమిషన్ నిర్ణయించింది. మార్చి 5వ తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది.

టీచింగ్ సిబ్బందిని నేరుగా నియమించండి

ఆయుర్వేద వైద్య కళాశాలపై కేసులో సర్కార్‌కు హైకోర్టు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో టీచింగ్ పోస్టులను నేరుగా భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బోధనేతర సిబ్బందిని టీచింగ్ పోస్టుల్లో భర్తీ చేయడాన్ని ఆపాలని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆయుర్వేద వైద్య సర్వీసుల నిబంధనలను మారుస్తూ ఖాళీ పోస్టులను నేరుగా భర్తీ చేయకుండా..అంతర్గత బదిలీలు చేయడాన్ని ఆపాలని కోరుతూ వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ నీలిమాతో పాటు మరికొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దాదాపు 18 ఏళ్లుగా ఆయుర్వేద కళాశాలలో టీచింగ్ పోస్టులను నేరుగా భర్తీ చేయడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. వైద్యారోగ్య ముఖ్య కార్యదర్శితో పాటు మరో 17 మందిని ప్రతివాదులుగా చేర్చారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం..నాన్ టీచింగ్ కేడర్ ఉద్యోగులను టీచింగ్‌లో భర్తీ చేయడాన్ని తప్పుబట్టింది. ఈ బదిలీలకు సంబంధించిన ఆర్డర్‌ను సస్పెన్షన్‌లో పెట్టిన ధర్మాసనం..నేరుగా భర్తీ చేయాలని సూచించింది.

వైకల్యం శరీరానికే.. మనసుకు కాదు

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- పర్యాటక ప్రదేశాలను దివ్యాంగులు సందర్శించేలా ట్రి టూర్‌ను సిద్ధం చేసిన వసుంధర



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసిన వసుంధర

సాక్షి, హైదరాబాద్: భగవంతుడు శరీరానికే వైకల్యం ఇస్తాడు కానీ, మనసుకు కాదని ఎక్సైజ్‌శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. పర్యాటక ప్రదేశాలను దివ్యాంగులు సందర్శించేలా ట్రి టూర్ డాక్యుమెంటరీని సిద్ధం చేసిన కొప్పుల వసుంధరను మంత్రి కొనియాడారు. శనివారం వసుంధర మంత్రిని కలిసి ట్రి టూర్ గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ట్రి టూర్ రూపకల్పన చేసిన వసుంధరను ప్రశంసించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...దేశంలో దివ్యాంగుల కోసం ప్రతిరంగంలో అనుకూల వాతావరణం కల్పిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తూ తెలంగాణ మొదటి స్థానంలో ఉందని పేర్కొన్నారు. దివ్యాంగులు వైకల్యంతో మానసికంగా కుంగిపోకుండా ఉండేందుకు, రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో పర్యటించేందుకు దివ్యాంగులకు పర్యాటకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 'డీ హబ్' సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న ట్రి టూర్ కార్యక్రమానికి అన్ని విధాల సహకారాన్ని అందిస్తామని మంత్రి తెలిపారు.

నరేందర్ గొప్ప ఆదర్శవంతుడు...

సమాజంలో ఇంకా దివ్యాంగులను చిన్నచూపు చూస్తున్నారని...ఇలాంటి పరిస్థితు ల్లో ఉన్నత విద్యావంతుడైన దేవులపల్లి నరేందర్... దివ్యాంగురాలైన వసుంధరను వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశంసించారు. కుటుంబం, సమాజం ఎన్నో ఇబ్బందులు పెట్టినా ఈ అడుగు వేయడం గొప్ప విషయమన్నారు.

తెలంగాణ చరిత్రకు బోధన్ చరిత్ర ఒక నమూనా

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ చరిత్రకు బోధన్ చరిత్ర ఒక నమూనాలాంటిదని ఎక్సైజ్‌శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో ప్రముఖ పరిశోధకుడు సిద్ధ సాయిరెడ్డి రచించిన 'తరతరాల బోధన చరిత్ర' పుస్తకాన్ని శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2,600 సంవత్సరాల తెలంగాణ చరిత్రకు అద్దంపడుతూ బోధన్ ప్రత్యక్ష సాక్షిగా నిలిచిందన్నారు. తెలుగు సాహిత్యంలో నన్నయ కన్నా ముందే కావ్యాలు రాసిన పంప మహాకవి కూడా బోధన్ ప్రాంతానికి చెందినవారేనని గుర్తు చేశారు. బోధన్ ప్రాంతంలో జైన, బౌద్ధ, వైదిక, హిందూ మతాలతో పాటు ఇస్లాం ఇతర సంప్రదాయాలు అన్ని వెల్లివిరిసి సర్వమత సహనానికి, సకల మానవుల సహజీవన సౌందర్యానికి బోధన్ చరిత్ర ఆదర్శంగా నిలిచిందన్నారు. విశిష్టమైన చారిత్రక రచనను ప్రచురించిన భాషా సాంస్కృతిక శాఖను అభినందించారు. కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.

ఇది దరఖాస్తుల సమయం

- నిరుద్యోగుల్లో ప్రభుత్వ కొలువుల కోలాహలం
- వివిధ శాఖల్లో ఉద్యోగాలకు ఈ నెలంతా దరఖాస్తుల స్వీకరణ
- చివర్లో కంగారు పడొద్దంటున్న అధికారులు



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి నియామక సంస్థలు వరుసగా ప్రకటనలు జారీ చేయడంతో ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులంతా..వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే ముందుగా ఎంపిక చేసుకున్న పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు ఉపక్రమిస్తున్నారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ), తెలంగాణ స్టేట్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్‌ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బీ)లు పెద్ద సంఖ్యలో కొలువుల భర్తీకి ప్రకటనలు జారీ చేశాయి. దాదాపు 15 రకాల పోస్టులకు ప్రకటనలు విడుదల చేసిన నియామకసంస్థలు... ఈనెల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ చేపడుతున్నాయి. ఈ మేరకు ప్రారంభ, చివరి తేదీలను ఖరారు చేశాయి. కొన్ని పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ ఈపాటికే ప్రారంభం కాగా.. మరికొన్నింటికి అతి త్వరలో ఆన్‌లైన్‌లో మొదలుకానుంది. ఒకేసారి పెద్ద సంఖ్యలో ప్రకటనలు జారీ చేసి దరఖాస్తుల స్వీకరణ మొదలుపెట్టడంతో అభ్యర్థుల్లోనూ కొంత అయోమయం నెలకొంది. ఏయే పోస్టులకు సన్నద్ధం కావాలి? వేటికి దరఖాస్తు చేస్తే బాగుంటుంది? ఎందులో విజయవంతం అయ్యే అవకాశం ఉంది? అన్న ఆలోచనలో నిరుద్యోగ అభ్యర్థులు ఉన్నారు.

చివరిదాకా ఆగొద్దు...

టీఎస్‌పీఎస్సీ, టీఎస్‌ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బీలు దాదాపు 20 వేల ఉద్యోగాలకు ప్రకటనలు జారీ చేశాయి. ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన తేదీలు ప్రకటించాయి. ఒక్కో పోస్టుకు దరఖాస్తు గడువును కనిష్టంగా మూడు వారాల నుంచి నాలుగు వారాల సమయాన్ని కేటాయిస్తూ తేదీలను ఖరారు చేశాయి. అభ్యర్థుల సౌకర్యార్థం దరఖాస్తుకు గడువు ఎక్కువ రోజులే ఇచ్చినప్పటికీ ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే మేలని అధికారులు సూచిస్తున్నారు. ప్రక్రియ మొదలైన వారం రోజుల్లోనే దరఖాస్తు చేసుకుంటే ఆందోళన ఉండదని టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బి.జనార్దన్‌రెడ్డి ప్రత్యేకంగా సూచించారు. చివరి నిమిషంలో తత్తరపాటు లేకుండా ఉండేందుకు ముందుగానే పని ముగించుకోవాలని అన్నారు. గతంలో సాంకేతిక సమస్యలు, సర్వర్ సమస్యలు, ఇతరత్రా ఇబ్బందుల కారణంగా దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడటాన్ని గుర్తుచేస్తున్నారు. మరోవైపు ముందస్తు దరఖాస్తు వల్ల తొలి ప్రాధాన్యత ఇచ్చిన చోటే పరీక్ష సెంటర్ కేటాయించే అవకాశం ఉందని వెల్లడించారు.

వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ, చివరి తేదీలు ఇలా..

డిపార్ట్‌మెంట్/పోస్టు	దరఖాస్తు తేదీ	చివరి తేదీ
స్టాఫ్ నర్స్	25-01-23	15-02-23
ఎంఏయూడీ/అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్	20-01-23	11-02-23
ట్రాన్స్‌పోర్ట్/ఏఎంవీఐ	12-01-23	01-02-23
బీఐఈ, టీఈ/ లైబ్రేరియన్	21-01-23	10-02-23
గ్రూప్-2	18-01-23	16-02-23
అగ్రికల్చర్/ఏఓ	10-01-23	30-01-23
గ్రూప్-3	24-01-23	23-02-23
బీఐఈ, టీఈ/ ఫిజికల్ డైరెక్టర్	06-01-23	27-01-23
హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్	06-01-23	27-01-23
హార్టికల్చర్/ హెచ్‌ఓ	03-01-23	24-01-23
వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్	30-12-22	19-01-23
జూనియర్ లెక్చరర్స్	20-12-22	10-01-23
గ్రూప్-4	30-12-22	30-01-23

వెండి చీరను ఆవిష్కరించిన కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: సిరిసిల్ల నేత కళాకారుడు నల్లా విజయ్ మగ్గంపై నేసిన సువాసనలు వెదజల్లే వెండి చీరలను మంత్రి తారక రామారావు శనివారం ఆవిష్కరించారు. చీర తయారీకి దాదాపు నెలన్నర రోజుల సమయం పట్టిందని విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ఇప్పటివరకు విజయ్ నేసిన వస్త్ర ఉత్పత్తుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు అతని కళా నైపుణ్యాన్ని ప్రశంసించారు. తెలంగాణ నేతన్నల అనితర సాధ్యమైన, అద్భుతమైన ప్రతిభకు విజయ్ నిదర్శనమని, ఆయన సిరిసిల్లకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. విజయ్‌కు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు.



నల్లా విజయ్ మగ్గంపై నేసిన వెండి చీరను ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్

ఇక్కడ డిపాజిట్ల కంటే రుణాలు ఎక్కువ

- తెలంగాణలో బ్యాంకుల పనితీరు భేష్: కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి
- కేంద్ర పథకాలతో పేదల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం
- వివిధ వర్గాలకు బ్యాంకుల నుంచి విస్తృతంగా ఆర్థిక సాయం
- రాష్ట్ర ప్రభుత్వం త్వరగా రైతు రుణమాఫీ చేయాలని విజ్ఞప్తి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలోని బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయని.. డిపాజిట్ల కంటే ఎక్కువగా రుణాలు ఇవ్వడం మంచి పనితీరుకు నిదర్శమని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టాక బ్యాంకుల ప్రాధాన్యం బాగా పెరిగిందని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని కోఠి స్టేట్‌బ్యాంకులో రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో కిషన్‌రెడ్డి సమావేశమయ్యారు. కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలకు బ్యాంకులు లోన్లు ఎలా మంజూరు చేస్తున్నాయనే దానిపై సమీక్షించారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. దేశంలోని పేద ప్రజల్లో ఆత్మ విశ్వాసం పెంచేలా ప్రధాని మోదీ జన్‌ధన్‌ఖాతాలు తెరిపించారని, ఆ ఖాతాల వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలు దళారుల దోపిడీ లేకుండా నేరుగా అమలవుతున్నాయని కిషన్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయ రుణాలు 2020-21లో రూ.40,564 కోట్లు, 2021-22లో రూ.42,853 కోట్లు ఇచ్చారని.. 2022-23లో రూ.40,718 కోట్లు లక్ష్యంకాగా.. ఇప్పటివరకు 58.43 శాతం రుణాలు ఇచ్చారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా వ్యవసాయ రుణమాఫీ చేయాలని కోరారు.

ఇక్కడ బ్యాంకుల క్రెడిట్ రేషియో ఎక్కువ

రాష్ట్రంలోని అన్ని బ్యాంకుల్లో కలిపి రూ.6,32,834 కోట్ల డిపాజిట్లు ఉంటే.. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా డిపాజిట్ల కన్నా ఎక్కువగా రూ.7,25,568 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు. తెలంగాణ క్రెడిట్, డిపాజిట్‌రేషియో దేశంలోనే ఎక్కువగా 114.65 శాతంగా ఉందని తెలిపారు. ఇది బ్యాంకుల పనితీరుకు అద్దంపడుతోందని ప్రశంసించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల్లో రాష్ట్రంలోని అన్ని బ్యాంకులు ఆయా ప్రాధాన్య రంగాలకు రూ.84,143 కోట్ల రుణాలు ఇచ్చాయని.. అందులో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ.38,737 కోట్లు మంజూరు చేశాయని వివరించారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్‌జనరేషన్‌ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ), పీఎం స్వానిధి పథకాల కింద ఆయా వర్గాలకు బ్యాంకుల నుంచి గణనీయంగా ఆర్థిక సాయం అందినట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద బ్యాంకులు 62,516 గృహ నిర్మాణాలకు రుణాలు మంజూరు చేశాయని, లబ్ధిదారులు రూ.1,427.72 కోట్లు సబ్సిడీగా పొందారని చెప్పారు. కాగా.. రాష్ట్రంలో రుణమాఫీ కింద ఎంత మంది రైతులకు, ఎన్ని కోట్ల మేర లబ్ధి అందిందనే వివరాలను కిషన్‌రెడ్డి తెలుసుకున్నట్టు సమాచారం.

జేఎల్ నోటిఫికేషన్‌లో వయో పరిమితి పెంచండి

సాక్షి, హైదరాబాద్: జూనియర్ లెక్చరర్ (జేఎల్) నియామకపు నోటిఫికేషన్‌లో ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల కేటగిరీలకు వయో పరిమితి 52 ఏళ్లకు పెంచాలని తెలంగాణ (కాకతీయ) ప్రైవేటు కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంకేపల్లి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా జేఎల్ నోటిఫికేషన్ లేకపోవడంతో అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం చూస్తున్నారని, ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేద్దామంటే వయో పరిమితి దాటిపోవడంతో నోటిఫికేషన్ అర్హత సాధించలేకపోతున్నారని శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీన్ని గుర్తించి వయో పరిమితి పెంచాలని కోరారు.

నాగాలాండ్‌లో బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి

సాక్షి, హైదరాబాద్: నాగాలాండ్ రాష్ట్రంలో భారత్ రాష్ట్ర సమితి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని నాగాలాండ్ ఎన్సీపీ అధ్యక్షుడు, ఆ రాష్ట్ర మాజీ ఎమ్మెల్యే వై.సులంతుంగ్ హెచ్ లోథా వెల్లడించారు. ఆయన శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. నాగాలాండ్‌లో ఫిబ్రవరిలో జరగనున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరపున పోటీ చేసేందుకు సిద్ధమని వెల్లడించారు. 1980-81 మధ్య కాలంలో కోహిమా స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా, ఆల్ నాగాలాండ్ కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యుడిగా లోథా పనిచేశారు. ఎన్సీపీకి ప్రస్తుతం నాగాలాండ్ అధ్యక్షునిగా, నేషనల్ కిసాన్ సెల్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

కొత్త మెడికల్ కాలేజీలు | త్వరగా పూర్తి కావాలి

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- 13 డయాగ్నొస్టిక్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలి
- ఆసుపత్రులకు మందుల సరఫరాలో పరిమితి ఉండకూడదు
- వైద్య పరికరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలి
- ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష



వైద్యారోగ్య శాఖ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి హరీశ్‌రావు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న తొమ్మిది వైద్య కళాశాలల పనులను వేగవంతం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయం నుంచి నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్.హెచ్.ఎం), తెలంగాణ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ) అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్య కళాశాలల పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలన్నారు. గత ఏడాది 8 మెడికల్ కాలేజీలను ఒకేసారి ప్రారంభించి రికార్డు సృష్టించామని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కొత్తగా ఏర్పాటు చేయనున్న కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, జనగామ, నిర్మల్, భూపాలపల్లి, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లోని కాలేజీల్లో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ వైద్య మండలి బృందం పరిశీలనకు వచ్చేనాటికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలన్నారు.

మాతా, శిశు కేంద్రాలను త్వరగా పూర్తి చేయాలి..

నిర్మాణంలో ఉన్న మాతా, శిశు సంరక్షణ కేంద్రాలను త్వరగా పూర్తి చేయాలని మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. నిమ్స్, గాంధీ ఆసుపత్రుల ఆవరణల్లో నిర్మిస్తున్న మాతా, శిశు కేంద్రాలను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే వివిధ జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేయనున్న 13 తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్లను వీలైనంత వేగంగా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చురీల పనులు, 12 సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్‌ల పనులను కూడా మంత్రి సమీక్షించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల సమీపంలో తొమ్మిది క్రిటికల్ కేర్ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యం అందించేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కాగా, అన్ని ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. మందుల సరఫరాలో ఎలాంటి నియంత్రణ ఉండవద్దని, అవసరమైన మేరకు మందులను ఆయా ఆసుపత్రులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహించి, 24 గంటల్లోగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. ఆసుపత్రుల్లో వైద్య పరికరాలు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చూసుకోవడం సూపరింటెండెంట్ల బాధ్యత అని స్పష్టంచేశారు. ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తూ వైద్య పరికరాలు సమకూర్చుతోందని, ఈ నేపథ్యంలో అవి ప్రజలకు పూర్తిస్థాయిలో సద్వినియోగపడేలా చూడాలని చెప్పారు. ఈ సమీక్షలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేత మహంతి, టి.ఎస్.ఎం.ఎస్.ఐ.డి.సి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, డి.ఎం.ఇ. రమేశ్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల | నిర్మాణాలకు టెండర్లు ఖరారు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణాల ప్రక్రియ మరో అడుగు ముందుకు పడింది. ఈ ఆస్పత్రుల నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. ఎల్‌బీనగర్, అల్వాల్, సనత్‌నగర్‌లో నిర్మించే మూడు ఆస్పత్రులకు నిర్మాణ సంస్థలను ఎంపిక చేసింది. ఈ మూడు ఆస్పత్రుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.2,679 కోట్లు అంచనా వేసింది. ఈమేరకు టెండర్లు పిలవగా....రూ.2,004 కోట్లతో నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు కాంట్రాక్టు సంస్థలు ధరలు ప్రకటించాయి. అత్యంత తక్కువ ధరలు ప్రకటించిన సంస్థలకు ప్రభుత్వం నిర్మాణ బాధ్యతలు అప్పగించనుంది.

ప్రాజెక్టు	ప్రభుత్వ అంచనా	కాంట్రాక్టు సంస్థ	నిర్మాణ వ్యయం
టీఐఎంఎస్ ఎల్‌బీనగర్, రంగారెడ్డి జిల్లా	900.00 కోట్లు	లార్సన్ అండ్ టుబ్రో లిమిటెడ్	668 కోట్లు
టీఐఎంఎస్ సనత్‌నగర్, హైదరాబాద్ జిల్లా	882.00 కోట్లు	మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా	667 కోట్లు
టీఐఎంఎస్ అల్వాల్, మేడ్చల్ జిల్లా	897.00 కోట్లు	డీఈసీ ఇన్‌ఫ్రా	669 కోట్లు

'సెట్' కన్వీనర్లను ఖరారు చేసిన టీఎస్‌సీహెచ్‌ఈ!

- ఎంసెట్ నిర్వహణ బాధ్యత జేఎన్‌టీయూకు... కన్వీనర్‌గా బి.డీన్‌కుమార్
- మొత్తం ఏడు సెట్‌లకు కన్వీనర్ల ఎంపిక పూర్తి

సాక్షి, హైదరాబాద్: వచ్చే విద్యా సంవత్సరం (2023-24)లో వృత్తి విద్యా కోర్సుల్లో అడ్మిషన్లకు సంబంధించి నిర్వహించే సాధారణ ప్రవేశ పరీక్ష (సెట్)ల నిర్వహణ బాధ్యతలు, కన్వీనర్ల ఎంపిక ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి పూర్తి చేసింది. ప్రధానంగా ఏడు రకాల సెట్లకు సంబంధించి యూనివర్సిటీలు, కన్వీనర్ల ఎంపికపై తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వివిధ విశ్వవిద్యాలయాల వీసీలతో సమావేశం నిర్వహించారు. టీఎస్‌ఎంసెట్‌ను జేఎన్టీయూ నిర్వహించనుండగా...కన్వీనర్‌గా ప్రొఫెసర్ బి.డీన్‌కుమార్ నియమితులయ్యారు.

వీటితో పాటు మరో ఆరు సెట్లకు కన్వీనర్ల జాబితాను టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు ప్రకటించారు.


సెట్-23	యూనివర్సిటీ	కన్వీనర్
టీఎస్ ఎంసెట్	జేఎన్‌టీయూహెచ్	బి.డీన్‌కుమార్
టీఎస్ పీజీఈసెట్	జేఎన్‌టీయూహెచ్	బి.రవీందర్‌రెడ్డి
టీఎస్‌ఐసెట్	కేయూ	పి.వరలక్ష్మి
టీఎస్‌ఈసెట్	ఓయూ	శ్రీరాం వెంకటేశ్
టీఎస్‌లాసెట్, పీజీఎల్‌సెట్	ఓయూ	బి.విజయలక్ష్మి
టీఎస్ ఎడ్‌సెట్	ఎంజీయూ	ఎ.రామకృష్ణ
టీఎస్ పీఈసెట్	శాతవాహన	రాజేశ్ కుమార్



అంతర్జాతీయ విపణిలోకి మహిళా స్టార్టప్‌లు

గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాలకు వి హబ్ కార్యకలాపాల విస్తరణ

- ఇప్పటివరకు 914 స్టార్టప్‌లకు వి హబ్ ఊతం
- స్టార్టప్‌ల ప్రోత్సాహానికి రూ.82 కోట్లకు పైగా నిధుల సేకరణ
- నిత్యావసర వస్తువులు, ప్రాసెసింగ్ రంగంలో మహిళా స్టార్టప్‌ల ముందంజ



సాక్షి, హైదరాబాద్: మహిళలను వాణిజ్యవేత్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా నాలుగున్నరేళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వి హబ్ (వుమెన్ ఎంట్రప్రెన్యూర్స్ హబ్) అటు గ్రామీణ, ఇటు అంతర్జాతీయ స్థాయికి కార్యకలాపాలు విస్తరించేలా ద్విముఖ వ్యూహానికి పదును పెడుతోంది. వి హబ్‌లో పురుడు పోసుకుంటున్న మహిళల సారథ్యంలోని స్టార్టప్‌లు అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకునేలా ఓ వైపు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. మరోవైపు గ్రామీణ ప్రాంతాలకు కార్యకలాపాలు విస్తరించేందుకు అవసరమైన ప్రణాళికలను వి హబ్ సిద్ధం చేస్తోంది. ఆర్థిక, సామాజిక అడ్డంకులను అధిగమించి మహిళలు వాణిజ్యవేత్తలుగా రాణించేందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందించేందుకు చేయూతను అందిస్తోంది. తమ వద్ద ఉన్న వినూత్న ఆలోచనలు, పరిష్కారాలకు వాణిజ్య రూపం ఇచ్చేందుకు పడుతున్న ఇబ్బందులను మహిళలు అధిగమించేందుకు అవసరమైన సాయాన్ని వి హబ్ వివిధ రూపాల్లో అందిస్తోంది.

మహిళల సారథ్యంలోని స్టార్టప్‌లు

మహిళల్లో దాగి ఉన్న వినూత్న ఆలోచనలు, సంక్లిష్ట సమస్యలకు సులభ పరిష్కారం చూపుతూ స్టార్టప్‌ల ద్వారా వాణిజ్యరూపంలో ఊతమిచ్చేందుకు 2018 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం వి హబ్ ఏర్పాటు చేసింది. వి హబ్‌లో ప్రస్తుతం మహిళల సారథ్యంలోని 84 స్టార్టప్‌లు ఇంక్యుబేట్ అవుతుండగా, వి హబ్ ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు 914 మహిళా స్టార్టప్‌లు ఇక్కడ ఏర్పాటయ్యాయి. వి హబ్‌లో ఇంక్యుబేట్ అవుతున్న స్టార్టప్‌లలో ఎక్కువగా నిత్యావసర వస్తువులు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందినవి కాగా, 25 శాతం చేనేత, వస్త్ర, దుస్తుల తయారీ పరిశ్రమ రంగాలు, 13 శాతం ఆరోగ్య, లైఫ్‌సైన్సెస్ రంగాలు కాగా మిగతావి ఇతర రంగాలకు చెందినవి. స్టార్టప్‌లు తమ ఆలోచనలకు పదును పెట్టుకునేందుకు అవసరమైన సాయంతో పాటు సాంకేతిక సాయం అందించే మెంటార్లను (మార్గదర్శకులు) కూడా వి హబ్ ఏర్పాటు చేస్తోంది. ఇప్పటి వరకు బ్యాంకు లింకేజీలు, ఈక్విటీ ఫండింగ్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ తదితరాల ద్వారా మహిళా స్టార్టప్‌లకు వి హబ్ రూ.83 కోట్ల మేర నిధులు సమకూర్చింది.

అటు వరల్డ్ ట్రేడ్ సెంటర్‌తో ఒప్పందం ఇటు మారుమూల ప్రాంతాల్లో విస్తరణ

మహిళా స్టార్టప్‌లు అంతర్జాతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడం ద్వారా మెరుగైన వాణిజ్య అవకాశాలను పొందేందుకు వీలుగా వి హబ్ ఇటీవల వరల్డ్ ట్రేడ్ సెంటర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. పలు అంతర్జాతీయ కంపెనీలతోనూ మహిళా స్టార్టప్‌లు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇక హైదరాబాద్‌కే కార్యకలాపాలను పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంతాలపైనా వి హబ్ దృష్టి సారించనుంది. సిరిసిల్ల, కరీంనగర్, నల్లగొండ, నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మంతో పాటు కొన్ని గిరిజన ప్రాంతాల్లోనూ స్టార్టప్ సంస్కృతిపై అవగాహన కల్పించాలని వి హబ్ నిర్ణయించింది.

మహిళా ఎంట్రప్రెన్యూర్ల కోసం



రాష్ట్రంలో మహిళల సారథ్యంలోని స్టార్టప్‌లను ప్రోత్సహించడం ద్వారా మహిళా వాణిజ్యవేత్తలను తీర్చిదిద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. వినూత్న ఆలోచనలు కలిగిన మహిళలను గుర్తించడం, వారి ఆలోచనలకు స్టార్టప్‌ల ద్వారా వాణిజ్య రూపం ఇవ్వడం, వారికి అవసరమైన పెట్టుబడి, సాంకేతిక, వాణిజ్య సల హాలు, మార్గదర్శనం ఇవ్వడంలో వి హబ్ కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ స్టార్టప్‌లు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

– దీప్తి రావుల, సీఈఓ, వి హబ్

గతంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని.. ఇప్పుడు వాణిజ్యవేత్తను

గతంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసిన నేను వి హబ్ ప్రోత్సాహంతో వాణిజ్యవేత్తగా మారాను. స్టార్టప్ ద్వారా బిజినెస్ ప్రారంభించేందుకు అవసరమైన డాక్యుమెంట్లు, బిజినెస్ ఐడియాలు, మార్కెటింగ్ నెట్‌వర్క్ తదితరాల్లో ఇక్కడ మార్గదర్శకత్వం లభించింది. ప్రస్తుతం కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మెషీన్ల వ్యాపారం చేస్తున్నా. ఎంబ్రాయిడరీ స్టూడియో నుంచి మొదలైన నా ఆలోచన ప్రస్తుతం ఎంబ్రాయిడరీ మెషీన్ల దాకా విస్తరించింది. ప్రస్తుతం రూ.1.2 కోట్ల వార్షిక టర్నోవర్‌తో నా వ్యాపారం సాగుతోంది.

– భవ్య గుమ్మడి

ఉద్యోగులు కేసీఆర్‌కు ఆత్మ బంధువులు: ఎమ్మెల్సీ కవిత



నాంపల్లి (హైదరాబాద్): తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల త్యాగం మరువలేనిదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి ఉన్నది పేగు బంధమన్నారు. పథకాలు విజయవంతం కావడానికి ఉద్యోగులే కారణమని తెలిపారు. కేసీఆర్ మెషీన్ గన్ అయితే అందులో బుల్లెట్ లాంటి వారు ఉద్యోగులని చెప్పారు. నాంపల్లిలోని గృహకల్ప భవన సముదాయంలో శనివారం జరిగిన టీఎన్జీఓ హైదరాబాదు జిల్లా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సభలో కవిత పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఉద్యోగులను కేసీఆర్ తొత్తులని బండి సంజయ్ వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉద్యోగులకు కేసీఆర్‌కు తొత్తులు కాదని ఆత్మబంధువులని చెప్పారు. కేంద్రంలో 13 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే భర్తీ చేయడం చేతకాని బీజేపీ నేతలు బీఆర్‌ఎస్‌పై విమర్శలు చేయడం బాధకరం అన్నారు. నేడు తెలంగాణలో 1.20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, మాజీ అధ్యక్షుడు కె.స్వామిగౌడ్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, టీఎన్జీఓ కేంద్ర సంఘం నేతలు రాయకంటి ప్రతాప్, కస్తూరి వెంకటేశ్వర్లు, రామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సభానంతరం వివిధ రంగాల ప్రముఖులకు జ్ఞాపికలను అందజేశారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



యాదవ/కట్నం ప్రసక్తి లేదు/M.Tech/ Govt.Asst.ఇంజినీర్/RWS/65,000/-PM/ 5'11" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-10033]

విశ్వబ్రాహ్మణ్/ B.Tech /Govt.JPA/ జేసీఓ / 45,000/-PM/5'9" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-10033]

క్రిస్టియన్ మాదిగ/ M.Tech / C.Govt. సైంటిస్ట్ /ISRO / 85,000/-PM / "6" ఎత్తు / 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-10033]

బెస్త, గంగపుత్ర, అగ్నికుల క్షత్రియ/ B.Tech / Govt.ఇన్‌స్పెక్టర్ /కస్టమ్స్ Dept/ 70,000/-PM/"6"ఎత్తు 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. 9908222406 [HA-10033]

SC హిందు మాదిగ / కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/C.Govt.Asst.మేనేజర్/యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా /75,000/-PM/5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph:9966760501 [HA-10033]

క్రిస్టియన్ మాల/46 సం॥/ విడోయర్/ఇంజినీర్/ ఇద్దరు పిల్లలు, ఎలాంటి బాదరబందీలేని వధువు కావలెను. Ph: 8985285497 [HA-10036]

కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/మొదటి మరియు రెండవ, వయస్సుతో సంబంధంలేదు. 100% గ్యారంటీగా సంబంధం కుదుర్చబడును. Ph: 8317552065 [HA-10036]

Brahmin/ 34/5'6"/ పురోహితం/ Well Settled వరుడునకు వధువు కావలెను. కట్నం అవసరం లేదు. Ph: 8688860224 [HA-46782]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తిలేదు/ B.Tech, NIT/ SWE/ 1 Lakh PM/ సొంత ఇల్లు & కారు/4'5" ఎత్తు/ 27 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 8919759359 [HA-13160]

SC మాల/కట్నం ప్రసక్తిలేదు/ B.Tech/ C. Govt. గెజిటెడ్ ఆఫీసర్/ 80,000/-pm/ 6' ఎత్తు/ 31 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13160]

నాయిబ్రాహ్మణ/B.Tech/ C. Govt. J.T.O / BSNL/ 62,000/-pm/ 5'10" ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9581317506 [HA-13160]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తిలేదు/ 28/5'9"/ M.Tech/ C. Govt. Asst. Exq. ఇంజినీర్/ONGC/ 1 Lakh pm అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13160]

యాదవ/M.Tech, IT/ C. Govt. Sr. ఇంజినీర్/ రైల్వే/80,000/-pm/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. Ph: 9515755529 [HA-13160]

రెడ్డి/25y /5'7' / 20LPA & 29y/ 5'9"/15LPA/ రెండోపెళ్ళి / 35y/5'10"/ 26/LPA & 43/5'8"/ Govt/18LPA/ "మా సేవ". PH/WA: 9346333580 [HA-13162]

2వ పెళ్లి/37yr/Govt. ఎంప్లాయ్, 2,00,000/- (pm)/ కుల పట్టింపు లేదు బాగా స్థిరపడిన అందమైన వరుడికి వధువు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7386550413 [H-792692]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/MBA/UK/Business-Hyd/ Handsome Boy/1994 /5'11" / 250Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Business/B.Tech/MBA/Very Handsome Boy/1995/6'Feet/ 100Cr /3L/M/ Rental income Hyd. * Cont: K.C. Reddy Ph: 9849321309/9347807015

Reddy/ Business/B.Tech/1990/6'/ 1000Cr/Handsome Boy.* Cont : K.C. Reddy-Mar-Bureau-B.Hills-Hyd. Ph:9849321309/9347807015

Reddy/MBBS/MD / 1995/5'10" /300Cr. * 1994/5'9"/ 50Cr. *1994/5'9"/ 75Cr. * USA Doct - 1989/5'9". *1992/5'11". * 1988/6'. * Cont:K.C. Reddy- Hyd. Ph:9849321309

Reddy/B.Tech/IIT/MS/USA/230K/ Rich Family/1994/5'7"/ *IIT/Job India/ 1992/5'9"/25L/yr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015

Reddy/Business / Good Industry/ B.Tech /1997/5'11"/Very Handsome Boy/ 75Cr * Cont : K.C. Reddy- Hyd. Ph: 9849321309 /9347807015

Reddy/USA-Citizen/BS/Business/Own Company / 1995 / 5'10" /Very Handsome Boy/70Cr/200K. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/Divorcee/B.Tech/MBA/Job & Business / Fair / 1994 / 5'10"/200Cr. * Cont : K.C. Reddy - B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/B.Tech/MS/H1/ USA/1991/5'11" /140K /200Cr. *1989/ 5'7"/100K/100Cr.*Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/Job-Hyd-24L /Yr/100Cr/Father-Burocrat. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr.Cont: K.C.Reddy.Ph: 9849321309

Reddy/B.Tech/ MS/ USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1996/5'9"/100Cr. *1990/ 5'8" /160K/100Cr. *1996/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ MBA/Most Beautiful/(Father Burocrat)/1995/5'5"/70Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech / 1994 / 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C.Reddy-Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Divorcee/BDS-Doc / USA/ 1995 / 5'5" / 8Cr/Needs USA alliance & Well Settled. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/BE/(NIT)/MBA/Most Beautiful /1996/5'9"/10Cr.* Need Good Alliance India or Abroad. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/Most Beautiful/Rich. *LLM/1995/5'3"/150Cr.*MS/1996/5'9"/ 100 Cr. *BBA/1997/5'4"/100Cr. *1994/ 5'6"/ 100Cr. *1995/5'8"/100Cr * 9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995 / 5'2"/ 50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309 [D-428]

36 సం॥ల బిజినెస్ మ్యాన్‌కి, సెకండ్ మ్యారేజ్, కుల, ప్రసక్తిలేని వరుడుకి సెకండ్ మ్యారేజ్ విడో, పిల్లలు ఉన్న సం॥ ది॥. No డౌరీ, Hyd. Ph: 7396730091 [H-776389]

25y - 45y, మున్నూరు కాపు, MNC, Software, Degree వరులు కలరు. (బంధువులు) వారికి తగిన వధువులు కావలెను. No Brokers Urgent. Ph: 7993640784 / 8978040784 [H-776389]

కాపు/33yrs/5'7"/ ఇంటర్/ సొంత వ్యాపారం, బ్రాహ్మణ/36yrs/5'9"/B.Ed/ లెక్చరర్, వెల్‌సెటిల్డ్ అయిన వరులకు అందమైన వధువులు కావలెను. Ph: 8500427582 [H-776389]

Cate No Bar/ 1st మ్యారేజ్/ 39/5'7"/ MCA/ Pvt. Job/ Hyd. 35,000/- / 1 Cr ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. Call / Whatsapp: 9550216901 [H-787475]

2వ పెళ్లి/ కులపట్టింపు లేదు, 45 yrs/PG/Govt/ ఆఫీసర్ 3 లక్షలు (pm) పిల్లలు లేని తెల్లని అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7396213324 [H-792953]

కులపట్టింపు లేదు/ఆర్యవైశ్య /31/ 5'6"/PG/ 70 వేలు, 1CR ఆస్తి గల వరునకు చదువుకున్న వధువు కావలెను త్వరగా చేయలనుకున్న వారు సంప్ర: 8639798537 [H-792953]

40 years, MBA, Padmashali CNB, 2nd Match, 30 Lakhs PA, Business3 Crore Property-Seeks Suitable Bride. Contact:9849046331 [HA-10036]

Political- Software-Business man, 56, OC wants tall Business life Partner Lady, 6360474663, Widow Ok. [HA-46751]

2nd Marriage / Sunni Muslim/39/5'8"/ Andhra (Vijayawada) 93K PM, Working in Hyd-No Children Looking for Marriage Proposal Send Bio-Data & Photo to marriage_heaven@hotmail.com [H-792953]

★

ఆర్యవైశ్య వరుడు RMP డాక్టర్ వరునికి వధువు కావలెను కుల పట్టింపు లేదు మరియు రెండో పెండ్లి వారు కూడా సంప్రదించండి. డైరెక్టుగా సంప్ర॥ 8790197318 [Y-753133]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 29, 5' 11", Sr Analyst, 115 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 27, 5' 10", IT Cloud Architect, 20 Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE BITS, 28, 5' 10" SWE, 120 K Pounds, 6 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 31, 5' 7", Accenture, 29 L P/A, 5 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, 23, 5' 4", Doctor, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, MTech IIIT, 26, 5' 3", SWE, 25 L P/A. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 4", SWE, 200 K, 2 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 28, 5' 2", Sr Consultant, 90,000 P/M, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Australia, BE, MS, 28, 5' 8", Analyst, 90 K, 5 Crores.Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 27, 6' 2", Associate, 15 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 11", PG Doctor, Rich, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce BE, MS, 33, 5' 10", SWE, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 25, 5' 4", SWE, 50 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 5", Business Analyst, 95 K, 25 Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 28, 5' 3", Doctor, Rich, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి DivorceMS, 31, 5' 7", Manager, 200 K, 5 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 98480118

LETTER

FC/ BC/ గౌడ్ 44, FAIR/5'7"/M.B.A బిల్డర్, 3Crore/ అందమైన వరునికి any GOVT EMPLOYEE 1 st or 2nd FAIR వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర॥ సెల్ 9182357173 [K- 1141927]

■ పద్మశాలి 43 సం॥ 5'5" డైవర్సీ 15 వేలు (PM) ఎలాంటి స్థిర, చరాస్తులు లేవు. ఇల్లరికమైనా సరే, నో బ్రోకర్స్ డైరెక్ట్ వాట్సప్ ✆ 63048 30615 [O-771579]

అన్ని కులాల అమ్మాయి కావలెను. కోమట్ల అబ్బాయి 34 నల్లగొండ ప్రైవేట్ లెక్చరర్ 20 వేలు,వ్యవసాయం,ఆస్తి 35 లక్షలు M.Sc, B.Ed TTC నల్లగొండ. 9121325068, నో బ్రోకర్స్. [Y-772723]

★★

BC/65+Y/Rtd.Govt.పెన్షనర్/Pm.50వేలు, వెల్ సెటిల్డ్ వారికి, కులప్రసక్తిలేని 50Y పైబడిన సాంప్రదాయ లైఫ్ పార్టనర్ (వధువు) కావలెను. కాంటాక్ట్ : 8886339797 [S-1182412]

క్షత్రియ రాజులు, గవర్నమెంట్ ఉద్యోగం, సొంత ఇళ్ళు, 48 సం॥, 2వ పెళ్ళి వెల్ సెటిల్డ్ వరునకు కులప్రసక్తి లేని వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర॥ 9573428169. [B-786713]

2nd మ్యారేజ్, అగ్రకులము, 64Y, కోల్ బిజినెస్ గల వరునకు ఏ బాదర బందీ లేని ఆరోగ్యము, ఆర్థిక స్తోమత గల వధువు కావలెను. స్వయంగా సంప్రదించండి. VJA. 95055 78732. [B-1197884]

వరుడు కావలెను



వడ్డెర/MA/Govt.గ్రూప్–I ఆఫీసర్/ ICDS / 70,000/-PM / 5'4' ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph : 9966760501 [HA-10033]

రెండోపెళ్లి/కుల పట్టింపు లేదు/54y/ 5'3"/ Govt/1LPm/2 కోట్లు & 45y/5'3"Govt/80 వేలు/ఒక కోటి & 36y/5'4"/50వేలు/70 లక్షలు/"మా సేవ". PH/WA: 9346333580 [HA-13162]

గౌడ/50 లక్షల ఆస్తి/M.Sc/Govt. Jr. Asst/ఫారెస్ట్ Dept/40,000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-10033]

కాపు, నాయుడు, బలిజ/24y/5'3"/17 లక్షలు & 28y/5'2"/ 28 లక్షలు/రెండవ పెళ్లి/ 33y/5'4"/75 లక్షలు & 44y/5'1"/Govt/50 లక్షలు/"మా సేవ". PH/WA: 9346333580 [HA-13162]

SC హిందు మాల/B.Tech/Govt.సబ్ ఇంజినీర్ / ఎలక్ట్రికల్ Dept/65,000/-PM/ 5'5" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618007652 [HA-10033]

రజక/ M.SC / C.Govt. స్టెనోగ్రాఫర్/ రైల్వేస్ / 46,000/-PM / 5'5"ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-10033]

క్రిస్టియన్ మాల/B.Tech/IIT/C.Govt. సైంటిస్ట్/DRDO/60,000/PM/5'6"ఎత్తు /26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-10033]

మాల/22y/5'2"/15 లక్షలు & 26y/5'1"/ 25 లక్షలు/మాదిగ/ 26y/5'3"/33 లక్షలు & 32y / 5'4" /Govt /45 లక్షలు/ "మా సేవ". PH/WA: 9346333580 [HA-13162]

చౌదరి/ విడో/60Y/ తెల్లనిచాయ/పెన్షనర్/ సొంతఇల్లు గల పిల్లలులేని ఒంటరి వధువుకు మంచి వరుడు కావలెను. Ph: 9177883844 [H-793252]

కమ్మనాయుడు/ విడో/58/ తక్కువ చదువు/ సొంత వ్యాపారం/ రెండు చిన్న ఇళ్ళు/ మంచి మనస్సుగల ఒంటరి వధువుకు మంచి వ్యక్తిత్వం గల వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8297484478 [H-793252]

OC/50y/విడో/ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్/Own Cement Factory/18 acr Lands/ 18 Lac income/ కోట్ల ప్రాపర్టీ గల వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7416718458 [H-793252]

రెడ్డి/విడో/ 59y/ డిగ్రీ/ ప్రభుత్వ రిటైర్డ్/ 3 ఇళ్ళుగల ఒంటరి వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను Ph: 9154778755 [H-793252]

యాదవ/విడో/ 51y/ సొంత ఇల్లు/ 5 ఎకరాల పొలం/ సొంత బిజినెస్ గల వధువుకి కుల, ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9121433952 [H-793252]

BC/ 39/ 5'3"/ డిగ్రీ/ బిజినెస్/ సొంత ఫ్యాక్టరీ కలిగి 5L PM, బాగా స్థిరపడిన బాదరబందీలేని ఏకైక విడో వధువుకు వరుడు కావలెను. Ph: 9573943211, 9346929647 [HA-10036]

రెడ్డి/2nd మ్యారేజ్/ కుల, ఆస్తి ప్రసక్తిలేదు/A:30 / డిగ్రీ గల అందమైన వధువుకు మంచి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 9100717575 [HA-10036]

SC మాదిగ/ఏకైక కుమార్తె/B.Tech/ C. Govt. బ్యాంక్ క్లర్క్/SBI/ 40,000/-pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 7032058965 [HA-13160]

వడ్డెర/B.Tech/ గ్రూప్–2 ఆఫీసర్/Sr. అకౌంటెంట్/60,000/-pm/ 5'3" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-13160]

క్రిస్టియన్ మాల/M.Sc/ Govt. Asst. మేనేజర్/SBI/ 5'4" ఎత్తు/ 34 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8790016395 [HA-13160]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/ 25/5'4"/B.Tech/ Govt. A.E/ ఇరిగేషన్ Dept./ 50,000/- pm/ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13160]

రెడ్డి/విడో/45 సం॥/5'6"/ హైదరాబాద్/ సొంత బిజినెస్/ కోట్ల ఆస్తి గల అందమైన పిల్లలు లేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. వాట్సప్: 9030129988 [HA-13160]

కమ్మ /40Yr/ కులపట్టింపులేదు/ఫెయిర్/Govt ఎంప్లాయ్ 1Lac (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ. సొంత బిజినెస్ & 4 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok) సంప్ర: 9492081545 [H-792692]

2వ పెళ్లి /36Yr/Govt ఎంప్లాయ్/ 2,50,000/- (PM) కుల ప్రసక్తి లేదు బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK), సంప్ర: 9502046384 [H-792692]

No Caste Bar/ 1వ, 2వ, 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం Ok. త్వరగా చేసుకునే వారికోసం మాత్రమే, Ph:W: 7794960803 [H-776389]

రెడ్డి/విడో/38 సం॥/5'3" ఎత్తు/ సొంత ఇల్లు, 20 ఎకరాలు పొలం స్థిరాస్తి కలిగిన, పిల్లలులేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. ఆస్తి, కులం పట్టింపులేదు. వాట్సప్: 9441145961 [H-776389]

రెండవ పెళ్ళి/విడో/59y/ Fair/ ఆంధ్ర/Hyd లో Own House (Rents), Lands/ Well Settled పిల్లలులేని ఏ బాదరబందీలేని ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 8519803423 [H-787475]

కుల పట్టింపులేదు/డైవర్సీ/41y/ Govt. Job/ Economics & Statistic Dept/ 1 L pm/ Own House/ 30 ఎ॥ తోటలు/ కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. Ph: 8125551246 [H-787475]

చౌదరి/విడో/48y/ C. Govt. Job/ VRS/ 50,000/- pm/ Hyd లో Own హౌస్, ఆంధ్రాలో తోటలు & Business/ 3 L pm/ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. (ఇల్లరికం/ పిల్లలున్నా Ok). Ph: 9052603925 [H-787475]

2వ పెళ్ళి. కులపట్టింపులేదు/35 yrs/M.Sc, B.Ed/ Govt టీచర్/ 1Lac (PM), పిల్లలు లేని తెల్లని అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను+ పిల్లలు ఉన్న Ok సంప్ర: 7396213324 [H-792953]

బ్రాహ్మణ/30/5'2"/B.Com. & 34/5'2"/ ఇంటర్. *35/5'3"/B.Tech *36/5'4"/ఇంటర్. *38/ 5'4"/ డిగ్రీ వధువులకు జాబ్/బిజినెస్/ పురోహితం వరులు కావలెను. వాట్సాప్: 7893005879 [HA-13161]

ఆర్యవైశ్య / పద్మశాలి / రెడ్డి 25 సం॥ / 5.4' సొంత ఇల్లు, డిగ్రీ, కిరాణాషాపు, టీచర్స్ 30 లక్షల ఆస్తి, అలాగే 2వ పెళ్ళికి తగిన వరుడు ఇల్లరికం కావలెను. Ph: 8121112471. [A-236]

వెలమ కులపట్టింపులేదు. 45, R & B Dept /సివిల్ ఇంజనీర్ / విడో పిల్లలు లేరు 17ఎకరాల భూమి గల వధువుకి వరుడు కావలెను. 9177869039 [G-6095]

Wanted Bride Grome for P.G. Medico/ 27 Years/ 5'.4", Fair/ ONLY Daughter of A Special Chief Secretary. Preferably decent family Dalith / Tamil / Telugu Civil Servant/ P.G. Doctor or well Established Industrialist/ Business Man with IIT/IIM Background. 9701735718/9959225451. [T-361]

★★

SC మాల క్రిస్టియన్ వయస్సు 30 సం॥లు, H: 5'4", M.Tech. గవర్నమెంట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వధువుకి వరుడు Govt. ఎంప్లాయ్‌కాని సాఫ్ట్‌వేర్‌కానికావలెను. డైరెక్ట్ Ph : 77949 11019 [R-1155644]

కుల పట్టింపు లేదు/58Y/Widow/ ఆంధ్ర Gv.t/R.T.D/Own House/Rents/ పిల్లలు లేరు.ఎలాంటి బాదర బంధీలేని వధువుకు వరుడు కావలెను. సంప్ర: 83096 75570. [T-1736]

వేదికలు



సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. శ్రీ బాలాజీ దుర్గ మ్యారేజ్ బ్యూరో. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. Ph: 9885144375 [A-787475]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13158]

శ్రీ. ఆర్యవైశ్య /1st/2ndలేటు వధూ/ వరుల వివాహ సంబంధముల ఫాస్ట్ సెటిల్‌మెంటుకై వెంటనే ఫోటో, బయోడేటా పంపండి. సంప్ర : జి. సుప్రజా గుప్తా: "మా సేవ". PH/WA: 9493163996 [HA-13162]

1వ/2వ/లేట్/ పెన్షనర్స్ స్త్రీలకు మరియు పురుషులకు కులపట్టింపు లేని అన్నికులాల వారికి వ॥ 21-80 సం॥ పెళ్లి సంబంధాలు చూడబడును. సంప్ర: 7330860610 [H-792692]

2వ పెళ్ళి/ సంబంధాలు మాత్రమే అన్ని కులాలకు వయస్సుతో నిమిత్తం లేకుండా మంచిపేరు, సంప్రాదాయ పద్ధతి మరియు ఇల్లరికం సంబంధాలు కలవు సంప్ర: 9346631045 [H-792953]

BRAHMIN పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

KAPU పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Nikhil. Ph: 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

KAMMA-Reddy-Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో *Shyam. Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

MADIGA-MALA పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Srinivas. Ph: 7032018248/Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

CHRISTIAN పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS / IPS / MBBS / MD /MCA/Abroad & Govt Job Holders సంప్ర: శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182 [H-792568]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2ndపెళ్లి/విడోస్ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR,Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-793251]

అబ్రాడ్ & ఇండియాలో ఉన్నవారికి డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్,బిజినెస్,గ్రూప్ 1,2 ఆఫీసర్లు వ్యక్తిగత శ్రద్ధతో తొందరగా పెళ్లి సంబంధాలు కుదర్చబడును. పూర్ణమ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-424]

15 రో॥ అన్ని కులముల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com, ✆ 94418 29644, 94920 33897, 94407 85888W [B-934]

కమ్మ, కాపు, యాదవ, SC : USA, UK, మెడిసిన్, IIT, IIM, NRI, మ్యాచెస్ వధూవరుల సంబంధాలకై అర్జెంట్‌గా సంప్ర॥ 92484 94810, 81065 01199. [M-244]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-792692]

★

కరీంనగర్‌లో మాదిగ వివాహ పరిచయ వేదిక. 8/1/23 ఆదివారం 10-6PM ఫీ 1 వేయి ముందుగా మీ ఫోటో బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. Ph: 9347046175 [H-776690]

Free Registration/బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt, Doctors, MNC, Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatapp [HA-830]

★★

మాల (క్రైస్తవ, హిందూ), M.Tech, M.S., MBA, MCA, M.B.B.S. చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్ జాబ్స్ చేస్తున్న వధూవరుల కొరకు kalyanamala.org ✆ 9440545049 [B-1197876]

కాపు, తెలగ, తూర్పు కాపు, బలిజ, నాయుడు వధువు / వరుడుల వివాహ పరిచయ వేదిక 22/01/23, ఉ॥ 9.00 గం॥లకు, నాయుడు గ్రాండ్ హోటల్ A/C, గోపాలపట్నం, వైజాగ్. ఫోన్: 92478 80567, 83309 83711 [V- 5595]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

Combined : 1800/- for 4 Lines 485/- Extra Line | Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana : 1100/- for 4 Lines (Incl. Hyd) 300/- Extra Line | * Color 25% Extra
గమనిక : జతపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

నిజామాబాద్	:99122 20764	తిరుపతి	:99122 20586	తాడేపల్లిగూడెం	:99122 20558
కరీంనగర్	:9705933396	కడప	:99516 02932	రాజమండ్రి	:99122 20358
వరంగల్	:99516 02872	అనంతపూర్	:99122 20718	విజయవాడ	:9912225442
నల్గొండ	:95055 08382	కర్నూల్	:9010825556	గుంటూరు	:99122 20349
మహబూబ్‌నగర్	:99516 02829	శ్రీకాకుళం	:99122 20343	ఒంగోలు	:99122 25431
ఖమ్మం	:99516 02868	విశాఖపట్నం	:99122 20550	నెల్లూరు	: 99516 02861

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో సంప్రదించండి.

6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, Hyd-34 Ph: 040-23256000 Ext: 6230 / 6235 Cell: 9912225453

సీఎంఓపీఏఐ కమిటీలో సింగరేణి అధికారులు

సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏ.వీ.రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్‌కుమార్



ఏ.వీ.రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్



రాజీవ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్

సింగరేణి (కొత్తగూడెం): కోల్‌ఇండియా స్థాయి అధికారుల సంఘం కమిటీలో తొలిసారిగా సింగరేణి నుంచి ఇద్దరికి అవకాశం లభించింది. దేశంలోని అన్ని బొగ్గు పరిశ్రమల్లో అధికారుల సమస్యల పరిష్కారం కోసం మూడు దశాబ్దాల క్రితం జాతీయ స్థాయిలో కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఎంఓఏఐ)ను స్థాపించుకున్నారు. మూడేళ్లకోసారి జరిగే అపెక్స్ బాడీ (కేంద్ర కమిటీ) ఎన్నికలు ఈసారి నాగ్‌పూర్‌లో శుక్రవారం నిర్వహించగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా డీ.ఎస్.సింగ్, జనరల్ సర్వేశ్ సింగ్ ఎన్నికయ్యారు. ఇదే కమిటీలో హైదరాబాద్‌కు చెందిన సింగరేణి అధికారి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏ.వీ.రెడ్డి, కొత్తగూడెం కార్పొరేట్ డీజీఎం రాజీవ్‌కుమార్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ కమిటీలో సింగరేణి అధికారులకు స్థానం దక్కడం ఇదే తొలిసారని సింగరేణి కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కం రమేశ్ శనివారం తెలిపారు.

ఏపీలో తెలంగాణ బస్సు బోల్తా

పిడుగురాళ్ల రూరల్ (పల్నాడు జిల్లా/ఆంధ్రప్రదేశ్): నెల్లూరు నుంచి బోధన్ వెళ్తున్న తెలంగాణ బస్సు అదుపు తప్పి వీరాపురం శివారుకు రాగానే పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. అయితే ప్రయాణికులు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ సుధాకర్, ప్రయాణికులు విష్ణువర్ధన్, మధుమతిలకు స్వల్ప గాయాలు కాగా వారంతా పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ప్రథమ చికిత్స పొంది వారి స్వగ్రామాలకు వెళ్లారు.

ఉపాధి కెళ్లినా డబ్బులు రావడంలే

- పనులు చేసేందుకు కూలీల నిరాసక్తత
- గత ఏడాదితో పోల్చితే 22 శాతానికి పడిపోయిన హాజరుశాతం
- కూలీ డబ్బుల చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యమే కారణమా?
- ఆగస్టులో పనిచేసిన కూలీలకు ఇంకా వేతనాలు రాలే..

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి: గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నివారించి కూలీలకు స్థానికంగా పని కల్పించడమే లక్ష్యంగా అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకం రాష్ట్రంలో నీరుగారి పోతోంది. ఈ పథకం పనులకు వచ్చే కూలీల సంఖ్య భారీగా తగ్గుతుండటమే ఇందుకు నిదర్శనం. గతేడాదితో పోల్చితే ఈ పనులకు వెళ్తున్న కూలీల సంఖ్య 25 శాతానికి పడిపోవడం గమనార్హం. గతేడాది 2022 జనవరి 3న రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీల సంఖ్య 3,23,028 మంది కాగా, మంగళవారం (2023 జనవరి 3న) రోజు పనులకు హాజరైన కూలీల సంఖ్య కేవలం 72,371 అంటేనే వాస్తవ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ పనులు చేసేందుకు కూలీల్లో ఆసక్తి తగ్గుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రోజు వారీ కూలీ సగటున రూ.211

ఉపాధి హామీ పనులు చేసిన వారికి సకాలంలో కూలీ డబ్బులు అందకపోవడమే ఇందుకు ప్రధాన కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాధారణంగా కూలీలకు 15 రోజుల్లో కూలీ డబ్బులు చెల్లించాలి. కానీ నెలల తరబడి చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది.



ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు..

- కొందరు కూలీలకు గతేడాది ఆగస్టు నుంచి డబ్బులు రాలేదు. ఈ డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది.
- ఉపాధి పనులకు వెళితే కూలీ గిట్టుబాటు కాకపోవడము కూడా కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉపాధి కూలీలకు రోజుకు సగటున రూ.211లు వస్తోంది. ప్రస్తుతం వ్యవసాయ కూలీలకు డిమాండ్ అధికంగా ఉంది. రబీ పంటలు.. వరి నాట్లు, పత్తి తీయడం వంటి పనులకు వెళితే ఇంతకు రెండింతలు కూలీ గిట్టుబాటు అవుతోంది.
- మారుతున్న నిబంధనలు కూడా ఓ కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం పనులకు వెళుతున్న కూలీలు ప్రత్యేక యాప్‌లో రెండు పూటలా ఫొటోలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే సెల్‌ఫోన్ నెట్‌వర్క్ లేని చోట్ల ఈ ప్రక్రియ వీలు కావడం లేదు.

66 లక్షల మంది కూలీలు.. రూ.2,841 కోట్ల పనులు..

రాష్ట్ర వ్యాప్తంగా 56.74 లక్షల జాబ్‌కార్డులుండగా, మొత్తం 1.18 కోట్ల మంది కూలీలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో 37.09 లక్షలు యాక్టివ్ జాబ్‌కార్డులు కార్డుదారులు కాగా, 66.44 మంది కూలీలు ఉపాధి హామీ పనులకు వెళుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 2022–23లో ఇప్పటి వరకు రూ. 2,841.17 కోట్ల మేరకు ఉపాధి హామీ పనులు జరిగాయి. ఇందులో కూలీలకు చెల్లించిన వేతనం రూ.1,791.10 కోట్లు కాగా, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.875.35 కోట్లు ఖర్చు చేశారు.

సెప్టెంబర్‌లో చేసిన పనికి ఇంకా డబ్బులు రాలే..



గతేడాది సెప్టెంబర్‌లో గ్రామంలో ఉపాధి పనులకు వెళ్లాను. ఇప్పటికీ కూలీ డబ్బులు రాలేదు. ఎప్పుడు ఇస్తారోనని ఎదురు చూస్తున్నాను. అధికారులను ఎన్నిమార్లు అడిగినా ప్రయోజనం లేకుండా పోయింది.

– భూమయ్య, ఉపాధి కూలీ, జంబిగి, సంగారెడ్డి జిల్లా

ఇతర పనులకు వెళ్తున్నాం..



సరిగ్గా డబ్బులు రాకపోవడంతో ఉపాధి పనులకు వెళ్లడం లేదు. ఇతర వ్యవసాయ పనులకు వెళుతున్నాం. సెప్టెంబర్‌లో చేసిన పనులకే ఇంకా కూలీ డబ్బులు రాలేదు. పనులు చేసుకుంటేనే పూట గడిచే మాకు వెంటనే కూలీ డబ్బులు చెల్లించాలి.

– మణెమ్మ, ఉపాధి కూలీ,జంబిగి, సంగారెడ్డి జిల్లా

గ్రూప్‌-1 మెయిన్స్ సన్నద్ధతపై సందిగ్ధం..!

▶ మొదటి పేజీ తరువాయి

ఈ ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో గ్రూప్–1 మెయిన్స్ అర్హతపై స్పష్టత వస్తే ఇతర ఉద్యోగాలవైపు దృష్టిపెట్టాలా? వద్దా? అనేది తెల్చుకోవడానికి అవకాశం ఉంటుందని అభ్యర్థులు అంటున్నారు.

8.7 శాతమే మెయిన్స్‌కు అర్హులు

రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో గ్రూప్–1 కేటగిరీలో 503 ఖాళీల భర్తీకోసం గతేడాది అక్టోబర్ 16న ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 1,019 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 2,85,916 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారు మెయిన్స్‌కు ఎంపికవుతారు. ఈ క్రమంలో 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసేందుకు టీఎస్‌పీఎస్సీ కసరత్తు మొదలు పెట్టింది. మల్టీజోన్ల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా ఒక్కో పోస్టుకు 50 మందిని ఎంపిక చేస్తూ అభ్యర్థుల జాబితాను ఖరారు చేయాలి. ఈ లెక్కన 25,150 మంది అభ్యర్థుల జాబితాను టీఎస్‌పీఎస్సీ విడుదల చేయాలి. ఈ నేపథ్యంలో ప్రిలిమినరీ పరీక్ష రాసిన అభ్యర్థుల్లో కేవలం 8.7 శాతం మంది మాత్రమే మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధిస్తారు. దీంతో మిగతా అభ్యర్థులు ఇతర కొలువులపై దృష్టి పెట్టాల్సిందే. ఈ క్రమంలో గ్రూప్–1 మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదలైతే మిగతా అభ్యర్థులు ఇతర కొలువులకు సన్నద్ధం కావడానికి వీలుంటుంది. కానీ ఇప్పటికీ ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల చేయకపోవడంతో అభ్యర్థులు ఆందోళనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.



గాడిదలను బైక్‌తో తరలిస్తున్న దంపతులు

గ్రామ గ్రామాన తిరిగి గాడిద పాలు విక్రయించి జీవనోపాధి పొందుతున్న ఒక దంపతులు గాడిదలను తరలించేందుకు వినూత్నంగా ఆలోచించారు. ప్రత్యేకంగా తయారు చేసిన ట్రాలీలో వాటిని ఉంచి బైక్‌తో తీసుకెళ్తూ కనిపించారు. ఆదిలాబాద్ పిట్టలవాడకు చెందిన దంపతులు గాడిదలను తరలిస్తున్న దృశ్యమిది. – సాక్షి ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

ప్రాచీన కళలను కాపాడుకోవాలి



దోమకొండ గడికోటలో కవి సమ్మేళనం ముగింపు కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులతో వరప్రసాద్‌రెడ్డి తదితరులు

దోమకొండ : ప్రాచీన కళలను కాపాడుకోవాలని పద్మభూషణ్ అవార్డు గ్రహీత, శాంత బయోటెక్ అధినేత వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి దోమకొండ గడికోటలో సాహిత్యసదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దోమకొండ సంస్థానాన్ని స్థాపించి 500 ఏళ్ల పూర్తయిందన్నారు. దీన్ని పురస్కరించుకుని నిర్వహించిన కవి సమ్మేళనం తెలుగు భాషను కాపాడేలా ఉందన్నారు. దోమకొండలో కూచిపూడి నృత్య పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో కవులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, అమరేశం రాజేశ్వరశర్మ, అనుమాండ్ల భూమయ్య, బేతవోలు రామబ్రహ్మం, ఆయాచితం నటేశ్వరశర్మ తదితరులు ప్రసంగించారు.

క్లుప్తంగా...

14 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

సాక్షి, హైదరాబాద్: అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులుంటాయని రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి నవీన్ మిట్టల్ తెలిపారు. ఈనెల 17న కళాశాలలు పునఃప్రారంభం అవుతాయని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెలవుల సమయంలో ఎలాంటి తరగతులు, ఇతర శిక్షణలు ఇవ్వొద్దని ఆయన ఆదేశించారు.

రేపటినుంచి ఆర్టీసీ 'జీవా' మంచినీళ్లు



సాక్షి, హైదరాబాద్: 'జీవా' (జెడ్‌బీఏ) పేరిట ఆర్టీసీ రూపొందించిన మంచినీటి సీసాలను సోమవారం మార్కెట్‌లోకి విడుదల చేయబోతున్నారు. లీటరు, అర లీటరు పరిమాణంలో నీటి సీసాలను ఆర్టీసీ అందుబాటులోకి తేనుంది. తొలుత అన్ని ఆర్టీసీ బస్టాండ్లలోని దుకాణాల్లో ఇవి అందుబాటులో ఉంటాయి. ఆ తర్వాత మార్కెట్‌లోని సాధారణ దుకాణాల్లో కూడా అందుబాటులో ఉంచేందుకు సంస్థ ఏర్పాట్లు చేస్తోంది.

ఆర్టీసీకి టోల్‌గేట్ల వద్ద ప్రత్యేక లేన్లు



సాక్షి, హైదరాబాద్: సంక్రాంతి వేళ టోల్ ప్లాజాల వద్ద రద్దీ ఏర్పడనున్న దృష్ట్యా ఆర్టీసీ బస్సులకు ఆ సమస్య లేకుండా వాటికి ప్రత్యేక లేన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈమేరకు ఆర్టీసీ ఎండీ విజ్ఞప్తికి జాతీయ రహదారులు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈనెల 10 నుంచి 14 వరకు హైదరాబాద్-విజయవాడ మార్గంలోని పంతంగి, కొర్లపహాడ్, హైదరాబాద్-వరంగల్ మార్గంలోని గూడూరు, హైదరాబాద్-సిద్దిపేట మార్గంలోని దుద్దెడ, హైదరాబాద్-నిజామాబాద్ మార్గంలోని మనోహరాబాద్, కర్నూలు మార్గంలోని రాయికల్ టోల్‌ప్లాజాల వద్ద ఈ ఏర్పాట్లు అందుబాటులో ఉండనున్నట్టు ఆర్టీసీ ప్రకటించింది. దీంతో టోల్‌గేట్ల వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కోకుండా ఆర్టీసీ బస్సులు సాఫీగా ముందుకు వెళ్లనున్నాయి. ఈ లేన్లు సక్రమంగా అమలయ్యేలా ఆర్టీసీ సిబ్బంది మూడు షిఫ్టుల్లో ఆయా తేదీల్లో పర్యవేక్షించనున్నారు. పోలీసు సిబ్బంది కూడా ఆర్టీసీకి సహకరించనున్నట్టు అధికారులు తెలిపారు.

కొత్తగా 3 కరోనా కేసులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో శనివారం 4704 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, వారిలో ముగ్గురు వైరస్ బారినపడ్డారు. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 8.41 లక్షలకు చేరింది. ఒకరోజులో కరోనా నుంచి 11 మంది కోలుకున్నారని.. ప్రస్తుతం 54 మంది ఐసోలేషన్ లేదా చికిత్స పొందుతున్నట్లు ప్రజారోగ్య సంచాలకుడు శ్రీనివాసరావు వెల్లడించారు. రాష్ట్రంలో శనివారం 9,569 మంది కరోనా వ్యాక్సిన్లు ఇచ్చారు. అందులో బూస్టర్ డోసు 8,806 మందికి వేయగా, రెండో డోసు 514 మంది, మొదటి డోసు 249 మందికి వేసినట్లు ఆయన తెలిపారు.

వ్యర్థాల నిర్వహణ భేష్

వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌కు ఈఆర్సీ ప్రశంసలు

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో వ్యర్థాల నిల్వలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను దక్షిణాది రాష్ట్రాల ఈఆర్సీ చైర్మన్లు, సభ్యులు ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీఈఆర్సీ) చైర్మన్ టి.శ్రీరంగారావు, కర్ణాటక ఈఆర్సీ చైర్మన్ పి.రవికుమార్, తమిళనాడు, ఏపీ, తమిళనాడు, కేరళ సభ్యులు శనివారం రామ్‌కీ సంస్థ జవహర్‌నగర్‌లో నిర్వహిస్తున్న వేస్ట్ టు ఎనర్జీ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. అక్కడి ఇంజనీర్లు దీని ప్రత్యేకతలను వీరికి వివరించారు. రోజుకు 1,200 టన్నుల వ్యర్థాలను ఉపయోగించి రామ్‌కీ సంస్థ 19.8 మెగావాట్లను వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్‌లో ఉత్పత్తి చేస్తోంది. ఇది దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్. 28 మెగావాట్ల మరో ప్లాంట్‌ను నిర్మించాలని సంస్థ యోచిస్తోంది. విద్యుదుత్పత్తి చేయడమే కాకుండా మున్సిపల్ వ్యర్థాలను శాస్త్రీయంగా వాడుకోవడం దీని ప్రత్యేకత. ఈ ప్లాంట్‌లో రెండు ఆర్డీఎఫ్ బాయిలర్లు, అత్యాధునిక ఫ్లూ గ్యాస్ క్లీనింగ్ సిస్టమ్, ఆన్‌లైన్ కంటిన్యూస్ ఎమిషన్ మానిటరింగ్ సిస్టమ్స్ ఉన్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలున్న పర్యావరణ అనుకూల సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని నిర్వహిస్తున్నారు. ఎయిర్ కూల్డ్ కండెన్సర్‌తో నీటిని ఆదా చేస్తుంది. జీహెచ్‌ఎంసీలో జీరో వేస్ట్ లక్ష్య సాధనలో ఇది ఒక ముఖ్యమైన అడుగు.

ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ సెలవుల రద్దు

సాక్షి, హైదరాబాద్: ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ డి.ప్రభాకర్ రావు సెలవులను రద్దు చేసుకున్నారు. అనారోగ్య కారణాలతో ఈ నెల 2 నుంచి 20వ తేదీ వరకు ఆయన సెలవు కోసం దరఖాస్తు చేసుకోగా, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించలేదని తెలిసింది. దీంతో ఈ నెల 2 నుంచి 5 వరకు సాధారణ సెలవుల్లో ఉన్నట్టు పరిగణించాలని, 20వ తేదీ వరకు సెలవులు వాడుకోవడం లేదని శుక్రవారం ఆయన ఇంధన శాఖకు దరఖాస్తు చేసుకున్నారు.

మత్తుగా.. మాయాలోకంలో!

- బెంగళూరుకు చెందిన ఇరవై రెండేళ్ల ఐఐటీయన్ శ్రీలత పాతికేళ్లలోపే ఐఏఎస్ అధికారి కావాలన్న కలను గంజాయి కారణంగా భగ్నం చేసుకుంది.
- చండీగఢ్‌కు చెందిన 43 ఏళ్ల ప్రభుత్వరంగ బ్యాంక్ సీనియర్ మేనేజర్ సుస్మిత చౌధురి గంజాయికి అలవాటుపడ్డ తన 12 ఏళ్ల కొడుకును కాపాడుకోవడం కోసం ఉద్యోగాన్ని వదిలేశారు.
- గాంధీనగర్‌కు చెందిన 48 ఏళ్ల గృహిణి అనామిక పటేల్ తన 17 ఏళ్ల కుమారుడు గంజాయి సేవిస్తున్నాడన్న విషయం తెలుసుకుని పార్టీల్లో తప్ప ఎక్కడా గంజాయి సేవించకూడదని ఒప్పందం చేసుకోవాల్సి వచ్చింది.

కంచర్ల యాదగిరిరెడ్డి



మత్తులో గమ్మత్తుగా దొరికే ఆనందాన్ని వెతుక్కుంటూ దేశవ్యాప్తంగా గంజాయికి అలవాటు పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. కళాశాల క్యాంపస్‌లు, నైట్ క్లబ్‌లు, పబ్‌లు, పేరు గాంచిన రెస్టారెంట్లు, విశ్వ విద్యాలయాలు, ప్రీమియర్ విద్యాసంస్థల హాస్టళ్లలో గంజాయి సేవించడం సర్వసాధారణంగా మారిపోయింది. ఆమ్‌స్టర్‌డ్యామ్ డ్రీమ్, మౌలానా క్రీమ్, బాంబే బ్లాక్ లాంటి గంజాయి రకాలు ఇప్పుడు యువత సంభాషణల్లో క్రేజీగా మారాయి. 'గంజాయి అనేది మింట్, చాక్లెట్ లాగా సాధారణమైపోయింది, తక్షణ ఉల్లాసం కలిగించే మాదకద్రవ్యంగా 12 ఏళ్ల పిల్లలు సైతం దీనిని వాడుతున్నారు'అని అమృత్‌సర్‌కు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ సవీందర్ సింగ్ చెప్పారు. ఢిల్లీని ఆనుకుని ఉన్న రాష్ట్రాల్లో గంజాయి వినియోగం శరవేగంగా విస్తరిస్తోందన్నారు.

హ్యాష్ అని ముద్దుపేరు

గంజాయిని హ్యాష్, హ్యాషిస్ అని ముద్దుగా పిలుచుకుంటారు. ఢిల్లీలోని పహర్‌గంజ్ 'హ్యాషెర్స్ స్ట్రీట్'గా గంజాయి సేవించే వారికి సుపరిచితమైన స్థలం. గొట్టాల సాయంతో గానీ, సిగరెట్ల మాదిరిగా కాగితంతో చుట్టి గానీ గంజాయిని పీలుస్తుంటారు. దేశవ్యాప్తంగా హ్యాషెర్ స్ట్రీట్ లాంటి కేంద్రాలు వేల సంఖ్యలో ఉన్నాయి. వేలాదిమంది యువతీ యువకులు గంజాయి సేవించడానికి ఆ సెంటర్లకు వెళ్తుంటారు. ఐఏఎస్ హోదా సాధించాలని కలలు కన్న శ్రీలత వారాంతంలో స్నేహితులతో కలిసి ఢిల్లీలోని హ్యాషెర్స్ స్ట్రీట్‌కు వెళ్లడం ప్రారంభమైన తరువాత తన జీవన సరళి మారిపోయింది. 'ఖరగ్‌పూర్‌లో ఐఐటీ పూర్తి చేసి సివిల్స్ ప్రిపరేషన్ కోసం ఢిల్లీ వచ్చి నా కూతురు హ్యాష్‌కు బానిసైంది. బంగారు భవిష్యత్‌ను పాడుచేసుకుంది'అని శ్రీలత తండ్రి గోపాలకృష్ణ హెగ్డే ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి నిషేధాన్ని పాలనా యంత్రాంగం సరిగ్గా అమలు చేయడం లేదంటూ ఆయన ఢిల్లీ హైకోర్టులో వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఇంకా పెండింగ్‌లో ఉంది.

గంజాయికి విపరీతమైన డిమాండ్

ఆ ప్రాంతం ఈ ప్రాంతం అన్న తేడా లేకుండా గంజాయికి దేశవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సీనియర్ అధికారి ఒకరు 'సాక్షి'కి చెప్పారు. 'గంజాయి అమ్మకాల గురించి తెలిసినప్పటికీ రాజకీయ ఒత్తిళ్లు, పోలీసులతో స్మగ్లర్లకు సంబంధాల వల్ల ఏమీ చేయలేకపోతున్నాము'అని ఆయన అన్నారు. పంజాబ్‌లోని అమృత్‌సర్, జలంధర్ ప్రాంతాల్లో వయసుతో నిమిత్తం లేకుండా అందరూ గంజాయిని నిత్యావసర వస్తువుగా వినియోగిస్తున్నారట. అక్కడ భయానక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో స్థానిక పోలీసులు, స్వచ్ఛంద సంస్థల సాయంతో చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని ఆయన తెలిపారు. గడచిన పదేళ్లతో పోల్చి చూస్తే ఢిల్లీ మాత్రమే కాదు ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కోల్‌కతాలో దీని వాడకం పాతిక రెట్లు పెరిగిందని ఎన్‌సీబీ రికార్డులు చెపుతున్నాయి. ఇటీవల నూతన సంవత్సర వేడుకలకు దేశవ్యాప్తంగా కొన్ని వందల టన్నుల గంజాయిని వాడి ఉంటారని అంచనా. న్యూఇయర్ కోసం సిద్ధం చేసి ఉంచిన 2.5 క్వింటాళ్ల గంజాయిని ఒడిశాలో, 3.5 క్వింటాళ్ల గంజాయిని కేరళలో సీజ్ చేశారు. ఒక్క 2022లో ఎన్‌సీబీ దేశవ్యాప్తంగా 5.5 టన్నుల గంజాయిని ధ్వంసం చేసింది. ఐక్యరాజ్యసమితిలో మాదక ద్రవ్యాలు, నియంత్రణ విభాగం 2022లో విడుదల చేసిన ఓ నివేదికలో 2010-2020మధ్య భారత్‌లో గంజాయి స్మగ్లింగ్ విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేసింది.


ధర తక్కువ ఉండటమూ ఓ కారణమే

సులువుగా దొరకడం, ధర తక్కువగా ఉండటమూ గంజాయి విస్తరించడానికి ప్రధాన కారణమని ఎన్‌సీబీ అధికారి ఒకరు విశ్లేషించారు. రూ.300 నుంచి రూ.1200 వరకు గంజాయి లభిస్తోందని చెప్పారు. 'గతంలో 18–20 ఏళ్ల మధ్య యువత దీనికి బానిస అవుతున్నారని అనుకుంటే ఇప్పుడు 12 ఏళ్ల పిల్లలు కూడా దీని బారిన పడుతున్నారు. ఇటీవల కొన్ని కేసులను పరిశీలించినప్పుడు ముంబైలో స్కూల్ పిల్లలు గంజాయిని వాడుతున్నట్లు మాకు తెలిసింది. గంజాయిని సేవిస్తున్న ఓ 13 ఏళ్ల కుర్రాడిని మా టీమ్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. గంజాయి తాగితే తప్పేమిటని ఆ బాలుడు ప్రశ్నించాడ'ని ఆ అధికారివాపోయారు. ముంబై, ఢిల్లీ, కోల్‌కతాలో విద్యాసంస్థల సమీపంలోనే ఉన్న పాన్ దుకాణాలు గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్నాయి. ముంబైలో ఇటీవల కొన్ని పాన్ షాపుల మీద దాడి చేసినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఇక పబ్‌లలో వెయిటర్లు దీనినే ప్రధాన వృత్తిగా ఎంచుకుంటున్నారు. ఢిల్లీలోని సాకేత్, వసంత్ కుంజ్, ముంబైలోని కొలాబా, బాంద్రా, హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, గచ్చిబౌలి, చెన్నైలోని తేనాంపేట, గోపాలపురం, బెంగళూరులోని చిక్‌పేట, జయానగర్ ప్రాంతాల్లో గంజాయి వాడకం విపరీతంగా ఉంది.

హైదరాబాద్‌లో వందలాదిగా ఏజెంట్లు

హైదరాబాద్‌లో గంజాయి సరఫరా వ్యవస్థ పకడ్బందీగా ఉంది. సరైన వ్యక్తిని సంప్రదిస్తే నిమిషాల్లోనే కావాల్సిన వారి చేతికి అందుతుంది. గంజాయి కొనుగోలు చేయడం ఎంత సులువో.. ఓ ఏజెంట్‌ను పరిచయం చేసుకున్న ఈ ప్రతినిధికి అర్థమైంది. ఇటీవల ఓ పోలీసు అధికారి సాయంతో సాక్షి ప్రతినిధికి ఓ గంజాయి సరఫరా ఏజెంట్‌తో పరిచయమైంది. బాగా నమ్మకం కుదిరిన తరువాత 'సాక్షి'ప్రతినిధి తనకు గంజాయి కావాలని అడిగితే ఆ ఏజెంట్ చేసిన సూచన ఇలా ఉంది.... 'ఒంటరిగా కేబీఆర్ పార్క్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వైపు నడుస్తూ వెళ్లండి అయితే, మీరు అనుమానాస్పదంగా వ్యవహరించవద్దు. గంజాయి కోసం తహతహలాడుతున్నట్లు మీ ఫీలింగ్ ఉండాలి. అప్పుడు మా ఏజెంట్ మీ దగ్గరకు వస్తాడు. నేను ఇప్పుడు చెబుతున్న కోడ్ అతనికి వినిపించేలా చెప్పండి. తక్షణమే మీ చేతిలో ఒక పాకెట్ పెడతాడు'. ఈ ఉదంతం శాంపిల్ మాత్రమే. గంజాయి సరఫరా చేయడానికి నగరంలో ఎన్నో మార్గాలు ఉన్నాయని పోలీసు అధికారులు చెబుతున్నారు. 'గంజాయి వినియోగాన్ని అరికట్టాలంటే, పాఠశాలలు, కళాశాలలు, ఐటీ పని ప్రదేశాల్లో పరీక్షలను తప్పనిసరి చేయాలి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లోని పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తుంటారు. అయితే, ఈ దేశంలో ఇలాంటి పరీక్షలను నిర్వహించడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది' అని పోలీసు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

మెదడు, కాలేయంపై ప్రభావం



కొకైన్ వంటి మాదకద్రవ్యాల కంటే గంజాయి సురక్షితమని కొందరు వాదిస్తున్నారు. అయితే, అది ఎంత మాత్రం నిజం కాదని వైద్యులు తేల్చిచెబుతున్నారు. గంజాయిని వినియోగిస్తున్న వారి సంఖ్య ఎలా పెరుగుతుందో దాని మూలంగా మానసిక సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్య కూడా అంతే పెరుగుతుందని మెంటల్ హెల్త్ అండ్ బిహేవియరల్ సైన్సెస్ ముంబైకి చెందిన కన్సల్టెంట్ డాక్టర్ ఫెబియన్ ఆల్మేదా అన్నారు. గంజాయి దినచర్యగా మారితే మెదడు, కాలేయం దెబ్బతింటాయని, మానసిక భ్రాంతులు ఏర్పడతాయని చెప్పారు. ఇటీవల కాలంలో మానసిక సమస్యలతో వస్తున్న పిల్లల్లో 50 శాతానికి పైగా మాదకద్రవ్యాల బారిన పడ్డవారేనని ఆయన వివరించారు.

ఆర్టీసీ సైబర్ లైనర్ రెడీ

ఐటీ ఉద్యోగుల కోసం ఆర్టీసీ కొత్త సర్వీస్‌లు

- రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి..
- మూడు ఐటీ కారిడార్లలో సేవలు
- మెట్రో రైలు దిగిన ఉద్యోగులను కార్యాలయాలకు చేర్చే లక్ష్యంతో ప్రారంభం
- రేపటి నుంచి సేవలు



సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ కొత్తగా ప్రారంభిస్తున్న బస్సు సర్వీసు 'సైబర్ లైనర్'. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కోసం కొత్తగా ఈ బస్సులు రోడ్డెక్కుతున్నాయి. ప్రస్తుతానికి ప్రయోగాత్మకంగా రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి మూడు ఐటీ కారిడార్లలో ఈ బస్సులు నడపనున్నారు. వీటికి ఆదరణ మెరుగ్గా ఉంటే మరికొన్ని బస్సులు ప్రారంభించేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోంది. సోమవారం ఉదయం నుంచి ఈ కొత్త సర్వీసులు ప్రారంభం కానున్నాయి. హైటెక్స్ మెట్రో స్టేషన్ సమీపంలో వీటిని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

'వజ్ర'లకు కొత్త రూపు..

దాదాపు ఏడేళ్ల క్రితం ఆర్టీసీ వజ్ర పేరుతో మినీ ఏసీ బస్సులను ప్రారంభించిన విషయం తెలిసిందే. వాటి నిర్వహణ, రూట్ల ఎంపిక పూర్తి లోపభూయిష్టంగా, ప్రణాళిక లేకుండా ఉండటంతో అప్పట్లోనే ఆ ప్రయోగం వికటించింది. రూ.కోట్లలో నష్టాలు వస్తుండటంతో వాటిని దూరప్రాంతాలకు తిప్పటం ప్రారంభించారు. కానీ, బస్సుల్లో సాంకేతిక సమస్యలు తీవ్రంగా ఉండటంతో ఆ ప్రయోగం కూడా విఫలమైంది. చూస్తుండగానే అవి డొక్కుగా మారి తుక్కుకు చేరాయి. మొత్తం వంద బస్సులకు గాను 32 బస్సులు కొంత మెరుగ్గా ఉండటంతో వాటిని పక్కన పెట్టి మిగతావాటిని తుక్కుగా మార్చేశారు. ఇప్పుడు ఆ 32 బస్సులను సైబర్ లైనర్‌లుగా మార్చాలని నిర్ణయించి తొలుత పది బస్సులకు వర్క్‌షాపులో కొత్త రూపు ఇచ్చారు.

ఐటీ రూట్లలోనే ఎందుకంటే..

గతంలో సిటీలో ఓల్వో ఏసీ బస్సులను మెట్రో లగ్జరీలుగా తిప్పటంతో వాటికి ఐటీ ఉద్యోగుల నుంచి మంచి ఆదరణ లభించింది. కానీ మెట్రో రైళ్ల ప్రారంభంతో అవి దివాలా తీశాయి. దీంతో వాటిని తప్పించి దూర ప్రాంత సర్వీసులుగా మార్చారు. అయితే మెట్రో రైలు దిగిన ఐటీ ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లటం కష్టంగా ఉంది. ఇప్పుడు ఆ ఇబ్బందిని అనుకూలంగా మార్చుకునేందుకు ఆర్టీసీ వీటిని ప్రారంభించింది. మెట్రో రైలు దిగిన ఐటీ ఉద్యోగులకు ఇవి రెడీగా ఉంటాయి. ఇవి రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి ఐటీ హబ్ గచ్చి, వేవ్‌రాక్, విప్రో రూట్లలో తిరుగుతాయి. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు అందుబాటులో ఉంటాయి. తిరిగి సాయంత్రం ఐటీ ఉద్యోగులు ఇళ్లకు వెళ్లేందుకు వీలుగా సాయంత్రం నాలుగు నుంచి రాత్రి ఎనిమిదిన్నర గంటల వరకు.. ఆ మూడు ప్రాంతాల నుంచి తిరిగి రాయదుర్గం మెట్రో స్టేషన్ వరకు తిరుగుతాయి. గచ్చి ప్రాంతానికి రూ.40, మిగతా రెండు ప్రాంతాలకు రూ.30ని టికెట్ ధరగా నిర్ధారించారు. సాధారణ ప్రయాణికులకు కూడా ఇవే వర్తిస్తాయి. ఈ బస్సులకు మధ్యలో హాల్టులుండవు. అందుకే వీటిల్లో కండక్టర్ ఉండడు. ఇవి విజయవంతమైతే మరిన్ని బస్సులను ప్రారంభించాలని ఆర్టీసీ భావిస్తోంది.

అత్యుత్తమ పరిశోధనలకు ఇన్ఫోసిస్ అవార్డులు

బెంగళూరులో ప్రదానం

సాక్షి, హైదరాబాద్: పరిశోధన రంగంలో విశేష సేవలందించిన వారికి అంతర్జాతీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ వార్షిక అవార్డులను అందించింది. బెంగళూరులో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో సైమన్స్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది థియరీ ఆఫ్ కంప్యూటింగ్ డైరెక్టర్, ట్యూరింగ్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ షఫీ గోల్డ్ నాసిర్ ఈ ఇన్ఫోసిస్ అవార్డులు అందజేశారు.

- నోటి కేన్సర్లను చౌకగా గుర్తించే పరికరంతో పాటు ఇతర వ్యాధుల నిర్ధారణకు ఉపయోగపడేలా ఫ్లూయిడ్ డైనమిక్స్ రంగంలో పరిశోధనలు చేసిన ఐఐటీ ఖరగ్‌పూర్ శాస్త్రవేత్త సుమన్ చక్రవర్తికి ఇంజనీరింగ్ అండ్ కంప్యూటర్ సైన్స్ విభాగం అవార్డు లభించింది. దీని కింద స్వచ్ఛమైన బంగారు పతకం, ప్రశంసాపత్రం, లక్ష డాలర్ల నగదు అందజేశారు.
- భారత రాజ్యాంగ మౌలిక నిర్మాణం తాలూకూ సైద్ధాంతిక పత్రం ప్రాముఖ్యత పై పరిశోధన చేసిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ ఉప కులపతి సుధీర్ కృష్ణస్వామి కి హ్యూమానిటీస్ విభాగంలో అవార్డు దక్కింది.
- ఆందోళన, మనో వ్యాకులతల్లో మెదడు పని తీరు పై పరిశోధనలు చేసినందుకు గాను ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ జీవశాస్త్ర విభాగం అధ్యక్షులు విదితావైద్యకు జీవశాస్త్రంలో ఇన్ఫోసిస్ అవార్డు లభించింది.
- ఆల్జీబ్రా సమీకరణపై పరిశోధనలకు గాను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యాపకులు మహేశ్ కాక్డేకు గణితశాస్త్రంలో... పూణె లోని నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రానమీ అధ్యాపకులు నిస్సిమ్ కణేకర్‌కు భౌతిక శాస్త్రంలో, అమెరికాలోని యేల్ యూనివర్సిటీ అధ్యాపకులు రోహిణి పాండేకు సామాజిక శాస్త్రంలో అవార్డులు అందించారు. అవార్డు ప్రదానోత్సవం లో ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ ధర్మకర్తలు ఎస్ గోపాలకృష్ణన్, నారాయణ మూర్తి, నందన్ నిలేకని, మోహన్ దాస్‌పై, ఎస్ డీ శిబులాల్, సివిల్ పరేఖ్ పాల్గొన్నారు.

ఐఐటీహెచ్‌లో వినూత్న ఆవిష్కరణలు

ఇన్నోవేషన్ డేలో 30 ఆవిష్కరణలను ప్రదర్శించిన విద్యా సంస్థ ● స్టార్టప్ కంపెనీలు నిలదొక్కుకోవాలి: కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి చంద్రశేఖర్

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: సంగారెడ్డిలోని హైదరాబాద్ ఐఐటీలో శనివారం ఇన్నోవేషన్ డే నిర్వహించారు. పలు స్టార్టప్ కంపెనీలతో కలిసి హైదరాబాద్ ఐఐటీ అభివృద్ధి చేసిన సుమారు 30 ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఇందులో మెటల్ ఇంజనీరింగ్, బయో మెడికల్ తదితర పరిశోధన విభాగాల ప్రతినిధులు అభివృద్ధి చేసిన ఆవిష్కరణలు ఉన్నాయి. వీటిని వివిధ వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులు, కంపెనీల డెలిగేట్లు పరిశీలించారు. కార్యక్రమంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దేశంలో ఎన్నో స్టార్టప్ కంపెనీలు పుడుతున్నా.. అవి నిలదొక్కుకునేలా చూడటం కీలకమన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బీ.ఎస్.మూర్తి, డీన్ ఎస్.సూర్యకుమార్, బీఓజీ చైర్మన్ బీ.వీ.ఎస్.మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్మార్ట్‌వాచ్ తరహాలో.. ప్రెగ్నెన్సీ మానిటరింగ్ డివైజ్..

మహిళల్లో గర్భస్రావం సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతి వంద మంది మహిళల్లో 15 మంది ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు హైదరాబాద్ ఐఐటీ పరిశోధనా విభాగం ఓ స్టార్టప్ కంపెనీతో కలసి పరిశోధనలు చేస్తోంది. చేతికి పెట్టుకునే స్మార్ట్ వాచ్ తరహాలో స్మార్ట్ వియరెబుల్ ప్రెగ్నెన్సీ మానిటరింగ్ డివైజ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. సెన్సార్‌ల సహాయంతో పనిచేసే ఈ డివైజ్ గర్భం దాల్చిన నాలుగో నెల నుంచి పుట్టబోయే బిడ్డ ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుంది. చేతికి వాచ్ పెట్టుకున్నట్లు గానే డివైజ్‌ను మహిళ కడుపుకు పెట్టుకుంటే బిడ్డ ఎదుగుదలకు సంబంధించిన సమాచారాన్ని డిస్‌ప్లేలో చూపిస్తుంది. తద్వారా కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన వైద్య చికిత్సలు అందించేందుకు ఇలాంటి డివైజ్‌లు ఉపయోగపడాయని పరిశోధనా విభాగం ప్రతినిధులు చెబుతున్నారు.



ఇంట్లోనే కేన్సర్ ప్రాథమిక నిర్ధారణ పరీక్ష కిట్..

కేన్సర్ వంటి క్లిష్టమైన వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం డయాగ్నోస్టిక్స్ సెంటర్‌కు వెళ్లాల్సిందే. అక్కడ బయాప్సీ, పాప్స్ వంటి పరీక్షలు చేసి నిర్ధారిస్తారు. కానీ ప్రెగ్నెన్సీ టెస్ట్ మాదిరిగా ఇంట్లోనే క్యాన్సర్ ప్రాథమిక నిర్ధారణ పరీక్ష కిట్‌పై ఐఐటీ హైదరాబాద్ బయో మెడికల్ విభాగం పీహెచ్‌డీ విద్యార్థులు ఓ స్టార్టప్ కంపెనీతో కలిసి పరిశోధనలు చేశారు. 50 సంవత్సరాలు నిండిన చాలా మంది మహిళలు ఈ గర్భస్థ కేన్సర్ బారిన పడుతున్నారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స ద్వారా ఉపశమనం పొందేందుకు వీలుంటుంది. ఈ కిట్ పేటెంట్ కోసం దరఖాస్తు చేసినట్లు పీహెచ్‌డీ విద్యార్థి హిమశ్రీ తెలిపారు.

శిశువు ఎదుగుదల లోపాలు గుర్తించే పరుపు..



శిశువుల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను గుర్తించే ప్రత్యేక పరుపు (మ్యాట్రిస్)ను ఓ స్టార్టప్ కంపెనీతో కలిసి అభివృద్ధి చేస్తున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌తో పనిచేసే 384 రకాల ఫ్లెక్సిబుల్ సెన్సార్‌లు ఉండే ఈ మ్యాట్రిస్.. చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు గుర్తిస్తుంది. తద్వారా చిన్నారుల్లో ఏదైనా లోపాలుంటే చిన్నప్పుడే చికిత్స చేయడం ద్వారా సమస్యను అధిగమించేందుకు ఇది ఉపయోగపడుతుందని పరిశోధన విభాగం ప్రతినిధులు చెబుతున్నారు. ఈ పరుపుతో పాటు, ప్లేయార్డ్ (ఆటబొమ్మలతో కూడిన) ఇతర పరికరాలను ప్రదర్శించారు.



మెటల్ 3డీ ప్రింటింగ్..

మెకానికల్, ఎయిరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం పీహెచ్‌డీ విద్యార్థులు అభివృద్ధి చేసిన మెటల్ 3డీ ప్రింటింగ్ ఎయిరోస్పేస్ ఇండస్ట్రీకి ఎంతో ఉపయోగం ఉంటుంది. ఏదైనా మెటల్ మనకు అవసరమైన ఆకృతికి మార్చాలంటే మెటీరియల్ చాలావరకు వృథా అవుతుంది. అలాగే సమయం, ఖర్చు కూడా వృథా అవుతుంది. దీన్ని అధిగమించేందుకు మెటల్ 3డీ ప్రింటింగ్‌పై చేసిన పరిశోధనలను రాకెట్ టెక్నాలజీలో వినియోగిస్తారని పీహెచ్‌డీ విద్యార్థి విశ్వనాథ్ వెల్లడించారు.





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.